www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

సోమవారం | 5-2-2018 | పేజీలు: 20 + 20 | వెల: రూ. 5.00 | సంపుటి: 58 సంచిక: 291 | శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, బహుళపక్షం; తిథి: పంచమి ఉ. 8.05 తదుపరి షష్ఠి; నక్షత్రం: హస్త ఉ. 10.17 తదుపరి చిత్త; వర్జ్యం: సా. 6.29-8.07; దుర్ముహూర్తం: మ. 12.52-1.38, మ. 3.08-3.53; అమృతఘడియలు: తె. 4.20-5.58; రాహుకాలం: ఉ. 7.30-9.00; సూర్యోదయం: 6.50; సూర్యాస్తమయం: 6.09 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai



మరో రెండు నెలలు ఆటకు దూరం

గ్రేటర్ నోయిడా: సానియా మీర్జా మరో రెండు నెలలు ఆటకు దూరం కానున్నది. కుడి మోకాలి గాయం కారణంగా గత అక్టోబరు నుంచి ఆటకు దూరమైన సానియా ప్రస్తుతం చికిత్స తీసుకుంటోంది. డబుల్స్‌లో గతంలో టాప్ ర్యాంకుకు చేరిన సానియా ప్రస్తుతం 14వ ర్యాంకుకు పడిపోయింది. ఈ ఏడాది జరిగే ఆసియా క్రీడల్లో పాల్గొనే విషయంలో సందేహం వ్యక్తం చేసింది. మరోవైపు విదేశాల్లో చిన్నతనం నుంచే ప్రతి ఒక్కరికీ ఏదో ఒక క్రీడలో ప్రవేశం ఉంటుందని, ప్రస్తుతం మన దేశంలోనూ అలాంటి పరిస్థితి కనిపించడం శుభ పరిణామంగా పేర్కొంది.



ఫైనల్లో సింధుకు నిరాశ

ఇండియా ఓపెన్ విజేత బీవెన్ జాంగ్

న్యూఢిల్లీ: కొత్త సీజన్‌లో వరుసగా రెండో టోర్నీలోనూ స్టార్ షట్లర్ పీవీ సింధుకు నిరాశే ఎదురైంది. ఇండియా ఓపెన్ సూపర్ 500 సిరీస్‌లో ఫైనల్ చేరినా చివరకు రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ సింధు 18-21, 21-11, 20-22తో అమెరికా షట్లర్ బీవెన్ జాంగ్ చేతిలో ఓడింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ తుదిపోరులో ఇద్దరు షట్లర్లు విజయం కోసం కడదాకా పోరాడిన తీరు అభిమానులను ఆకట్టుకుంది. గంటా 9 నిమిషాలపాటు జాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో నిర్ణాయక గేమ్‌లో మ్యాచ్ పాయింట్ వద్ద సింధు తప్పిదం చేసి మూల్యం చెల్లించుకుంది. మరోవైపు తీవ్ర ఒత్తిడిలోనూ ఎంతో సంయమనం ప్రదర్శించిన జాంగ్.. కీలకమైన తదుపరి రెండు పాయింట్లు నెగ్గి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. రన్నరప్ సింధుకు రూ. 8.53 లక్షలు, విజేత జాంగ్‌కు రూ. 16.83 లక్షలు లభించాయి. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్ ఫైనలిస్ట్ షి యుకి (చైనా) గెలుచుకున్నాడు. ఫైనల్లో షి యుకి మూడోసీడ్ చౌ టిన్ చెన్ (చైనీస్‌తైపీ)ని కంగుతినిపించాడు. డెన్మార్క్‌కు చెందిన ‘‘మథియాస్ - క్రిస్టియానా’’ జోడీ 21-14, 21-15తో ప్రవీణ్ జోర్డాన్-మెలాతీ (ఇండోనేసియా) జంటపై గెలుపొంది మిక్స్‌డ్ టైటిల్ చేజిక్కించుకుంది. మహిళల డబుల్స్‌లో ఇండోనేసియా ద్వయం గ్రేసియా - అప్రియని రహాయు చాంపియన్‌గా నిలిచింది.

అమ్మాయిలూ సిద్ధం..



- వరల్డ్‌కప్ తర్వాత బరిలోకి మిథాలీసేన
- సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ నేటి నుంచే

కింబర్లే (దక్షిణాఫ్రికా): భారత మహిళా క్రికెట్ ఖ్యాతిని అమాంతం పెంచిన వరల్డ్‌కప్ ముగిసిన ఏడు నెలల విరామం తర్వాత.. మిథాలీరాజ్ సేన మళ్లీ అంతర్జాతీయ క్రికెట్ బరిలో నిలిచింది. దక్షిణాఫ్రికాతో భారత్ మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఐసీసీ మహిళల చాంపియన్‌షిప్ మొదటి రౌండ్‌లో భాగంగా నిర్వహిస్తున్న ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ సోమవారం జరగనుంది. 7న రెండో వన్డే, 10న చివరి మ్యాచ్ నిర్వహిస్తారు. ఈ టోర్నీ ప్రదర్శన ద్వారా 2021 వరల్డ్‌కప్‌నకు నేరుగా అర్హత సాధించే అవకాశం ఇరు జట్ల ముంగిట ఉన్నది. వరల్డ్‌కప్ తర్వాత ప్రపంచ దృష్టిని ఆకర్షించడంతో పాటు అంచనాలు కూడా పెరిగిన నేపథ్యంలో మిథాలీసేనపై బాధ్యత రెట్టింపైంది. ఇక ఈ సిరీస్‌లో ముంబైకి చెందిన 17 ఏళ్ల జెమీమా రోడ్రిగ్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నది. దేశవాళీల్లో భారీ స్కోర్లతో చెలరేగిన ఆమె.. తొలిసారి భారత జట్టులో చోటు దక్కించుకుంది. వరల్డ్‌కప్‌లో జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత జట్టు ప్రొటీస్‌ను 115 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. అయితే సమ ఉజ్జీలుగా ఉన్న ఇరుజట్లకు ఇది కొత్త ఆరంభమని సఫారీ కెప్టెన్ డాన్‌వాన్ నీకెర్క్ తెలిపింది.

ఆ ఇద్దరు ఎక్కడైనా వికెట్లు తీయగలరు

డర్బన్ పిచ్‌కన్నా ఇది కఠినంగా అనిపించింది. భువనేశ్వర్, బుమ్రా చక్కటి ప్రారంభాన్ని అందించగా స్పిన్నర్లు చాహల్, కుల్దీప్ దీన్ని చక్కగా వినియోగించుకున్నారు. నిజానికి వారు ఎలాంటి పిచ్‌పైనైనా బంతిని టర్న్ చేయగలరు. మా ప్రణాళికల ప్రకారమే బ్యాటింగ్ చేసి సిరీస్‌లో మంచి స్థితిలో నిలిచాం

- విరాట్ కోహ్లీ (భారత కెప్టెన్)

చాహల్ చల్

- ప్రొటీస్‌ను వణికించిన యజ్వేంద్ర
- ఐదు వికెట్లతో అదుర్స్
- కుల్దీప్‌కు మూడు వికెట్లు
- రెండో వన్డేలో భారత్ ఘనవిజయం



బౌన్సీ పిచ్‌లకు అడ్డా అయిన సఫారీ గడ్డపై భారత స్పిన్ ద్వయం

చాహల్, కుల్దీప్ మాయ చేస్తున్నారు. అసలు ఆడుతోంది భారత్‌లోనా.. దక్షిణాఫ్రికాలోనా అన్న రీతిలో ఈ మణికట్టు మాంత్రికులు రెండోవన్డేలో గింగిరాలు తిరిగే బంతులతో ప్రత్యర్థి బ్యాటింగ్ ఆర్డర్‌ను పేకమేడలా కూల్చారు. ముఖ్యంగా చాహల్ (5/22) తన వన్డే కెరీర్‌లోనే ఉత్తమ గణాంకాలు నమోదు చేయగా కుల్దీప్ (3/20) మరోసారి రాణించాడు. వీరిద్దరి ధాటికి బెంబేలెత్తిన ప్రొటీస్ ఆటగాళ్లు సొంతగడ్డపై అతి తక్కువ పరుగులకే ఆలౌటైన చెత్త రికార్డును అందుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత స్వల్ప లక్ష్యాన్ని భారత్ ఆడుతూ పాడుతూ ఛేదించడంతో 53 ఓవర్లలోనే ఈమ్యాచ్ ముగియడం విశేషం. ఓపెనర్ ధవన్, కెప్టెన్ కోహ్లీ రెండో వికెట్‌కు అజేయంగా 93 పరుగులు జోడించడంతో భారత్ 2-0 ఆధిక్యంతో పైచేయి సాధించింది.

సెంచూరియన్: ఆరు వన్డేల సిరీస్‌లో టీమిండియా జోరు కొనసాగిస్తోంది. స్పిన్నర్లు యజువేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్ మరోసారి చమక్కున మెరిశారు. డ్రై పిచ్‌పై స్పిన్‌ను రాబట్టిన ఈ జోడీ సంయుక్తంగా ఎనిమిది వికెట్లు తీసి దక్షిణాఫ్రికా పతనాన్ని శాసించింది. దీంతో ఆదివారం జరిగిన రెండో వన్డేలో భారత్ 9 వికెట్లతో ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ప్రొటీస్ 32.2 ఓవర్లలో 118 పరుగులకు ఆలౌట్ అయ్యింది. డుమిని (25), జోండో (25) ఆమాత్రం ఆదుకోకపోయి ఉంటే పరిస్థితి ఇంకా దారుణంగా ఉండేది. భువనేశ్వర్, బుమ్రాలకు చెరో వికెట్ దక్కింది. లక్ష్యఛేదనలో భారత్ 20.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 119 పరుగులు చేసి నెగ్గింది. ధవన్ (56 బంతుల్లో 9 ఫోర్లతో 51 నాటౌట్), కోహ్లీ (50 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 46 నాటౌట్) రాణించారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు చాహల్‌కు దక్కింది. ఆరు వన్డేల సిరీస్‌లో మూడో డే అండ్ నైట్ వన్డే 7న కేప్‌టౌన్‌లో జరుగుతుంది.

సునాయాసంగా...: లక్ష్యం తక్కువే అయినా భారత్ తమ ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించింది. మోర్కెల్ వేసిన తొలి ఓవర్ మూడోబంతినే ముందుకు వచ్చి ఆడిన రోహిత్ (15) మిడ్‌వికెట్ మీదుగా భారీ సిక్స్ బాదాడు. రెండో ఓవర్ నాలుగో బంతికి రోహిత్‌ను కీపర్ క్యాచ్‌గా అంపైర్ అవుట్ ప్రకటించాడు. అయితే వెంటనే రివ్యూ కోరిన రోహిత్ బతికిపోయాడు. ఆ తర్వాత రబాడ వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో రోహిత్ మరో రెండు ఫోర్లు బాదినా ఓ బౌన్సర్‌కు ఫైన్ లెగ్‌లో మోర్కెల్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. 8వఓవర్‌లో రబాడ షార్ట్ పిచ్ బంతిని కోహ్లీ సిక్స్ బాదాడు. అటు ధవన్ వరుస బౌండరీలతో చెలరేగడంతో స్కోరు దూసుకెళ్లింది. ఇదే దూకుడుతో తను 19వ ఓవర్‌లో 49బంతుల్లో అర్ధ సెంచరీ చేశాడు. అయితే విజయానికి మరో రెండు పరుగులు కావాల్సిన దశలో షెడ్యూల్ ప్రకారం ఆ ఓవర్ అనంతరం లంచ్ విరామాన్ని ప్రకటించారు. ఆ తర్వాత 20వ ఓవర్ మేడిన్ కాగా, మరుసటి ఓవర్‌లో కోహ్లీ 2 పరుగులు తీయడంతో మరో 177 బంతులుండగానే జట్టు గెలిచింది.



ధవన్ (51 నాటౌట్)

చాహల్ మాయ: రెగ్యులర్ కెప్టెన్ డుప్లెసిస్ లేని లోటు దక్షిణాఫ్రికాకు మ్యాచ్‌లో స్పష్టంగా కనిపించింది. తొలి వన్డేలో భారత స్పిన్ ధాటిని అతడు దీటుగా ఎదుర్కొని నిలిచాడు. కానీ రెండో వన్డేలో చాహల్, కుల్దీప్ ధాటికి ఆటగాళ్లంతా చిగురుటాకులా వణికారు. ఈ ద్వయం 42 పరుగులు మాత్రమే ఇచ్చి 8 వికెట్లను తీయడంతో కోలుకోలేకపోయారు. ఆరంభంలో భువీ, బుమ్రా బౌలింగ్‌లో ఓపెనర్లు ఆమ్లా (23), డికాక్ (20) ఆచితూచి ఆడారు. పాండ్యా తన తొలి స్పెల్‌లో ధారాళంగా పరుగులిచ్చాడు. అయితే భువీ బౌలింగ్‌లో ఆమ్లా కీపర్ ధోనీకి క్యాచ్ ఇవ్వడంతో పది ఓవర్లపాటు క్రీజులో ఉన్న ఈ జోడీ మధ్య 39 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆమ్లా డీఆర్ఎస్‌కు వెళ్లినా ఫలితం లేకపోయింది. ఇక చాహల్ రాకతో వారి పతనం ప్రారంభమైంది. 13వ ఓవర్ చివరి బంతికి డికాక్‌ను పెవిలియన్ చేర్చాడు. ఆ మరుసటి ఓవర్ తొలిబంతికి మార్క్‌రమ్, ఐదోబంతికి మిల్లర్‌లను కుల్దీప్ అవుట్ చేయడంతో పరుగులేమీ చేయకుండానే 3వికెట్లు కోల్పోయింది. 51 పరుగులకు 4 వికెట్లు కోల్పోయిన దశలో డుప్లెసిస్ స్థానంలో జట్టులోకి వచ్చిన జోండో, డుమిని కొద్దిసేపు పోరాడారు. ఐదో వికెట్‌కు 48 రన్స్ జోడించాక 7వ ఓవర్‌లో జోండోను చాహల్ పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత డుమిని, మోర్కెల్‌ను కూడా అతను ఎల్బీగా అవుట్ చేశాడు. అటు కుల్దీప్, బుమ్రా కూడా చెరో వికెట్ తీయడంతో 11 పరుగుల వ్యవధిలో చివరి ఐదు వికెట్లను కోల్పోయింది.

స్కోరు బోర్డు

దక్షిణాఫ్రికా: ఆమ్లా (సి) ధోనీ (బి) భువనేశ్వర్ 23, డికాక్ (సి) పాండ్యా (బి) చాహల్ 20, మార్క్‌రమ్ (సి) భువనేశ్వర్ (బి) కుల్దీప్ 8, డుమిని (ఎల్బీ) చాహల్ 25, మిల్లర్ (సి) రహానె (బి) కుల్దీప్ 0, జోండో (సి) పాండ్యా (బి) చాహల్ 25, మోరిస్ (సి) భువనేశ్వర్ (బి) చాహల్ 14, రబాడ (ఎల్బీ) కుల్దీప్ 1, మోర్కెల్ (ఎల్బీ) చాహల్ 1, తాహిర్ (బి) బుమ్రా 0, షమ్సీ (నాటౌట్) 0, **ఎక్స్‌ట్రాలు 1; మొత్తం: 32.2 ఓవర్లలో 118 ఆలౌట్. వికెట్‌పతనం:** 1-39, 2-51, 3-51, 4-51, 5-99, 6-107, 7-110, 8-117, 9-118. **బౌలింగ్:** భువనేశ్వర్ 5-1-19-1, బుమ్రా 5-1-12-1, పాండ్యా 5-0-34-0, చాహల్ 8.2-1-22-5, కుల్దీప్ 6-2-20-3, జాదవ్ 3-0-11-0.

భారత్: రోహిత్ (సి) మోర్కెల్ (బి) రబాడ 15, ధవన్ (నాటౌట్) 51, కోహ్లీ (నాటౌట్) 46, **ఎక్స్‌ట్రాలు 7; మొత్తం: 20.3 ఓవర్లలో 119/1. వికెట్‌పతనం:** 1-26. **బౌలింగ్:** మోర్కెల్ 4-0-30-0, రబాడ 5-0-24-1, మోరిస్ 3-0-16-0, తాహిర్ 5.3-0-30-0, షమ్సీ 3-1-18-0.

ఐసీసీ అండర్-19 జట్టులో ఐదుగురు భారత కుర్రాళ్లు

దుబాయ్: ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ జట్టులో మొత్తం ఐదు స్థానాలను భారత యువ ఆటగాళ్లు దక్కించుకున్నారు. యువ ప్రపంచకప్ ముగిసిన అనంతరం ఐసీసీ తమ జట్టును ఆదివారం ప్రకటించింది. ఇందులో భారత్ నుంచి ముగ్గురు బ్యాట్స్‌మెన్, ఇద్దరు బౌలర్లు స్థానం సంపాదించారు. కెప్టెన్ పృథ్వీ షా, మన్‌జోత్ కల్రా, శుభ్‌మన్ గిల్, స్పిన్నర్ అనుకూల్ రాయ్, పేసర్ కమలేష్ నాగర్‌కోటి ఈ ఘనతను అందుకున్నారు. ఐసీసీ జట్టులో ఆరు దేశాలకు చెందిన యువ ఆటగాళ్లకు చోటు లభించింది. మొత్తంగా భారత్‌కు 5, సౌతాఫ్రికాకు 3, న్యూజిలాండ్, అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, వెస్టిండీస్ ఒక్కొక్క స్థానం దక్కించుకున్నాయి. దక్షిణాఫ్రికా కెప్టెన్ రేనార్డ్ వాన్ టాండర్ జట్టుకు సారథిగా ఎంపికయ్యాడు. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్ అలిక్ అథానజె 12వ ఆటగాడిగా ఎంపికవడం గమనార్హం.

జట్టు (బ్యాటింగ్ ఆర్డర్ ప్రకారం): పృథ్వీ షా, మన్‌జోత్ కల్రా, శుభ్‌మన్ గిల్ (ఇండియా), ఫిన్ అలెన్ (న్యూజిలాండ్), రేనార్డ్ వాన్ టాండర్ (దక్షిణాఫ్రికా-కెప్టెన్), వాండిలె మక్వేటు (దక్షిణాఫ్రికా - వికెట్‌కీపర్), అనుకూల్ రాయ్, కమలేష్ నాగర్‌కోటి (ఇండియా), గెరాల్డ్ కోట్జీ (దక్షిణాఫ్రికా), ఖైస్ అహ్మద్ (అఫ్ఘానిస్థాన్), షహీన్ అఫ్రీది (పాకిస్థాన్). 12వ ఆటగాడు: అలిక్ అథానజె(వెస్టిండీస్).

అలాగైతే.. ఒలింపిక్స్‌లో బాక్సింగ్‌ను నిషేధిస్తాం

ఐఓసీ హెచ్చరిక

పాంగ్‌చ్యాంగ్ (దక్షిణకొరియా): అంతర్జాతీయ అమెచ్యూర్ బాక్సింగ్ సంఘం (ఏఐబీఏ) పనితీరుపై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ఆగ్రహం వ్యక్తం జేసింది. రియో ఒలింపిక్స్ బాక్సింగ్ పోటీల్లో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై విచారణకు ఆదేశించింది. అవి నిజమని తేలితే 2020 టోక్యో ఒలింపిక్స్ నుంచి బాక్సింగ్‌ను నిషేధిస్తామని ఆదివారం ఇక్కడ జరిగిన ఐఓసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం అనంతరం హెచ్చరించింది.

ఆంధ్ర x రాజస్థాన్

- విజయ్ హజారే టోర్నీ నేటి నుంచి

చెన్నై: దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే టోర్నీ సోమవారం మొదలవనుంది. చెన్నైలో జరిగే గ్రూప్-సి మ్యాచ్‌లో రాజస్థాన్‌తో ఆంధ్ర జట్టు తలపడనుంది. హనుమ విహారి సారథ్యంలో బరిలోకి దిగనున్న ఆంధ్ర మెరుగైన ఆటతీరును ప్రదర్శించాలని పట్టుదలగా ఉంది. మరో మ్యాచ్‌లో గుజరాత్‌తో తమిళనాడు పోటీ పడనుంది. టీమిండియా ఆటగాళ్లు మురళీ విజయ్, అశ్విన్ జట్టులో ఉండడంతో తమిళనాడును ఫేవరెట్‌గా పరిగణిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగే మరోమ్యాచ్‌లో సర్వీసెస్ జట్టుతో హైదరాబాద్ ఆడనుంది. అంబటి రాయుడుపై రెండు మ్యాచ్‌ల నిషేధం ఉండడంతో అతనిస్థానంలో అక్షత్‌రెడ్డి హైదరాబాద్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.

మోమినుల్ మరో శతకం

లంకతో బంగ్లా తొలి టెస్టు డ్రా



చిట్టగాంగ్: పరుగుల మోత మోగిన బంగ్లాదేశ్ - శ్రీలంక తొలి టెస్టు ఫలితం తేలకుండానే ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ మోమినుల్ హక్ (105) సెంచరీతో విజృంభించడంతో పాటు లిటన్ దాస్ (94) సత్తా చాటడంతో ఆతిథ్య బంగ్లా ఈ మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 81/3తో ఆఖరి రోజైన ఆదివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన బంగ్లా ఆట చివరకు ఐదు వికెట్లకు 307 పరుగులు చేసింది. కాగా, తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా 513 పరుగులు చేయగా.. లంక 713/9 స్కోరు వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు ఈ నెల 8న మీర్పూర్‌లో మొదలవుతుంది.

2 పరుగుల కోసం 40 నిమిషాల బ్రేక్

119 పరుగుల లక్ష్యం కోసం బరిలోకి దిగిన భారత్ విజయానికి మరో రెండు పరుగుల దూరంలో అంపైర్లు లంచ్ విరామం ప్రకటించడం అందరినీ విస్మయానికి గురిచేసింది. అయితే వారు ఐసీసీ నిబంధనలను అనుసరించే బ్రేక్ ప్రకటించినా రెండు పరుగుల కోసం 40 నిమిషాలపాటు ఆటగాళ్లు, ప్రేక్షకులు వేచి చూడాల్సి వచ్చింది. కానీ కామెంటేటర్స్, క్రికెట్ నిపుణులు ఈ తీరుపై విమర్శలు గుప్పించారు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 32.2 ఓవర్లలోనే ముగియడంతో భారత జట్టు వెంటనే తమ ఇన్నింగ్స్‌ను ఆరంభించింది. ఆ తర్వాత 19 ఓవర్లలో భారత్ వికెట్ నష్టానికి 117 పరుగులు చేయగా రూల్స్ ప్రకారం అంపైర్లు మ్యాచ్‌ను ఆపారు. కానీ కేవలం 2 పరుగుల కోసం అంతసేపు విరామం ప్రకటించడం అందరినీ అసహనానికి గురి చేసింది. కెప్టెన్ కోహ్లీ కూడా అసంతృప్తితో క్రీజును వదిలాడు. ఇక ఈ ప్రహసనంపై సోషల్ మీడియాలో తెగ కామెంట్స్ వినిపించాయి.

ఒక మ్యాచ్‌లో మూడు అంత కన్నా ఎక్కువ వికెట్లు తీసిన రెండో స్పిన్ ద్వయం చాహల్, కుల్దీప్. అంతకుముందు హూపర్, అర్థర్టన్ (విండీస్, 1999) ఆరు వికెట్లు సాధించారు.

2

దక్షిణాఫ్రికా గడ్డపై ఐదు అంత కన్నా ఎక్కువ వికెట్లు పడగొట్టిన రెండో భారత వన్డే బౌలర్‌గా చాహల్. నెహ్రా (6) ముందున్నాడు.

కరాటే చాంపియన్ భారత్



భారత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న సినీ నటుడు సుమన్

విశాఖపట్నం(స్పోర్ట్స్): స్థానిక పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో ఆతిథ్య భారత్ చాంపియన్‌గా నిలిచింది. భారత జట్టు మొత్తం 275 పాయింట్లతో ప్రథమస్థానంలో నిలిచి విజేత ట్రోఫీని కైవసం చేసుకుంది. నేపాల్, శ్రీలంక జట్టు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. వెటరన్ వ్యక్తిగత విభాగంలో భారత ఆటగాడు ఇంతియాజ్ అలీ రజతం దక్కించు కున్నాడు. ముగింపు కార్యక్రమానికి సినీ నటుడు, కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి సుమన్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు ట్రోఫీలు అందజేశారు. 2020 ఒలింపిక్స్‌లో కరాటేను క్రీడాంశంగా ప్రవేశపెడుతున్నారన్న వార్తల నేపథ్యంలో విశ్వక్రీడల్లో సత్తాచాటేందుకు యువ ఆటగాళ్లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

వెదరాల్డ్ మెరుపు శతకం



స్ట్రయికర్స్‌దే బిగ్‌బాష్ లీగ్ ట్రోఫీ

అడిలైడ్: జేక్ వెదరాల్డ్ (70 బంతుల్లో 9 ఫోర్లు, 8 సిక్సర్లతో 115) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగడంతో బిగ్‌బాష్ లీగ్‌లో అడిలైడ్ స్ట్రయికర్స్ టైటిల్‌ను కొల్లగొట్టింది. వెథరాల్డ్ మెరుపు సెంచరీకి తోడు, పీటర్ సీడిల్ (4-1-17-3) అద్భుత బౌలింగ్‌తో విజృంభించడంతో ఆదివారం జరిగిన ఫైనల్లో స్ట్రయికర్స్ 25 పరుగుల తేడాతో హోబర్ట్ హరికేన్స్‌ను ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన అడిలైడ్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లకు 202 పరుగుల భారీ స్కోరు చేసింది. వెదరాల్డ్‌తో పాటు కెప్టెన్ ట్రావిస్ హెడ్ (29 బంతుల్లో 2 ఫోర్లు, సిక్సర్‌తో 44 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. భారీ లక్ష్యఛేదనలో ఓవర్లన్నీ ఆడిన హరికేన్స్ 5 వికెట్లకు 177 పరుగులు మాత్రమే చేసి ఓడిపోయింది. మాథ్యూ షార్ట్ (68), సారథి జార్జ్ బెయిలీ (46) పోరాటం వృథా అయింది. స్ట్రయికర్స్ బౌలర్ పీటర్ సీడిల్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని దెబ్బకొట్టాడు. వెదరాల్డ్ ‘మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్’గా, మాథ్యూ షార్ట్ ‘మ్యాన్ ఆఫ్ ద సిరీస్’గా నిలిచారు.


www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
సోమవారం 5-2-2018

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

ఎద్దుల బండిని ఢీకొన్న మినీలారీ.. రైతు దంపతులతో పాటు కుమార్తె దుర్మరణం 8

అమీ తుమీ!

పార్లమెంటులో నిరసన గళం.. టీడీపీపీ నిర్ణయం



కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్న అసంతృప్తితో ఉన్న తెలుగుదేశం పార్టీ తన స్వరం పెంచుతోంది. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిచేసే విషయంలో కేంద్రం చొరవ తీసుకోని పక్షంలో అమీ తుమీ తేల్చుకోవడానికి సిద్ధమవుతోంది. పార్లమెంటు వేదికగా బహిరంగ నిరసన తెలపాలని పార్లమెంటరీ పార్టీ సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది.



తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎంపీలు

ఉభయ సభల్లో బహిరంగ నిరసన

బడ్జెట్‌లో అన్యాయంపై పార్టీలో సుదీర్ఘ చర్చ.. తొలిసారి ఘాటు నిర్ణయం

నేడు బీజేపీ అధిష్ఠానం వద్దకు టీడీపీ బృందం.. స్పందనను బట్టి ముందుకు

సానుకూల నిర్ణయం రాకుంటే పార్లమెంటులో వేడి పుట్టించేందుకు రెడీ

అమరావతి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో నవ్యాంధ్రకు జరిగిన అన్యాయంపై గళమెత్తేందుకు అధికార తెలుగుదేశం సిద్ధమవుతోంది. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారమిక్కడ జరిగిన టీడీపీపీ భేటీలో ఈ దిశగా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అవసరమైతే పార్లమెంటు ఉభయ సభల్లో బహిరంగంగానే నిరసనలకు దిగాలని సమావేశం నిర్ణయించింది. కేంద్రంలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం.. సంకీర్ణ ప్రభుత్వంపై బహిరంగంగా అసంతృప్తి ప్రకటించాలన్న నిర్ణయం తీసుకోవడం ఈ నాలుగేళ్లలో ఇదే ప్రథమం. గతంలో ప్రధానిని, మంత్రులను కలిసి అంతర్గతంగా ఒత్తిడి తేవడానికే పరిమితమైన ఆ పార్టీ ఇప్పుడు వ్యూహం మార్చి ఉభయ సభల్లో వేడి పుట్టించడం ద్వారా కేంద్రానికి సెగ తగిలేలా చేయాలని నిర్ణయించింది. ఇక ఈ నెలలో పార్లమెంటు సమావేశాలు 4 రోజులే జరగనున్నాయి. ఇందులోనూ బీజేపీ సిట్టింగ్ ఎంపీ చనిపోవడంతో సోమవారం సెలవిచ్చారు. మంగళవారం నుంచి ఉభయ సభలు కొనసాగుతాయి. టీడీపీ ఎంపీలు పార్లమెంటులో నిరసన తెలిపే సమయంలో పార్టీకి చెందిన కేంద్ర మంత్రులూ భాగస్వాములు కావాలా వద్దా అన్న దానిపై టీడీపీపీలో కొంత చర్చ జరిగింది. మంత్రులు నిరసనలో

మిగతా 8వ పేజీలో...

మాటలు కాదు.. కేంద్రం చేతల్లో చూపాలి

అన్యాయం జరిగిన పార్లమెంటులోనే న్యాయం జరగాలి 13

హామీల బాధ్యత కేంద్రానిదే.. ప్రభుత్వాలు మారినా బాధ్యత మారదు

ఒత్తిడి పెంచితే కేసులు పెడతారా?.. పెట్టనివ్వండి.. నేనూ సిద్ధం: బాబు

చంద్రబాబుకు రాజ్‌నాథ్ ఫోన్.. తొందరపడొద్దని సూచన

ముందస్తు లేదు: జైట్లీ 20

మెడికల్ హబ్‌గా అమరావతి

రోగమేదైనా ఇక్కడే చికిత్స 7

హైదరాబాద్ వెళ్లేవారి సంఖ్య తగ్గుముఖం

కొలువుదీరుతున్న ప్రముఖ ఆస్పత్రులు

30% ఓపీ.. 80% ఐపీ వృద్ధి

వివిధ

సాహిత్య వేదిక vividha@andhrajyothy.com

మధ్యతరగతి సాహిత్యంపై చిన్నచూపెందుకు?

'పెంపకపు మమకారం' కథ 1949లో కాళీపట్నం రామారావు రాసారు. ఈ కథని ఏ ప్రయోజనం సాధించలేని కథ అని 'నేనెందుకురాసేను?' అనే వ్యాసంలో 1963-64లలో రచయిత రాసారు. రచయితలోని మార్పు తరవాతి కథలకి కారణమయిందని చాలామంది విశ్లేషణ. ఇదే కథకి ప్రయోజనం గురించి 2016లో కల్యాణి వ్యాసం రాసారు. అరవై ఏళ్ల క్రితంతో పోల్చుకుంటే సమాజ శాస్త్ర పరంగానూ, మానసిక శాస్త్రపరంగానూ కూడా- ఈనాడు మనకు మరింత సమాచారం అందుబాటులో ఉంది. ఆ కారణంచేతా, స్త్రీవాద దళితవాదాల వంటి సాధనాల చేతా- జీవితపు సంక్లిష్టతలను అర్థం చేసుకోడంలో ఈ కథను ఆనాడు చదివిన వారి కంటే ఈతరం వారు మరింత సమర్థులౌతారని నా నమ్మకం. అంటారామె. ఒకే కథని గురించి అభిప్రాయంలో ఈ మార్పు ఎందుకు వచ్చింది? ఎలా అర్థం చేసుకోవాలి?

***

తెలుగు పత్రికలు కథా ప్రచురణ ఆరంభించినప్పటి నుంచీ వెలువడిన కథలు ఎక్కువశాతం స్వీయానుభవాలే. దాదాపు లక్ష కథలు పైపైన తడిమితే నేను గ్రహించిన విషయం ఇది. వీరిలో కొందరు మాత్రమే రచయితలుగా తమనితాము మెరుగు పరుచుకున్నారు. సంపుటాలు వేసుకున్నారు. 18వేల కథలు మాత్రమే- అయిదవ వంతుకన్న తక్కువ- గ్రంథస్థమయాయి. విమర్శకులు వీరి సాహిత్యాన్నే ప్రధానంగా చర్చించారు. ఈ 80వేల కథలతో సహా 90శాతం కథలు మధ్యతరగతి కథలే.

తమకి తెలిసిన జీవితాలతోనూ, వ్యక్తులతోనూ, తాము సృష్టించగలిగిన సన్నివేశాలతోనూ కథకులు రాసేవారు. పాఠకులు చదివి తమని తాము అందులో చూసుకునేవారు. కథకులూ, పాఠకులూ ఆనాటికి ఒకే జీవితానికి చెందినవారు. సాధారణమైన మంచిని ప్రబోధించేవారు. మనసుని కరిగించగలిగితే జాలినీ, కరుణనీ పుట్టించగలిగితే పాఠకుల నుంచి చప్పట్లు లభించేవి. సాటి కథకులు ఇలా మెచ్చుకోళ్లు పొందుతూంటే యువ రచయిత సాధారణంగా ఆరకమైన ప్రయత్నం చేస్తాడు. అలాగే తనూ చేసానని కారా చెప్పారు.

తెలుగు సాహిత్యానికి సంబంధించిన సాధారణ అంశం మధ్యతరగతి జీవిత చిత్రణపై చులకన. మరో చులకన నగర జీవిత చిత్రణ. తమ జీవితంగురించి తాము చెప్పుకోటం ఒకనాడు చులకనగా చూడబడింది. అది ప్రయోజనరహితమైనదని తీర్మానించబడింది. ఏ ప్రయోజనమూ సాధించని కథ అనటంలో కారాపై ఈ ప్రభావం ఉందని నాకనిపిస్తుంది.

వంటింటి నుంచి తెలుగు కథని వీధిలోకి తీసుకువచ్చారంటారు శాస్త్రిగారు. అయ్యయ్యో కథలు చుచ్చుచ్చూ కథలూ అన్నారు. ఈ అభిప్రాయాలన్నీ వస్తు సంబంధితాలే. మధ్యతరగతి జీవితంలో సెంటిమెంటు, సొంత గోల, అంగలార్చటం, అయ్యోఅయ్యో అనటం తప్ప మార్పుకి దోహదం చేసే ఆలోచనలు ఉండవు. ఒకవేళ ఉన్నా అది ఆచరణలోకి రాదు. ఒకవేళ వచ్చినా అది కుటుంబపరిధి దాటదు. ఈ అభిప్రాయం బలంగా ఉండేది. దీనికి ఒక కారణం వర్గసమాజంలో మధ్యతరగతి పాత్ర గురించిన ఆలోచనలు. ముఖ్యంగా భారతదేశపు మధ్యతరగతి గురించి వామపక్షీయుల పరిశీలనలు.


మధ్యతరగతి అనే పదం middle class అనే ఆంగ్లపదంకి అనువాదం. ఈ మిడిల్ క్లాస్ అనే పదం యూరప్ దేశాలలో పుట్టింది. పుట్టిన కొత్తలో lordsకీ serfsకీ మధ్యలో ఏర్పడిన వర్గాన్ని సూచించేది. వీరిలో వ్యాపారులు, చేతివృత్తులవాళ్లు (artisans) ఉండేవారు. వీరినే Bourgeoisie అనేవారు మొదట్లో. రాజభవనాల చుట్టూ(bourg) నివాసాలు ఏర్పరచుకునేవారు అనేది ఈ పదానికి వ్యుత్పత్తి అర్థం. వీరినే చాలాకాలం వరకూ middle class అనేవారు. వీరు కోరుకున్న విముక్తినే ఫ్రెంచి విప్లవం సాధించింది. పారిశ్రామిక విప్లవానంతరం మార్క్స్ వీరిని ఉత్పత్తి సాధనాల స్వంతదార్లుగా వర్గీకరించాక Bourgeoisieని ఉన్నత వర్గం అన్నాడు. ఉత్పత్తి సాధనాలతో గుంపులకి ఉండే సంబంధాల ప్రాతిపదికపై మార్క్స్ వర్గీకరణ చేసాడు. ఉత్పత్తి సాధనాలపై ఏ హక్కు లేకుండా శ్రమని మాత్రం అమ్ముకునే వారిని శ్రామికవర్గం అన్నాడు. పెద్ద జీతగాళ్లనీ చిన్ని వ్యాపారులనీ మధ్యతరగతి అన్నాడు. ప్రస్తుతం ఆర్థిక స్థాయి(ఆదాయం)ని బట్టి మానవ సమూహాలను వర్గీకరించుతున్నారు. ఈ వర్గీకరణకి ఆద్యులు పెట్టుబడిదారీ వ్యవస్థలోని ఆర్థిక శాస్త్రవేత్తలు. మార్క్స్ వర్గీకరణను అనుసరించి భారతదేశంలో వర్గాలను గుర్తించబోయారు భారతదేశపు కమ్యూనిస్టులు. ఆనాటికి భారతదేశం వలసపాలనలో ఉంది. కంపెనీ పాలన పోయి నేరుగా ఆంగ్లప్రభుత్వ పాలన ఆరంభమయింది. పశ్చిమ దేశాలలో పారిశ్రామికీకరణ వల్ల మధ్యతరగతి ఏర్పడింది. మన దేశంలో వలసపాలనలో పారిశ్రామికీకరణ ఆరంభమయింది. అక్కడ స్వదేశీ, విదేశీ (వలస) పెట్టుబడిదారులు లేరు. మనదేశంలో సాంప్రదాయకంగా సంపన్నులైన వర్తకులు తర్వాత బడా భూస్వాములూ పారిశ్రామికీకరణలో పాల్గొన్నారు. ఈ పారిశ్రామికీకరణతో సంబంధం లేకుండానే కంపెనీపాలన అవసరాలమేరకు ఒక రకమైన మధ్యతరగతి ఏర్పడసాగింది. వారి ప్రధాన ఆదాయ వనరు ఆంగ్లవిద్య. జీతగాళ్లుగా చేరి పట్నవాసాలకు తరలి వచ్చే ఈ సమూహం నుంచే సంస్కర్తలూ, సాహిత్యకారులూ పుట్టారు. వీరిలో పుట్టిన స్వాతంత్ర్యాకాంక్షే రాజకీయ స్వాతంత్ర్యానికి దారితీసింది.

మన దేశంలో అంతస్థుల దొంతరగా సామాజిక విభజన వేల సంవత్సరాలుగా అమల్లో ఉంది. ఈ దొంతరకి రెండు రూపాలున్నాయి. వర్ణం, కులం. మనం సులువుగా అర్థం చేసుకుందుకు వలస పాలనలోని మధ్యతరగతి(తొలి) అనీ, పారిశ్రామికీకరణానంతరం మధ్యతరగతి(మలి) అనీ అందాం. తొలి మధ్యతరగతి అగ్రవర్ణస్థులతోనే ప్రధానంగా రూపొందింది. వీరిలో ముందుగా పట్నాలు చేరి వెనకేసుకున్నవారు ఎగువ మధ్యతరగతిగానూ తర్వాత పట్నాలకి తరలివచ్చేవారు దిగువ మధ్యతరగతీ అయారు. యూరోపీయ తొలి మధ్యతరగతికీ భారతదేశపు తొలి మధ్యతరగతికీ కొన్ని పోలికలూ ఉన్నాయి. తేడాలూ ఉన్నాయి. ప్రధానమైన పోలిక ఏమిటీ అంటే సాధారణ విద్య. తేడా ఏంటంటే వారి విద్య వర్తకం నుంచి వ్యాపారం వైపు మరలటానికీ, రాచరికం నుంచి గణతంత్రం వైపు మారటానికి కావలసిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి సామాజిక విలువలు ప్రబలమయేవిధంగా రూపొందింది. వీరికి విద్య వలస పాలకుల వద్ద విధేయంగా పనిచేసే పద్ధతిలో అందించబడింది. అక్కడి తొలి మధ్యతరగతి వాస్తవానికి మార్పుని కోరింది, సాధించింది. ఉత్పత్తి సాధనాలను స్వంతం చేసుకుంది. ఇక్కడి తొలి మధ్యతరగతి కూడా కోరింది మార్పునే. ఇది అధికార బదిలీని మాత్రం కోరింది. ఒక జాతి పాలకుల వద్ద మరో జాతి గుమస్తాలుగా ఉన్న స్థితి ఇది. ఈ స్థితిలోని వివక్షని అనుభవించిన 'వ్యక్తి'లో ప్రేరేపించబడేది "ఆత్మగౌరవం". ఈ ఆత్మగౌరవానికి లక్ష్యం అదికారులు తెలుపు నుంచి నలుపు కావటం. దీనిని రెచ్చగొట్టటానికి అవసరమయింది గత వైభవం. ఇదే స్వాతంత్ర్యాకాంక్షగా ప్రకటితమయింది. రాజకీయస్వాతంత్ర్యాన్ని సాధించింది. తమ విధేయతని వలస మదుపరుల నుంచి జాతీయ మదుపరులకి మార్చుకుంది ఈ మధ్యతరగతి. (సహజంగానే ఈనాడు అది అంతర్జాతీయ మదుపరులకి విధేయంగా మారింది.) ఈ పరిస్థితిలో మార్క్స్ వర్గీకరణకోసం ప్రయత్నించిన భారతీయ కమ్యూనిస్టులు పారిశ్రామిక రంగంలోని వర్గాలతో బాటు మొత్తం జనాభాను వర్గీకరించటానికి చాలా మల్లగుల్లాలు పడ్డారు. ఉత్పత్తిసాధనాలను కైవశం చేసుకోడంలో శ్రామిక వర్గానికి ఉన్న అనివార్యత మధ్యతరగతికి లేదని మార్క్స్ పరిశీలన. కనక వారు వర్గ సమాజాన్ని కూలగొట్టే ఆచరణలో ఒక్కోమారు ఉదాసీన వైఖరీ, ఒక్కోమారు అనుకూల వైఖరీ ఒక్కోమారు తిరోగమన వైఖరీ అవలంబిస్తారని సూత్రీకరించాడు. విద్య వల్ల ఆధునికత, వృత్తివల్ల లేదా వర్గసమాజంలో తమ స్థాయి వల్ల మార్పు(విప్లవం) పట్ల తటస్థ వైఖరీ తొలిమధ్యతరగతిలో భారతీయ కమ్యూనిస్టులు గమనించారు. అదే పారిశ్రామికీకరణ మధ్యతరగతి లక్షణాలుగా నిర్ధరించారు. అదే క్రమంగా సాహిత్యంలో మధ్యతరగతి జీవిత చిత్రణ ప్రయోజనం లేనిదనే భావనకి దారి తీసింది. ఈ ప్రభావం 'పెంపకపు మమకారం' వంటి కథలను ఏప్రయోజనం లేని కథగా రచయితే భావించటానికి దారితీసింది.

***

తమగురించి తాము చెప్పుకోవాలనేది అస్తిత్వవాద సాహిత్యపు సాధారణాంశం. తాము మాత్రమే చెప్పుకోవాలనేది అతివాద లక్షణం. ఈ చెప్పుకునేవారు ఎవరు? కులం, వర్ణం, లింగం దృష్ట్యా వీరు మనదేశపు సామాజికపరిణామక్రమంలో వేలాది సంవత్సరాలుగా వివక్షకి లోనైనవారే. ఆధిపత్య బాధితులే. దోపిడీ, పీడనలకి భారతీయ సమాజంలోని ఈ ప్రత్యేక వివక్ష ఒక ప్రధానవాహిక అయిందన్న వామపక్ష పరిశీలనతో నాకు పూర్తి ఏకీభావం ఉంది. అయితే ఈనాటి సాహిత్యంలో కూడా చదువరులూ రచయితలూ మధ్యతరగతికి చెందినవారే. అక్షరాస్యత ప్రధానార్హత ఐన సాహిత్యంలో ఎక్కువగా పాల్గొనేది ఎప్పుడూ మధ్యతరగతే. వీరి రచనా కౌశల్యానికి, స్థితిగతుల విశ్లేషణకి కారా వంటి రచయితలు తమ గురించి తాము రాసుకున్న 'పెంపకపు మమకారం'వంటి రచనలు ఉపయోగపడతాయన్న కల్యాణిగారి అభిప్రాయం స్వాగతించదగ్గది. మధ్యతరగతి అన్న పదానికి సాహిత్యంలో ఉన్న తక్కువచూపు తగినదేనా అని ఆలోచించాలి.

■ వివిన మూర్తి
vivinamurthy@gmail.com



కవిత్వం దివినీ, భువినీ కదిలిస్తుంది



"ఆమని పొగమంచు అందాన్నీ, శరచ్చంద్రుని మనోహరత్వాన్నీ, పూల రంగుల్నీ, పక్షుల పాటల్నీ మాటల్లో వర్ణించడమే కాదు, కవిత్వం దివినీ, భువినీ కదిలిస్తుంది; దేవతల్ని స్పృశిస్తుంది; మానవుల నైతిక స్పృహను బలీయం చేస్తుంది; ఈ లోకంలో క్రమబద్ధతకు దోహదం చేస్తుంది. కవిత్వం ద్వారా పాలకులు తమ ప్రజలకు అవగాహన కలిగిస్తారు. కవిత్వం ద్వారా ప్రజలు తమ పాలకులకు సూచనలు చేస్తారు. కవిత్వం వర్ణభరితంగా కనిపించినప్పటికీ, నైతికపాఠగర్భితంగా ఉంటుంది" అంటాడు కి నొ త్సురయుకి.

కి నొ త్సురయుకి (872?-945) ప్రఖ్యాత జపనీయ కవి. చైనీయ, జపనీయ మహాగ్రంథాల్ని అధ్యయనం చేసిన పండితుడు. 905 ప్రాంతంలో రూపొందిన జపనీయ కవితా సంకలనం 'కొకిన్‌వకషూ' సంకలనకర్తల్లో ఒకడు. పీఠిక ఆయనే రాసినందువల్ల ప్రధాన సంకలనకర్త అయివుంటాడని విమర్శకుల అభిప్రాయం. మచ్చుకి త్సురయుకి కవితలు మూడు:



1 బస చూసుకుని
వసంతకాలపు పర్వతప్రాంతంలో
నిదురించిన రాత్రి
కలలో కూడా
పూలు రాలాయి



2 గతంలో లాగే
నువ్వు
పుష్పించి పరిమళిస్తున్నావు
కానీ నేను
నిన్ను నాటినవాడి కోసం చూస్తున్నాను



3 తాళలేని తలపులతో
ప్రియురాలి చెంతకు వెళుతుంటే
హేమంతరాత్రి
ఏటిగాలి చలిలో
చిదొరి పిట్టల అరుపులు

■ గాలి నాసరరెడ్డి

ఏరుదాటిన కెరటం



ఆ రోజు-
తెలతెలవారే వేళ
లోకం తలుపు ఓరవాకిలిగా వేసి
మీరు ఎక్కడికి వెళ్లారు చెప్మా!

మాయ కాదు; మర్మం లేదు;
అంతా కళ్లెదుట జరిగినదే!
శ్మశానంలో చితాభస్మావశేషాల్ని
పక్కపొలంలోకి విసిరేసి వచ్చేశాక...
చెట్టు నించి కాయను తెంపినప్పుడు
బహుశా,
చెట్టుకొమ్మకి కలిగే నొప్పి...
ఇంతే జ్ఞాపకం!

***

తెల్లవారుజాము లేచీకటిలో
గుత్తంగా నందివర్ధనం చెట్టు విరగబూసినట్టు
ఆ నవ్వు గుర్తు;
ఊరు కాలువ వంపులో
కార్తీక మాసపు దొప్ప దీపాల్లాగ
ఆ పాఠాల మెరుపులు గుర్తు;
అలవికాని కోపం వచ్చినప్పుడు
ఆ పులికళ్ల పదును గుర్తు;
"ఏమయ్యా!"-- అంటూ పిలిచే
ఆ మిత్ర వాత్సల్యం గుర్తు;

***

కొండరాళ్ల మీద నుంచి
వర్షధారలు జారిపోయినట్టు
ఎన్నేళ్లు గడిచాయో కదా!
అయినా--
కొండగొప్పు మట్టి చుట్టూ
మొలిచిన పచ్చని గడ్డిపువ్వులాంటి
మీ జ్ఞాపకాలు!
జీవితంలో మీరు వదిలేసిన
ఖాళీలు పూరించడానికో,
మీ ప్రేమ వైఫల్యాలు, భగ్న స్వప్నాలూ,
తనివి తీరని లోకాలోకనాలూ;
సమీక్షించడానికో బహుశా
నా యీ కొడుకుతనం!

***

అంతే కదా!
మీరెక్కడికి వెళ్లినట్టు?
పునర్జన్మ నిజమైతే
"ఏమయ్యా!" అంటూ
ఎవరి బుజం మీద చెయ్యి వేసి
నడిపిస్తున్నారో కదా!!

(నాన్నగారి స్మృతికి)

■ ఇంద్రగంటి శ్రీకాంతశర్మ

ముద్దుకృష్ణ 'అశోకం'

సామినేని ముద్దుకృష్ణ ఫిబ్రవరి 7, 1899న జన్మించారు. వీరు నాటక కర్త, పత్రికా సంపాదకులు. 'జ్వాల' పత్రికకు సంపాదకుడిగా సామాజిక చైతన్యానికి ఎన్నో వ్యాసాలు, సంపాదకీయాలు రాసారు. వీరు సంకలనం చేసిన 'వైతాళికులు' ప్రసిద్ధి చెందింది. వీరు 'టీకప్పులో తుఫాను', 'అనార్కలి' వంటి నాటకాలు రాసారు. పౌరాణిక ఇతివృత్తం తీసుకుని హేతువాద దృక్పథంతో రచించిన నాటకం 'అశోకం'.

ముద్దుకృష్ణ అనేక భాషలలోని రామకథలను తులనాత్మక విశ్లేషణ చేసారు. దీనివల్ల రామాయణం పట్ల నిర్దిష్టమైన అభిప్రాయాలు ఏర్పడ్డాయి. ఆ భావజాలానికి అక్షరరూపమే వీరి 'అశోకం'. ప్రజలలో భావ విప్లవాన్ని తీసుకురావడం కోసం వీరు రామకథలో మార్పులు చేసారు. రాముడు, సీత, రావణుడు, శూర్పణఖ వంటి పాత్రలను మూలానికి భిన్నంగా తీర్చిదిద్దారు. అంతే కాకుండా కథలోను, సన్నివేశంలోను చేసిన మార్పులు నూతన దృక్పథంతో కనిపిస్తాయి. ఈ రూపకంలో రావణాసురుడు రాక్షసుడిగా, దుర్మార్గుడిగా కాక సంస్కారం కలవాడిగా దర్శనమిస్తాడు. మూల రామాయణంలోని కొన్ని ఘట్టాలలో కూడా రావణాసురుడు ఉదాత్తత, ఔదార్యంకలవాడిగా కనిపిస్తాడు. అయితే సీతను అపహరించడం రావణుడికి కళంకం కాదా అన్నప్పుడు, అది రాక్షస ధర్మం అనీ ఆ ధర్మాన్ని అతడు నెరవేర్చాడనీ పీఠికలో పేర్కొన్నారు.

సీతా, రామలక్ష్మణులు అయోధ్యను విడిచి అరణ్యవాసం చేస్తున్న సమయంలో రావణుడు వారిని దర్శిస్తాడు. వారి కష్టాలకు తాను బాధపడుతున్నానని, అందువలన లంకాపురికి వచ్చి మిగిలిన కాలాన్ని గడపవలసిందిగా కోరుతూ "నేను లంకా రాజ్యాన్ని సమస్తమూ మీ అధీనం చేస్తాను. నాకు తెలుసు నేనక్కడ ఉంటే కొంత అపకీర్తి కలుగుతుందని, అందుకని నేను ఇంకా ఆగ్నేయంగా పోయి అక్కడ నూతన రాజ్యస్థాపన చేసుకుంటాను. సీత ఈ అడవులలో, ఈ చిక్కులు, చాలా బాధగా వున్నది రామా" అని అంటాడు. ఇక్కడ రావణుని నిష్కల్మషమైన ప్రేమను ఈ రీతిలో వ్యక్తీకరించడం సంప్రదాయానికి విరుద్ధమయింది.



మూలంలో శూర్పణఖ రాముడి ప్రేమను పొందాలని ప్రయత్నించి, లక్ష్మణుని చేత ముక్కు చెవులు కోయబడి, ప్రతీకారం తీర్చుకోవడం కోసం అన్న అయిన రావణుణ్ని సీతాపహరణకు పురికొల్పుతుంది. కానీ ఈ రూపకంలో సీత కోసం పరితపిస్తున్న రావణుణ్ణి సీతాపహరణకు పురికొల్పడం సులభతరమయింది. ఈ సందర్భంగా "సీతది చాలా గంభీరమైన హృదయం. ఆ లోతులో నీవున్నావు. మగవాళ్ళకే వివాహం పవిత్రమైన బంధం. స్త్రీ పొంగే ప్రేమ ఎక్కడ వుంటే అటు వాలుతుంది. సీత ప్రజల కోసమూ వివాహ బంధానికీ, స్వచ్ఛమైన ప్రేమను తిరస్కరించదు. ఆ రాముడి చెంతనుండలేకపోతే, ఆమెను నీవు విడదీసి, లంకలో వుంచి, నీ ప్రేమనంతా చూపి సర్వం మరిపించ గలిగితే ఆమె నిన్ను గ్రహించుతుంది. ఒంటరిగా వున్న రాముణ్ణి నేను లభ్యం చేసుకుంటాను. ఇంత కన్నా మార్గం లేదు" అని రావణుణ్ణి కార్యోన్ముఖుణ్ణి చేస్తుంది.

సీతను రావణుడు ఎత్తుకుపోయి చాలా పవిత్రంగా చూస్తాడు. సీత కూడా "ఎందుకు అంత తొందరపడ్డావు? అంత తుఫానులా అయిపోయి యెందుకు నన్ను తీసుకువచ్చావు. దీని పర్యవసానం ఎంచుకున్నావా?" అని మాత్రమే అంటుంది. ఆమె రావణుని ఏ విధంగానూ నిందించదు. సీత ప్రశ్నలకు సమాధానంగా రావణుడు "నేను నిన్ను చూసింది మొదలు నీ కోసం పరితపించాను. జీవితంలోని ఉత్సాహమూ, బలమూ సడలి బ్రతుకంతా నీవై వాంఛగా మారింది. పొందడానికని కుమిలి, నిన్ను అపహరించాను. రాముడు ఇది గ్రహించినా, నీ కోసమూ, ప్రజల కోసమూ దాడి చేస్తాడు. నా హృదయ దౌర్బల్యముతో నేను మరణిస్తాను. నాకు తెలుసు చరిత్రలో నన్ను క్రూర రాక్షసుడ్నిగా, భయంకరుడ్ని నిరూపిస్తారు. కాని నేను నిన్ను సందర్శించిన క్షణం నుంచీ స్త్రీ జాతి నా దృష్టికి ఒక కొత్త వికాసం ఇచ్చింది. పోని దుర్మార్గుడనైనా మీకు నిరంతరమూ ఖ్యాతిని కూరుస్తూ మీ కథలో ఉంటాను" అని అంటాడు.

పౌరాణిక ఇతివృత్తాలను తీసుకుని హేతువాద దృక్పథంతో వెలువడిన తెలుగు నాటక రచనకు ఆద్యుడు కవిరాజు. ఆయన తమ భావాలను ఆయా నాటకాల్లోని ఏ ఒక్క పాత్ర ద్వారానో చెప్పిస్తారు. కాని ముద్దుకృష్ణ ఈ నాటకంలో ఆయా సందర్భాలను బట్టి రావణుడు, రాముడు, సీత పాత్రలలో మూలానికి భిన్నంగా భావవికాసం కలిగించారు.

సీత అగ్ని ప్రవేశం చేయబోతున్న సమయంలో రాముడు దుఃఖిస్తూ రావణుడు ప్రాణాలూ విడిచే ముందు మాట్లాడిన మాటలను సీతకు తెలియజేస్తూ "సీతను ఇకనైనా సుఖపెట్టు, ప్రజలు నిందలు వేస్తారు, పాటించకు.. అని దీనంగా వేడుకున్నాడు. నేను అంతర్గతంగా కన్నీరుగా కరిగిపోయాను. ఎంత ఆదర్శప్రాయమైన ప్రియుడు. ఇంకా ఆరిపోకుండా రగులుతూ ఉన్న రావణకాష్టం కదులుతూ వున్న కన్నులతో ఇకనైనా సీతను సుఖపెట్టవా! రావణుడు సజీవుడై వుంటే ఈ అగ్నిని తన కన్నీటితోనైనా ఆర్పేవాడు. బ్రతికి ఉన్నట్లయితే ఈ అగ్ని పరీక్షకు చాలా బాధపడేవాడు." రాముడు ఇంతటి సహృదయంతో, రావణుణ్ని ఒక ప్రేమికుడిగా, త్యాగమూర్తిగా చిత్రించడంలో సంప్రదాయ వ్యతిరేకత కనిపిస్తుంది.

ఈ విధంగా ముద్దుకృష్ణ రావణుడి పాత్రను మిక్కిలి ఉదాత్తంగా చిత్రిస్తూ సమాజంలోని మనస్తత్వాలకు అనుగుణంగా ఈ రూపకాన్ని తీర్చిదిద్దారు.

■ పి. శర్వాణి
98482 61522

(ఫిబ్రవరి 7న సామినేని ముద్దుకృష్ణ జయంతి)

'ప్రాణహిత' కవితా సంహిత

సాహితీ సర్కిల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో సన్నిధానం నరసింహశర్మ 'ప్రాణహిత' సంహిత విడుదల సభ ఫిబ్రవరి 6 సా.5గం.లకు షోయబ్ హాల్, బాగ్‌లింగంపల్లి నందు జరుగుతుంది.

- సాహితీ సర్కిల్

'యాత్ర' నవల

చాగంటి తులసి నవల 'యాత్ర' ఆవిష్కరణ సభ సహజ సాంస్కృతిక సంస్థ, విజయనగరం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8 సా.6గం.లకు జిల్లా కేంద్ర గ్రంథాలయం, విజయనగరం నందు జరుగుతుంది. గొల్లపూడి మారుతీరావు పుస్తకసమీక్ష చేస్తారు.

- ఎన్.కె. బాబు

'నిర్మయ మిళీనలు... తెర్చీ తెరవని గుమ్మాలు'

బి.ఎస్.ఎమ్. కుమార్ రచన 'నిర్మయ మిళీనలు... తెర్చీ తెరవని గుమ్మాలు' (కొన్ని పుస్తకాలు- వ్యక్తులూ- నేనూ నా వాక్యమూ) ఆవిష్కరణ సభ ఫిబ్రవరి 9 సా.5.30గం.లకు రవీంద్ర భారతి, హైదరాబాద్ నందు జరుగుతుంది. సిద్ధార్థ, చినవీరభద్రుడు, అంబటి సురేంద్రరాజు, అద్లూరి రఘురామరాజు, తదితరులు పాల్గొంటారు.

- మోతుకూరు శ్రీనివాస్

'గుర్తుకొస్తున్నాయి'

లలితానంద్ కవితా సంపుటి 'గుర్తుకొస్తున్నాయి' ఆవిష్కరణ ఫిబ్రవరి 11 సా.5గం.లకు శిఖర స్కూల్, శిఖామణి సెంటర్, ప్రజాశక్తినగర్, మొగల్‌రాజపురం, విజయవాడనందు జరుగుతుంది.

- సాహితీ మిత్రులు

ప్రరవే సదస్సు

ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక నాల్గవ మహాసభ సందర్భంగా 'సమాచార వినిమయ మాధ్యమాలు- జండర్ దృక్పథం' అంశంపై రెండు రోజుల సదస్సు ఫిబ్రవరి 10, 11 తేదీల్లో గంధమనేని శివయ్య భవన్, బైరాగిపట్టెడ, తిరుపతిలో జరుగుతుంది. ప్రారంభ సభ 10వ తేదీ ఉ.10గం.లకు ఉంటుంది. రెండురోజుల్లో జరిగే వివిధ సభల్లో పుట్ల హేమలత, అనిశెట్టి రజిత, పి. రాజ్యలక్ష్మి, విష్ణుప్రియ, రెహానా, కె.ఎన్. మల్లీశ్వరి తదితరులు పాల్గొంటారు.

- ప్రరవే

కొలకలూరి సాహిత్య పురస్కారాలు

కొలకలూరి విశ్రాంతమ్మ నాటక పురస్కారానికి అంకం లింగమూర్తి ('అమ్మ-నాన్న' నాటికల సంపుటి, రూ.10వేలు), జీడిగుంట రామచంద్రమూర్తి ('మూడు నాటికలు' నాటికల సంపుటి, రూ.5వేలు); కొలకలూరి భాగీరథి కవితా పురస్కారానికి ఈతకోట సుబ్బారావు ('కాకిముద్ద' కవితా సంపుటి, రూ.10వేలు) అడిగోపుల వెంకటరత్నం ('ముందడుగు' కవితా సంపుటి, రూ.5వేలు) ఎంపికయ్యారు. ఈ పురస్కారాలు ఫిబ్రవరి 26 సా.6గం.లకు ఎన్.టి.ఆర్. కళా ప్రాంగణం, తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాద్ నందు ప్రదానం చేయబడతాయి.

- మధుజ్యోతి, సుమకిరణ్

భారత ప్రభుత్వము
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ
ప్రకటన
న్యూఢిల్లీ 24, జనవరి 2018

S.O.367(E) -జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956) (ఇక మీదట సదరు చట్టంగా రిఫరు చేయబడును)లోని సెక్షన్ 3A యొక్క సబ్ - సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుజిల్లాలో కి.మీ 163+400 నుండి కి.మీ 183+400 (పొయ్య నుండి నాయుడుపేట సెక్షన్) వరకు NH-71 నిర్మాణం (వెడల్పు చేయుట/ ఆరు లేన్లు వగైరా), మెయింటెనెన్స్, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్‌కు దిగువ షెడ్యూలులో ఇచ్చినట్టువంటి సంక్షిప్త వివరణ భూమి ప్రజోపయోగానికి అవసరమై ఉన్నదని కేంద్ర ప్రభుత్వం సదరు భూమి సేకరణకు తన ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

సదరు భూమి పై ప్రయోజనం గల ఎవరేని వ్యక్తి సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్-సెక్షన్(1) క్రింద పైన చెప్పబడిన ప్రయోజనానికి సదరు భూమి వినియోగాన్ని ఆక్షేపణను అధికారిక రాజపత్రంలో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 21 రోజులలోగా తెలియజేయవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణకు అందుకు గల కారణాలను తెలుపుతూ సమర్థ అథారిటీ అనగా జాయింట్ కలెక్టర్ & CALA, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను మరియు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని విచారణకు ఆక్షేపణదారుకు సమర్థ అధికారి అవకాశమిస్తారు. అట్టి అన్ని ఆక్షేపణలు విచారించిన తర్వాత మరియు అట్టి తదుపరి విచారణ తర్వాత ఉత్తర్వు ద్వారా సమర్థ అధికారి అవసరమని భావించినచో ఆక్షేపణలను అనుమతించవచ్చును లేదా తిరస్కరించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్-సెక్షన్(2) క్రింద సమర్థ అథారిటీచే చేసిన ఏదేని ఉత్తర్వు అంతిమంగా ఉంటుంది.

ఈ ప్రకటన క్రింద కవర్ చేసిన భూమి ప్లాన్లు మరియు భూమి వివరాలు పైన చెప్పబడిన సమర్థ అధికారి కార్యాలయంలో లభిస్తాయి. వాటిని స్వయంగా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ రహదారి నం.71లో కి.మీ 163+400 నుండి కి.మీ 183+400 (పొయ్య నుండి నాయుడుపేట సెక్షన్) వరకు భూమి స్ట్రెచ్‌లో గల కట్టడాలు లేదా కట్టడాలు లేకుండా సేకరించనున్న భూమి సంక్షిప్త వివరణ

క్ర. సం	జిల్లా పేరు	తాలూకా/ మండలం పేరు	గ్రామం పేరు	సర్వే నంబరు	భూమి రకం	భూమి స్వభావం	చ.మీ.లో విస్తీర్ణం
1.	2	3	4	5	6	7	8
1.	నెల్లూరు	పెళ్ళకూరు	నెలబల్లి	410-2	పట్టా	మాగాణి	178
				388-2	పట్టా	మాగాణి	89
				541-1	పట్టా	మాగాణి	2448
				541-2	పట్టా	మాగాణి	1424
				540-1B	పట్టా	మాగాణి	3695
				540-2B	పట్టా	మాగాణి	1291
				540-3B	గ్రామకంఠం	పోరంబోకు	3383
				454-1	పట్టా	మాగాణి	5475
				455-1A	పట్టా	మాగాణి	846
				455-2A	పట్టా	మాగాణి	935
				455-3A	పట్టా	మాగాణి	45
				455-4	పట్టా	మాగాణి	757
				455-5A	పట్టా	మాగాణి	1113
				457-1A	పట్టా	మాగాణి	801
				457-2A	పట్టా	మాగాణి	757
				457-3A	పట్టా	మాగాణి	846
				457-4A	పట్టా	మాగాణి	846
				462-1A	పట్టా	మాగాణి	223
				462-2A	పట్టా	మాగాణి	1113
				462-3A	పట్టా	మాగాణి	490
				462-5A	పట్టా	మాగాణి	401
				462-7A	పట్టా	మాగాణి	1469
				473-4B	పట్టా	మాగాణి	45
				473-5B	పట్టా	మాగాణి	45
				473-6B	పట్టా	మాగాణి	2582
				473-7	పట్టా	మాగాణి	445
				473-8B	పట్టా	మాగాణి	2404
				474-6B	పట్టా	మాగాణి	979
				474-7	పట్టా	మాగాణి	490
				474-8	పట్టా	మాగాణి	267
				474-9B	పట్టా	మాగాణి	1870
				481-2B	గ్రామకంఠం	పోరంబోకు	1335
				481-4	పట్టా	మాగాణి	1202
				486-1B	పట్టా	మాగాణి	4763
				489-5B	పట్టా	మాగాణి	401
				489-6B	పట్టా	మాగాణి	668
				489-7B	పట్టా	మాగాణి	757
				489-8B	పట్టా	మాగాణి	445
				489-9B	పట్టా	మాగాణి	1113
				489-10	పట్టా	మాగాణి	1113
				489-11	పట్టా	మాగాణి	1068
				491-1B	పోరంబోకు	పోరంబోకు	267
				491-2B	పట్టా	మాగాణి	5564
				491-3B	పట్టా	మాగాణి	935
				491-4	పట్టా	మాగాణి	356
				497-2	డికెటి	ప్రభుత్వ	21946
				501-9	ప్రభుత్వ	కాలువ పోరంబోకు	445
				501-8B	పట్టా	మాగాణి	6544
				501-7B	ప్రభుత్వ	గుంట పోరంబోకు	45
				502-5B	పట్టా	మాగాణి	89
				502-6B	పట్టా	మాగాణి	801
				502-7B	పట్టా	మాగాణి	1556
				502-8A	పట్టా	మాగాణి	2226
				503-2B	పట్టా	మాగాణి	801
				503-3B	పట్టా	మాగాణి	579
				503-4A	పట్టా	మాగాణి	2626
				505-1B	ప్రభుత్వ	గుంట పోరంబోకు	1157
				505-3B	పట్టా	మాగాణి	134
				505-4	పట్టా	మాగాణి	579
				505-5B	పట్టా	మాగాణి	4763
				508-3A	పట్టా	మెట్ట	89
				508-1	ప్రభుత్వ	కాలువ పోరంబోకు	45
				508-2A	దేవాలయం	దేవాలయం భూమి	356
				508-11A	పట్టా	మెట్ట	178
				509-1A	ప్రభుత్వ	గ్రామకంఠం	712
				509-3A	పట్టా	మాగాణి	757
				509-4A	పట్టా	మాగాణి	490
				510-1A	పట్టా	మాగాణి	801
				510-2A	పట్టా	మాగాణి	579
				536-2	పట్టా	మాగాణి	6900
				537-2B	పట్టా	మాగాణి కాలువ	2671
				538-2	ప్రభుత్వ	పోరంబోకు	267
				539-B	పట్టా	మాగాణి	45
				539-6B	పట్టా	మాగాణి	312
				539-7B	పట్టా	మాగాణి	2894
			మొత్తం				**119123**
			కొత్తూరు	10-8B	పోరంబోకు	అడవి పోరంబోకు	3561
				11-1B	పట్టా	మాగాణి	3739
				11-2A	పట్టా	మాగాణి	312
				12-5B	పట్టా	మాగాణి	579
				12-6B	పట్టా	మాగాణి	623
				12-7B	పట్టా	మాగాణి	979
				12-8	పట్టా	మాగాణి	1068
				12-9	పట్టా	మాగాణి	490
				12-10B	పట్టా	మాగాణి	2003
				12-11B	పట్టా	మాగాణి	223
				12-15B	పట్టా	మాగాణి	45
				12-16B	పట్టా	మాగాణి	757
				12-17B	పట్టా	మాగాణి	312
				12-21B	పట్టా	మాగాణి	89
				12-23A	పట్టా	మాగాణి	4897
				14-1B	పట్టా	మాగాణి	45
				14-2B	పట్టా	మాగాణి	45
				14-3B	పట్టా	మాగాణి	445
				14-4B	పట్టా	మాగాణి	1603
				14-5B	పట్టా	మాగాణి	2626
				14-6	పట్టా	మాగాణి	2537
				14-7B	పట్టా	మాగాణి	89
				14-8A	పట్టా	మాగాణి	890
				18-1B	పోరంబోకు	కాలువ	1113
				18-4A	పట్టా	మాగాణి	2092
				18-5B	పట్టా	మాగాణి	445
				18-6A	పట్టా	మాగాణి	267
				18-8A	పట్టా	మాగాణి	3205
				18-9A	పట్టా	మాగాణి	134
				18-10A	పట్టా	మాగాణి	3027
				18-11A	పట్టా	మాగాణి	356
				19-1B	పట్టా	మాగాణి	134
				19-2B	పట్టా	మాగాణి	2715
				19-6B	పట్టా	మాగాణి	1959
				19-7B	పట్టా	మాగాణి	45
				19-8A	పట్టా	మాగాణి	1603
				20-2B	పట్టా	మాగాణి	401
				20-3	పట్టా	మాగాణి	1068
				20-4A	పట్టా	మాగాణి	846
				20-8A	పట్టా	మాగాణి	267
				20-10A	పట్టా	మాగాణి	178
				20-11	పట్టా	మాగాణి	1514
				20-12B	పట్టా	మాగాణి	1514
				20-14B	పట్టా	మాగాణి	89
				20-15B	పట్టా	మాగాణి	45
				20-19B	పట్టా	మాగాణి	45
				20-20	పట్టా	మాగాణి	1558
				20-21	పట్టా	మాగాణి	312
				20-22	పట్టా	మాగాణి	356
				20-23A	పట్టా	మాగాణి	178
				23-1B	పట్టా	మాగాణి	178
				23-2B	పట్టా	మాగాణి	623
				23-5B	పట్టా	మాగాణి	757
				23-7B	పట్టా	మాగాణి	312
				23-8A	పట్టా	మాగాణి	1558
				23-9	పట్టా	మాగాణి	534
				23-10A	పట్టా	మాగాణి	223
				23-11	పట్టా	మాగాణి	1781
				23-12	పట్టా	మాగాణి	2270
				23-13B	పట్టా	మాగాణి	2849
				23-16A	పట్టా	మాగాణి	490
				24-2B	పట్టా	మాగాణి	45
				24-3B	పట్టా	మాగాణి	89
				24-4B	పట్టా	మాగాణి	846
				24-7A	పట్టా	మాగాణి	534
				24-8B	పట్టా	మాగాణి	4763
				24-9A	పట్టా	మాగాణి	935
				24-10A	పట్టా	మాగాణి	134
				27-1A	పట్టా	మాగాణి	2804
				27-2A	పట్టా	మాగాణి	3383
				27-3A	పట్టా	మాగాణి	1335
				27-4B	పట్టా	మాగాణి	5164
				27-5A	పట్టా	మాగాణి	45
			మొత్తం				**85069**
			పెళ్ళకూరు	16-4B	పోరంబోకు	కుంట	223
				16-5B	పట్టా	మాగాణి	134
				16-6B	పట్టా	మాగాణి	45
				16-7B	పట్టా	మాగాణి	45
				18	పట్టా	మాగాణి	5520
				21-1B	నీరుకుంట	మాగాణి	1825
				21-2B	పట్టా	మాగాణి	401
				21-3	పట్టా	మాగాణి	757
				21-4	పట్టా	మాగాణి	712
				21-5	పట్టా	మాగాణి	445
				21-6A	పట్టా	మాగాణి	1291
				21-7	పట్టా	మాగాణి	534
				21-8A	పట్టా	మాగాణి	1202
				21-10A	పట్టా	మాగాణి	267
				22-1B	కాన్పవృతి	మాగాణి	134
				22-2B	పట్టా	మాగాణి	623
				22-3B	పట్టా	మాగాణి	712
				22-4B	పట్టా	మాగాణి	757
				22-5A	పట్టా	మాగాణి	1068
				22-6A	పట్టా	మాగాణి	134
				22-A	పట్టా	మాగాణి	668
				22-13	పట్టా	మాగాణి	623
				22-14	పట్టా	మాగాణి	267
				25-1B	ఎడబ్యాడి	మాగాణి	267
				25-2	పట్టా	మాగాణి	801
				25-3	పట్టా	మాగాణి	935
				25-4B	పట్టా	మాగాణి	1647
				25-5	పట్టా	మాగాణి	534
				25-6	పట్టా	మాగాణి	1469
				25-7A	పట్టా	మాగాణి	1024
				25-8	పట్టా	మాగాణి	890
				25-9A	పట్టా	మాగాణి	1424
				25-10A	పట్టా	మాగాణి	45
				26-1A	పట్టా	మాగాణి	445
				27-1	పట్టా	మాగాణి	846
				47-1A	పట్టా	మాగాణి	3962
				47-2A	పట్టా	మాగాణి	5431
				49-1B	పట్టా	మాగాణి	45
				49-2C2	పట్టా	మాగాణి	45
				49-2A2	పట్టా	మాగాణి	445
				49-2B2	పట్టా	మాగాణి	89
				49-4B	పట్టా	మాగాణి	134
				49-5B	ఎడబ్యాడి	మాగాణి	757
				50	పట్టా	మాగాణి	45
				60-1	ఎడబ్యాడి	మాగాణి	45
				60-2	పట్టా	మాగాణి	45
				61	పట్టా	మాగాణి	757
				64-3	కుంట	మాగాణి	3339
				64-2B	పట్టా	మాగాణి	534
				65-1	పట్టా	మాగాణి	3472
				66-1	పట్టా	మాగాణి	3027
				68-1A	పట్టా	మాగాణి	1246
				68-2A	పట్టా	మాగాణి	445
				130-15	ఎడబ్యాడి	మెట్ట	1113
				130-16	ఎడబ్యాడి	మెట్ట	579
				130-17	ఎడబ్యాడి	మెట్ట	45
				131-6	ఎడబ్యాడి	మెట్ట	4852
				131-7	ఎడబ్యాడి	మెట్ట	2849
				131-8	ఎడబ్యాడి	మెట్ట	668
				131-3	ఎడబ్యాడి	మెట్ట	3116
				145-2	పోరంబోకు	కుంట	14334
				146-1B	పట్టా	మెట్ట	1113
			మొత్తం				**81241**
			చిల్లకూరు	3	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	7390
				7-1	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	12331
				8-1	పోరంబోకు	బండి దారి	668
				9-11	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	757
				9-12	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	801
				9-13	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	890
				9-14	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	1246
				9-15	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	1380
				9-16	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	1825
				9-17	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	2448
				9-18	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	2715
				9-19	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	3561
				9-20	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	3695
				14-2	పోరంబోకు	కాలువ పోరంబోకు	623
				36-7B	పట్టా	పట్టా	178
				36-8A	పట్టా	పట్టా	846
				39-9A	పట్టా	పట్టా	890
				36-10A	పట్టా	పట్టా	1558
				37-2	పోరంబోకు	కాలువ పోరంబోకు	267
				43-1	పోరంబోకు	మంద బయలు	6232
				51-1	పోరంబోకు	కాలువ పోరంబోకు	5208
				52-1	పోరంబోకు	కాలువ పోరంబోకు	6188
				53-1A	పట్టా	పట్టా	757
				53-3A	పట్టా	పట్టా	312
				53-4A	పట్టా	పట్టా	45
				254	పోరంబోకు	గ్రాజింగ్ పోరంబోకు	2671
			మొత్తం				**65482**
			జీలపాటూరు	4/1A	పట్టా	డి.కె.టి	3517
				4/2B	పట్టా	డి.కె.టి	178
				6/1	పట్టా	డి.కె.టి	4051
				7/1	పట్టా	డి.కె.టి	7568
				11/1A	పట్టా	డి.కె.టి	2226
				11/2A	పట్టా	డి.కె.టి	9971
				14/1A	పట్టా	డి.కె.టి	1825
				14/2A	పట్టా	డి.కె.టి	134
				126/2	పట్టా	డి.కె.టి (రోడ్)	579
				130/2	పట్టా	మెట్ట	1157
				131/2	పట్టా	మెట్ట	2270
				132/2	పట్టా	మెట్ట	935
				133/2	పట్టా	మెట్ట	2092
				134/2B	పట్టా	మెట్ట	45
				142/2	పట్టా	మెట్ట	178
				143/2	పట్టా	మెట్ట	356
				145/2	పట్టా	మెట్ట కాలువ	267
				146/2	పట్టా	మెట్ట	1113
				147/1B	పట్టా	మెట్ట	267
				147/2A2	పట్టా	మెట్ట	89
				147/3B2	పట్టా	మెట్ట	89
				147/2C2	పట్టా	మెట్ట	223
				148/1B	పట్టా	మెట్ట	445
				148/2B	పట్టా	మెట్ట	312
				155/1B	పట్టా	మెట్ట	1825
				155/2B	పట్టా	మెట్ట	534
				155/3B	పట్టా	మెట్ట	534
				155/5B	పట్టా	మెట్ట	1335
				155/6B	పట్టా	మెట్ట	2448
				155/8	రోడ్డు	పోరంబోకు	223
			మొత్తం				**46786**
			చావలి	7-2	డి.కె.టి	మెట్ట	45
				24-3B	డి.కె.టి	మెట్ట	178
				24-4B	పట్టా	మాగాణి	979
				24-5B	పట్టా	మాగాణి	801
				24-8B	పట్టా	మాగాణి	134
				24-9A	పట్టా	మాగాణి	223
				25-1B	పట్టా	మాగాణి	3784
				25-2B	పట్టా	మాగాణి	45
				26-1	ప్రభుత్వ	రోడ్డు	1558
				27-2	ప్రభుత్వ	రోడ్డు	2894
				28-1A	డి.కె.టి	మెట్ట	1113
				28-8A	డి.కె.టి	మెట్ట	45
				11-A	డి.కె.టి	మెట్ట	623
				53-1A	పట్టా	మాగాణి	6054
				53-2A	పట్టా	మాగాణి	178
				54-1B	పట్టా	మాగాణి	356
				54-2B	పట్టా	మాగాణి	1558
				54-3	పట్టా	మాగాణి	1068
				54-4A	పట్టా	మాగాణి	979
				54-5A	పట్టా	మాగాణి	1825
				54-6A	పట్టా	మాగాణి	579
				54-8A	పట్టా	మాగాణి	89
				55-1B	పట్టా	మాగాణి	2804
				55-2A	పట్టా	మాగాణి	401
				55-3A	పట్టా	మాగాణి	267
				55-4A	పట్టా	మాగాణి	178
				55-6A	పట్టా	మాగాణి	356
				55-7	పట్టా	మాగాణి	757
				55-8	పట్టా	మాగాణి	801
				55-9B	పట్టా	మాగాణి	45
				55-10B	పట్టా	మాగాణి	178
				55-11B	పట్టా	మాగాణి	401
				55-12A	పట్టా	మాగాణి	1514
				55-13A	పట్టా	మాగాణి	45
				57-1B	పట్టా	మాగాణి	89
				57-2B	పట్టా	మాగాణి	1202
				57-3B	పట్టా	మాగాణి	623
				57-4A	పట్టా	మాగాణి	1558
				57-5A	పట్టా	మాగాణి	312
				57-9A	పట్టా	మాగాణి	223
				57-10	పట్టా	మాగాణి	1068
				57-11	పట్టా	మాగాణి	579
				57-12A	పట్టా	మాగాణి	534
				57-13A	పట్టా	మాగాణి	45
				57-14A	పట్టా	మాగాణి	45
				58-1B	పట్టా	మాగాణి	1024
				58-3B	పట్టా	మాగాణి	45
				58-4B	పట్టా	మాగాణి	45
				58-5B	పట్టా	మాగాణి	623
				58-6B	పట్టా	మాగాణి	267
				58-7	పట్టా	మాగాణి	223
				58-8	పట్టా	మాగాణి	579
				58-9A	పట్టా	మాగాణి	134
				58-10A	పట్టా	మాగాణి	401
				58-11	పట్టా	మాగాణి	534
				58-12A	పట్టా	మాగాణి	1959
				61-3B	పట్టా	మాగాణి	623
				61-3C	పట్టా	మాగాణి	5965
				109-1	ప్రభుత్వ	రోడ్డు	534
				110-4	డి.కె.టి	మాగాణి	1825
				110-5	డి.కె.టి	మాగాణి	401

మిగతా 6వ పేజీలో

5వ పేజీ తరువాయి

				110-6B	పట్టా	మాగాణి	89
				110-7B	డికెటి	మాగాణి	1335
				110-8	డికెటి	మాగాణి	312
				110-9	ప్రభుత్వ	కాలువ	846
				110-10A	డికెటి	మాగాణి	267
				110-11A	డికెటి	మాగాణి	134
				111-1A	డికెటి	మాగాణి	89
				111-3A	పట్టా	మెట్ట	223
				120-1	పట్టా	మాగాణి	1024
				120-2A	పట్టా	మాగాణి	1335
				120-3A	పట్టా	మెట్ట	623
				120-4A	పట్టా	మెట్ట	1157
				120-5A	పట్టా	మెట్ట	1068
				121-1A	పట్టా	మెట్ట	89
				121-2A	పట్టా	మెట్ట	445
				121-3A	పట్టా	మెట్ట	401
				121-4A	పట్టా	మాగాణి	757
				121-5	పట్టా	మాగాణి	534
				121-6A	పట్టా	మాగాణి	979
				121-7A	పట్టా	మాగాణి	1291
				123-1A	పట్టా	మాగాణి	712
				123-2A	పట్టా	మాగాణి	668
				123-3A	పట్టా	మాగాణి	579
				123-4A	పట్టా	మాగాణి	579
				125-1A	పట్టా	మాగాణి	2226
				125-2	పట్టా	మాగాణి	356
				126-1A	పట్టా	మాగాణి	890
				127	ప్రభుత్వ	రోడ్డు	8859
				128-1	ప్రభుత్వ	రోడ్డు	6010
				129-7A	పట్టా	మాగాణి	668
				131-1B	పట్టా	మాగాణి	890
				131-5B	పట్టా	మాగాణి	178
				131-6B	పట్టా	మాగాణి	134
				131-7B	ప్రభుత్వ	పోరంబోకు రాస్త	134
				132-4B	పట్టా	మాగాణి	2003
				132-5B	పట్టా	మాగాణి	1558
				132-6B	పట్టా	మాగాణి	801
				132-7B	పట్టా	మాగాణి	1558
				132-8B	పట్టా	మాగాణి	267
				133-10B	పట్టా	మెట్ట	267
				133-11B	పట్టా	మెట్ట	312
				133-12B	పట్టా	మెట్ట	267
				133-13B	పట్టా	మెట్ట	445
				133-14B	పట్టా	మెట్ట	134
				133-15B	పట్టా	మెట్ట	45
				136-5B	పట్టా	మెట్ట	45
				136-6B	పట్టా	మెట్ట	668
				136-7C	పట్టా	మెట్ట	935
				136-8B	పట్టా	మెట్ట	712
				136-10B	పట్టా	మెట్ట	623
				136-11B	పట్టా	మెట్ట	846
				137	ప్రభుత్వ	రోడ్డు	5297
				138-1A	డికెటి	మెట్ట	712
				138-2A	డికెటి	మెట్ట	979
				138-5A	డికెటి	మెట్ట	757
				138-6A	డికెటి	మెట్ట	846
				139-1	ప్రభుత్వ	ఇల్లు	1870
				140	ప్రభుత్వ	రోడ్డు	7078
				141	ప్రభుత్వ	రోడ్డు	7390
				142	ప్రభుత్వ	రోడ్డు	5386
				143	ప్రభుత్వ	రోడ్డు	7122
				144	పట్టా	మాగాణి	16204
				145-2	ప్రభుత్వ	రోడ్డు	9482
				146	సి.జె.యఫ్.యస్	మెట్ట	11841
				170-26B	పట్టా	మెట్ట	445
				170-27B	పట్టా	మెట్ట	890
				171-B	పట్టా	మెట్ట	579
				171-8B	పట్టా	మెట్ట	178
				171-23B	పట్టా	మెట్ట	579
				171-24B	పట్టా	మెట్ట	668
				171-28B	పట్టా	మెట్ట	356
				176-12B	ప్రభుత్వ	రోడ్డు	89
				176-19B	పట్టా	మెట్ట	890
				176-20B	పట్టా	మెట్ట	223
				176-28B	పట్టా	మెట్ట	45
				176-29B	పట్టా	మెట్ట	45
				176-30	పట్టా	మెట్ట	401
				176-31	పట్టా	మెట్ట	223
				176-32B	పట్టా	మెట్ట	223
				176-33	పట్టా	మెట్ట	134
				186-4B	సి.జె.యఫ్.యస్	మెట్ట	223
				186-5B	సి.జె.యఫ్.యస్	మెట్ట	490
				186-6	సి.జె.యఫ్.యస్	మెట్ట	757
				186-7	సి.జె.యఫ్.యస్	మెట్ట	935
				186-8	సి.జె.యఫ్.యస్	మెట్ట	935
				186-9A	సి.జె.యఫ్.యస్	మెట్ట	1603
				186-10B	సి.జె.యఫ్.యస్	మెట్ట	7122
				186-11A	సి.జె.యఫ్.యస్	మెట్ట	3383
				187-1B	గవర్నమెంట్	పోరంబోకు కుంట	2537
				187-2A	డి.కె.టి	మెట్ట	3383
				187-3A	డి.కె.టి	మెట్ట	890
				190-2	సి.జె.యఫ్.యస్	మెట్ట	4095
				191-3B	సి.జె.యఫ్.యస్	మెట్ట	267
				191-4B	సి.జె.యఫ్.యస్	మెట్ట	2894
				191-7B	సి.జె.యఫ్.యస్	మెట్ట	2537
				205-6B	సి.జె.యఫ్.యస్	మెట్ట	223
				205-7B	సి.జె.యఫ్.యస్	మెట్ట	223
				205-8	సి.జె.యఫ్.యస్	మెట్ట	312
				205-9B	సి.జె.యఫ్.యస్	మెట్ట	356
				205-10B	సి.జె.యఫ్.యస్	మెట్ట	45
				205-12B	సి.జె.యఫ్.యస్	మెట్ట	223
				205-13	సి.జె.యఫ్.యస్	మెట్ట	668
				205-14B	సి.జె.యఫ్.యస్	మెట్ట	490
				205-15	సి.జె.యఫ్.యస్	మెట్ట	534
				205-16	సి.జె.యఫ్.యస్	మెట్ట	534
				205-17	సి.జె.యఫ్.యస్	మెట్ట	223
				205-18A	సి.జె.యఫ్.యస్	మెట్ట	1202
				206-2	ప్రభుత్వ	వాగు	890
				207-2	ప్రభుత్వ	వాగు	8903
				208-1A	సి.జె.యఫ్.యస్	మెట్ట	5653
				208-2A	సి.జె.యఫ్.యస్	మెట్ట	356
				208-5A	సి.జె.యఫ్.యస్	మెట్ట	1024
				208-6A	సి.జె.యఫ్.యస్	మెట్ట	2537
			మొత్తం				**239048**
			పెన్నేపల్లి	10/1B	పట్టా	మాగాణి	757
				10/3B	పట్టా	మాగాణి	712
				11/2B	పట్టా	మాగాణి	579
				11/3B	పట్టా	మాగాణి	223
				11/4B	పట్టా	మాగాణి	1825
				11/5B	పట్టా	మాగాణి	1380
				12/3B	పట్టా	మాగాణి	2315
				12/8B	పట్టా	మాగాణి	1825

				12/9B	పట్టా	మాగాణి	801
				13/16B	పట్టా	మాగాణి	757
				13/19B	పట్టా	మాగాణి	223
				17/1B	పట్టా	మాగాణి	1113
				17/2B	పట్టా	మాగాణి	1024
				17/3B	పట్టా	మాగాణి	2270
				18/3B	పట్టా	మాగాణి	1424
				18/4	పట్టా	మాగాణి	712
				18/5	పట్టా	మాగాణి	668
				18/6A	పట్టా	మాగాణి	890
				18/7	పట్టా	మాగాణి	356
				18/8A	డి.కె.టి	మాగాణి	178
				19/4B	పట్టా	మాగాణి	2671
				20/1	పోరంబోకు	కెనాల్	2671
				20/2	పట్టా	మాగాణి	2938
				20/3	పట్టా	మాగాణి	1113
				21/2B	పట్టా	మాగాణి	2448
				21/3B	పట్టా	మాగాణి	4006
				21/5B	పట్టా	మాగాణి	757
				21/6	పోరంబోకు	కెనాల్	134
				23/1	పట్టా	మాగాణి	1959
				24/5	పోరంబోకు	కెనాల్	45
				25/1A	పట్టా	మాగాణి	5431
				25/18	పోరంబోకు	కెనాల్	178
				25/19A	పట్టా	మాగాణి	2894
				28/2	పట్టా	మెట్ట	2226
				30/1A	పట్టా	మెట్ట	801
				32/1	పోరంబోకు	కెనాల్	1068
				33/1A	పట్టా	మెట్ట	757
				33/2A	పట్టా	మాగాణి	1692
				33/3A	పట్టా	మాగాణి	45
				5/2	పోరంబోకు	కెనాల్	846
				97/1A	పట్టా	మెట్ట	1424
				97/2A	పట్టా	మాగాణి	401
				100/1A	పట్టా	మాగాణి	89
			మొత్తం				**56624**
			తాళ్వాయి పాడు	76/5B	పట్టా	మెట్ట	89
				76/19B	పట్టా	మెట్ట	45
				76/20B	పట్టా	మెట్ట	579
				76/21B	పట్టా	మెట్ట	134
				76/22B	డికెటి	మెట్ట	712
				76/29B	పట్టా	మెట్ట	1157
				76/30	పట్టా	మెట్ట	134
				76/31A	పట్టా	మెట్ట	4363
				76/32B	పట్టా	మెట్ట	1692
				76/33B	పట్టా	మెట్ట	4630
				76/34A	పట్టా	మెట్ట	45
				76/35A	పట్టా	మెట్ట	89
				76/36A	పట్టా	మెట్ట	1469
				68/1B1b	పట్టా	మెట్ట	623
				68/1C2	పట్టా	మెట్ట	1603
				68/1D2	పట్టా	మెట్ట	1068
				68/1E2	పట్టా	మెట్ట	1024
				68/1F2	పట్టా	మెట్ట	1024
				68/1G2	పట్టా	మెట్ట	1246
				68/1H2	పట్టా	మెట్ట	1335
				68/1I2	పట్టా	మెట్ట	2983
				68/1P2	పట్టా	మెట్ట	5921
				68/3B	పట్టా	మెట్ట	401
				80/2B	పట్టా	మెట్ట	134
				80/3C	పట్టా	మెట్ట	10417
				80/4A	డి.కె.టి	మెట్ట	801
				80/5A	పట్టా	మెట్ట	490
				80/14A	పట్టా	మెట్ట	1380
				80/15A	పట్టా	మెట్ట	1825
				80/16B	పట్టా	మెట్ట	312
				80/17	పట్టా	మెట్ట	979
				80/18	పట్టా	మెట్ట	312
				80/19A	పట్టా	మెట్ట	3116
				80/20A1	డి.కె.టి	మెట్ట	935
				80/20B1	డి.కె.టి	మెట్ట	445
				80/21A1	పట్టా	మెట్ట	935
				80/21B1	పట్టా	మెట్ట	356
				80/21C1	పట్టా	మెట్ట	178
				80/22A	పట్టా	మెట్ట	267
				80/23A	పట్టా	మెట్ట	134
				80/26A	పట్టా	మెట్ట	490
				80/27A	పట్టా	మెట్ట	178
				80/27B	పట్టా	మెట్ట	89
				80/28	పట్టా	మెట్ట	178
				80/29	పట్టా	మెట్ట	445
				80/30A	పట్టా	మెట్ట	401
				80/45	పట్టా	మెట్ట	534
				80/48	పట్టా	మెట్ట	312
				81/1A	పట్టా	మెట్ట	846
				81/2A	పట్టా	మెట్ట	445
				81/8A	పట్టా	మెట్ట	356
				81/9A1	పట్టా	మెట్ట	1024
				81/10A	పట్టా	మెట్ట	134
				81/11A	పట్టా	మెట్ట	89
				81/12A	పట్టా	మెట్ట	45
				82/1	పట్టా	మెట్ట	623
				82/2	పట్టా	మెట్ట	623
				82/22	పట్టా	మెట్ట	623
				82/23	పట్టా	మెట్ట	623
			మొత్తం				**63435**
		నాయుడు పేట	లక్ష్మీఅనంత సాగరం	96-6B	పట్టా	మాగాణి	45
				96-7B	పట్టా	మాగాణి	623
				101-3B	పట్టా	మాగాణి	2493
				102-1A2	పట్టా	మాగాణి	668
				102-1B2	పట్టా	మాగాణి	712
				102-2B	పట్టా	మాగాణి	623
				102-3B1	డి.కె.టి	మాగాణి	1024
				102-4A	డి.కె.టి	మాగాణి	1113
				102-5B	పట్టా	మాగాణి	935
				102-6B	పట్టా	మాగాణి	757
				102-7A	డి.కె.టి	మాగాణి	401
				103-1B	పట్టా	మాగాణి	712
				103-2B	పట్టా	మాగాణి	445
				103-3B	పట్టా	మాగాణి	1335
				103-4B	పట్టా	మాగాణి	668
				103-5	పట్టా	మాగాణి	979
				103-6A	పట్టా	మాగాణి	890
				103-7	పట్టా	మాగాణి	757
				103-8A	పట్టా	మాగాణి	534
				103-9A	పట్టా	మాగాణి	623
				116-1A	పట్టా	మాగాణి	356
				116-2A	పట్టా	మాగాణి	45
				115-2B	పట్టా	మాగాణి	2894
				115-3B	పట్టా	మాగాణి	45
				115-4B	పట్టా	మాగాణి	712
				115-5	పట్టా	మాగాణి	1291
				117-1B	పట్టా	మాగాణి	1246
				117-2B	పట్టా	మాగాణి	1558

విద్యుత్‌లో మనమే ముందుండాలి

చార్జీలు పెంచనన్న మాట నిలబెట్టుకున్నా: సీఎం

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌రంగంలో ఆంధ్రప్రదేశ్ శక్తి చాటాలని, దేశంలోనే నంబర్ వన్‌గా నిలవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. విద్యుత్‌శాఖ మంత్రి కళా వెంకట్రావు, సీనియర్ అధికారులతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వినియోగదారులపై విద్యుత్ చార్జీల భారాన్ని మోపబోనన్న హామీని నిలబెట్టుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంగాలవారీగా భవిష్యత్ విద్యుత్ అవసరాలను అంచనా వేసి దానికి అనుగుణంగా సరఫరాకు ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామికరంగానికి, ప్రజల సంక్షేమానికి... నాణ్యమైన, అందుబాటు ధరలో ఉండే విద్యుత్తే కీలకమన్నారు. కాగా, కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్) రాష్ట్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్లలో సౌర విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని మంత్రి కళా వెంకట్రావు వివరించారు. వీటిద్వారా 25ఏళ్ల పాటు యూనిట్ రూ.3ల చొప్పున విద్యుత్ అందిస్తామని ప్రతిపాదించిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ సంస్థలు వికేంద్రీకృత గ్రిడ్ అనుసంధానిత సౌర విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థను అమలు చేయాలని నిర్ణయించినట్లు ఇంధనశాఖ కార్యదర్శి అజయ్‌జైన్ చెప్పారు. రాష్ట్రంలో నెలకు 200 యూనిట్లకుపైగా విద్యుత్‌ను వాడే వినియోగదారులకు స్మార్ట్ మీటర్లను బిగించాలని యోచిస్తున్నట్లు సీఎంకు వివరించారు. 10 లక్షల స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఈ నెల 5 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ జరపనున్న నేపథ్యంలో గడచిన మూడేళ్లలో విద్యుత్‌రంగంలో సాధించిన లక్ష్యాలను ప్రజలకు వివరించాలని మంత్రి కళా వెంకట్రావుకు సీఎం సూచించారు. సీఎం ప్రత్యేక ప్రధానకార్యదర్శి సతీశ్‌చంద్ర, ఇంధనశాఖ సలహాదారు కె.రంగనాథం, ఏపీ ట్రాన్స్‌కో జేఎండీలు దినేశ్ పరుచూరి, ఉమాపతి తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

				117-3A	పట్టా	మాగాణి	1291
				117-4	పట్టా	మాగాణి	1068
				117-5A	పట్టా	మాగాణి	223
				117-5C	పట్టా	మాగాణి	356
				117-6A	పట్టా	మాగాణి	2404
				117-7B	పట్టా	మాగాణి	1202
				117-8	పట్టా	మాగాణి	935
				117-10A	పట్టా	మాగాణి	579
				118-5B	పట్టా	మాగాణి	1113
				118-8B	పట్టా	మాగాణి	979
				118-9B	పట్టా	మాగాణి	89
				118-10B	పట్టా	మాగాణి	757
				118-11	పట్టా	మాగాణి	490
				118-12	డి.కె.టి	మాగాణి	401
				118-13	పట్టా	మాగాణి	579
				120-4B	పట్టా	మాగాణి	45
				120-5B	పట్టా	మాగాణి	445
				120-6B	పట్టా	మాగాణి	1291
				120-7B	పట్టా	మాగాణి	5253
				121-1B	పోరంబోకు	పోరంబోకు	579
				121-2B	పట్టా	మాగాణి	4674
				121-3A	పోరంబోకు	పోరంబోకు	45
				121-4A	పట్టా	మాగాణి	356
				126-1A	డి.కె.టి	మాగాణి	1380
				126-2A	పట్టా	మాగాణి	712
				126-3A	పట్టా	మాగాణి	45
				127-1B	పట్టా	మాగాణి	356
				127-2A	పట్టా	మాగాణి	2894
				127-3A	పట్టా	మాగాణి	134
				127-4A	పట్టా	మాగాణి	356
				127-5	డి.కె.టి	మాగాణి	490
				127-6B	డి.కె.టి	మాగాణి	668
				127-7B	పట్టా	మాగాణి	2448
				127-8B	డి.కె.టి	మాగాణి	579
				127-9B	డి.కె.టి	మాగాణి	534
				127-10	డి.కె.టి	మాగాణి	534
				127-11	డి.కె.టి	మాగాణి	579
				127-12A	డి.కె.టి	మాగాణి	134
				127-13A	డి.కె.టి	మాగాణి	45
				144-1B	పట్టా	మెట్ట	267
				144-2B	పట్టా	మాగాణి	223
				144-3B	పట్టా	మాగాణి	2448
				144-4	పట్టా	మెట్ట	1380
				144-5A	పట్టా	మెట్ట	1692
				144-7A	పట్టా	మెట్ట	312
				152-1B	పట్టా	మెట్ట	1380
				152-2A	పట్టా	మెట్ట	3784
				152-4A	పట్టా	మెట్ట	3962
				100-1B	పట్టా	మాగాణి	356
				100-2B	పట్టా	మాగాణి	801
				100-3B	పట్టా	మాగాణి	3739
				100-4A	పట్టా	మాగాణి	2760
				100-5A	పట్టా	మాగాణి	45
				151-1C	పట్టా	మెట్ట	6766
				151-2B	పట్టా	మెట్ట	3561
				151-3B	పట్టా	మెట్ట	2804
				153-1	పట్టా	మెట్ట	178
				155-2	పట్టా	మెట్ట	3027
				156-1A	పోరంబోకు	పోరంబోకు	445
				156-2	పట్టా	మెట్ట	712
				156-3A	పట్టా	మెట్ట	668
				156-4A	పట్టా	మెట్ట	3072
				156-5A	పట్టా	మెట్ట	712
				156-6A	పట్టా	మెట్ట	178
				165-1A	పట్టా	మెట్ట	2537
				165-3A	పట్టా	మెట్ట	356
				166-2B	పట్టా	మెట్ట	401
				166-3B	పట్టా	మెట్ట	1825
				166-4B	పట్టా	మెట్ట	3116
				170-1B	పట్టా	మెట్ట	2894
				170-2B	పట్టా	మెట్ట	445
				170-3B	పట్టా	మెట్ట	6054
				154-1B	పోరంబోకు	పోరంబోకు	356
				154-5B	పోరంబోకు	పోరంబోకు	1024
				154-6B	పోరంబోకు	పోరంబోకు	1157
				154-7	పోరంబోకు	పోరంబోకు	1380
				154-8A	పోరంబోకు	పోరంబోకు	1157
				154-9A	పోరంబోకు	పోరంబోకు	223
				99-5B	పట్టా	మాగాణి	623
				145-6B	పట్టా	మెట్ట	712
				146-1B	పట్టా	మెట్ట	7033
				168-1B	పట్టా	మెట్ట	801
				168-2B	పట్టా	మెట్ట	5876
				169-1A	పట్టా	మెట్ట	490
				169-2A	పట్టా	మెట్ట	2983
				169-3A	పట్టా	మెట్ట	890
				119-23B	పట్టా	మాగాణి	356
				109-2	పోరంబోకు	పోరంబోకు	14156
			మొత్తం				**163639**
			విన్నమాల	234-11B	పట్టా	మాగాణి	267
				234-12A2	పట్టా	మాగాణి	356
				234-16A	పోరంబోకు	కాలువ	134
				234-17B	పట్టా	మాగాణి	45
				235-7A2	పట్టా	మాగాణి	223
			మొత్తం				**1024**
			వెరసి మొత్తం				**921470**

(F.No. NHAI/PIU-TPT/3(A)/R-N/IV(2)/2017) సం/- రాజేష్‌గుప్త, డిప్యూటీ సెక్రటరీ

సీపీఎస్‌ను రద్దు చేయాలి

▸ ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం హెచ్చరిక



విశాఖలో చెవిలో పూలతో ఉద్యోగుల నిరసన

విశాఖపట్నం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని(సీపీఎస్) తక్షణమే రద్దు చేయాలని, లేకపోతే ప్రభుత్వానికి తగిన సమయంలో బుద్ధి చెబుతామని ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం హెచ్చరించింది. సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉత్తరాంధ్ర స్థాయిలో నిరసన కార్యక్రమాన్ని విశాఖపట్నంలో చేపట్టారు. జీవీఎంసీ నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాలేల రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 1.84 లక్షల ఉద్యోగులకు సంబంధించిన సమస్యపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. దీనిపై దశలవారీ ఉద్యమం చేపడతామని, బడ్జెట్ సమావేశాల సమయంలో అసెంబ్లీని ముట్టడిస్తామని, చివరగా విజయవాడలో ఆమరణదీక్షకు దిగుతామని హెచ్చరించారు. అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యమం ఇప్పుడు మరింత బలపడిందన్నారు. గ్రాట్యుటీ, ఫ్యామిలీ పింఛన్ అమలుకు పోరాటం చేస్తే గత ఏడాది జూన్, జూలైలలో రెండు జీవోలు ఇచ్చారని, వాటి అమలుకు మార్గదర్శకాలను ఇంతవరకు రూపొందించకపోవం శోచనీయమని అన్నారు. దీనిపై ప్రభుత్వాన్ని నిలదీసే పార్టీలకు మద్దతు ఇస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ, సీపీఎస్ రద్దు చేయాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. సీపీఎస్ రద్దు చేయకపోతే ప్రభుత్వానికి ఇబ్బందులు వస్తాయని వ్యాఖ్యానించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాజీ పఠాన్ మాట్లాడుతూ సమస్యను అన్ని వర్గాలకు వివరించి, మద్దతు కూడగడతామన్నారు. సమావేశానికి విశాఖ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఆ ఎస్ఈలపై చర్య తీసుకోవాలి

▸ 10న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు

▸ ఏపీ పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కర్నూలు, నెల్లూరు జిల్లాల్లోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇతర ఉద్యోగులను నియమిస్తున్న ఎస్ఈలపై చర్య తీసుకోవాలని ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మినిస్టీరియల్ ఉద్యోగుల సమస్యలపై ఆదివారం ఇక్కడ రాష్ట్ర కార్యవర్గం సమావేశమై పలు తీర్మానాలు చేసింది. ఉద్దేశపూర్వకంగా సమస్యను సృష్టిస్తున్న అధికారులపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. పెన్షన్ సాధన సమితి పిలుపు మేరకు ఈనెల 10న కలెక్టరేట్ల ఎదుట చేపట్టనున్న ధర్నాల్లో పాల్గొనాలన్నారు.



కేన్సర్‌పై పోరు... 5కే వాక్ జోరు!

విజయవాడ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): వందలాది మంది విద్యార్థుల అడుగులు.. సినీ, రాజకీయ ప్రముఖులతో ఆదివారం విజయవాడలో నిర్వహించిన 5కె వాక్‌కు విశేష స్పందన కనిపించింది. కేన్సర్‌పై అవగాహన కోసం తానా ఫౌండేషన్, రూట్స్ హెల్త్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా విచ్చేసిన యువతతో బందరురోడ్డు కిక్కిరిసిపోయింది. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు భారీగా తరలివచ్చిన యువతతో స్పీకర్ కోడెల శివప్రసాదరావు ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు కేన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు.

మెడికల్ హబ్‌గా అమరావతి

రోగమేదైనా రాజధానిలోనే చికిత్స.. తగ్గిన హైదరాబాద్ వెళ్లేవారి సంఖ్య..

▸ కొలువుదీరుతున్న ప్రముఖ ఆస్పత్రులు

▸ 30 శాతం ఓపీ..80 శాతం ఐపీ వృద్ధి

▸ ఎన్టీఆర్ వైద్య సేవలోనూ పెరిగిన 'నెట్‌వర్క్'

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి):రాష్ట్రం ఉమ్మడి ఉన్న సమయంలో ప్రతి ఒక్కరూ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు చికిత్స కోసం హైదరాబాద్ పరుగులు తీసేవారు. రాష్ట్ర విభజన తర్వాత ఆ పరిస్థితి మారింది. ప్రభుత్వం వైద్యంపై ఎక్కువగా దృష్టి పెట్టడంతో చాలా మంది రోగులు అమరావతిలోనే చికిత్స పొందుతున్నారు. గతంలో పోల్చితే అమరావతిలో ఉన్న ఆసుపత్రుల్లో 30 శాతం ఓపీ, 80 శాతం ఐపీ పెరిగింది. ఈ లెక్కలను చూస్తే అమరావతి ప్రాంతంలో ప్రజలకు ఏ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇదే పరిస్థితి మరో రెండు, మూడేళ్లు కొనసాగితే అమరావతి ప్రపంచాన్ని తలదన్నే మెడికల్ హబ్‌గా మారిపోవడం ఖాయంగా కనిపిస్తుంది. హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ ఆసుపత్రులన్నీ అమరావతికి వలస వస్తున్నాయి. ఇది కూడా అమరావతికి కలిసి వచ్చే అంశం. ప్రభుత్వం భావిస్తున్నట్లు 14 వైద్య విద్యాసంస్థల్లో ముఖ్యమైన మాతా అమృతానందమయి, ఎస్ఆర్ఎంటీ, బీఆర్‌శెట్టి, ఇండో అమెరికన్ మెడికల్ వర్సిటీ వంటి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు పొందిన సంస్థలు ఏర్పాటైతే అమరావతికి మించిన మెడికల్ హబ్ మరొకటి ఉండదు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సీఎం చంద్రబాబు కలిసి ఒమెగా ఆస్పత్రిని గుంటూరులో శనివారం ప్రారంభించారు. హైదరాబాద్‌లో ఉన్న కిమ్స్‌ను అమరావతిలోనూ స్థాపించేందుకు ఆ సంస్థ సిద్ధమైంది. సన్‌షైన్ యాజమాన్యం కూడా ఏపీకి వచ్చేందుకు రెడీగా ఉంది. మరికొన్ని నేరుగా కాకుండా ప్రస్తుతం అమరావతిలో ఉన్న ప్రముఖ ఆస్పత్రులతో కలిసి బ్రాంచ్‌లు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. రాష్ట్ర విభజనకు ముందే కామినేని ఆస్పత్రి విజయవాడలో ఏర్పాటు చేశారు. సుమారు 30 ఏళ్లుగా రమేశ్ హాస్పిటల్ ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తుంది. ఇక నాగార్జున, ఆయుష్, హెచ్‌సీజీ, సెంటినీ, ఆంధ్రా హాస్పిటల్ కూడా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాయి.

కేన్సర్‌కు ఇక్కడే చికిత్స

లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ దగ్గర నుంచి గుండె, మోకీలు మార్పిడి వరకూ అన్నీ శస్త్రచికిత్సలూ అమరావతి ప్రాంతంలోనే జరుగుతున్నాయి. ప్రభుత్వాస్పత్రిలో కూడా గుండె మార్పిడి చేసే స్థాయికి సర్కారు తీసుకువెళ్లింది. ఇందులో జీవన్‌దాన్ పాత్ర కూడా ఎంతో కీలకం. మరోవైపు ఎన్టీఆర్ వైద్య సేవల పరిధిలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఖ్య పెరిగింది. గతంలో 400లుగా ఉన్న నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఖ్య 600లకు చేరుకుంది. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్‌కు ప్రభుత్వం రూ.1400 కోట్లు కేటాయిస్తుంది. ఇప్పటికీ కొందరు ఉద్యోగులు, పింఛనుదార్లు హైదరాబాద్‌లోనే చికిత్స చేయించుకునేందుకు మొగ్గు చూపుతుండటంతో..దీనికి కేటాయించిన నిధుల్లో ఎక్కువ వాటికే ఖర్చు అవుతోంది. ఏపీలో కేన్సర్ రోగులెక్కువ. నాగార్జున, హెచ్‌సీజీ, రవి అమెరికన్ కేన్సర్ సెంటర్ వంటి ఆస్పత్రులు అత్యాధునిక వైద్యాన్ని అందిస్తున్నాయి. వీటికి తోడు ఇప్పుడు ఒమెగా వచ్చింది. మరో ఏడాదిలో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బసవతారకం ఆస్పత్రి అమరావతిలో ఏర్పాటు కాబోతుంది.

ఇది శుభపరిణామం

▸ డాక్టర్ రమేశ్, రమేశ్ హాస్పిటల్స్ ఎండీ



భవిష్యత్తులో అమరావతి మెడికల్ హబ్‌గా మారుతుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. గతంలో హైదరాబాద్‌లో మంచి ఆస్పత్రులు ఉండటం వల్ల ప్రముఖ వైద్యులు అక్కడికి వెళ్లేవారు. ఇప్పుడు అక్కడ నుంచి చాలా మంది అమరావతికి వస్తున్నారు. ఇది శుభపరిణామం. ప్రపంచంలో ఏ మూల ఎలాంటి కొత్త వైద్య పరికరం అందుబాటులోకి వచ్చినా...అది ఖచ్చితంగా అమరావతిలోని హాస్పిటల్స్‌లో ఉంటోంది.

ఇంకా రావాలి

▸ డాక్టర్ సుబ్బారావు, డీఎంఈ



హైదరాబాద్ నుంచి ప్రముఖ ఆస్పత్రులు అమరావతికి రావడం మంచి పరిణామం. ఇదే సమయంలో స్పెషాలిటీలు కూడా పెరగాలి. విశాఖ తప్ప మరే జిల్లాలో స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో లేరు. అలాంటి సౌకర్యాలు అమరావతికి రావాలనే దిశగానే ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

మౌలిక సదుపాయాలు ముఖ్యం

▸ డాక్టర్ రావిపాటి శ్రీనివాసకుమార్, కామినేని ఆస్పత్రి సీఓఓ



ఒక ప్రాంతం మెడికల్ హబ్‌గా తయారు కావాలంటే మౌలిక సదుపాయాలు, రవాణ సదుపాయం, సమర్థత కావాలి. ఈ మూడు అమరావతిలో ఉన్నాయి కాబట్టి అమరావతి మెడికల్ హబ్‌గా మారుతుంది.

మమ్మల్నీ పట్టించుకోవాలి

▸ డాక్టర్ వై.రమేశ్ బాబు, ఆయుష్ హాస్పిటల్, చైర్మన్



అమరావతికి వైద్యపరంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందంటే చాలా సంతోషం. హైదరాబాద్ నుంచి అమరావతికి వచ్చే హాస్పిటల్స్‌ను తాము కూడా ఆహ్వానిస్తున్నాం. ఇదే సమయంలో ప్రభుత్వం స్థానికంగా ఉన్న హాస్పిటల్స్‌పై కూడా దృష్టిపెట్టాలి.

ఆర్యవైశ్యులకు కార్పొరేషన్

▸ ఇంటి నిర్మాణంతో పాటు రిజిస్ట్రేషన్ ఫ్రీ

▸ ఆ పత్రాలపై పావలా వడ్డీకే రుణాలిస్తాం

▸ ప్రజాసంకల్ప యాత్రలో వైఎస్ జగన్ హామీలు



ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ జగన్

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం ఆయన నెల్లూరు రూరల్ మండలం దేవరపాళెంలో ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఆర్యవైశ్యులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు అందిస్తామని, దీనిపై తాను నంద్యాల ఉప ఎన్నికల్లో కూడా ప్రకటించాననీ, ఇప్పటికీ దానికి కట్టుబడి ఉన్నాననీ తెలిపారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు ప్రకటన చేసినా కార్యరూపం దాల్చలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇళ్ల పథకానికి భిన్నంగా తాము అధికారంలోకి వస్తే ఇంటి నిర్మాణంతో పాటు రిజిస్ట్రేషన్ కూడా ఉచితంగా చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆ పత్రాలను బ్యాంకులో తాకట్టు పెట్టుకుంటే పావలా వడ్డీకే రుణాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఇదిలా ఉండగా, మీరు అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తారా?... అని గూడూరుకు చెందిన లక్ష్మి ప్రశ్నించారు. దీనికి జగన్ సమాధానం ఇస్తూ... 'రోజా దేవాలయంలో రెండు టెంకాయలు కొట్టు. ఒకటి నేను సీఎం కావాలని, మరొకటి ఏపీకి ప్రత్యేక హోదా రావాలని'... అనడంతో సభలోని వారంతా ఒక్కసారిగా నవ్వుకున్నారు. తాను అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ యాత్రలో ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కుదరదు: జగన్

నెల్లూరు, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ జరగదని, అది కుదరని వ్యవహారమని ప్రతి పక్షనేత జగన్... ఎమ్మార్పీఎస్ నేతలకు తేల్చి చెప్పారు. ఈ విషయంలో తాను ఏమీ చేయలేనని తనను కలిసిన ఎమ్మార్పీఎస్ నేతలతో అన్నారు. ఈ సందర్భంగా వారు ఇచ్చిన వినతి పత్రాన్ని కూడా జగన్ స్వీకరించలేదు. ప్రజా సంకల్పయాత్ర చేస్తున్న జగన్‌ను... నెల్లూరు జిల్లా ఎమ్మార్పీఎస్ నేతలు ఆదివారం నెల్లూరు రూరల్ మండలం దేవరపాళెం వద్ద కలిశారు. ఎస్సీ వర్గీకరణపై వైఖరి స్పష్టం చేయాలని కోరుతూ వారు ఓ వినతిపత్రాన్ని జగన్‌కు అందచేసేందుకు ప్రయత్నించగా... సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ కుదరదని చెప్పిందని, కాబట్టి ఆ విషయంలో తాను ఏమీ చేయలేనని జగన్ స్పష్టం చేశారు. దీంతో వారు ఆందోళన చేపట్టారు. జగన్ దళిత ద్రోహి అంటూ నినాదాలు చేశారు.

టీడీపీ నాయకుల ఆందోళన

పాదయాత్రలో భాగంగా ఆర్యవైశ్యులతో జగన్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్ అనుచరుడు అమరా సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదంటూ సీఎం చంద్రబాబును అసభ్య పదజాలంతో దూషించారు. ఆ వ్యాఖ్యలను నిరసిస్తూ నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ(నుడా) చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదివారం రాత్రి నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు.





కోలాహలంగా పెలికాన్ ఫెస్టివల్

గుడివాడ, ఫిబ్రవరి 4: కొల్లేరు ప్రాంతంలోని పక్షుల కేంద్రాన్ని ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేసేందుకు ఏటా పెలికాన్ ఫెస్టివల్‌ను రాష్ట్ర ప్రభుత్వ సాంప్రదాయ పండుగ రీతిలో నిర్వహించనున్నట్టు మంత్రులు అఖిలప్రియ స్పష్టం చేశారు. ఆదివారం కృష్ణాజిల్లా కైకలూరు మండలం ఆటపాక పక్షుల కేంద్రంలో కోలాహలంగా నిర్వహించిన 'పెలికాన్ ఫెస్టివల్'కు అఖిలప్రియతో పాటు మంత్రులు కామినేని శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, ప్రముఖ సినీనటుడు దగ్గుపాటి వెంకటేష్ విచ్చేశారు. ఫెస్టివల్ ప్రారంభం సందర్భంగా కైకలూరు నుంచి శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ పక్షుల కేంద్రం మరింత పురోభివృద్ధి చెందేందుకు రెగ్యూలేటర్ నిర్మాణాన్ని చేపడతామన్నారు. పక్షుల కేంద్రం అభివృద్ధికి భవిష్యత్ ప్రణాళిక రూపొందిస్తామని ఆమె పేర్కొన్నారు.



చెన్నంపల్లి తవ్వకాల్లో ఫిరంగి గుండ్లు!



పత్తికొండ/తుగ్గలి, ఫిబ్రవరి 4: కర్నూలు జిల్లా చెన్నంపల్లి కోటలో ఆదివారం జరిపిన తవ్వకాల్లో రాతి గుండ్లు బయటపడ్డాయి. ఆదోని ఆర్డీవో ఓబులేసు, స్పెషల్ కలెక్టర్ సుబ్బారెడ్డి, మైనింగ్ ఏడీ నటరాజ్ తవ్వకాలను పర్యవేక్షించారు. రెండోరోజు తవ్వకాల్లో నున్నగా ఉన్న తొమ్మిది రాతిగుండ్లను బయటకు తీశారు. ఫిరంగుల్లో మందుగుండు నింపేందుకు వీటిని వాడి ఉండొచ్చనని అధికారులు భావిస్తున్నారు. కాగా జీఎస్ఐ.. పరిశోధనల అనంతరం కోట ప్రాంతంలో తవ్వకాల కోసం మూడు పాయింట్లను గుర్తించిందని, మొదటి ప్రాంతంలో తవ్వకాలు చేపట్టామని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ఆయుధాల గదులు ఉండొచ్చని భావిస్తున్నామని చెప్పారు. 5 మీటర్ల లోతు వరకూ ప్రయత్నించి, ఎలాంటి ఆనవాళ్లూ కనిపించకపోతే తవ్వకాలు నిలిపేస్తామని వారు వివరించారు.

అప్పన్న భూమికి ఎసరు!

▸ 25కోట్లు విలువైన భూమి ఆక్రమణ... మాజీ ఎమ్మెల్యే యత్నానికి బ్రేక్

విశాఖపట్నం/సింహాచలం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఆయనో మాజీ ప్రజా ప్రతినిధి. సింహాచలం దేవస్థానం భూములపై ఆయన కన్నుపడింది. అడివివరం పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 13లో సింహాచలం దేవస్థానానికి చెందిన సుమారు 5ఎకరాల భూములున్నాయి. దేవస్థానం రికార్డుల ప్రకారం గత 30ఏళ్లుగా వాటిని ఏటా వేలం వేస్తూ రైతులకు కౌలుకు ఇస్తున్నారు. మార్కెట్ విలువ ప్రకారం వాటి విలువ రూ.25కోట్లకు పైనే. ఈ భూమిని 2017 వరకు పలువురు రైతులకు కౌలుగా ఇస్తున్నట్టు దేవస్థానం రికార్డుల్లో ఉంది. ఇలా కౌలుకు తీసుకున్న వ్యక్తి నుంచి 1990లో కొనుగోలు చేసినట్టుగా ఉన్న పత్రాల ఆధారంగా ఆ భూములను సొంతం చేసుకునేందుకు మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం ప్రయత్నించారు. దీనిపై సమాచారం అందడంతో ఈవో కోడూరి రామచంద్రమోహన్ ఆదేశాలతో ఆదివారం భూపరిరక్షణ విభాగం సహాయ కార్యనిర్వాహణాధికారి ఎంవీ కృష్ణమాచార్యులు సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఇంతలో కర్రి సీతారాం అక్కడకు చేరుకుని ఎక్స్‌కవేటర్‌కు అడ్డుగా పడుకున్నారు. ఏఈవోతో వాగ్వాదానికి దిగారు. ఆ స్థలానికి 30 ఏళ్లుగా కౌలుదారుడిగా ఉన్నానన్నారు. ఈ వ్యవహారంపై ఈవో మాట్లాడుతూ కోట్లాది రూపాయలు విలువచేసే భూమిని ఆక్రమించేందుకు సీతారాం యత్నించారన్నారు. ఆ భూమిపై సింహాచలం దేవస్థానానికి పూర్తి హక్కులు ఉన్నాయని తెలిపారు. ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



ఎక్స్‌కవేటర్‌కు అడ్డుగా పడుకున్న కర్రి సీతారాం

రేషన్‌కార్డుకు లంచమడిగిన వీఆర్వో

▸ వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టిన యువకుడు

బారువ (సోంపేట), ఫిబ్రవరి 4: రేషన్‌కార్డు కోసం లంచం అడిగిన వీఆర్వో భాగోతాన్ని ఓ సామాన్యుడు సోషల్ మీడియాలో పెట్టడంతో కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే.. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువ గ్రామానికి చెందిన అడ్డాల లక్ష్మికి 'జన్మభూమి'లో కొత్త రేషన్‌కార్డు మంజూరైంది. వీఆర్వో సూర్యనారాయణను సంప్రదించగా రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మి సోదరి కుమారుడు జగన్ వీఆర్వో వద్దకు వెళ్లి రేషన్‌కార్డు కోసం డబ్బులెందుకని ప్రశ్నించాడు. ఉన్నతాధికారులకు ఇవ్వాలని వీఆర్వో మొండికేయడంతో డబ్బులిస్తూనే.. తన సెల్‌ఫోన్‌లో ఈ తతంగమంతా రికార్డు చేశాడు. అనంతరం వీడియోను సోషల్ మీడియాలో పోస్టుచేశాడు. దీనిపై స్పందించిన కలెక్టర్ ధనంజయ రెడ్డి ఈ వ్యవహారంపై దర్యాప్తు చేసి నివేదిక అందజేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

జనం కోసం మనం

▸ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

▸ ఘనంగా స్వర్ణభారత్ ట్రస్టు ద్వితీయ వార్షికోత్సవం



సభలో మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

ఆత్కూరు (ఉంగుటూరు) ఫిబ్రవరి 4: జనం కోసం మనం అనే భావనను ప్రతి ఒక్కరు కలిగి ఉంటే సమాజం బాగుంటుందని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. స్వర్ణభారత్ వార్షికోత్స వేడుకలను సేవా భావం ఉట్టిపడేలా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వానికి ప్రజల భాగస్వామ్యం అవసరమని సూచించారు. ప్రతి ఒక్కరు ప్రతిభను చాటితేనే వారి జీవితానికి సార్థకత ఉంటుందని పిలుపునిచ్చారు. ప్రతిభ ఉంటే గ్రామీణ ప్రాంతంలో పుట్టిన వారైనా ఉన్నత పదవులు అధిరోహిస్తారని.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు అలా కష్టపడి ఆయా స్థానాలకు వెళ్లారని తెలిపారు. అందరు మనం, మన కుటుంబం అనే భావన వీడి.. జనం కోసం మనం అనే సేవా గుణంతో తోటివారికి సేవ చేస్తే గుర్తింపుతోపాటు సంతోషం కలుగుతుందని చెప్పారు. రాజకీయాలకతీతంగా అందరి భాగస్వామ్యంతో స్వర్ణభారత్ ట్రస్ట్ సేవలందిస్తోందని వెల్లడించారు. స్పీకర్ కోడెల శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం సమాజంలో మహిళలు, యువత, రైతులు అనే మూడు అంశాలపై దృష్టిసారించాలన్నారు. మహిళలకు ఉపాధి, యువతకు నైపుణ్య శిక్షణ, రైతులకు ఆధునిక వ్యవసాయంపై శిక్షణలు ఇవ్వడం ద్వారా మూడు వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా దీపా వెంకట్ సేవచేయడం సంతోషకరమని ప్రశంసించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరికీ గౌరవంగా బతికే హక్కు ఉందని, కనీస అవసరాలైన విద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టంచేశారు.

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తులు



తిరుమల, ఫిబ్రవరి 4: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఉమాదేవి, జస్టిస్ చల్లా కోదండరామయ్య ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో వేర్వేరుగా శ్రీవారిని దర్శించుకున్నారు.



దేవుడు దూరం జరగడమే.. దుఃఖం



మానవుని సహజ స్వరూపం ఆనందం. దుఃఖం కాదు. అందుకే మన దేవీదేవతల చిత్రపటాలు, విగ్రహాలు ఆనందస్వరూపంగా ఉంటాయి. ప్రకృతి అంతా భగవంతుని స్వరూపమే. అంటే ఆనంద స్వరూపమే. నదులు, పర్వతాలు, చెట్లు, పక్షులు, పశువులు, సెలయేళ్లు.. అన్నీ ఆనందంగా ఉంటాయి. ఎవరికైతే ఈ ఆనందం పక్కకు జరుగుతుందో.. అంటే దేవుడు దూరంగా జరుగుతాడో.. అప్పుడు వారు దుఃఖంలో మునిగిపోతారు. తమలోని చైతన్యాన్ని కోల్పోతారు. ఆనంద స్వరూపాన్ని వేదం.. 'రసోవైసః' అన్నది. భగవంతుడు రసస్వరూపుడు కూడా. విశ్వమంతా రసమయమే. 'నాకు ఇక చాలు' అన్నది సంతృప్తి. దానికి ఆనందమనే పేరు కూడా ఉంది. సృష్టిలో మనిషికి ఏ వస్తువు ఎంత ఇచ్చినా 'చాలు' అని చెప్పరు. కానీ, భోజనం విషయంలో మాత్రం.. 'చాలు' అంటారు. సంతృప్తి చెందుతారు. ఆకలి వేసినప్పుడు కడుపునిండుగా భోజనం పెడితే అలౌకికమైన అనుభూతి కలుగుతుంది. అది మాటల్లో వర్ణించనలవి కాదు. కంటికి కనిపించే మూర్తపదార్థం కాదు. సర్వజీవులూ అలాంటి ఆనందం కోసం వెంపర్లాడుతుంటాయని బృహదారణ్యకోపనిషత్ తెలిపింది. మరి అల్పసుఖాలైన ధనం, పదవి, జూదం, పరదూషణ, ఆత్మస్తుతి, ఈర్ష్య, అసూయ, మద్యం.. వీటి వల్ల కూడా ఆనందం కలుగుతుంది కదా అనే సందేహం రావచ్చు. నిజమే. కానీ ఆ ఆనందం.. ఒక బండరాయిని నెత్తిన పెట్టుకుని కొండపైకి చేరేవాడి ఆనందం లాంటిది. భూమండలంలోని సంపదలన్నీ అనుభవింపగలిగే శక్తిసామర్థ్యాలున్నా.. తనను తాను అంతరంగంలో దర్శించుకోలేకపోతే మనుష్యానందంలో ఉన్నట్టే. అలాంటి ఆనందాలు వందరెట్లు కలిసినా.. ఆత్మానందానికి సరిపోవు. సంతృప్తి వల్ల కలిగేది ఆత్మానందం. అదే బ్రహ్మానందం. దాన్ని కనుగొని పొందడమే పరమోత్తమమైన సాధన.

– డాక్టర్ పి.భాస్కర యోగి

Paramjyothi పరంజ్యోతి

మట్టి బతుకుల్లో బాల్యం బుగ్గి!



అమ్మా నాన్న కష్టపడుతుంటే ఆ చిట్టి చేతులు ఊరకే ఉంటాయా? అమ్మ తట్టతో మట్టి ఎత్తి పోస్తుంటే... ఆ చిన్నారి మరో గిన్నె తెచ్చుకుని తానూ కూలి అవతారం ఎత్తింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం విజయవాడలోని గాంధీనగర్‌లో ఏలూరు కాలువ సుందరీకరణ పనుల్లో తల్లితో పాటు ఆ చిట్టి చేతులు కూడా కష్టపడుతున్నాయి. అమ్మా నాన్న అందరూ పనులకు వెళ్లక తప్పని స్థితిలో ఇంటి వద్ద పాపను చూసేవారు లేక తమతో తీసుకువచ్చేశారు. అక్కడ ఆ చిన్నారి మేరమ్మ కూడా బుడి బుడి అడుగులు వేసే వయసులోనే తల్లి వారసత్వంగా కూలి పనులను నెత్తికెత్తుకుంది.

సీఆర్పీఎఫ్ పోలీసుల కీచక పర్వం

- రైలులో మహిళల పట్ల అసభ్య ప్రవర్తన
- ప్రశ్నించిన టీసీలపైనా దౌర్జన్యం



శ్యామ్‌కుమార్



బిన్నూ

ఒంగోలు క్రైం, ఫిబ్రవరి 4: హౌరా నుంచి చెన్నై వెళ్లే కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో ఇద్దరు సీఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించారు. విశాఖపట్నంలో పని చేస్తున్న కేరళకు చెందిన శ్యామ్‌కుమార్, బిన్నూ అనే సీఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు సొంత రాష్ట్రం వెళ్లేందుకు కోరమాండల్ ఎక్కారు. విజయవాడ వచ్చిన తర్వాత వారికి బీ1, బీ2 బోగీల్లో విడివిడిగా సీట్లు కేటాయించారు. మద్యం సేవించి ఉన్న వారిద్దరూ బీ1 బోగీలో సిబ్బందికి కేటాయించిన సీట్లలో కూర్చున్నారు. అక్కడ టాయ్‌లెట్‌కు వెళ్లొచ్చే మహిళలను అసభ్యకర వ్యాఖ్యలతో టీజింగ్ చేయడం ప్రారంభించారు. ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుల్ పట్ల కూడా అనుచితంగా ప్రవర్తించారు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీసీలు రంగనాథ్, రాధాకృష్ణలకు కూడా విషయం చెప్పడంతో వారు కానిస్టేబుళ్లను ప్రశ్నించారు. దీంతో వారు టీసీలపై దాడి చేశారు. ఈ సమయంలో ప్రయాణికుల్లో ఎవరో చైన్‌లాగడంతో ఒంగోలు స్టేషన్ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం 1.15 గంటల సమయంలో రైలు ఆగింది. సమాచారం తెలుసుకున్న ఒంగోలు రైల్వే ఎస్సై కుమార్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని సీఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లను అదుపులోకి తీసుకున్నారు. టీసీల ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేశారు.

నలు దిక్కులా ఐటీ

- కంపెనీల నిబద్ధత చూశాకే భూ కేటాయింపులు
- 2019 నాటికి లక్ష ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- న్యూజెర్సీలో మంత్రి నారా లోకేశ్

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఐటీ అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతం కాకుండా అన్ని చోట్లకు విస్తరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆదివారం అమెరికాలోని న్యూజెర్సీలో పలు ఐటీ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి, అనంతపురంలో ఐటీ పార్కులు అభివృద్ధి చేస్తామన్నారు. హైదరాబాద్ పేరు చెప్పగానే మైక్రోసాఫ్ట్ ఎలా గుర్తుకొస్తుందో, విశాఖపట్నం పేరు చెప్పగానే ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ పేరు, తిరుపతి పేరు చెప్పగానే జోహో, అమరావతి పేరు చెప్పగానే హెచ్‌సీఎల్ పేరు గుర్తుకొస్తాయన్నారు. ఏ సంస్థకైనా వారి నిబద్ధత చూసిన తర్వాతే భూములు కేటాయిస్తామని స్పష్టం చేశారు. 'మీ ఉత్సాహం చూస్తుంటే అమెరికాలో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందనిపిస్తోంద'ని లోకేశ్ సరదాగా అన్నారు. న్యూజెర్సీలో జరిగిన ఎన్ఆర్ఐ టీడీపీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్లెటూరికి సేవ చేస్తే పరమాత్ముడికి సేవ చేసినట్లే అని... ఆ కోణంలోనే గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగినప్పుడు ఐటీ రంగం మొత్తం హైదరాబాద్‌లో ఉండిపోయిందని, అయినా గత మూడున్నరేళ్లలో 24 వేల ఉద్యోగాలు వచ్చాయన్నారు. 2019 నాటికి లక్ష ఐటీ ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నామని లోకేశ్ తెలిపారు. అమరావతికి ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అమరావతికి హెచ్‌సీఎల్, తిరుపతికి జోహో వచ్చాయన్నారు. 67 ఏళ్ల వయస్సులో 24 ఏళ్ల యువకుడిలా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. అందుకే ప్రపంచంలోనే అతి పెద్ద కార్ల కంపెనీలో ఒకటైన కియ ఏపీకి వచ్చిందన్నారు. పాత టెక్నాలజీల కాలం చెల్లిందని, బ్లాక్‌చైన్ టెక్నాలజీ, ఫిన్‌టెక్ లాంటి టెక్నాలజీల్లో శిక్షణ ఇస్తామన్నారు. దీనికి ఎన్ఆర్ఐలు సహకరించాలని పిలుపునిచ్చారు. నంద్యాల, కాకినాడ ఎన్నికల్లో ఫ్యాన్ మాడి మసైందని, 2019 ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సీఎం రమేష్, ఏపీఎన్ఆర్టీ అధ్యక్షుడు రవి వేమూరు, నాట్స్ అధ్యక్షుడు మోహన్‌కృష్ణ, మన్నవ, ఎన్ఆర్ఐలు బ్రహ్మాజీ, శేఖర్, రమేష్, రాధా, శ్రీహరి, ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు పాల్గొన్నారు.



న్యూజెర్సీలో ఐటీ కంపెనీల సీఈవోలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న లోకేశ్

ఫార్మా కంపెనీల ప్రతినిధులతో భేటీ...

అమెరికా పర్యటనలో భాగంగా పలు ఫార్మా కంపెనీల సీఈఓలు, ప్రతినిధులతో లోకేశ్ చర్చించారు. ఐటీ రంగం అభివృద్ధికి అమలు చేస్తున్న పద్ధతిలోనే ఫార్మా రంగాన్ని కూడా అభివృద్ధి చేస్తామని లోకేశ్ వివరించారు. ఫార్ములేషన్, పరిశోధన, అభివృద్ధి నైపుణ్య శిక్షణ కోసం ఇంక్యుబేటరీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బల్క్ డ్రగ్ అభివృద్ధి కోసం విశాఖపట్నంలో ఫార్మాపార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. మౌలికవసతులు, ఇంక్యుబేటరీ, ఫార్మాపార్క్ ఏర్పాటుచేస్తే రాష్ట్రానికి రావడానికి సిద్ధంగా ఉన్నామని ఫార్మా కంపెనీల ప్రతినిధులు చెప్పారు. పూర్తిస్థాయి ప్రణాళికలతో మీ ముందుకు వస్తామని లోకేశ్‌తో పలు ఫార్మా కంపెనీల ప్రతినిధులు తెలిపారు.

లోకం తీరు



ఇదిగో నొప్పులకు మందు ఇచ్చా.. మిగతా ట్రీట్‌మెంట్ నీవు చేసుకో..

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
శ్రీకాకుళం	13.0	32.0
కడప	13.0	36.0
చిత్తూరు	14.5	30.6
అనంతపురం	14.6	32.4
హైదరాబాద్	14.9	31.2
విశాఖపట్నం	15.0	31.0
కర్నూలు	16.0	33.0
విజయవాడ	16.4	31.2

కొనసాగుతున్న చలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో చలి ప్రభావం కొనసాగుతున్నది. వాయువ్య, తూర్పుభారతం నుంచి వీస్తున్న చలిగాలులు తెలుగు రాష్ట్రాల వరకు విస్తరించాయి. ఆకాశం నిర్మలంగా వుండడంతో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగు నుంచి ఆరు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. ఆదిలాబాద్‌లో తొమ్మిది, రాయలసీమలో ఆరోగ్యవరంలో 12 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యభారతం కంటే తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత ఎక్కువగా వుందని వాతావరణ అధికారి ఒకరు తెలిపారు. వాయువ్య భారతంలో అధికపీడనం ప్రభావంతో చలి తీవ్రత కొనసాగుతుందని పేర్కొన్నారు. మరో రెండుమూడు రోజుల వరకు చలి ప్రభావం కొనసాగుతుందని తెలిపారు.



శాంతికి భంగం కలిగించే కుట్ర

శాంతి సామరస్యం, సహనం అనేవి ఇండియా మూలాల్లోనే ఉన్నాయి. అటువంటి వాటిని దెబ్బ తీసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయి. వారి దుష్ట ఆలోచనలను అడ్డుకుని ఓడించాలి. దేశ ఐక్యతకు భంగం కలిగించే ఎటువంటి చర్యలైనా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం.

– ముక్తార్ అబ్బాస్ నక్వీ, కేంద్ర మంత్రి



బీజేపీ అజేయం కాదని తేల్చేశాం

బీజేపీ అంటే ఏ ఎన్నికల్లోనైనా గెలిచే యంత్రమనే అపోహలకు రాజస్థాన్ ఉప ఎన్నికల ఫలితాలు అడ్డుకట్ట వేశాయి. ఈ ఫలితాలు దేశవ్యాప్తంగా మిగిలిన రాష్ట్రాల్లోనూ పునరావృతమవుతాయి.

– సచిన్ పైలట్, రాజస్థాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

అమీ తుమీ!

(మూడో పేజీ తరువాయి)

భాగం కాకూడదని గతంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అభ్యంతరం వ్యక్తం చేశారని కేంద్ర మంత్రి సుజనా చౌదరి చెప్పారు. కాగా.. తొలుత టీడీపీ ప్రతినిధి బృందం సోమవారం బీజేపీ అధిష్ఠానాన్ని కలిసి.. ఈ భేటీలో తీసుకున్న తీవ్ర నిర్ణయాలను తెలియజేస్తుంది. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పార్లమెంటు వేదికగా నిరసన ప్రకటించబోతున్నామని ముందుగానే చెబుతుంది. వారి నుంచి నిర్దిష్ట ప్రతిస్పందన లేని పక్షంలో మంగళవారం నుంచి నిరసనలకు దిగాలని ఎంపీలు నిశ్చయించారు. పార్లమెంటు సమావేశాలు జరిగే నాలుగు రోజుల్లో వీలైనంత ఒత్తిడి తేవాలని, రావలసినవి రాబట్టుకోవడానికి ఏ మార్గాన్నీ వదిలిపెట్టవద్దని ముఖ్యమంత్రి సూచించారు. తాను ప్రతి రోజూ ఎంపీలకు అందుబాటులో ఉండి మాట్లాడుతుంటానని చెప్పారు. ఈ సమావేశానికి అందుకునే అవకాశం లేకపోవడంతో ముందుగా అనుమతి తీసుకుని కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు, రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ గైర్హాజరయ్యారు.

ఎంపీల ఆవేశానికి బాబు అడ్డుకట్ట

ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం సవతి తల్లి ప్రేమ పదర్శిస్తోందని, ఇక తాత్సారం చేయకుండా మంత్రి పదవులకు రాజీనామాలు చేసి కేంద్రానికి గుడ్‌బై చెబుదామని అనంతపురం ఎంపీ జేసీ దివాకరరెడ్డి.. ఎంపీ పదవులకు రాజీనామాలు చేసి ప్రజల్లోకి వెళ్దామని అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాసరావు సమావేశంలో ప్రతిపాదించారు. కానీ ముఖ్యమంత్రి వారి ఆవేశానికి అడ్డుకట్ట వేశారు. 'మనకు బీజేపీపై వ్యతిరేకత ఏదీ లేదు. రాష్ట్రానికి రావలసినవి రావడం లేదన్నదే మన ఆవేదన. అవి రాబట్టుకోవడానికి మనం అనేక మార్గాల్లో ప్రయత్నం చేస్తూనే ఉండాలి. తెగతెంపులు ఒక్క నిమిషం పని. కానీ మనది కొత్త రాష్ట్రం. మౌలిక వసతులు అభివృద్ధి చేసుకోవాలి. పరిశ్రమలు తెచ్చుకోవాలి. తెంచుకోవడం ద్వారా కాకుండా ఒత్తిడి పెంచడం ద్వారా వాటిని సాధించుకునే ప్రయత్నం చేద్దాం. వాళ్ల స్పందించకపోతే ఏం చేయాలో అప్పుడు ఆలోచిద్దాం. ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్నప్పుడు అనేక అంశాల్లో మనపై ఒత్తిళ్లు ఉంటాయి. విభజన సమయంలో రెండు రాష్ట్రాల్లో రెండు రకాల అభిప్రాయాలు ఉన్నాయి. ఏదో ఒక వైపు మొగ్గాలని నాపై చాలా మంది ఒత్తిడి తెచ్చారు. రెండు రాష్ట్రాలకు న్యాయం జరిగేలా విభజన చేయాలని డిమాండ్ చేశాను. ప్రజలు దానిని ఆమోదించారు. ఒక రాష్ట్రంలో అధికారం ఇచ్చారు. మరో చోట బీజేపీతో కలిపి ఇరవై సీట్లు ఇచ్చారు. నాకు మీ అందరి కంటే ఎక్కువ ఆవేశం ఉంది. నేనొకసారి యుద్ధం మొదలుపెడితే నన్ను ఆపగలిగేవారు ఎవరూ లేరు. కానీ రాష్ట్రం, ప్రజల అవసరాలు చూసి బాధ్యతాయుతంగా నిర్ణయం తీసుకోవాలి' అని ఆయన హితవు చెప్పారు. ముఖ్యమంత్రికి ఏదైనా ఆశ కనిపిస్తోందేమో కాని.. తమకు ఢిల్లీలో ఏ కోశానా కనిపించడం లేదని బాపట్ల ఎంపీ మాల్యాద్రి వ్యాఖ్యానించినప్పుడు చంద్రబాబు నవ్వేశారు. మన ప్రయత్నాలు మనం చేస్తూనే ఉందామని, సదుద్దేశంతో చేసే పోరాటానికి కేంద్రం సానుకూలంగా ప్రతిస్పందిస్తుందని ఆశిస్తున్నామని, లేని పక్షంలో ఏం చేయాలో అప్పుడే నిర్ణయించుకుందామని అన్నారు. బడ్జెట్‌లో కేటాయింపుల విషయం పక్కనపెట్టి విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు, పార్లమెంటు వేదికగా నాటి ప్రధాని ఇచ్చిన హామీల అమలుకు పట్టుబడితే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని లోక్‌సభలో పార్టీ నేత తోట నరసింహం చెప్పారు. ఇది మంచి సూచనని, ఇకపై విభజన చట్టం.. ప్రధాని హామీలపైనే దృష్టి కేంద్రీకరించాలని చంద్రబాబు చెప్పారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి చాలా ఇచ్చారంటున్నా అంత కనిపించడం లేదని, ఒక్క మత్స్య శాఖలోనే రాష్ట్రానికి ఏదైనా సాయం అందే సూచనలు కనిపిస్తున్నాయని గల్లా జయదేవ్ అన్నారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని ఈ వేడి తగ్గకుండా ముందుకెళ్లాలని రామ్మోహన్‌నాయుడు సూచించారు. సమావేశం చివరలో చిత్తూరు ఎంపీ శివప్రసాద్ జోక్యం చేసుకుని.. ఇకపై తన లైన్లో తాను వెళ్లవచ్చా అని అడిగినప్పుడు నవ్వులు విరిశాయి. (విభజన సమయంలో ఆయన పార్లమెంటులో విచిత్ర వేషాలతో సంచలనం కలిగించారు) నేను చెబుతానుగా.. అంటూ ముఖ్యమంత్రి ఆయన్ను చల్లార్చారు. పార్టీ వ్యూహానికి ఎంపీలంతా ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చారు.

బాబుకు రాజ్‌నాథ్ ఫోన్

- తొందరపడొద్దని సూచన

టీడీపీపీ భేటీ జరుగుతుండగానే.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేశారు. కేంద్రానికి మద్దతుపై టీడీపీ కీలక నిర్ణయం తీసుకోబోతోందని కొన్ని ప్రసార సాధనాల్లో వార్తలు రావడంతో ఆయన ఫోన్ చేసినట్లు సమాచారం. తొందరపడవద్దని ఆయన చంద్రబాబును కోరారని తెలిసింది. తొందరపడే ఉద్దేశం తనకు లేదని, కానీ నాలుగేళ్లు ఎదురుచూసినా ఏ ఫలితం కనిపించపోవడం వల్లే బాధపడాల్సి వస్తోందని సీఎం ఆయనతో అన్నారు.

బడ్జెట్‌పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- ఇక కేంద్రంపై గట్టిగా పోరాడతాం
- రాష్ట్రానికి కొన్ని చేశారు.. చాలానే చేయాలి
- రావలసిన వాటిపై పోరాడతాం
- బీజేపీతో విడాకులు ఊహాగానాలే: సుజనా



అమరావతి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రం ప్రస్తావన లేకపోవడం ప్రజలను తీవ్ర అసంతృప్తికి గురిచేసిందని కేంద్ర శాస్త్ర సాంకేతిక సహాయ మంత్రి సుజనా చౌదరి తెలిపారు. ఆదివారం ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం సహచర ఎంపీలతో కలిసి సుజనా విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక ప్యాకేజీ, రైల్వే జోన్, రెవెన్యూ లోటు, అమరావతి, పోలవరం తదితర అంశాల్లో న్యాయం కోసం ఇకపై కేంద్రంతో గట్టిగా పోరాడాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్రానికి కొన్ని చేశారని, అయితే చేయాల్సినవి ఇంకా చాలా ఉన్నాయని.. గతంలో కూడా అనేక హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. అనేక అంశాలు పైపులైన్‌లో ఉన్నాయని మంత్రులు అంటున్నారని, వాటిని ఆలస్యం లేకుండా పూర్తిచేయాలని కోరుతున్నామని చెప్పారు. అధికార యంత్రాంగం వల్ల కూడా కొంత జాప్యం జరుగుతోందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికి మూడున్నరేళ్లు గడిచిందని, ఇంకా ఆలస్యం చేస్తే నష్టం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే టీడీపీకి ప్రధానాంశమని తేల్చిచెప్పారు. బీజేపీ మిత్రపక్షంగా ఉంటూ కూడా న్యాయం చేయకపోతే పార్టీ అధ్యక్షుడు తీసుకునే నిర్ణయం మేరకు తాము వ్యవహరిస్తామన్నారు. విభజన హామీలన్నీ అమలు చేయాలన్నదే తమ డిమాండ్‌గా పేర్కొన్నారు. రాష్ట్రానికి రావలసిన వాటిని సాధించుకోవడానికి అవసరమైతే టీడీపీ ఎంపీలు పార్లమెంటులో నిరసన తెలుపుతారని చెప్పారు. ఈ అంశాలపై అవసరమైతే సీఎం ఢిల్లీ వస్తారన్నారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులకు సంబంధించి అన్ని అంశాలు మూడు, నాలుగు రోజుల్లో పరిష్కారమవుతాయని విశ్వాసం వ్యక్తంచేశారు. పార్లమెంటు పనిదినాలు మరో నాలుగు ఉన్నందున.. ఈలోగా అందరితో చర్చించి మనకు రావలసినవి సాధించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామని వెల్లడించారు. హామీల అమలుకు డెడ్‌లైన్ ఏదీ ఉండదని ఇది నిరంతర ప్రక్రియని చెప్పారు. రాజీనామాలపై అధ్యక్షుడి నిర్ణయం మేరకు నడుచుకుంటామన్నారు. బీజేపీతో విడిపోతామన్నది కేవలం ఊహాగానాలేనని, అలాంటి చర్చేం లేదని స్పష్టంచేశారు. రాష్ట్రానికి రావలసిన వాటి గురించి తాను ఆర్థిక మంత్రి, రైల్వే మంత్రులతో మాట్లాడానని.. హామీలు అమలవుతాయన్న నమ్మకం ఉందని తెలిపారు. టీడీపీ ఎంపీల వ్యాఖ్యల గురించి అడుగగా.. అవి వారి వ్యక్తిగత అభిప్రాయాలని, అధ్యక్షుడి ఆలోచన వేరని అన్నారు.

వీర్రాజు విజ్ఞతకే వదిలేస్తున్నా..

బీజేపీ నాయకుడు సోము వీర్రాజు వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నట్లు సుజనా తెలిపారు. 'ఆరోపణలు ఆయన వ్యక్తిగతం. వాటిలో ఎంత మాత్రం వాస్తవం లేదు' అని చెప్పారు. డీపీఆర్‌ల గురించి మాట్లాడిన మరో బీజేపీ మంత్రి మాణిక్యాల రావు వ్యాఖ్యాలను ప్రస్తావించగా.. వాటి గురించి ఆయన సహచర మంత్రులతో మాట్లాడాల్సిందని అన్నారు. మీడియా కూడా టీడీపీ, బీజేపీ విడాకుల గురించి కాకుండా.. కలిసి ఉండాలని కోరుకోవాలని విజ్ఞప్తిచేశారు.

గుండె నొప్పి చంపేస్తున్నా..

40 మంది ప్రాణాలు కాపాడాడు

- డ్యూటీలో ఆర్టీసీ డ్రైవర్ సమయస్ఫూర్తి



రాపూరు, ఫిబ్రవరి 4:తన ప్రాణాలు ఫణంగా పెట్టయినా 40 మందిని కాపాడాలనుకున్నాడు. కొద్ది నిమిషాల్లో చనిపోతానని తెలిసినా.. ఆ డ్రైవర్‌కు తన బస్సులో ఉన్నవారి ప్రాణాలే ముఖ్యం అనిపించాయి. అంతే ఉన్నఫళంగా బస్సు ఆపి ప్రయాణికులను దింపి వేరే బస్సులో పంపాడు. ఆపై వెనుక సీట్లో పడుకొని అక్కడే మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే.. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు ఆర్టీసీ డిపోలో పి.సుబ్రహ్మణ్యం రెడ్డి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం రాపూరు నుంచి నెల్లూరుకు అక్కడి నుంచి తిరుపతికి డ్యూటీ నిమిత్తం వెళ్లాడు. తిరుపతి బస్టాండులో ప్రయాణికులను ఎక్కించుకుని రాపూరుకు బయలుదేరాడు. మార్గమధ్యంలో రేణిగుంట రింగ్‌రోడ్డు వద్దకు వచ్చేసరికి సుబ్రహ్మణ్యం రెడ్డికి ఛాతీలో నొప్పి వచ్చింది. వెంటనే బస్సును రోడ్డు పక్కన ఆపి, తనకు ఆరోగ్యం బాగ లేదని మరో వాహనంలో వెళ్లిపోవాలని ప్రయాణికులను కోరాడు. ప్రయాణికులంతా దిగేయడంతో అతడు బస్సు వెనుక సీటులో పడుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత అనుమానం వచ్చిన కండక్టరు సుబ్రహ్మణ్యంను పరిశీలించగా స్పృహ లేదు. 108 సిబ్బందికి తెలియజేయగా వారు వచ్చి సుబ్రహ్మణ్యం అప్పటికే మృతి చెందినట్టు గుర్తించారు.

ఎద్దుల బండిని ఢీకొన్న మినీలారీ

- రైతు దంపతులతో పాటు కుమార్తె దుర్మరణం



నుజ్జునుజ్జయిన ఎద్దుల బండిని పరిశీలిస్తున్న పోలీసులు

పాణ్యం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై వెళ్తున్న ఎద్దుల బండిని మినీ లారీ ఢీకొట్టిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. కర్నూలు జిల్లా పాణ్యం మండలం బలపనూరు వద్ద ఆదివారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. బలపనూరుకు చెందిన రైతు ఉప్పరి సుబ్బడు(65), ఆయన భార్య నాగలక్ష్మమ్మ(55), కుమార్తె చిందుకూరు సుజాత(36) ఎద్దుల బండిపై పొలానికి బయల్దేరారు. 40వ నంబరు జాతీయ రహదారిపై వీరి బండిని ఎదురుగా వస్తున్న మినీ లారీ ఢీకొంది. దీంతో ఈ ముగ్గురూ అక్కడికక్కడే మృతిచెందారు. రెండు ఎద్దులు ప్రాణాలు కోల్పోయాయి. ఇదే బండిలో ఉన్న సుబ్బడు మరో కుమార్తె సుమతి, కూలి పనికోసం వచ్చిన షాకీర్ హుస్సేన్ తీవ్రంగా గాయపడ్డారు. సర్వీసు రోడ్డుపై వరి ధాన్యం ఆరబోయడంతో వీరు హైవేపై నుంచి వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి పాణ్యం పరిధిలో జాతీయ రహదారిపై ఇప్పటివరకు 15 రోడ్డు ప్రమాదాలు జరగ్గా.. ఏడుగురు మృతిచెందారు.

హాస్టల్‌పై నుంచి దూకేశాడు

- బీటెక్ విద్యార్థి ఆత్మహత్య.. ఆగిరిపల్లి ఎన్ఆర్ఐ కాలేజీలో ఘటన

ఆగిరిపల్లి, ఫిబ్రవరి 4:బీటెక్ విద్యార్థి హాస్టల్ భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన కృష్ణాజిల్లా ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడులోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన షేక్ రెహ్మాన్ (21) కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం 4 గంటల కు ఫోన్‌లో మాట్లాడి, డాబా పైకి వెళ్లివస్తానని స్నేహితులకు చెప్పాడు. హాస్టల్ భవనం పైనుంచి వెనుక వైపు పొలాల్లోకి దూకేశాడు. రైతుల సమాచారం అందించడంతో కళాశాల సిబ్బంది అతడిని విజయవాడ ఆయుష్ ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపటికే మృతిచెందాడు. ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని కొందరు చెబుతుండగా, ఇతర కారణాల వల్ల ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని మరికొందరు అనుమానిస్తున్నారు.



ద్రాక్షతో కుంగుబాటుకు చికిత్స

వాషింగ్టన్, ఫిబ్రవరి 4: ద్రాక్ష పళ్ల నుంచి తయారు చేసిన కొన్ని సహజ సమ్మేళనాలు కుంగుబాటు చికిత్సలో సహాయపడుతాయని శాస్త్రవేత్తలు తెలిపారు. డైహైడ్రోకాఫియాక్ యాసిడ్, మాల్విడిన్-3-ఓ-గ్లూకోసైడ్ అనే సమ్మేళనాలు కుంగుబాటు వ్యాధి లక్షణాలు తిరుగుముఖం పట్టేలా చేయడంలో కీలక పాత్ర వహిస్తాయని అమెరికాలోని ఇచన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు తెలిపారు. ప్రస్తుతం వైద్యులు సూచించే మందులతో 50శాతం కంటే తక్కువ మందికి తాత్కాలిక ఉపశమనం లభిస్తోందని, అదే ద్రాక్ష సమ్మేళనాలతో మంచి ఫలితాలు ఉంటాయని వెల్లడించారు.

తక్కువ కేలరీల ఆహారంతో గుండెకు చేటు

లండన్, ఫిబ్రవరి 4: బరువు తగ్గాలని, మధుమేహాన్ని దూరం చేసుకోవడానికి బాగా తక్కువ కేలరీలు ఉన్న ఆహారం తీసుకుంటున్నారా? అలా కొన్నివారాలు తింటే గుండెకు హాని కలిగే ప్రమాదం ఉందని యూకేలోని వర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. రక్తం సరఫరా చేసే సామర్థ్యాన్ని కోల్పోయి గుండె పనితీరు దెబ్బతింటుందని తెలిపారు.

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం
సోమవారం • 5 ఫిబ్రవరి 2018



తెలుగు ప్రేక్షకులకు శివశంకర్ మాస్టర్‌ను ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. ఎన్నో సినిమాలకు కొరియోగ్రాఫర్‌గా పనిచేసి, టీవీలో డాన్స్ రియాల్టీ షోలకు జడ్జీగా కూడా వ్యవహరించిన 'మాస్టర్' నడవలేని స్థితి నుంచి నర్తించే దశకు ఎలా చేరారు? సలీం మాస్టర్ శిష్యరికం ఎలా సంపాదించారు? చిరంజీవి 'ఖైదీ'తో గురువును ఎలా మించిపోయారు? సిల్క్‌స్మితతో మాస్టారికి తేడా ఎక్కడొచ్చింది? 'బాహుబలి' ఆఫర్‌ను ఎందుకు వదులుకున్నారు? 'సైరా'లో శివశంకర్ మాస్టర్ ఏం చేయనున్నారు? ఇలాంటి అనేక ఆసక్తికర విషయాలతో 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ఎండీ వేమూరి రాధాకృష్ణ 'ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే'లో సాగిన సంభాషణ ఇది.

టాప్ డ్యాన్సర్ ఆ హీరోనే!

❖ నమస్తే శివశంకర్ మాస్టర్ గారూ..!

నమస్తే అండీ...

❖ సినిమా రంగంలో కొరియోగ్రాఫర్‌గా దాదాపు నాలుగున్నర దశాబ్దాలున్నారు కదా! ఇంక చాలనిపించడం లేదా?

లేదు లేదు సార్! వృత్తిలో బోర్ కొడితే ఇంక ఎందుకీ జన్మ! ఐ యామ్ ఎంజాయింగ్. ప్రాణం పోయే దాకా ఊపిరి పీలుస్తూనే ఉంటాం కదా! సో... శక్తి ఉన్నంత వరకూ పనిచేస్తూనే ఉండాలన్నది నా జీవిత ఆశయం. కానీ... సినిమాలు లేనప్పుడు యాక్టింగ్ కూడా చేస్తున్నా. తమిళ్‌లో 30 సినిమాల్లో నటించాను. అందులో సూర్యతో చేసిన 'గ్యాంగ్' పెద్ద హిట్. తెలుగులో రెండు మూడు చిత్రాలు చేశాను.

❖ మెడలో నగలు... అన్నేసి ఉంగరాలు... అసలీ గెటప్ ఎందుకు ఎంచుకున్నారు?

(నవ్వు) మొదటి నుంచీ నేను ఇలానే ఉంటాను. అప్పట్లో ఎక్కువగా బంగారం ధరించేవాడిని. ఒకసారి శరత్‌కుమార్, మీనా సినిమా కోసం రాత్రి 2 గంటలకు నాకు రైలు బుక్ చేశారు. రాత్రి ఆభరణాలు వేసుకుని పడుకునే అలవాటు లేదు. సో... నగలన్నీ బ్యాగ్‌లో పెట్టుకున్నాను. రైలు ఎక్కిన తరువాత ఆ బ్యాగ్ పోయింది. అప్పటి నుంచి బంగారం వేయడం లేదు. ఇప్పుడివన్నీ వెండి నగలు.

❖ డ్యాన్స్ కంపోజ్ చేసి చేసి మీకు ఆడతనం వచ్చేసిందా? ఈ సర్దుకోవడం... ఆ తిరగడం... ఇవన్నీ చూస్తుంటే అలా అనిపిస్తుంటుంది!

మీరంటారు ఆడతనమని. కానీ రౌద్రం కూడా ఉంది నాలో! (నవ్వుతూ). నాట్యం లలిత కళ. శివశంకర్‌లో శివుడు ఉన్నాడు... శంకరీ ఉంది! ఐ కెన్ ట్రావెల్ విత్ ద బోత్ సైడ్స్. నేను చదివిన స్కూల్ చాలా అద్భుతమైనది. మా గురువుగారు నటరాజ పంతులు చిన్న పాపను చూసి కూడా నమస్కారం చేస్తారు. పాఠశాలలో అయ్యవార్ల పిల్లలంతా పంచ, జుబ్బా, విబూధి పెట్టుకుని సంప్రదాయబద్ధంగా వచ్చేవారు. అది చూసి చిన్నప్పటి నుంచీ హిందూ ధర్మంగా అలా కట్టు, బొట్టూ అలవాటు చేసుకున్నా.

❖ శోభన్‌బాబు, కృష్ణ లాంటి వాళ్లతో చేశారు. ఇప్పుడు బన్నీ లాంటి వాళ్లతో చేశారు. ఈ రెండు జనరేషన్లను చూస్తుంటే ఏమనిపిస్తుంది?

కృష్ణగారు, శోభన్‌బాబు లాంటి వాళ్లు డ్యాన్స్ ప్రాక్టీస్ చేయలేదు. ఒక్క హీరాలాల్ మాస్టర్ వాళ్లని బాగా మెలికలు తిప్పేశారు. ఆయన వల్లే వాళ్లు ఆ మాత్రమైనా చేశారు. ఆ గౌరవం వాళ్లు ఆయనకు ఇచ్చారు. కానీ బన్నీ బాగా డ్యాన్స్ నేర్చుకుని, మన యువతరం దీన్ని ఈదాలి అని కృషి చేస్తున్నాడు చూడండి... అందుకు హ్యాట్సాఫ్. బ్యూటీఫుల్ డ్యాన్సర్. తెలుగులో టాప్ డ్యాన్సర్ బన్నీనే!

❖ ఈ వయసులో మరి మీరు వాళ్ల స్పీడును అందుకోగలరా?

అవకాశాలు ఇస్తే దుమ్ము దులిపేస్తా. ఇప్పుడుండే కుర్రాళ్ల కన్నా మనం బాగా చేయాలి. మన పేరు మనం నిలబెట్టుకోవాలి అనే తపన ఎప్పుడూ ఉంటుంది.

❖ సాధారణంగా సంప్రదాయ నృత్యాలనగానే ఇళ్లలో పెద్దవాళ్లు ఆడపిల్లలనే ఎక్కువగా ప్రోత్సహిస్తారు. మగపిల్లలు ఎవరైనా నేర్చుకొంటామన్నా వద్దని నిరుత్సాహపరుస్తారు కదా! మరి మీ విషయంలో అలా జరగలేదా?

ఎందుకు జరగలేదు! మా అమ్మ వాళ్లు పది మంది అక్క చెల్లెళ్లు. అమ్మ లాస్ట్. మా ఇంట్లో అందరూ గ్రాడ్యుయేట్స్. నేను స్కూల్ ఫైనల్ దాకా చదివాను. కానీ.. నాకు నాట్యంపై వ్యామోహం. ఎలాగైనా గజ్జెలు కట్టి సినిమాల్లో అరంగేట్రం చేయాలని కోరిక. మా నాన్న బిజినెస్‌మ్యాన్. స్ట్రిక్ట్! ఆయనంటే భయం మాకు. నన్ను పిలిచి... ఏంచేద్దామనుకుంటున్నావని అడిగారు. నేను... 'డ్యాన్స్...' అంటూ చెప్పగానే... 'ఏంటీ డ్యాన్సా' అంటూ గద్దించి అడిగారు. నాకు పై ప్రాణం పైనే పోయినట్టనిపించింది. మా ఇంట్లో నిలువెత్తు అద్దం ఉండేది. ఒకరోజు దాని ముందు నిలుచుని ఏదో భావాలూ అవీ చూసుకుంటున్నా. ఇంతలో నాన్న వచ్చారు. నేనేదో అందాన్ని చూసి అద్దం ముందు మురిసిపోతున్నానని అనుకున్నారు. 'ఏంట్రా ఎప్పుడూ అద్దం ముందే ఉంటావేంటి? అంత అందగాడివా?' అన్నారు. 'వీడికీ పిచ్చేంట'ని ఆయన నా జాతకం చూశారు. వెంటనే నన్ను తీసుకెళ్లి నటరాజ్, శకుంతల అనే విద్వాంసుల దగ్గర చేర్చారు. అక్కడ నేను ఏడేళ్లు గురుకుల వాసం చేశాను. ఆ తరువాత సలీంగారు నా గురువు. అలా సినిమాల్లో చేరాను.

❖ సంప్రదాయ నృత్యాలు నేర్చుకున్న వాళ్లంతా దేశ విదేశాల్లో ప్రదర్శనలిస్తుంటారు. మరి మీరెందుకు సినిమా రంగాన్ని ఎంచుకున్నారు? మీకు ప్రేరణ ఎవరు?



నేను అరంగేట్రం చేసిన వెంటనే ఏవో అవకాశాలు వచ్చేస్తాయనుకున్నా. కానీ ఏమీ రాలేదు. ప్రదర్శనలివ్వాలంటే ఎదురు డబ్బులు పెట్టుకోవాల్సిన పరిస్థితి. మా నాన్నేమో... 'నువ్వు డ్యాన్స్ నేర్చుకుంటానంటే నేర్పించాను. ఇక నీ జీవితం నువ్వు జీవించాలి. నా నుంచి ఒక్క పైసా కూడా ఆశించొద్దు' అని చెప్పేశారు. ఆ రోజుల్లోనే (1974) నా అరంగేట్రం కోసం ఆయన లక్ష రూపాయలు ఖర్చు పెట్టారు. అవకాశాల కోసం ఏడాది తిరిగినా ఫలితం లేదు. తరువాత సలీం గారికి అసిస్టెంట్ కావాలని తెలిసింది. మా కజిన్ సిస్టర్ భర్త ఒకప్పుడు మంచి నిర్మాత. ఆయన ద్వారా సలీం గారి దగ్గరకు వెళ్లాను. అలా సినిమా రంగ ప్రవేశం చేశాను.

❖ అప్పుడు మీకు జీతం ఎంత వచ్చేది?

అప్పట్లో ఒక సాంగ్‌కు రూ.750 వచ్చేది. తొలినాళ్లలో గ్రూపు డ్యాన్సర్లతో కలిసి 20 పాటల వరకూ చేసుంటాను. అయితే నా రూటు వేరు. అసిస్టెంట్‌గా ఉంటే అన్నీ నేర్చుకోవచ్చన్నది ఆలోచన. కొంత కాలానికి వేరే మాస్టర్ దగ్గరకు వెళితే ఇంకొన్ని కొత్త స్టయిల్స్ నేర్చుకోవచ్చని పసుమర్తి కృష్ణమూర్తి, సుందరం మాస్టర్, చిన్ని సంపత్, హీరాలాల్ వద్ద అసిస్టెంట్‌గా చేశాను.

❖ పెళ్లి ఎప్పుడు చేసుకున్నారు?

31 ఏళ్లప్పుడు. డ్యాన్స్ మాస్టర్ అయ్యి, నాకంటూ గుర్తింపు వచ్చిన తరువాతే పెళ్లి చేసుకున్నా.

❖ అసలు మీ కొరియోగ్రాఫర్లను 'మాస్టర్' అని ఎందుకు అంటారు?

(నవ్వు) మాస్టర్ అంటే మాస్టరే! అంటే గురువు అర్థంతో పిలిచేది. పసుమర్తి కృష్ణమూర్తిగారి సమయంలో 'గురువుగారు' అనేవారు. ఇప్పుడు కూడా నన్ను చాలామంది గురువుగారు అనే పిలుస్తారు.

❖ డెబ్బై ఏళ్లు వచ్చినా ఇంకా మీరు ఉత్సాహంగానే ఉన్నారు. కానీ... ఇప్పుడు యువ హీరోలకున్న స్పీడ్‌ను, ఈ జనరేషన్ టేస్ట్‌ను అందుకోగలనన్న నమ్మకం మీకుందా?

'మన్మథ రాజా... మన్మథ రాజా...' పాట విన్నారుగా! అది నేను చేసిందే. ఆ పాటలో ఏమన్నా స్పీడు తక్కువగా ఉందా? ఇప్పుడు కూడా నాకిస్తే దుమ్ము దులిపేస్తా. ఇంకా నాకా దాహం, తపన ఉన్నాయి.

❖ ఇంట్లో మీరు ఏ రసం ఎక్కువ ప్రదర్శిస్తారు?

(నవ్వు) అందుకే ఇక్కడకు రావడానికి చాలా మంది భయపడతారన్నమాట! ఇంట్లో హ్యాపీగా ఉంటాను సార్. నాకు ఇద్దరు కొడుకులు. పెద్దవాడు విజయ్ శివశంకర్, రెండోవాడు అజయ్ శివశంకర్. ఇద్దరూ కొరియోగ్రాఫర్లు. భగవంతుడు నాకు మంచి భార్య, మంచి బిడ్డలనిచ్చాడు. మంచి మనిషిగా బతకాలని కోరిక.

❖ ఇండస్ట్రీలో మీకు ఎవరితోనూ వివాదాలు లేవు. కానీ ఒక్క సిల్క్‌స్మిత విషయంలోనే ఎందుకు గొడవైంది? మీ కారణంగా ఆమెకు అప్పటి నుంచి అవకాశాలు రాలేదని అంటారు!

అయ్యయ్యో...! అది తప్పండి. షీ ఈజ్ బ్యూటీఫుల్ ఆర్టిస్ట్. నాకు చాలా ఇష్టమైన ఆర్టిస్టు ఆవిడ. ఇండస్ట్రీలో ఆవిడలా కాస్ట్యూమ్స్ వేసుకొనేవాళ్లని చూడలేదు. బాంబేలో రేఖ... ఇక్కడ స్మిత. ఐదు వేల రూపాయల చీర కట్టమని ఇస్తే... దానికి సొంతంగా 20 వేలు ఖర్చు పెట్టి అద్భుతంగా కుట్టుకొచ్చింది. బ్యూటీఫుల్ టేస్ట్ ఉందామెకు. అయితే ఆమెకు పేరు ప్రఖ్యాతులు వచ్చిన తరువాత సొంతంగా డ్యాన్స్ మాస్టర్లను తయారు చేసుకుంది. పెద్ద డ్యాన్స్ మాస్టర్ పులిగిరి సరోజను ఆమె రిఫర్ చేసేది. ఆమె దొరక్కపోతే మాలాంటి వాళ్లను పెడితే... స్మిత సరిగా చేయదు. నానా యాతన పెట్టేది. ఆవిడ చెప్పిన డ్యాన్స్ మాస్టర్ లేకపోతే ఆవిడతో కష్టం. బాలయ్య బాబు 'భలే తమ్ముడు' షూటింగ్. అందులో నాలుగు పాటలు చేశాను. ఐదో పాట స్మితతో చేయాలి. అప్పుడు రిహార్సల్స్ తరువాత ఇంటికొచ్చాను. కంపెనీ నుంచి ఫోన్ వచ్చింది... 'మాస్టర్... స్మితకు మీకు గొడవేంటి' అని! 'నాకేం లేదండీ' అని చెప్పాను. 'ఏమైందో తెలియదు మాస్టారూ... మీతో చేయనంటుంది స్మిత' అని కంపెనీ వాళ్లు చెప్పారు. 'మాస్టారు బాగా కంపోజ్ చేశారు. స్మిత చేయనంటే వేరే వాళ్లని తీసుకోండి' అని నిర్మాత అర్జున్‌రాజు గారు చెప్పారు. స్మితను అడిగితే... 'నేను చేయను' అంటూ అడ్వాన్స్ చెక్ వెనక్కి ఇచ్చేసింది. నాకు బాధేసింది. తరువాత జయమాలినితో ఆ సాంగ్ తీశాం. అక్కడి నుంచి నేనే ఆవిడకి దూరమయ్యా. నేను అసిస్టెంట్‌గా ఉన్నప్పుడు ఆవిడ సలీం మాస్టర్ గారి దగ్గరకు వచ్చి డ్యాన్స్ ప్రాక్టీస్ చేసేది. సలీం మాస్టర్ బాగా బిజీ. నన్ను అసిస్టెంట్‌గా చూసింది ఆవిడ. నేను డ్యాన్స్ మాస్టర్‌ను అయ్యాక... 'ఇతని దగ్గర చేయాలా' అన్న ఫీలింగ్ అయ్యుండవచ్చు ఆమెకు! బట్ నేను మాత్రం స్మితకు అప్పుడు... ఇప్పుడు చాలా గౌరవం ఇస్తాను. చనిపోయినప్పుడు కూడా వెళ్లాను.

❖ నాటి తరం హీరోలు కృష్ణ తదితరులతో డ్యాన్స్ కంపోజ్ చేయడంలో మీకేమీ ఇబ్బంది అనిపించలేదా?

వాళ్లతో చేయించడమే కదా నా డ్యూటీ. కృష్ణ మంచి డ్యాన్సర్. అయితే చిన్న టెక్నిక్ ఉంది. హీరోయిన్‌ను పక్కనే పెట్టకూడదు... కొంచెం ముందు ఉంచాలి. అప్పుడు వాళ్లను చూసి ఆయన చేసేస్తారు. బ్రేక్ డ్యాన్సే కాదు... ఏ మూమెంట్‌కూ భయపడరు. అయితే శోభన్‌బాబుతో డ్యాన్స్ చేయించడం కష్టం. అప్పట్లో బాగా చేసేది నాగేశ్వరరావుగారు, చంద్రమోహన్ గారు.



❖ మగ మాస్టర్స్ హీరోయిన్లతో డ్యాన్స్ మూమెంట్స్ చేయించాల్సి వచ్చినప్పుడు ఇబ్బందులేమీ ఉండవా?

అలాంటివేమీ ఉండవండి. ఎందుకంటే వర్క్ ఈజ్ గాడ్. నా వరకు హీరోయిన్స్‌ను పట్టుకుని చేసేది చాలా రేర్.

❖ ఎన్టీఆర్‌తో మీ అనుభవం ఎలాంటిది?

సూపర్! 'అడవి రాముడు' నుంచి చాలా సినిమాలు చేశాను. ఒక్కోసారి సలీం మాస్టర్ గారు నాకే వదిలేసి వెళ్లిపోయేవారు. ఎన్టీఆర్ గారు... 'చిన్న మాస్టర్ గారూ నమస్కారం' అనేవారు. ఏ మూమెంట్ చెప్పినా వద్దనరు. ఆయన బాడీకి తగిన మూమెంట్ ఇచ్చేస్తే వెంటనే చేసేస్తారు. ఏఎన్ఆర్ అయితే కొంచెం మెలికలవి పెడితే ఇష్టపడేవారు. అలా ఎవరికి తగ్గట్టు వారికి చేసుకుంటూ పోయేవాడిని.



❖ మీ సుదీర్ఘ కెరీర్‌లో బాగా కష్టపడిన పాటలేవి?

'రగులుతుంది మొగలి పొద'... 'అరుంధతి', 'ధీర ధీర' పాటలకు బాగా కష్టపడ్డాను. 'రగులుతుంది మొగలి పొద' పాటకు మా గురువుగారు సలీం మాస్టర్ నెల్లూరులో షూటింగ్ పెట్టారు. డేట్ పోస్ట్‌పోన్ అయింది. వేరే చోట కూడా షూటింగ్ అనుకున్నప్పుడూ మళ్లీ వాయిదా పడింది. తరువాత ప్రసాద్ స్టూడియోలో సెట్ వేశారు. అప్పుడు ఆయన అందుబాటులో లేరు. అలా నాకు అవకాశం వచ్చింది. అందులో 'గోరింటా పూసింది, వేదం మోదం నాదం...' పాటలు కూడా నేనే కంపోజ్ చేశాను. సలీం మాస్టర్ కూడా 'వాడికి అవకాశం ఇవ్వండి' అని చెప్పారు. ఈ విషయంలో చిరంజీవిగారు, కోదండరామిరెడ్డి గారు, సలీం మాస్టర్ గారు... అందరికీ కృతజ్ఞతలు చెప్పుకుంటా.

❖ మీకు చిన్నప్పుడు బ్యాక్ బోన్ దెబ్బతిన్నా, 'రగులుతుంది మొగలి పొద' వంటి పాట ఎలా కంపోజ్ చేశారు?

ఆ పాట కంపోజింగ్ తరువాత మూడు నెలలు తీవ్రమైన నొప్పులతో బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. ఆ విషయం మా గురువుగారికి చెప్పలేదు. చాలా కష్టపడ్డాను. అయితే ఆ పాట ట్రెండ్ సెట్టర్ అయింది. ఆ ఆనందం ముందు నా బాధ తుడిచిపెట్టుకుపోయింది.

❖ మీరు హీరోలు గానీ, హీరోయిన్ల స్పీడు గానీ అందుకోలేని పరిస్థితి వచ్చిందా?

అలాంటిదేమీ లేదండీ! ఎప్పుడూ నేను ఒక మూమెంట్‌కు పది మూమెంట్లు ఆలోచించి పెట్టుకుంటా. చిరంజీవి గారయితే... 'మాస్టర్... ఇంకో మూమెంట్ చేయండి' అని అడుగుతుంటారు. వాటిల్లో ఆయన సెలెక్ట్ చేసుకుంటారు. హీ ఈజ్ ఏ బ్యూటిఫుల్ డ్యాన్సర్. 'మగధీర' పాటకు ఆరేడు కంపోజ్ చేశాను. రాజమౌళి గారు వచ్చి 'చాలా బాగుంది. కానీ నా పాటలో హీరో డ్యాన్స్ చేయకూడదు. హీరోయిన్‌కు మాత్రమే మూమెంట్లు ఇవ్వండి' అని చెప్పారు. అలా ఆరు రకాలు రెడీ చేశాను. అయినా ఆయన ఒకే చేయలేదు. ఏడోసారి కంపోజ్ చేయగానే 'ఒకే... ఒకే... షూటింగ్‌కు వెళ్లిపోదాం' అన్నారు.

❖ రాజమౌళి 'యమదొంగ, మగధీర'కు చేశారు కదా! మరి 'బాహుబలి' వంటి పెద్ద సినిమాకు ఎందుకు పిలవలేదు?

పిలిచారు. 'మర్యాద రామన్న'కు కూడా రమ్మన్నారు. కానీ... నాకు అప్పటికే ఇతర భాషల్లో ఉన్న కమిట్‌మెంట్ల వల్ల చేయలేకపోయాను. ఆల్‌రెడీ ఫిక్స్ అయిన డేట్‌ని పెద్ద పిక్చర్ వచ్చిందని వెళ్లిపోలేము కదా? అలాగయితే మనల్ని నమ్ముకున్నవాళ్లు ఏమైపోతారు?

❖ మీ గురువుగారు సలీం మాస్టారు చివరి రోజుల్లో ఆర్థికంగా బాగా చితికిపోయి ఇబ్బంది పడ్డారు. మీరు ఇంత మంది శిష్యులు ఉండి ఆయన్ను ఎందుకు ఆదుకోలేకపోయారు?

అది మేం వెళ్లలేని పరిస్థితి. మర్డర్ కేసు అయిపోయింది. పోలీసుల హడావుడి ఉంది. కానీ... ఆయనకు ఏం కావాలో అవి చేతనైనంతలో చేశాను. సలీం మాస్టారు పెట్టిన భిక్షమే నేను ఈ రోజు మీ ముందు కూర్చున్నాను.

❖ ఎంటర్‌టైన్‌మెంట్ టీవీల్లో మీలాంటి వాళ్లు న్యాయనిర్ణేతలుగా వెలుతున్నారు కదా! ఆ షోలను రక్తి కట్టించడానికి మీరు వాటిల్లో నటిస్తున్నారన్న విమర్శ ఉంది!

ఆ విషయం నాకు తెలియదండీ! కానీ... నా జడ్జ్‌మెంట్ చాలా బాగుందని మాత్రం చెబుతుంటారు. నేనెప్పుడూ అలా చేయలేదు కూడా. ఏదన్నా తప్పు చేస్తే మనం చెప్పాలి కదా! దీంతో నాకూ... పార్టిసిపెంట్స్‌కు నిజంగానే గొడవలయ్యేవి.

❖ ఇప్పుడు 'సైరా'లో చేస్తున్నారా?

మే బీ! ఒక డెమో షూట్ మాత్రం చేశాను. అది ఎంత వరకు వర్కవుట్ అయిందనేది తరువాత తెలుస్తుంది.

❖ మీరింకా సాధించాల్సింది ఏమన్నా ఉందా?

మంచి పాటలు చేయాలి. నటుడిగా మంచి కామెడీ పాత్రలు పోషించాలి. ప్రేక్షకుల హృదయాల్లో శివశంకర్‌కు నటుడిగా కూడా ఒక స్థానం దక్కాలని ప్రార్థన చేస్తున్నా.

❖ శివశంకర్ ఒక మంచి నటుడు కూడా అవ్వాలని కోరుకుంటూ... థ్యాంక్యూ వెరీమచ్ అండీ.

థ్యాంక్యూ.

ఫొటోలు: ఎం.గోపీకృష్ణ

బ్యూటీ

ముఖ చర్మం మెరిసేలా...

మనిషిని చూడగానే ఆకట్టుకునేది ముఖమే. ముఖ చర్మం మృదువుగా, అందంగా ఉంటే నలుగురిలో ప్రత్యేకంగా కనిపిస్తారు. అలా కనిపించేందుకు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అవి...

- ముఖ చర్మం కాంతివంతంగా ఉండాలంటే ప్రతిరోజూ క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజింగ్ తప్పనిసరిగా చేయాలి.
- రోజ్‌వాటర్‌లో ముంచిన దూదితో ముఖం శుభ్రం చేసుకుంటే చర్మం తాజాగా ఉంటుంది.
- క్లెన్సింగ్ రోజుకు రెండు సార్లు చేసుకుంటే మొటిమల బాధ ఉండదు.
- తులసి నీళ్లు టోనర్‌లా పనిచేస్తాయి. అందుకే తులసి నీళ్లల్లో దూది ముంచి ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.
- ఉల్లిరసం, ముల్తానామట్టి, తేనెలు కలిపి పేస్టులా చేయాలి. ఈ పేస్టు ముఖానికి రాసుకుంటే సహజమైన మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది.



- నిమ్మ రసం, ఆల్మండ్ ఆయిల్, సముద్ర ఉప్పులను కలపాలి. ఈ మిశ్రమంలో దూదిని ముంచి ముఖంపై గుండ్రంగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల ముఖ చర్మంపై ఉన్న మృత కణాలు పోతాయి. దాంతో చర్మం కాంతివంతంగా ఉంటుంది.
- శెనగపిండి, పెరుగులను కలిపి పేస్టు చేసి ముఖానికి పట్టించి అర గంటపాటు ఉంచాలి. తర్వాత నీళ్లతో శుభ్రంగా కడిగేయాలి. ఇలా చేస్తే ముఖ చర్మంపై టాన్ పోయి, కాంతివంతంగా ఉంటుంది.
- టొమాటాల్లో యాంటాక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మం ముడతలు పడకుండా పరిరక్షిస్తాయి. రెండు పెద్ద టొమాటోలను మెత్తటి గుజ్జులా చేసి ముఖానికి రాసుకోవాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీళ్లతో ముఖం శుభ్రంగా కడిగేయాలి. ఇలా చేస్తే ముఖంపై ముడతలు పడవు.
- నిమ్మ, కీర దోస రసాలను సమ పాళ్లల్లో కలిపి రాసుకుంటే చర్మంపై మచ్చలు పోతాయి.
- ముఖ చర్మం సహజ కాంతితో మెరవాలంటే నీళ్లు బాగా తాగాలి. రోజూ తగినంత నిద్రపోవాలి.

హోమ్ కేర్

ఇంటికి అందం ఇండోర్‌ప్లాంట్స్

ఇంట్లో మొక్కలు అలంకరిస్తే చూడడానికి ఎంతో బాగుంటుంది. పైగా ఇండోర్ ప్లాంట్లు తాజా గాలిని విడుదలచేస్తాయి కాబట్టి కాలుష్యం మన దరిచేరదు. అందుకే ఏ ఏ గదుల్లో ఎలాంటి మొక్కలు పెడితే బాగుంటుందో కొన్ని టిప్స్ ఇక్కడ ఇస్తున్నాం...

- లివింగ్ రూములో కుండల్లో నాటిన మొక్కలను పెట్టాలి. గదులకు సరిపడేలా విభిన్న రంగుల్లో, సైజుల్లో కుండలు దొరుకుతాయి. ఈ మొక్కలను గదిలో కనిపించేలా అమర్చాలి.
- భోజనాలు చేసే దగ్గర మనీ ప్లాంట్, బాంబూ ప్లాంట్, గ్లాసు బాటిల్స్, వేజెస్‌లో అడవి మొక్కలు పెడితే బాగుంటుంది.
- పడకగదిలో ఇండోర్ ప్లాంట్స్ శాన్‌సెవియారియా పెడితే మంచిది. ఈ మొక్క రాత్రిళ్లు ఎక్కువ పరిమాణంలో ప్రాణవాయువును వదులుతుంది. దాంతో మనకు ప్రశాంతమైన నిద్ర పడుతుంది. బెడ్‌కి రెండు వైపులా చిన్న పాటెడ్ మొక్కలను పెడితే ఇంకా బాగుంటుంది.
- షెల్ఫ్ లేదా హ్యాంగ్ ఫ్లవర్ బాక్సులను బాల్కనీలో వేలాడదీస్తే చూడడానికి ఎంతో బాగుంటుంది. వీటిని రైలింగులకు వేలాడదీస్తే బయట నుంచి ఎంతో అందంగా కనిపిస్తాయి. గోడ రంగుతో ప్లాంటర్ రంగు కలిస్తే మరింత బాగుంటుంది. బాల్కనీలో జంతువుల బొమ్మలు పెడితే ఇంకా బాగుంటుంది.



- అపార్ట్‌మెంట్‌లోని ఖాళీ ప్రదేశంలో రంగు రంగుల కుండల్లో పెద్ద మొక్కలు నాటితే చూడముచ్చటగా ఉంటుంది.
- లివింగ్ స్పేస్‌లో ఇండోర్ మొక్కలను అలంకరిస్తే ఎంతో అందంగా, కాంతివంతంగా, పరిసరాలు ప్రశాంతంగా ఉంటాయి.
- ఇంట్లో మినీ-ఇండోర్ గార్డెన్‌ను ఏర్పాటుచేయాలనుకుంటే అరల్లో గాని, వుడెన్ పాలెట్స్‌లో గాని మొక్కలు పెట్టాలి.
- చైనా మనీప్లాంట్, స్నేక్ ప్లాంట్, వీపింగ్ ఫిగ్‌లను బాల్కనీలో పెట్టాలి.
- చిన్న మొక్కలు నాటడానికి పాడైన పాత పింగాణీ పాత్రలను వాడొచ్చు. వంటిల్లు, బాత్‌రూమ్, లివింగ్ రూముల్లో సైతం వీటిని పెట్టొచ్చు.

నయాఫీచర్

అలెక్సాతో సందేశాలు!



టెక్ గురూ



ఇంటర్నెట్‌ని ఆచితూచి వాడుకున్న రోజుల్లో చాలామందికి పెద్దగా భయం అనిపించలేదు. కానీ ఇప్పుడు మొబైల్ డేటా చవకగా వస్తున్న ఈ రోజుల్లో మాత్రం అశ్లీల సమాచారం తమ ప్రొడక్టివిటీనీ, తమ పిల్లల భవిష్యత్తునీ ఎక్కడ ప్రభావితం చేస్తుందో అని భయపడక తప్పని పరిస్థితి ఎదురైంది. చిన్న పిల్లలకి రైమ్స్ చూపిద్దామని ఫోన్ చేతిలోకి తీసుకుంటే రైమ్స్ కంటే ముందు అశ్లీల వీడియోలు దర్శనమిస్తే అంతకన్నా దారుణమైన పరిస్థితి ఉండదు. ఈ నేపథ్యంలో ఇంటర్నెట్‌లో ఉన్న అశ్లీల సమాచారాన్ని అడ్డుకోవడం ఎలాగో తెలుసుకుందాం.

వాటిని ఆమడదూరంలో పెట్టాలంటే..

స్మార్ట్‌ఫోన్‌లో..

డీఎన్ఎస్ సర్వర్ ద్వారా


మన చేతుల్లోనే ఉంది!

కంప్యూటర్లు వాడే వారికి



గూగుల్ సెర్చ్‌లో..

యూట్యూబ్‌లో ఎలా?



• నల్లమోతు శ్రీధర్
fb.com/nallamothusridhar

టెక్ సందేహాలు

ఫోన్ రీస్టార్ట్ అవుతోంది.. ఎందుకని?

ఆండ్రాయిడ్ ఫోన్ రీస్టార్ట్ అవుతోంది. ఎందుకు ఇలా జరుగుతోందో తెలుపగలరు?

- శ్రవణ్, చెన్నై



ఫోన్ తరచూ రీస్టార్ట్ అవడానికి పలు కారణాలుంటాయి. బగ్స్‌తో కూడిన యాప్స్‌ని ఇన్‌స్టాల్ చేసినప్పుడు సహజంగా ఇలా జరుగుతుంది. మీరు ఇటీవల ఏ యాప్స్ డౌన్‌లోడ్ చేసుకు...

హార్డ్‌డిస్క్‌లో ఏంటీ సమస్య?



ఫోన్ నెంబర్స్ ఎందుకలా?



మీ టెక్ సందేహాలకు సమాధానాల కోసం navya@andhrajyothy.com

టెక్ వ్యూస్

వాట్సప్‌ను దున్నేస్తున్నారు!



టెక్ న్యూస్


వార్తలు చదువుతోంది మీ రోబో





తొలి తెలుగు సినిమా పాటల రచయిత- చందాల కేశవదాసు తెలుగు నాట నాటకాల్లో పాడే ప్రార్థనాగీతం రచించింది కేశవదాసే. 'భలే మంచి చౌక బేరము....' అనే పద ప్రయోగం చేసిందీ ఆయనే.

ఆయన గుర్తుగా ఓ మంచినీటి బావి!



...యువకుడు. ఈయనేమో నలభైలు దాటిన ప్రౌఢ ప్రబంధకుడు. అయితేనేం కేశవదాసు తన సాహిత్య సంస్కార సుగంధాన్ని వెదజల్లారు. 1931లో పూర్తిగా తెలుగు మాటలు పాటలతో 'భక్తప్రహ్లాద' విడుదలైంది. తొలి తెలుగు టాకీ చిత్రమిదే. ఇందులో కేశవదాసు " పరితాప భారంబు భరియింప తరమా..." అనే పాట రాశారు. ఇదే తొలి తెలుగు సినిమా పాట. సురభి కమలాబాయి సినిమా కోసం పాడిన పాట కూడా ఇదే. ఈ సినిమాలో మరో రెండు పాటలు కూడా కేశవదాసు రచించారు.

ఈ గీతాల గుండె చప్పుళ్లు!

శ్రీరామనవమికి భద్రాచలం వెళ్లే యాత్రికులకు ఉచిత భోజన సదుపాయాలు ఏర్పాటు చేశాడు చందాల కేశవదాసు. ఎన్నెన్ని వితరణ కార్యక్రమాలు చేపట్టారో అనడానికి గుర్తుగా తిరువూరులో 'దాసుగరి బావి' అనే మంచినీటి బావి ఉంది.

వితరణశీలి



• ఆకెళ్ల రాఘవేంద్ర

నేచర్ ఫుడ్

సోయా పాలు ఎంతో మేలు



మాంసకృత్తులు పుష్కలం

సోయా పాల తయారీ ఇలా

ఔషధ గుణాలు అపారం

• డాక్టర్ జి. లక్ష్మణ రావు

కౌన్సెలింగ్

డయేరియా తగ్గదేమిటి?



నవ్య సకల

నవజీవనగీతం

పూవును కాను.... పరిమళాన్ని నేను

శరీరానికే తప్ప ఆత్మకు మరణం లేదని ఆధ్యాత్మిక శాస్త్రాలన్నీ అనాదిగా ఘోషిస్తూనే ఉన్నాయి. బంధాల్లో కూడా భౌతిక బంధాలకే తప్ప, ఆత్మబంధాలకు అంతం లేద నే భావన కూడా అందులోంచి ధ్వనిస్తూనే ఉంటుంది. అయినా, ఆత్మీయులు ఎవరైనా ఏ కారణంగానో ఎడబాసిపోతే ఏమవుతుంది? కళ్ల ఎదుట లేకపోయినా, మన అడుగులో అడుగు వేస్తూ, వాళ్ల ఆత్మ మనతో కలిసి నడుస్తూనే ఉంటుంది. 1979 లో విడుదలైన 'షాయద్'...





• బమ్మెర

మీకు మీరే డాక్టర్

అశ్వగంధతో యవ్వన పుష్టి



పేరెంటచ్

పిల్లలతో కలిసి భోంచేయండి



డైలీ సుడోకు - 97

					4		5	6
6	8							4
			6	3		9		
7				4		6	3	
5								2
	3	2		1				7
		5		6	2			
9							6	8
3	4		8					

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలు పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు-96 సమాధానం

ఆట.. వేట... త్వరలో మొదలు!



వెంకటేశ్

'గురు'తో వెంకటేశ్ వెండితెర మీద సందడి చేసి పది నెలలు కావొస్తుంది. ఈ పది నెలల్లో ఆయన చాలా కథలు విన్నారు. అందులో ఓ కథకు పూజ కూడా చేయించారు. అదే దర్శకుడు తేజతో చేయనున్న చిత్రకథ! వెంకటేశ్ హీరోగా తేజ దర్శకత్వంలో డి. సురేశ్‌బాబు, అనిల్ సుంకర సంయుక్తంగా ఒక చిత్రం నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా చిత్రీకరణ ఈ నెలలోనే, త్వరలో మొదలు కానుంది. ఈ చిత్రానికి 'ఆట నాదే వేట నాదే' టైటిల్ పరిశీలనలో ఉందట! అంతే కాదు... ఇందులో వెంకటేశ్ కాలేజ్ ప్రొఫెసర్‌గా కనిపిస్తారని ఫిల్మ్‌నగర్ టాక్. ఈ వార్తలపై చిత్రబృందం నుంచి అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. ప్రస్తుతం వెంకటేశ్‌కి జోడీగా నటించే కథానాయిక కోసం చిత్రబృందం అన్వేషిస్తున్నారట!

దేశ సరిహద్దుల్లో... మైనస్ డిగ్రీల చలిలో...



అల్లు అర్జున్

శత్రుసైన్యం ఎప్పుడు దాడి చేసినా ఎదుర్కొనే ధైర్యం గుండెల్లోనూ... ఎముకలు కొరికే చలి గుండెల బయటా... మన దేశభద్రత కోసం సరిహద్దుల్లో పహారా కాసే సైనికులు అనుక్షణం ఊహించని పరిణామాలతోనూ, వాతావరణంతోనూ యుద్ధం చేస్తుంటారు. అటువంటి సైనికుల నేపథ్యంలో అల్లు అర్జున్ హీరోగా వక్కంతం వంశీ దర్శకత్వంలో రామలక్ష్మీ సినీ క్రియేషన్స్ పతాకంపై లగడపాటి శిరీషా శ్రీధర్ నిర్మిస్తున్న చిత్రం 'నా పేరు సూర్య - నా ఇల్లు ఇండియా'. సన్నివేశాల్లో సహజత్వం కోసం దేశ సరిహద్దుల్లో... రియల్ లొకేషన్స్‌లో మైనస్ 12 డిగ్రీల చలిలో చిత్రీకరణ చేస్తున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ "ఒరిజనల్‌గా మన సైనికులు దేశం కోసం ఎలా పోరాడుతారో... మా హీరో అల్లు అర్జున్ సైతం అదే విధంగా కష్టపడుతున్నారు. మా దర్శకుడు ఓ పక్క చిత్రీకరణ చేస్తూ, మరోపక్క నిర్మాణానంతర కార్యక్రమాలను శరవేగంగా పూర్తయ్యేలా ప్లాన్ చేశారు. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసి చిత్రాన్ని ఏప్రిల్ 27న విడుదల చేస్తాం. ఇటీవల విడుదలైన టీజర్, సైనిక పాటకు మంచి స్పందన లభిస్తోంది. ప్రేక్షకులంతా అల్లు అర్జున్ డెడికేషన్, మేకోవర్ గురించి మాట్లాడుకుంటున్నారు. మేకింగ్ వీడియో సినిమా స్టామినాను చూపించింది. దీనికి కొనసాగింపుగా ఈ 14న, ప్రేమికుల దినోత్సవం రోజున మరో పాటను విడుదల చేయనున్నాం" అన్నారు. అనూ ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా, తమిళ నటులు అర్జున్, శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి 'బన్నీ' వాసు సహనిర్మాత. విశాల్-శేఖర్ స్వరకర్తలు.

ఆంధ్రజ్యోతి నవ్య | చిత్రజ్యోతి

సోమవారం • 5 ఫిబ్రవరి 2018



కైరా అద్వానీ

మహేశ్ ఒక్క జోక్ వేస్తే...!

ఉదయం నుంచి సాయంత్రం వరకూ చిత్రీకరణలో ఎవరెంత పని చేసినా? ఎంత కష్టపడినా? మహేశ్ ఒక్క జోక్ వేస్తే చాలు... సెట్‌లోని అందరూ నవ్వుల్లో తేలిపోతారంటున్నారు కైరా అద్వానీ. మహేశ్‌బాబు హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మిస్తున్న 'భరత్ అనే నేను' చిత్రంతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమవుతున్నారీమె. మహేశ్ గురించి మాట్లాడుతూ "సెట్‌లో మహేశ్ ఉంటే ఎంతో పాజిటివ్ ఎనర్జీ వచ్చేస్తుంది. సన్నివేశాల్లో ఆయన నటించిన షాట్స్ మాత్రమే కాదు, నా క్లోజ్‌అప్ షాట్స్‌నీ మానిటర్‌లో తరచూ చెక్ చేస్తారు. సన్నివేశం బాగా రావాలంటే అందులోని ప్రతి ఒక్కరూ బాగా నటించాలని, అందరి షాట్స్ చక్కగా రావాలని అనుకునే మనస్తత్వం మహేశ్‌ది. ఆయన ఒక్క జోక్ వేస్తే చాలు... ఎవరెంత కష్టపడినా, డల్‌గా ఉన్నా... హ్యాపీ మూడ్‌లోకి వచ్చేస్తారు" అన్నారు. తెలుగు చిత్రాల్లో నటిస్తానని ఎప్పుడూ ఊహించలేదన్నారు కైరా. "ఆ మాటకొస్తే దక్షిణాది చిత్రాలు చేస్తాననుకోలేదు. కానీ, దర్శకుడు కొరటాల శివ 'భరత్ అనే నేను' కథ, అందులో పాత్ర గురించి వివరించిన వెంటనే 'యస్' చెప్పేశా" అని తెలిపారు. 'భరత్ అనే నేను'తో పాటు రామ్‌చరణ్ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రంలోనూ కైరా అలీ అద్వానీ కథానాయికగా నటిస్తున్నారు.



వెంకీ అట్లూరి, వరుణ్‌తేజ్, భోగవల్లి ప్రసాద్, దిల్ రాజు, రాశీఖన్నా

ఆ టైటిల్ పాడు చెయ్యం

- వరుణ్‌తేజ్

"కల్యాణ్ బాబాయ్ 20 ఏళ్ల క్రితం చేసిన 'తొలిప్రేమ'కు.. ఇది రీమేకో, కాపీనో కాదు. కథకు తగ్గ టైటిల్ అనిపించి ఆ టైటిల్ వాడాం. బాబాయ్ టైటిల్‌ను పాడు చేస్తామని ఎవరూ అనుకోవద్దు" అని వరుణ్ తేజ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'తొలిప్రేమ'. రాశి ఖన్నా కథానాయిక. వెంకీ అట్లూరి దర్శకుడు. బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మాత. ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం భీమవరం ఎస్.ఆర్.కె.ఆర్.కాలేజ్‌లో ప్రీ రిలీజ్ కార్యక్రమం జరిగింది. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ "ఈ కథను అందరి కంటే ఎక్కువగా నమ్మింది దిల్‌రాజుగారే. అదే నమ్మకంతో బీవీఎస్ఎన్ ప్రసాద్‌గారు నిర్మించారు. దర్శకుడు చాలా ఎన్విక్షన్‌తో తెరకెక్కించారు. 9న తేజు సినిమా, 10న నా సినిమా విడుదలవుతున్నాయి. మా మధ్య ఎలాంటి పోటీ లేదు. చిన్నప్పట్నుంచి కలిసే పెరిగాం. ఇద్దరి సినిమాలూ హిట్ కావాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "తొలిప్రేమ సినిమాను చేసినప్పుడు, చూసినప్పుడు ప్రేక్షకులు ఎలా ఫీలయ్యారో అదే ఫ్రెష్‌నెస్‌తో మేమూ ఈ సినిమా చేశాం. ఆ టైటిల్ అనుకోగానే వరుణ్ చాలా భయపడ్డారు. కథ మీదున్న నమ్మకంతో 'తొలిప్రేమ' టైటిల్ పెట్టాం. ఆ సినిమాతో పోల్చనుకానీ టైటిల్ గౌరవం కాపాడతానని నమ్మకంగా చెప్పగలను" అని అన్నారు. "33 సంవత్సరాల క్రితం చిరంజీవితో సినిమా తియ్యాలని తణుకు నుండి మద్రాస్ వెళ్లా. అప్పట్లో కుదరలేదు. ఆ తర్వాత బన్ని, రామ్‌చరణ్, పవన్‌కల్యాణ్‌తో సినిమాలు చేశా. ఇప్పుడు వరుణ్‌తేజ్‌తో సినిమా చేసే అవకాశం దక్కింది. గ్యారంటీగా సినిమా పెద్ద హిట్ అవుతుంది" అని నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ అన్నారు. "వెంకీ ఈ కథ నాకు ఎప్పుడో చెప్పాడు. వందశాతం యూత్ ఫిల్మ్ ఇది. పవన్ 'తొలిప్రేమ'కు నేనే డిస్ట్రిబ్యూటర్‌ని, ఇప్పుడు ఈ సినిమాకూ నేనే డిస్ట్రిబ్యూటర్‌ని. 'ఫిదా' లాంటి హిట్ తర్వాత ఈ సినిమా రావడం వరుణ్ కెరీర్‌కు ప్లస్ అవుతుంది" అని దిల్ రాజు తెలిపారు.

కొత్త దర్శకునితో..



ఆదిత్య ఓం

'లాహిరి లాహిరి లాహిరిలో..' చిత్రంతో ప్రారంభించి తెలుగు సహ ఇతర భాషల్లో ఇంతవరకూ 25 చిత్రాల్లో నటించిన ఆదిత్య ఓం తాజాగా మరో కొత్త సినిమా అంగీకరించారు. ప్రయోగాలు చేయడానికి ఇష్టపడే ఆదిత్య ఈ సినిమాలో ఓ విభిన్న పాత్ర పోషించనున్నట్లు తెలిపారు. ఎమినెంట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఎస్పీ ప్రొడక్షన్స్ సమర్పణలో నిర్మించే ఈ చిత్రంతో రాఘవ తిరువాయిపాటి దర్శకునిగా పరిచయమవుతున్నారు. ఈ నెలఖారు నుండి షూటింగ్ జరుపుకొనే ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే: రాకేశ్ గోవర్ధన్ గిరి, ఛాయాగ్రహణం: మధుసూదన్ కోట.

పంతం @ 25



గోపీచంద్

యజ్ఞం, రణం, లక్ష్యం, శౌర్యం, లౌక్యం... గోపీచంద్ హీరోగా నటించిన హిట్ చిత్రాల టైటిల్స్ చివర్లో సున్నా ఉంటుంది. విలన్‌గా నటించిన జయం, నిజం, వర్షం టైటిల్స్‌లోనూ అంతే. ఆ సెంటిమెంటో... మరొకటో... గోపీచంద్ నటిస్తున్న 25వ సినిమాకి 'పంతం' టైటిల్‌ను నిర్ణయించారు. ఫర్ ఎ కాజ్... అనేది ఉపశీర్షిక. 'బలుపు', 'పవర్', 'జై లవకుశ' చిత్రాలకు స్క్రీన్‌ప్లే అందించిన కె. చక్రవర్తిని దర్శకుడిగా పరిచయం చేస్తూ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మే 18న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాత కె.కె. రాధామోహన్ మాట్లాడుతూ "చక్కటి సందేశంతో పాటు వాణిజ్య హంగులతో రూపొందుతోన్న చిత్రమిది. గోపీచంద్‌గారి పాత్ర చాలా శక్తివంతంగా ఉంటుంది. హీరో ఎందుకు పంతం పట్టాడు? కారణాలు ఏంటి? అనేది తెలుసుకోవడానికి కొన్ని రోజులు ఎదురు చూడాల్సిందే. అనుకున్న ప్రకారం చిత్రీకరణ జరుగుతోంది. ఇప్పటివరకూ జరిపిన చిత్రీకరణలో ఒక పాటను, విశ్రాంతికి ముందు వచ్చే పోరాట ఘట్టాలను, కొన్ని సన్నివేశాలను తెరకెక్కించాం. మే 18న విడుదల చేయాలనుకుంటున్నాం" అన్నారు. మెహరీన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు: రమేశ్‌రెడ్డి, కథనం: కె. చక్రవర్తి, బాబీ (కేయస్ రవీంద్ర), సంగీతం: గోపీసుందర్.



నాగశౌర్య, రశ్మిక

నాగశౌర్యకు జీవితాంతం రుణపడి ఉంటా!

- దర్శకుడు వెంకీ

"మంచి చిత్రం తీశాం. విజయం సాధిస్తుందనుకున్నాం కానీ... మరీ ఇంత పెద్ద విజయం సాధిస్తుందని అనుకోలేదు. చాలామంది నన్ను టికెట్స్ అడుగుతంటే... మొదట్లో వీళ్ల కావాలని టికెట్స్ అడుగుతున్నారా? లేదా సినిమా ఇంత పెద్ద హిట్టయ్యిందా? అనేది అర్థం కాలేదు" అన్నారు నాగశౌర్య. ఆయన హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో ఐరా క్రియేషన్స్ పతాకంపై ఉషా ముల్పూరి నిర్మించిన 'ఛలో' థ్యాంక్స్ మీట్ ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా నాగశౌర్య మాట్లాడుతూ "ఈ విజయానికి కారణమైన ప్రేక్షకులకు, నా టీమ్‌కు థ్యాంక్స్. నా టీమ్ అని ఎందుకు అన్నానంటే... నేను ఒక్కడినే ఎప్పుడూ బలం కాలేను. సమిష్టి కృషికి దక్కిన ఫలితమిది. ప్రేక్షకులతో పాటు చిత్రాన్ని పోత్సహించిన చిరంజీవిగారికి చాలా చాలా థ్యాంక్స్" అన్నారు. వెంకీ కుడుముల మాట్లాడుతూ "ఈ రోజు చిత్రసీమలో అవకాశం రావడం ఎంత కష్టమో... సహాయ దర్శకుడిగా పని చేసిన నాకు తెలుసు. దర్శకుడికి హీరో అవకాశం ఇవ్వడం వేరు. అతణ్ణి నమ్మి సొంత నిర్మాణ సంస్థ స్థాపించడం వేరు. నన్ను నమ్మి ఈ అవకాశం ఇవ్వడంతో పాటు నిర్మాణ సంస్థను స్థాపించిన నాగశౌర్యకు జీవితాంతం రుణపడి ఉంటా. జీవితాంతం ఈ అవకాశాన్ని గుర్తుంచుకుంటా. సినిమా ఇంత బాగా రావడానికి ఉషా ఆంటీ, శంకర్ అంకుల్ మద్దతే కారణం. వాళ్లకూ, చిత్రాన్ని ఆదరిస్తోన్న ప్రేక్షకులకు థ్యాంక్స్" అన్నారు. చిత్రసమర్పకులు శంకర్‌ప్రసాద్ ముల్పూరి, కథానాయిక రష్మికా మండన్న, ఛాయాగ్రాహకుడు సాయిశ్రీరామ్, పాటల రచయిత కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరితో మొదలై.. సైన్యంగా ఎదిగి..



కాదంబరి కిరణ్, జయసుధ, శివ, హరీశ్‌శంకర్, సుధీర్‌బాబు, బ్రహ్మానందం

"దేవుడు కొంతమందిని ఎంచుకుని వాళ్లతో సేవా కార్యక్రమాలు చేయిస్తాడు. అలా కిరణ్‌ను ఎన్నుకుని 'మనంసైతం' కార్యక్రమాన్ని ప్రారంభించాడు. అతని వెనక నేనూ ఉంటా" అని హాస్యనటుడు బ్రహ్మానందం అన్నారు. నటుడు కాదంబరి కిరణ్ ఆధ్వర్యంలో 'మనంసైతం' స్వచ్ఛంద సంస్థ దిగ్విజయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. శనివారం రాత్రి ఫిల్మ్ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో అనారోగ్యం పాలై అండకోసం ఎదురుచూస్తున్న ఏడుగురికి ఆర్థిక సహాయం చేశారు. ప్రమాదంలో ఒక కాలు కోల్పోయిన కిరణ్‌కుమారి (ప్రొడక్షన్ అసిస్టెంట్ ప్రసాద్ కుమార్తె), ఆపరేటివ్ కెమెరామెన్ .ప్రసాద్ భార్య పార్వతి, సి.మధుబాబు, ఎల్.శివరామిరెడ్డి, డ్రైవర్ వీరాస్వామి, లక్ష్మీ, వెంకటేశ్వరరావుకు జయసుధ, బ్రహ్మానందం చేతులమీదుగా చెక్కులను అందజేశారు. కాదంబరి కిరణ్ మాట్లాడుతూ "ఒక్కరితో మొదలైన 'మనంసైతం' ఇవాళ లక్ష మందికి పైగా సభ్యులతో బలోపేతమవుతోంది. మనం ఎదుగుతున్న తరుణంలో మరొకరికి చెయ్యి అందిస్తే కొన్ని వేలమంది అసరా అందుతుందని నమ్మాను కాబట్టే 'మనం సైతం'ను భుజాలకు ఎత్తుకున్నాను. దీని గురించి తెలుసుకున్న చిరంజీవి, పవన్ కళ్యాణ్, కొరటాల శివ, పూరి జగన్నాథ్, సంతోష్ కుమార్ ఇలా ఎందరో స్పందించారు. యూ ట్యూబ్‌లో మా సేవా కార్యక్రమాలు చూసి యు.కె నుంచి రామ్ నామనగిరి అనే వ్యక్తి ఫోన్ చేసి ఇందులో నేనూ భాగమవుతానంటూ అకౌంట్‌కు లక్షా యాభై వేల రూపాయలు పంపించారు" అని అన్నారు. "లక్షమంది సభ్యులకు చేరిన ఈ సంస్థ కోటికి చేరాలని ఆశిస్తున్నాను" అని దర్శకుడు హరీశ్ శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జయసుధ, సుధీర్ బాబు, కాజా సూర్యనారాయణ తదితరులు తాము కూడా మనంసైతం వెంట ఉంటామనీ, తగిన సహాయం అందిస్తామని తెలిపారు.

కేంద్రం చేతల్లో చూపించాలి

ఇక మాటలు చెబితే కాదు.. అన్యాయం జరిగిన పార్లమెంటులోనే న్యాయం జరగాలి.. హామీల అమలు బాధ్యత కేంద్రానిదే

- ప్రభుత్వాలు మారినా బాధ్యత మారదు
- టీడీపీపీ భేటీలో చంద్రబాబు స్పష్టీకరణ

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎక్కడ అన్యాయం జరిగిందో అక్కడే న్యాయం జరగాలి. అన్యాయమైన రీతిలో విభజన చేసి రాష్ట్రాన్ని అనాథగా మిగిల్చారు. నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆనాడు పార్లమెంటులో ఉన్న పార్టీలన్నీ కలిసి ఈ విభజనను ఆమోదించాయి. నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకునే బాధ్యత ఆ పార్టీలన్నిటిపైనా ఉంది' అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చిచెప్పారు. ఆదివారం ఇక్కడ జరిగిన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎలా బతుకుతుందో చూడకుండా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ.. పోతూపోతూ కూడా అనేక విధాలుగా నష్టం చేసిందని అన్నారు. 'విభజన సందర్భంగా కేంద్రం పునర్‌వ్యవస్థీకరణ చట్టంలో మనకు కొన్ని చేస్తామని చెప్పింది. అవికాక నాటి ప్రధాని కొన్ని హామీలు ఇచ్చారు. వాటి అమలుకు కస్టోడియన్‌గా వ్యవహరించాల్సింది కేంద్రమే. ప్రభుత్వం మారినా దాని బాధ్యత మారదు. అవి అమలు చేయాలని నేను ఇప్పటికి 28సార్లు ఢిల్లీ చుట్టూ తిరిగాను. అనేక సార్లు మాటలు చెప్పారు. ఇక వేచి చూసే సమయం అయిపోయింది. ఇప్పుడు కేంద్రం చేతల్లో చూపాలి. విభజన చట్టంలో ఫలానాది కచ్చితంగా చేయాలని రాయలేదని.. షల్... విల్ అని సూచనప్రాయంగా మాత్రమే రాశారని ఇప్పుడు మాట్లాడుతున్నారు. పదాలు కాదు.. ఆ రోజు ఏ పరిస్థితుల్లో ఈ చట్టం తెచ్చారో.. ఇవన్నీ ఎందుకు రాశారో చూడాలి. విభజన వద్దని నవ్యాంధ్ర ప్రజలు ఉద్యమిస్తుంటే వారిని సమాధానపర్చడానికి కొన్ని హామీలిచ్చారు. వాటిని వదిలిపెట్టి పదాల గురించి మాట్లాడడం సరైందేనా' అని ఆయన ప్రశ్నించారు.

చెత్తబుట్టలో పడేయకుండా..

వైసీపీ ఎంపీలు రోజుకో ఫిర్యాదు కేంద్రానికి పంపి నిధులు ఆపుతున్నారని, వారికి రాష్ట్రాభివృద్ధి కంటే టీడీపీపై కక్షతో రాష్ట్రం నాశనం కావడమే ముఖ్యంగా మారిందని ధ్వజమెత్తారు. 'నిన్న కూడా పోలవరంపై ఒక వైసీపీ ఎంపీ ప్రధాని కార్యాలయానికి రాశారు. దానిని ప్రధాని కార్యాలయం జలవనరుల శాఖకు పంపింది. ప్రధాని కార్యాలయం నుంచి వస్తే ఆ శాఖ ఏం చేయాలి? చేస్తున్న పనులు ఆపాల్సిందే కదా! వైసీపీ ఒక బృందాన్ని పెట్టుకుని రోజుకో ఫిర్యాదు పంపుతోంది. ప్రధాని కార్యాలయం వాటిని చెత్తబుట్టలో పడవేయకుండా కిందకు పంపుతుండడంతో కొన్ని శాఖలు అతిగా స్పందిస్తున్నాయి. ఉపాధి హామీ నిధులు కూడా ఇలాగే కొన్ని నెలలు ఆపారు. తర్వాత విచారణ చేసి ఏ తప్పూ లేదని నిర్ధారించుకుని మళ్లీ నిధులిచ్చారు. కానీ ఈలోపు విలువైన కాలం వృథా అవుతోంది' అని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆవేదన ఏమిటో కొందరు నాయకులకు అర్థం కాకపోయినా ప్రజలకు సరిగ్గా అర్థమవుతోందని, వారి మనోగతం ప్రకారమే తాను వ్యవహరిస్తున్నానని ఆయన చెప్పారు.

కేసులకు భయపడను..

ఇప్పటిదాకా తమ ఒత్తిడి అంతర్గతంగా ఉందని, ఇకపై బహిరంగంగా ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్రంపై ఒత్తిడి తెస్తే కేసులు పెడతారని కొందరు అంటున్నారని, వేటికీ భయపడేది లేదన్నారు. రాష్ట్రానికి రావలసిన వాటిని సాధించుకోవడంలో భాగస్వామి కావలసిన ప్రతిపక్ష వైసీపీ.. డబుల్ గేమ్ ఆడుతోందని విమర్శించారు. 'జగన్ అప్పట్లో సోనియాను అడ్డుపెట్టుకుని డబ్బులు సంపాదించుకున్నాడు. తర్వాత ఆమెకు ఎదురు తిరిగి పార్టీ పెట్టాడు. అనంతరం ఆమెతో రాజీపడి బెయిల్ తెచ్చుకున్నాడు. ఇటువంటి లాలూచీ వల్లే అతడిని ప్రజలు నమ్మడం లేదు. ఇప్పుడు కూడా అదే వ్యవహారం. రాష్ట్రానికి ఇది కావాలని ఏనాడైనా అడిగారా? ఇవ్వాల్సిన వారి గురించి మాట్లాడకుండా మనల్ని తిట్టి కేంద్రం వద్ద మంచిగా ఉండి కేసులు కొట్టేయించుకోవాలి. అదే వారి గేమ్. మనం ప్రజల్లోకి తీసుకెళ్లాలి' అన్నారు.



కేబినెట్ నోట్లు సరే.. డబ్బులేవీ?

- డీలిమిటేషన్ లేకున్నా పర్వాలేదు
- రైల్వే జోన్‌పైనా ఆసక్తికర చర్చ

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): విదేశీ రుణ ప్రాజెక్టుల(ఈఏపీ) పద్దు కింద రాష్ట్రానికి రూ.16 వేల కోట్లు ఇవ్వడానికి కేంద్ర కేబినెట్ నోట్ తయారైందని, 15 రోజుల్లో వచ్చే అవకాశం ఉందని కేంద్ర సహాయ మంత్రి సుజనా టీడీపీపీ భేటీలో తెలియజేశారు. దీనిపై సీఎం గట్టిగా స్పందించారు. 'కేంద్రంలో కేబినెట్ నోట్లు చాలావాటికి తయారవుతున్నాయి. కానీ డబ్బులే రావడం లేదు. ఇప్పటికి మూడున్నరేళ్లు దాటిపోయింది. మనం ఈ కేబినెట్ నోట్లకు సంతృప్తి పడొద్దు. డబ్బులు రాష్ట్రానికి ఎలా రావాలో చూడండి' అని సూచించారు. లోటు బడ్జెట్ కింద రావలసిన నిధుల గురించి సుజనా వివరించారు. 'గవర్నర్ పాలనలో రూ.16 వేల కోట్ల లోటు ఉందని లెక్కగట్టారు. ఏడాది తర్వాత 14వ ఆర్థిక సంఘం లెక్కల పేరుతో రూ.8 వేల కోట్లకు తగ్గించారు. ఆ తర్వాత పెద్ద మనుషుల ఒప్పందం కింద చివరకు రూ.ఏడున్నర వేల కోట్లు ఇవ్వడానికి అంగీకరించారు. తర్వాత ఆ లెక్క రూ.6700 కోట్లకు తగ్గింది. అందులో ఇప్పటికి నాలుగు వేల కోట్లు వచ్చాయి. మిగిలినవి రావలసి ఉంది' అని చెప్పారు. లోటు బడ్జెట్ కింద కేవలం రూ.150 కోట్లే ఇవ్వాల్సి ఉందని ప్రధాని కార్యాలయం నుంచి రెండ్రోజుల క్రితం లేఖ వచ్చిందని, దానికి ప్రాతిపదిక తెలియడం లేదని.. దానిపై కూడా పరిశీలన జరపాలని సీఎం అన్నారు. విశాఖ రైల్వే జోన్‌పై ఆసక్తికర చర్చ జరిగింది. దీని ఏర్పాటుకు పక్క రాష్ట్రం అభ్యంతరం వ్యక్తం చేస్తోందని, ప్రధానితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని సంబంధిత మంత్రి చెబుతున్నారని సుజనా చెప్పారు. ఒడిసాలోని భువనేశ్వర్‌ను తీసివేసి ఆంధ్రప్రదేశ్ వరకూ ఒక జోన్ చేస్తే ఏ సమస్యా రాదని, ఆ విషయం చెబుతున్నా అర్థం చేసుకోవడం లేదని సీఎం వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల పునర్‌వ్యవస్థీకరణ గురించి సుజనా చెప్పబోతుంటే సీఎం అడ్డుకున్నారు. 'అది మనకు అవసరం లేదు. రాష్ట్రానికి ఇవ్వాల్సినవి ఇవ్వకుండా ఈ ఒక్కటీ ఇస్తామంటే మనకు ఉపయోగం లేదు. డీలిమిటేషన్ జరగకపోయినా మన విజయానికి ఏ ఇబ్బందీ లేదు. చట్టంలో ఉన్న దాని ప్రకారం చేయాలి. చేస్తే చేయమనండి. లేకపోతే మానేయమనండి. దానిపై చర్చ అవసరం లేదు' అని ఆయన తేల్చేశారు. పోలవరం నిర్మాణానికి సంబంధించి పాత అంచనాల ప్రకారం కేంద్రం నుంచి ఇంకా రూ.1829 కోట్లు రావాల్సి ఉందని, విడతలవారీగా మార్చి నెలాఖరులోపు అవి రావచ్చని సుజనా చెప్పారు. 2014-15 రేట్ల ప్రకారం ఈ నిధులిచ్చేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. 2014-15 రేట్ల ప్రకారం డీపీఆర్ ఆమోదించి నిధులిస్తేనే నిర్మాణం పూర్తవుతుందని సీఎం అన్నారు. అమరావతి నిర్మాణానికి ఇప్పటి వరకూ ఇచ్చింది కాక మరో రూ.1000 కోట్లు ఇస్తామంటోందని, దానిని వివిధ పథకాల కింద సర్దుబాటు చేస్తామని అంటున్నారని సుజనా చెప్పారు.



టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ఆ పార్టీ అధినేత చంద్రబాబు

మాటలు.. మంటలు

అవినీతికి వారసులు మీరు

వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?..

మహానేతను భూస్థాపితం చేసి... రాజ్యమేలుతున్నారు

సీఎం చంద్రబాబుపై వీర్రాజు వివాదాస్పద వ్యాఖ్యలు



కర్నూలు, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): 'రెండెకరాల రైతును అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి? మేము నిప్పులాంటి వాళ్లం.. మీరు అవినీతికి వారసులు' అని సీఎం చంద్రబాబుపై బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర విమర్శలు చేశారు. కర్నూలులోని శకుంతల కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన బీజేపీ నియోజకవర్గ బూత్‌స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబును లక్ష్యంగా చేసుకుని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'ఓ మహానేతను భూస్థాపితం చేసి మీరు రాజ్యమేలుతున్నారు' అని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్నది రూలింగ్ కాదని.. ట్రేడింగ్ అని ఆరోపించారు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో రూ.కోట్ల అవినీతి జరగడం నిజం కాదా అని ప్రశ్నించారు. పార్టీ అధ్యక్షుడు ఆదేశాల మేరకే అవినీతిపై ప్రశ్నిస్తున్నామని వివరించారు. కేంద్రప్రభుత్వం ఇస్తున్న నిధులు రాష్ట్రంలో కొందరికి ఆదాయ వనరులుగా మారుతున్నాయని, కేంద్ర పథకాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బొమ్మను పెట్టుకోవడానికి భయపడుతున్నారని అన్నారు. పరిశ్రమలకు రూ.5 వేల కోట్లు, రాజధాని నిర్మాణానికి రూ.2,500 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.4,500 కోట్లు కేంద్రం ఇచ్చిందని ఆయన వివరించారు. కేంద్రం నుంచి లక్షల కోట్ల నిధులు రాష్ట్రానికి తెచ్చుకుని.. ఇప్పుడు నిధులే ఇవ్వడం లేదంటూ అసత్య ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసమని వీర్రాజు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఇళ్లలో ఎల్ఈడీ కాంతులు నింపింది ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రానికి 9 యూనివర్సిటీలు వస్తే..బీజేపీ ప్రభుత్వం వచ్చాక 16 వర్సిటీలు కేటాయించిందని వివరించారు. నష్టపోయిన నవ్యాంధ్రకు ఆర్థిక తోడ్పాటు అందించిన ఘనత ప్రధాని మోదీకి దక్కుతుందని వీర్రాజు పేర్కొన్నారు.

యుద్ధానికి ముందు రాయబారం!

- తొలుత కలిసి మాట్లాడతాం.. వినకపోతే పోరుబాటే: టీడీపీ ఎంపీలు

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మోదీ ప్రభుత్వం ఏమీ చేయలేదని తీవ్ర ఆగ్రహంతో ఉన్న టీడీపీ ఎంపీలు.. పోరుబాటకే నిర్ణయించారు. పార్లమెంటులో కేంద్రాన్ని గట్టిగా నిలదీయాలని నిశ్చయించారు. యుద్ధానికి ముందు జరిగే సంధి ప్రయత్నాలు మొదట చేపట్టాలని భావించారు. ఏమన్నారో వారి మాటల్లోనే..



విజయవాడలో జరిగిన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి వస్తున్న టీడీపీ ఎంపీలు

సహనం ఎక్కువగా ఉండాలి: టీజీ

కొత్త రాష్ట్రం అయినందున సహనం ఎక్కువగా ఉండాలి. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై వీలైనంత వరకూ పోరాటం చేస్తాం. అయినా సానుకూలత రాకుంటే కీలక నిర్ణయం తీసుకుంటాం. ఇకపై ఎలా వ్యవహరించాలో సమావేశంలో చర్చించాం.

ముఖ్యమంత్రి ఆశావాది: జేసీ

కేంద్రం రాష్ట్రానికి న్యాయం చేస్తుందని నాకు నమ్మకం లేదు. కానీ మా సీఎం ఆశావాది. నా అభిప్రాయాన్ని ఆయనకు, సహచర ఎంపీలకు చెప్పాను. నేను ఆవేశపరుడినని అందరూ అనుకున్నారు. చివరకు నా అభిప్రాయంతో ఏకీభవించారు. హామీల అమలుకోసం కేంద్రాన్ని కలవాలని నిర్ణయించాం. మా సీఎం తొందరపడే వ్యక్తి కాదు. ఆయనపైనే అంతా ఆధారపడి ఉంది.

న్యాయం జరుగుతుంది: తోట

ఇది ఎన్నికల ఏడాది కాబట్టి న్యాయం జరుగుతుంది. కేంద్ర బడ్జెట్‌పై ప్రజల్లో ఆందోళన ఉంది. హామీలు ఇప్పటికే పురోగతిలో ఉన్నందున వస్తాయనే నమ్మకముంది. ఎన్నికల పరంగా అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయం ప్రకారం వెళ్తాం. రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం.

మూకుమ్మడి ఒత్తిడి: నిమ్మల

బీజేపీ కళ్లు తెరిపించేవరకూ హామీల అమలుకోసం ప్రయత్నిస్తాం. కేంద్రంపై మూకుమ్మడిగా ఒత్తిడి తెస్తాం. టీడీపీ కేంద్ర మంత్రుల నుంచి ఇప్పటివరకూ రాజీనామా లేఖలు తీసుకునే ప్రయత్నం లాంటివేమీ చేయలేదు. ఇంతవరకూ ఓపికపట్టాం. ఇక పోరాడేందుకే నిర్ణయం.

ముందు కలిసి మాట్లాడతాం: అవంతి శ్రీనివాస్

తొలుత బీజేపీ నాయకులను కలుస్తాం. సానుకూలత రాకుంటే పార్లమెంటు సాక్షిగా నిరసన తెలిపి ఒత్తిడి తెస్తాం. యుద్ధానికి వెళ్లే ముందు సంధి రాయబార ప్రయత్నం ఉంటుంది. కానీ దానికి ముందు కలిసి మాట్లాడతాం. పార్లమెంటు సాక్షిగా నిలదీస్తాం. మంత్రుల రాజీనామా తర్వాతి దశ.

నిరసన తెలుపుతాం: రామ్మోహన్

రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పార్లమెంటులో నిరసన తెలుపుతాం. బడ్జెట్‌లో ఏపీ ప్రస్తావనే లేకపోడం బాధాకరం. దీనిపై ముఖ్యమంత్రి చాలా అసంతృప్తిగా ఉన్నారు. మిత్రపక్ష ధర్మంగా ఇప్పటివరకూ సహకరించాం. అయినా రాష్ట్రానికి న్యాయం జరగలేదు.

మిత్రపక్షంగా ఉంటూనే పోరు: శివప్రసాద్

బీజేపీతో మిత్రపక్షంగా కొనసాగుతున్నా వారిపై ఒత్తిడి తీసుకురాగలం. సీఎం ఏం చెప్పినా చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మేం క్రమశిక్షణ కలిగిన సైనికులం. అధ్యక్షుడు చెప్పిందే చేస్తాం. మా ఆలోచన ఒకలా ఉంటే.. సీఎం ఆలోచన మరోలా ఉంది. రెండు వైపులా ఆలోచించి ముందుకెళ్లాల్సి ఉంది. కేంద్రంపై తొలుత ఒత్తిడి తెస్తాం. తర్వాత దశలవారీగా ఒత్తిడి పెంచుతాం.

చిన్నచూపు చూస్తే... మూల్యం తప్పదు: గంటా



సాగర్‌నగర్(విశాఖ సిటీ), ఫిబ్రవరి 4: ఆంధ్రప్రదేశ్‌ను చిన్నచూపు చూస్తున్న బీజేపీ, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు విశాఖలో అన్నారు. బడ్జెట్‌లో ఏపీకి తీవ్ర అన్యాయం జరిగిందన్న విషయం అన్ని వర్గాల ప్రజలకు అర్థమైందని, రాష్ట్రంపట్ల కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్న భావన మనసుల్లో నాటుకుపోయిందన్నారు. విశాఖలో రైల్వే జోన్ అనేది ప్రజల సెంటిమెంట్ అని, దానిని మంజూరు చేయకపోతే ప్రజల నుంచి తీవ్ర నిరసన ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

వారంతా పేదల వ్యతిరేకులే!: మాణిక్యాలరావు



హిందూపురం, ఫిబ్రవరి 4: కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించే వారు పేదలకు వ్యతిరేకులేనని దేవదాయ, ధర్మదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు అన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా హిందూపురం పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బీజేపీ పోలింగ్ బూత్ మహాసమ్మేళనలో మాట్లాడుతూ ఓట్ల కోసం కాకుండా బాధ్యతతో మోదీ పరిపాలిస్తున్నారని అన్నారు. అమరావతి అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని చెప్పారు. అయితే మొదటి బడ్జెట్‌లో పోలవరం విషయంలో మాదిరే బడ్జెట్‌పైనా టీడీపీ కంగారు పడుతోందని, త్వరలోనే వారు అర్థం చేసుకుంటుందన్నారు.

మన ఎంపీలు దద్దమ్మలు: సీపీఐ



అమరావతి/ఒంగోలు, చెన్నై, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఎంపీలు దద్దమ్మలని, వారి చేతగానితనం వల్లే రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని సీపీఐ విమర్శించింది. ఏపీకి తీరని ద్రోహం చేసిన బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాము చేపట్టిన ఆందోళనలకు టీడీపీ కూడా కలిసి రావాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ చెన్నైలో డిమాండ్ చేశారు. కాగా, హామీలపై మోదీని పార్లమెంటులో నిలదీయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఎంపీలను డిమాండ్ చేశారు. ఒంగోలు, విజయవాడల్లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... తెలంగాణకు చెందిన టీఆర్ఎస్ ఎంపీలు హైకోర్టు విషయమై పార్లమెంటులో నిలదీయడంతో దాని విభజన ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఏపీ విభజన హామీల అమలు, ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధులు, ఇలా ఏ ఒక్కటీ కేంద్రం ఇవ్వకపోయినా ప్రధానిని అడగలేని దుస్థితిలో మన ఎంపీలు ఉన్నారని ఆక్షేపించారు.

ప్రధానితో ప్రకటన చేయిస్తారా: రామచంద్రయ్య



హైదరాబాద్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా అన్యాయం జరిగిందని, విభజనచట్టంలో ఏపీకి ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కేంద్రం నుంచి చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయించలేకపోయిందని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ సి.రామచంద్రయ్య విమర్శించారు. విభజన చట్టంలోని హామీలను అమలు చేస్తామని ఈ చివరి ఏడాదిలోనైనా ప్రధాని మోదీతో ప్రకటన చేయించాలని టీడీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో ఇంత అన్యాయం జరిగినా జనసేన పార్టీ అధినేత పవన్ స్పందించకపోవటం దారుణమని రామచంద్రయ్య వ్యాఖ్యానించారు.

ప్రజలకోసం పిచ్చోడిగా మారినా గర్విస్తా!

- డిప్యూటీ చైర్మన్ కురియన్‌కు రాసిన లేఖలో కేవీపీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): విభజన హామీల సాధన కోసం తాను పిచ్చోడిగా మారినా గర్విస్తానని కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరరావు పేర్కొన్నారు. బడ్జెట్ తర్వాతి రోజు ఏపీకి జరిగిన అన్యాయాన్ని రాజ్యసభకు తెలిపేలా కేవీపీ 'సేవ్ ఆంధ్రప్రదేశ్' అనే ప్లకార్డ్ పట్టుకుని రోజు మొత్తం అలానే వెల్‌లో నిలబడ్డారు. ఈ సందర్భంగా రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ కురియన్ 'పిచ్చోడివా.. నవ్వుల పాలవుతున్నావు' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. కురియన్‌కు ఆదివారం కేవీపీ లేఖ రాశారు. తానేగనుక పిచ్చోడినై ఉంటే.. విభజన చట్టం అమలు సమయంలో, విభజన హామీల కోసం ప్రైవేటు మెంబర్ పెట్టిన బిల్లును ఆర్థిక బిల్లుగా చెప్పినప్పుడు తాను ఏ విధంగా స్పందించేవాడినో.. అంటూ లేఖలో ఆవేదన వెలిబుచ్చారు. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం వ్యవహరిస్తున్న తీరుతో ఏపీ ప్రజలు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని, వారి ఆంకాక్షలు నెరవేర్చేందుకు తాను పిచ్చోడిగా మారినా గర్వపడతానని ఆయన పేర్కొన్నారు.

నిధులకు ఎగనామం!

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): 'రూ.24.42 లక్షలకోట్ల కేంద్రబడ్జెట్‌లో నవ్యాంధ్ర ప్రతిరూపం కనిపించడం లేదు. విభజన చట్టం హామీల అమలు, ప్రత్యేక సహాయం చేయకపోవడమే కాదు.. ఇతర రాష్ట్రాలతో పాటు మనకు క్రమం తప్పకుండా రావలసిన నిధులకు కూడా ఎగనామం పెట్టారు. రెవెన్యూ లోటును దారుణంగా కోసేశారు. నవ్యాంధ్ర అభివృద్ధితో ముడిపడిన ఏ ఒక్క ప్రాజెక్టుకూ దమ్మిడీ కూడా కేటాయించలేదు. విభజన గాయాలతో ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని చట్టబద్ధంగా గట్టెక్కించాల్సిన కేంద్ర బడ్జెట్ అతి భారీ అన్యాయం చేసింది' అని అధికార తెలుగుదేశం పార్టీ లెక్క తేల్చింది. 2018-19 కేంద్ర బడ్జెట్ కేటాయింపులు, ఏపీకి జరిగిన అన్యాయంపై నిశితంగా అధ్యయనం చేసిన ఆ పార్టీ.. నిధుల కేటాయింపులో కోలుకోలేని దెబ్బతగిలిందని, చట్టబద్ధమైన హామీలకూ దిక్కులేకుండా పోయిందని నిగ్గుతేల్చింది. ఈ మేరకు కేంద్ర బడ్జెట్ వాస్తవిక రూపంపై నివేదికను ఎంపీలకు అందించింది. నివేదికలోని కీలకాంశాలివే..

హామీలు నీటిమూటలు..

2017-18లో మొత్తం కేంద్ర బడ్జెట్ రూ.21.46 లక్షల కోట్లు. 2018-19లో రూ.24.42 లక్షల కోట్లకు పెంచారు. ఏపీ తమకు ప్రత్యేక రాష్ట్రమని ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ గతంలో ప్రకటించారు. కానీ కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎటువంటి అదనపు కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయలేదు. కర్ణాటకకు రూ.17వేల కోట్లతో మెట్రో రైలు, రూ.లక్ష కోట్లతో ముంబై-అహ్మదాబాద్ రైల్వే ప్రాజెక్టు, గుజరాత్‌కు బుల్లెట్ రైలు, రైల్వే విశ్వవిద్యాలయం ప్రకటించారు. కానీ మనకు ఏ కీలక ప్రాజెక్టులూ కేటాయించలేదు. రాష్ట్రానికి రూ.16 వేల కోట్ల లోటు ఉన్నప్పటికీ కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) ఇవ్వనందువల్లే నవ్యాంధ్ర రాజధాని అమరావతికి నిధులివ్వలేదన్న కేంద్రం వాదన సరికాదు.

సాధారణ పద్దులోనూ కోతలే..

2017-18లో సాధారణ పద్దు కింద ఏపీకి రూ.1,867 కోట్లు కేటాయించారు. 2018-19 లో రూ.200 కోట్లపైనే కోతపెడుతూ కేవలం రూ.1,602 కోట్లు కేటాయించారు. విశాఖపట్నం పోర్టుకు గత ఏడాది రూ.225.54 కోట్లు కేటాయించగా ఈ దఫా భారీగా కోతపెట్టి రూ. 108 కోట్లకే పరిమితంచేశారు. వైజాగ్ స్టీల్‌కు గతం కంటే రూ.170 కోట్లు కోత పెడుతూ కేవలం రూ.1400 కోట్లే కేటాయించారు.

రైల్వేలోనూ దెబ్బే..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే పద్దు కింద ఏపీకి రూ. 3,034 కోట్లు కేటాయించగా 2018-19లో పెంచాల్సింది పోయి రూ.1,864 కోట్లు కోత పెట్టి.. కేవలం రూ.1,170 కోట్లు మాత్రమే కేటాయించారు. విశాఖ రైల్వేజోన్ ఊసేమరిచారు. గుత్తి-ధర్మవరం ప్రతిపాదిత ప్రాజెక్టుకు దమ్మిడీ కేటాయించలేదు. కాకినాడ-పిఠాపురం, కోటిపల్లి-నరసాపురం, కడప-బెంగళూరు, ఓబుళవారిపల్లి-కృష్ణపట్నం, గుంతకల్లు-కల్లూరు, గుంటూరు-తెనాలి,విజయవాడ-భీమవరం-నిడదవోలు, గుత్తి-ధర్మవరం ప్రాజెక్టులకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూపాయి కూడా ప్రతిపాదించలేదు.

జాతీయ విద్యాసంస్థలకు అన్యాయం

రాష్ట్రంలో ఏర్పాటుచేసిన, ప్రతిపాదిత విద్యాప్రాజెక్టుల కోసం రూ.7,702.50 కోట్లు అవసరం. కానీ 2017-19లో రూ.626.49 కోట్లే కేటాయించారు. 2018-19లో గతం కంటే భారీగా కోతపెడుతూ కేవలం రూ.267.02 కోట్లే కేటాయించారు.

పోలవరంపై దృష్టేదీ..

పోలవరం ప్రాజెక్టును 2019 నాటికి పూర్తిచేయడానికి రూ.44 వేల కోట్లు రెండేళ్లలో ఇవ్వాల్సి ఉంది. నాబార్డు నిధితో సమ్మిళితం చేసినందున నిధుల కొరత ఉండదని చెబుతున్నా....కేంద్రం ఇంకా నాబార్డుతో పూర్తిస్థాయిలో అనుసంధానం చేయనేలేదు. ఇప్పటిదాకా రూ.5,700 కోట్లకు మాత్రమే కేంద్రం నాబార్డు రుణానికి అనుసంధానం చేసింది. అయితే పోలవరం ప్రాజెక్టు తాజా అంచనాలను కేంద్రం ఆమోదించి ఎంతమొత్తమో తేల్చాల్సి ఉంది. మోదీ చెబుతున్న స్థాయిలో కార్పస్ ఫండ్ ఏర్పాటుకాలేదు. గత ఏడాది ఆగస్టు 16న కేంద్ర కేబినెట్ సమావేశంలో నాబార్డు ద్వారా ప్రాజెక్టు నిర్మాణానికి రూ.23,814 కోట్లు మాత్రమే కేటాయించింది. 2020 వరకు ఈ నిధుల విడుదలకు ప్రణాళికలో చూపి ఆమోదం పొందింది. సవరించిన అంచనాల ప్రకారం పోలవరం పూర్తికి రూ. 58,319.60 కోట్లు అవుతుందని రాష్ట్రం ప్రతిపాదనలు పంపించింది. పునరావాసమే రూ.33,858 కోట్లవుతుంది. దీన్ని 100 శాతం కేంద్రమే ఇవ్వాలి. ప్రభుత్వం ఖర్చుపెట్టిన మొత్తంలో ఇంకా రూ.3,451 కోట్లు ఇవ్వాలి.

వీటిని నెరవేర్చాల్సిందే..

కేంద్రం మంజూరుచేసిన విద్యాసంస్థలకు రూ.11,670 కోట్లు కేటాయించాలి. విశాఖపట్నం-చెన్నై కారిడార్, రాజధానిలో ర్యాపిడ్ రోడ్-రైలు అనుసంధానం, విశాఖ, విజయవాడల్లో మెట్రో రైలు హామీలను అమలు చేయాలి. పెట్రోకాంప్లెక్స్‌ల ఏర్పాటులో ఇతర రాష్ట్రాల నుంచి 9 శాతం తీసుకుంటూ ఏపీ నుంచి మాత్రం 14 శాతం రేట్ ఆఫ్ రిటర్న్ తీసుకోవడం ఏమిటి?

విభజన హామీల ఊసేలేదు

విభజన సమస్యలపై బడ్జెట్‌కు ముందే ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తిచేశారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అయినా.. బడ్జెట్‌లో విభజన హామీలకు ప్రాధాన్యం దక్కలేదు. చట్టపరమైన అంశాల అమలుకు ప్రత్యేక కేటాయింపులు లేవు. రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించాలన్న విజ్ఞప్తిని పట్టించుకోలేదు.

రెవెన్యూలోటులోనూ కోతే..

ప్రత్యేక సహాయం కింద రాష్ట్రానికి రూ.16,447 కోట్లు రావాలి. రెవెన్యూ లోటు రూ. 16,079.76 కోట్లు అని నిర్ధారించినా దాన్ని రూ.7500 కోట్లకు తగ్గించారు. అందులోనూ రూ. 3979 కోట్లకుపైగా రావాలి. ఇప్పుడేమో రూ.138.39 కోట్లే చెల్లించాల్సి ఉందని కేంద్రం చెబుతోంది.

సోంబేరి వీర్రాజూ.. ఖబడ్దార్..

వార్డు మెంబరుగా కూడా గెలవలేదు.. నువ్వు చంద్రబాబును విమర్శిస్తావా? టీడీపీ శ్రేణుల నిరసన గళం

విజయవాడ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు చేసిన వ్యాఖ్యలపై టీడీపీ శ్రేణులు మండిపడ్డాయి. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వీర్రాజుకు వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. కనీసం వార్డు మెంబరుగా కూడా గెలవలేని ఆయన చంద్రబాబును విమర్శించడం తగదన్నారు. చంద్రబాబుకు బహిరంగ క్షమాపణ చెప్పేవరకు ఊరుకోబోమన్నారు. సోంబేరి వీర్రాజు ఖబడ్దార్ అంటూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు.

నిధులు అడ్డుకునేందుకు శకునిలా..

రాష్ట్రానికి నిధులు రాకుండా అడ్డుకునేందుకు విజయసాయిరెడ్డిని జగన్ శకునిలా వాడుతున్నారని టీడీపీ ప్రతినిధి లంకా దినకర్ విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులకు కేంద్రంపై మాట్లాడే ధైర్యం జగన్‌కు లేదని, చంద్రబాబును బాధ్యుడిని చేసి నిందించడం తగదని అన్నారు. సీబీఐ, ఈడీ కేసులకు భయపడి కేంద్రంపై జగన్ గొంతు విప్పడం లేదన్నారు.

నోరు అదుపులో పెట్టుకో: అయ్యన్న

నర్సీపట్నం: బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు నోటికొచ్చినట్టు మాట్లాడటం సరికాదని, నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు హెచ్చరించారు.



విజయవాడలో సోమువీర్రాజు దిష్టి బొమ్మను దహనం చేస్తున్న టీడీపీ శ్రేణులు

కరెంట్ అఫైర్స్

ప్రజాస్వామ్య సూచీలో భారత్ స్థానం..?

రాష్ట్రీయం

మేడారం జాతర



తెలంగాణ కుంభమేళాగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగింది. ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, చత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి కోటి మందికిపైగా భక్తులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు, ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్నారు. మేడారం జాతరను అభివృద్ధి కోసం త్వరలో రూ.200 కోట్లను కేటాయించనున్నట్టు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ప్రకటించారు.

అంతర్జాతీయ మహిళా పారిశ్రామిక సదస్సు

పారిశ్రామిక నవకల్పనలు, సాంకేతిక ఉత్పత్తి, పారిశ్రామికీకరణ అంశాలపై విశాఖపట్నంలో జనవరి 17 -19 వరకు అంతర్జాతీయ మహిళా పారిశ్రామికాభివృద్ధి సదస్సు జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ సదస్సుని ప్రారంభించారు. భారత మహిళా పారిశ్రామిక వేత్తల సమాఖ్య (అలీఫ్ ఇండియా), దక్షిణాసియా మహిళాభివృద్ధి సంస్థతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సదస్సు నిర్వహించింది.

టోక్యో క్లీన్ అథారిటీతో తెలంగాణ ఒప్పందం

టోక్యో క్లీన్ అథారిటీతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ జపాన్ పర్యటనలో భాగంగా జనవరి 19న ఈ మేరకు ఒప్పందం కుదిరింది. ఘన వ్యర్థాల భస్మీకరణ, నిర్వహణకు సంబంధించి సాంకేతిక సహకారాన్ని టోక్యో అందించనుంది.

ఏపీ - నీతిఆయోగ్ మధ్య ఒప్పందం

దేశంలో అత్యంత వెనుకబడిన 115 జిల్లాల్లో ఆన్‌లైన్ డ్యాష్ బోర్డు అభివృద్ధికి సంబంధించి నీతి ఆయోగ్ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య జనవరి 18న అవగాహన ఒప్పందం కుదిరింది.

విదేశీ ఎగుమతుల్లో తెలంగాణకు 5వ స్థానం

వస్తు, సేవల ఎగుమతుల్లో తెలంగాణ 5వ స్థానం దక్కించుకుంది. దాదాపు 70 శాతం విదేశీ ఎగుమతులు మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచే జరగడం విశేషం. జనవరి 29న కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2017-18లో ఈ వివరాలను పేర్కొన్నారు. వస్తు, సేవల విదేశీ ఎగుమతుల్లో రాష్ట్రాల వాటా గురించి దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆర్థిక సర్వేలో పొందుపరిచారు. జీఎస్టీ గణాంకాల ద్వారా ఇది సాధ్యమైంది. అయితే ఈ గణాంకాల్లో జీఎస్టీయేతర (పెట్రోలియం తదితర) వస్తు, సేవల వివరాలు లేవు. విదేశీ ఎగుమతుల్లో మహారాష్ట్ర వాటా 22.3 శాతం, గుజరాత్ వాటా 17.2 శాతం, కర్ణాటక వాటా 12.7 శాతం, తమిళనాడు వాటా 11.5 శాతం, తెలంగాణ వాటా 6.4 శాతంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ 9వ స్థానంలో 2.8 శాతం వాటా కలిగి ఉంది. అంతర్రాష్ట్ర ఎగుమతుల్లో తొలి 5 స్థానాల్లో మహారాష్ట్ర, గుజరాత్, హరియాణా, తమిళనాడు, కర్ణాటకలు నిలిచాయి. 10వ స్థానంలో ఏపీ, 12వ స్థానంలో తెలంగాణ నిలిచాయి. అంతర్రాష్ట్ర దిగుమతుల్లో మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లు తొలి 5 స్థానాల్లో నిలవగా, 10వ స్థానంలో తెలంగాణ, 11వ స్థానంలో ఏపీ ఉంది.

తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,55,612

తెలంగాణ రాష్ట్రంలో తలసరి ఆదాయాన్ని రూ.1,55,612గా కేంద్రం విశ్లేషించింది. ఆర్థిక సర్వేలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల తలసరి ఆదాయాన్ని గత ఏడాది ఆగస్టు 23వ తేదీ ప్రాతిపదికగా ప్రకటించారు. జాతీయ తలసరి సగటు ఆదాయం రూ.1,03,219గా నమోదైంది. తలసరి ఆదాయంలో వృద్ధిరేటు 2013 - 14 నుంచి వరసగా 11 శాతం, 10.6 శాతం 11.2, 12.8 శాతంగా నమోదైంది.

ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం 1,22,376

ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం 1,22,376గా కేంద్రం విశ్లేషించింది. ఆర్థిక సర్వేలో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల తలసరి ఆదాయాన్ని గత ఏడాది ఆగస్టు 23వ తేదీ ప్రాతిపదికగా ప్రకటించారు. ఆర్థిక సర్వే ప్రకారం దేశీయ పర్యాటకులు అత్యధికంగా వచ్చిన తొలి అయిదు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది. ఇళ్లకు వందశాతం విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చిన రాష్ట్రంగా కూడా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది.

తెలంగాణ సీఎస్‌గా జోషి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా శైలేంద్ర కుమార్ జోషి జనవరి 31న బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం రాష్ట్ర నీటిపారుదలశాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో ఉన్నారు. జోషి 1984 బ్యాచ్ ఐఏఎస్ అధికారి.

అంతర్జాతీయం

అమెరికన్ కాంగ్రెస్‌ను ఉద్దేశించి ట్రంప్ తొలి ప్రసంగం



అమెరికన్ కాంగ్రెస్‌ను ఉద్దేశించి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జనవరి 31న తొలిసారి ప్రసంగించారు. కాలం చెల్లిన అమెరికా వలస విధానాన్ని సంస్కరించాల్సిన తరుణం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ప్రతిభ ఆధారిత వలస విధానం బిల్లుకు కాంగ్రెస్ ఆమోదం తెలపాలని అన్నారు. గతేడాది అమెరికాలో హత్యకు గురైన భారతీయ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కూచిభొట్ల శ్రీనివాస్ సతీమణి సునయన ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా కాంగ్రెస్‌కు వచ్చారు.

సూపర్ బ్లూ బ్లడ్ మూన్



ప్రపంచవ్యాప్తంగా జనవరి 31న సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడింది. సూపర్‌మూన్, బ్లూ మూన్, బ్లడ్ మూన్ కలగలిసి ఒకేసారి రావడం ఈ సంపూర్ణ చంద్రగ్రహణం ప్రత్యేకత. ఇలాంటి గ్రహణం 2037 వరకూ ఉండబోదు. భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యలో తిరిగే క్రమంలో చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు. అప్పుడు ఏర్పడే పౌర్ణమినాటి చంద్రుడిని సూపర్‌మూన్ అంటారు. ఒకేనెలలో రెండు పౌర్ణములు వస్తే.. నెల చివరిలో వచ్చే రెండో పౌర్ణమినాటి చంద్రుడిని బ్లూ మూన్ అంటారు. ఇది రెండున్నరేళ్లకు ఒకసారి వస్తుంది. ఇక సూపర్‌మూన్‌తోబాటు చంద్రగ్రహణం ఏర్పడితే.. ఎర్రగా కనపడే పౌర్ణమినాటి చంద్రుడిని బ్లడ్ మూన్ అని పిలుస్తారు.

ప్రధాని పశ్చిమాసియా పర్యటన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 9 నుంచి 12 వరకు పశ్చిమాసియాలో పర్యటిస్తారు. ఇందులో భాగంగా ప్రధాని.. పాలస్తీనా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్ దేశాలను సందర్శించనున్నారు. ప్రధాని 2015లో అబుదాబిని సందర్శించినప్పుడు యూఏఈ ప్రభుత్వం.. అల్ వత్‌బా ప్రాంతంలో దేవాలయ నిర్మాణానికి 20వేల చదరపు మీటర్ల భూమిని కేటాయించింది. ప్రైవేటు నిధులతో ఆలయ నిర్మాణం చేపట్టారు. ఈ ఆలయాన్ని ప్రధాని ప్రారంభిస్తారు. ప్రస్తుతం దుబాయిలో మాత్రమే హిందూ ఆలయం ఉంది.

ప్రజాస్వామ్య సూచీలో భారత్ స్థానం 42

అంతర్జాతీయ ప్రజాస్వామ్య సూచీలో భారత్ 42వ స్థానంలో నిలిచింది. గత సూచీలో భారత్ స్థానం 32. సంప్రదాయ మత సిద్ధాంతాలకు ప్రాధాన్యం పెరగడం, మైనారిటీలపై హింస పెచ్చరిల్లడం తదితరమైనవి ఇందుకు కారణాలని ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) సర్వేలో తేలింది. ఈ సూచీలో నార్వే అగ్రస్థానంలో ఉండగా.. ఐస్‌లాండ్, స్వీడన్ తదుపరి స్థానాలను ఆక్రమించాయి.

క్రీడలు

ప్రకాశ్ పదుకోన్‌కు బాయ్ జీవనసాఫల్య పురస్కారం

బ్యాడ్మింటన్ దిగ్గజం ప్రకాశ్ పదుకోన్‌ను భారత బ్యాడ్మింటన్ సమాఖ్య (బాయ్) జీవనసాఫల్య పురస్కారంతో సత్కరించింది. ఢిల్లీలో జనవరి 29న జరిగిన ఈ కార్యక్రమలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రకాశ్‌కు పురస్కారంతో పాటు రూ.10 లక్షల చెక్ అందజేశారు.

ఆస్ట్రేలియాలో టీ-20 వరల్డ్‌కప్

2020లో జరిగే టీ - 20 వరల్డ్‌కప్‌నకు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇవ్వనుందని ఐసీసీ ప్రకటించింది. తొలిసారి ఆస్ట్రేలియాలో టీ - 20 వరల్డ్‌కప్ జరగనుంది. మొదటి సారి పురుషుల, మహిళల ప్రపంచకప్‌లను ఒకే దేశంలో నిర్వహిస్తున్నారు. 2018లో మహిళల టీ - 20 వరల్డ్‌కప్‌నకు వెస్టిండీస్ వేదిక కానుంది.

టెస్ట్ సిరీస్ విజేత దక్షిణాఫ్రికా

భారత్ - దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల క్రికెట్ సిరీస్‌ను దక్షిణాఫ్రికాతో 2 - 1 తేడాతో గెలుచుకుంది. జొహానెస్‌బర్గ్‌లో జనవరి 28న ముగిసిన చివరి మ్యాచ్‌లో భారత్‌కు చెందిన భువనేశ్వర్ కుమార్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా దక్షిణాఫ్రికాకు చెందిన ఫిలాండర్ నిలిచాడు.

ముస్తాక్ అలీ ట్రోఫీ విజేత ఢిల్లీ

సయ్యద్ ముస్తాక్ అలీ దేశవాళీ టీ-20 ట్రోఫీని ఢిల్లీ జట్టు సొంతం చేసుకుంది. కోల్‌కతాలో జనవరి 27న జరిగిన ఫైనల్లో ఢిల్లీ 41 పరుగుల తేడాతో రాజస్తాన్‌పై నెగ్గింది.

ఇండోనేసియా మాస్టర్స్ టోర్నీ విజేత తై జుయింగ్

ఇండోనేసియా మాస్టర్స్ టోర్నమెంట్లో తైపీకి చెందిన తై జుయింగ్ విజేతగా నిలిచింది. జనవరి 28న జరిగిన ఫైనల్లో భారత షట్లర్ సైనా నెహ్వాల్‌పై విజయం సాధించింది.

ఆస్ట్రేలియా ఓపెన్ - 2018 విజేతలు



పురుషుల సింగిల్స్ విజేత: రోజర్ ఫెడరర్ (స్విట్జర్లాండ్)
మహిళ సింగిల్స్ విజేత: కరోలిన్ వోజ్నియాకి (డెన్మార్క్)
పురుషుల డబుల్స్ విజేత: ఆలీవర్ మరాచ్ (ఆస్ట్రియా), మేట్ పవిక్ (క్రొయేషియా) జోడీ
మహిళల డబుల్స్ విజేత: టైమ బాబోస్ (హంగరీ), క్రిస్టినా మాలెనోవిక్ (ఫ్రాన్స్) జోడీ
మిక్స్‌డ్ డబుల్స్ విజేత: మేట్ పవిక్ (క్రొయేషియా), డబ్రోవ్‌స్కీ (కెనడా) జోడీ

జాతీయం

నౌకాదళం అమ్ములపొదిలోకి 'కరంజ్'



స్కార్పీన్ శ్రేణిలో మూడో జలాంతర్గామి 'కరంజ్' భారత నౌకాదళం అమ్ములపొదిలో చేరింది. నేవీ చీఫ్ అడ్మిరల్ సునీల్ లాంబా భార్య రీనా లాంబా జనవరి 31న దీన్ని ఆవిష్కరించారు. ఎండీఎల్ నౌకా నిర్మాణ సంస్థ దీన్ని తయారు చేసింది. దీని నిర్మాణంలో ఫ్రాన్స్‌కు చెందిన ప్రధాన నౌకా తయారీ సంస్థ మేజర్ నేవల్ గ్రూప్ సహకారం అందించింది. స్కార్పీన్ శ్రేణిలో మొత్తం 6 జలాంతర్గాములను ఎండీఎల్‌లో నిర్మిస్తున్నారు. ఈ శ్రేణిలోని మొదటి జలాంతర్గామి 'కల్వరి' సేవలను ప్రధాని నరేంద్ర మోదీ గత నెలలో ప్రారంభించారు. రెండో జలాంతర్గామి ఐఎన్ఎస్ ఖందేరీని 2017 జనవరిలో ఆవిష్కరించారు.

కంబోడియాతో నాలుగు ఒప్పందాలు

కంబోడియా ప్రధానమంత్రి సాందే హన్ సేన్ జనవరి 27న ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. రక్షణ బంధాల బలోపేతానికి కృషి చేయాలని ఇరుదేశాల ప్రధానులు నిర్ణయించారు. ఈ సందర్భంగా నేరస్తుల అప్పగింత, నేర సంబంధిత విచారణకు న్యాయసాయం, కంబోడియాలోని స్వా హబ్ నీటి వనరుల అభివృద్ధి ప్రాజెక్టుకు భారత రుణసాయం (దాదాపు రూ.234 కోట్లు) అంశాలపై ఇరుదేశాల మధ్య ఒప్పందాలు కుదిరాయి.

యాసిడ్ దాడి బాధితులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు

ఆటిజం, మానసిక అనారోగ్యం, బుద్ధి మాంద్యంతోపాటు యాసిడ్ దాడి బాధితులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీచేసే గ్రూప్ ఏ, బీ, సీ ఉద్యోగాల్లో 40 శాతానికి పైగా వైకల్యస్థాయి ఉన్న అభ్యర్థులకు మొత్తం ఖాళీల్లో నాలుగు శాతం కేటాయించనున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ మొత్తం గతంలో మూడు శాతంగా ఉండేది. దృష్టి లోపం, వినికిడి లోపం, సెరిబ్రల్ పాల్సీ, మరుగుజ్జు, కుష్ఠు వ్యాధి నయమైనవారు, యాసిడ్ దాడి బాధితులకు ఉద్యోగాల్లో ఒక శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర సిబ్బంది, శిక్షణా విభాగం (డీవోపీటీ) అన్ని ప్రభుత్వ విభాగాలకు ఇటీవల లేఖ రాసింది. వీరితో పాటు ఆటిజం, మానసిక అనారోగ్యం, బుద్ధి మాంద్యంతో బాధపడేవారికి కూడా ఉద్యోగాల్లో ఒక శాతం రిజర్వేషన్ కేటాయించాలని కోరింది.

సైన్యం కొత్త డీజీఎంవోగా లెఫ్టినెంట్ జనరల్ అనిల్ చౌహాన్

భారత సైన్య కొత్త డీజీఎంఓ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్)గా లెఫ్టినెంట్ జనరల్ అనిల్ చౌహాన్ జనవరి 30న బాధ్యతలు స్వీకరించారు. సైన్యంలో వివిధ హోదాల్లో పని చేసిన చౌహాన్‌కు జమ్ము కశ్మీరు, ఈశాన్య రాష్ట్రాల్లో చొరబాటు వ్యతిరేక ఆపరేషన్లలో అపార అనుభవం ఉంది. ఇప్పటివరకు డీజీఎంఓగా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ ఎ.కె.భట్ శ్రీనగర్‌లోని 15 కోర్ బాధ్యతలు స్వీకరిస్తారు.

'మహా' శకటానికి ప్రథమ బహుమతి



గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌పథ్‌లో ప్రదర్శించిన శకటాలకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది. రాష్ట్రాల కేటగిరీలో ఛత్రపతి శివాజీ పట్టాభిషేక ఘట్టాన్ని చూపుతూ మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన శకటానికి ప్రథమ బహుమతి దక్కింది. అస్సాం, ఛత్తీస్‌గఢ్‌ల శకటాలు వరుసగా రెండో, మూడో బహుమతులు పొందాయి. రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ జనవరి 28న ఢిల్లీలో ఈ బహుమతులను ప్రదానం చేశారు. కేంద్ర మంత్రిత్వ శాఖల కేటగిరీలో క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ఉత్తమ శకటం అవార్డు దక్కింది. త్రివిధ దళాల కేటగిరీలో ఆర్మీ పంజాబ్ రెజిమెంట్, పారా మిలిటరీ దళాల కేటగిరీలో ఐటీబీపీలు ఉత్తమ కవాతు ట్రోఫీని పొందాయి.

పది సంపన్న దేశాల్లో భారత్‌కు ఆరోస్థానం

ప్రపంచంలోని పది సంపన్న దేశాల్లో భారత్‌కు ఆరోస్థానం లభించింది. రూ.5.23 కోట్ల కోట్లు (8,230 బిలియన్ డాలర్లు) ఆయా వ్యక్తుల దగ్గర ఉన్నట్లు న్యూ వరల్డ్ వెల్త్ సర్వే వెల్లడించింది. 2017కు సంబంధించిన ఈ జాబితాలో అమెరికా 64,584 బిలియన్ డాలర్లతో మొదటిస్థానంలో ఉండగా... 24,803 బిలియన్ డాలర్లతో చైనా రెండోస్థానం, 19,522 బిలియన్ డాలర్లతో జపాన్ మూడోస్థానంలో ఉన్నాయి. ఆయా దేశాల్లోని ప్రైవేట్ వ్యక్తుల దగ్గర ఉన్న ఆస్తులు (నికర ఆస్తులు, నగదు, ఈక్విటీలు, వ్యాపారాలు, వడ్డీల) ఆధారంగా ఎంతటి సంపన్న దేశమో గుర్తిస్తారు. ఇందులో ప్రభుత్వ ఫండ్స్‌ను లెక్కించరు. పైగా 2016లో 6,584 బిలియన్ డాలర్లుగా ఉన్న మన దేశంలోని కుబేరుల సంపద ఏడాదిలోనే 25 శాతం పెరిగింది. కోటీశ్వరుల విషయానికి వస్తే వారి సంఖ్య మన దేశంలో 20,730గా ఉంది. 100 కోట్లకు పైగా నికర ఆస్తులు కలిగిన వ్యక్తులు 119 మంది ఉన్నట్లు తేల్చింది. ఈ విషయంలో మనది అమెరికా, చైనా తర్వాత మూడో స్థానం.

2017 సంవత్సరపు హిందీ పదంగా 'ఆధార్'

ఆధార్ కార్డుతో దేశవాసుల మనసుల్లో బాగా నాటుకుపోయిన 'ఆధార్'కు 2017 సంవత్సరపు హిందీ పదంగా గుర్తింపు లభించింది. జైపూర్ సాహితీ వేడుకలో భాగంగా జనవరి 27న 'ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీస్' అంశంపై జరిగిన చర్చలో దీనిపై ఏకాభిప్రాయానికి వచ్చారు. ఆధార్ తర్వాత మిత్రోన్ (అసలు రూపం మిత్రో), నోట్‌బందీ, గోరక్షక్ అనే హిందీ పదాలు కూడా బాగా ప్రాచుర్యం పొందినట్లు వివిధ రంగాల నిపుణులు పేర్కొన్నారు.

అవార్డులు

63వ ఫిల్మ్‌ఫేర్ అవార్డులు

63వ ఫిల్మ్‌ఫేర్ అవార్డులను జనవరి 20న ముంబైలో ప్రదానం చేశారు. 2017 సంవత్సరానికిగాను ప్రదానం చేసిన ఈ అవార్డుల్లో ఉత్తమ చిత్రంగా 'హిందీ మీడియం' ఎంపికయింది. మిగతా విభాగాల్లో విజేతలు: ఉత్తమ నటుడు- ఇర్ఫాన్ ఖాన్ (చిత్రం- హిందీ మీడియం), ఉత్తమ నటి- విద్యా బాలన్ (చిత్రం- తుమారి సులు), ఉత్తమ దర్శకుడు- అశ్విని అయ్యర్ తివారీ (చిత్రం- బరేలీకి బర్ఫీ), ఉత్తమ సంగీత దర్శకుడు- ప్రీతమ్ (చిత్రం- జగ్గ జసూస్).

హాల్ ఆఫ్ ఫేమ్‌లో భారతీయులు

అమెరికా పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్క్ ఆఫీస్ (యూఎస్‌పీటీఓ) ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్వెంటర్స్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో భారత్‌కు చెందిన ప్రొఫెసర్ ఆరోగ్యస్వామి జోసెఫ్ పాల్‌రాజ్, సుమితా మిత్రాలకు చోటు దక్కింది. అత్యంత వేగంగా డేటాను ట్రాన్స్‌మిట్ చేయడంతో పాటు స్వీకరించేలా వైర్‌లెస్ టెక్నాలజీని రూపొందించినందుకు పాల్‌రాజ్ ఈ ఘనత సాధించారు. నానో కాంపోజిట్ డెంటల్ మెటీరియల్ అభివృద్ధికి కృషి చేసినందుకు సుమితా మిత్రాకు ఈ గౌరవం లభించింది. మే 3న వాషింగ్టన్‌లో ఈ అవార్డును పాల్‌రాజ్, సుమితాలకు అందిస్తారు.



రామచంద్రారెడ్డి ఉప్పుల

కౌన్సెలింగ్

క్లినికల్ రీసెర్చ్‌లో ఎం.ఎస్సీ..?

ప్ర: బీఫార్మసీ పూర్తి చేశాను. ఎంఎస్సీ (క్లినికల్ రీసెర్చ్), ఎం.ఫార్మసీల్లో ఏ కోర్సు చేస్తే మంచిదో తెలపండి?
-ఎస్. స్రవంతి, హైదరాబాద్.

ప్ర: ఎం.ఫార్మసీ, క్లినికల్ రీసెర్చ్ రెండు కోర్సులూ వేటికవే ప్రధానమైనవి. ఇటీవల కాలంలో క్లినికల్ రీసెర్చ్ కోర్సులకు ఆదరణ పెరుగుతోంది. క్లినికల్ రీసెర్చ్, ఫార్మా కోర్సులను ఆఫర్ చేస్తున్న సంస్థల వివరాలు..

- ★ హైదరాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) - ఎంఫార్మా కోర్సును అందిస్తోంది.
- ★ హైదరాబాద్‌లోని మెడ్‌వర్సిటీ ఆన్‌లైన్ లిమిటెడ్ - డిప్లొమా (ఫ్యామిలీ మెడిసిన్)/ సర్టిఫికెట్ (పెయిన్ మేనేజ్‌మెంట్ / ఇసిజి) / ఫెలోషిప్ (కార్డియాక్ రిహాబిలిటేషన్) ప్రోగ్రామ్స్‌ను అందిస్తోంది.
- ★ బెంగళూరులోని క్లినికల్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ అండ్ మేనేజ్‌మెంట్ అకాడమీ, ఢిల్లీలోని క్లినిమైండ్స్‌లు అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా కోర్సులను అందిస్తున్నాయి.
- ★ ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లినికల్ రీసెర్చ్‌లో ఎంఎస్సీ/ పీజీ డిప్లొమా/ సర్టిఫికెట్/ పీజీ సర్టిఫికెట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.
- ★ కొచ్చిన్‌లోని ఆల్‌ట్రీ హెల్త్ కేర్ - పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా (పిహెచ్‌ఎఫ్ఐ) సహకారంతో ఇంటిగ్రేటెడ్ ఎంఎస్ అండ్ పీహెచ్‌డీ (క్లినికల్ రీసెర్చ్) కోర్సును అందిస్తోంది. అర్హత: డిగ్రీ (డెంటిస్ట్రీ/ ఆయుష్/ మైక్రోబయాలజీ/ బయోకెమిస్ట్రీ/ బయోటెక్నాలజీ/ బోటనీ/ జువాలజీ / కెమిస్ట్రీ/ ఆక్యుపేషనల్ థెరపీ/ బయోస్టాటిస్టిక్స్).
- ★ ఎపీజె శవరన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ బయోసైన్సెస్ అండ్ క్లినికల్ రీసెర్చ్ గురుగావ్ - పీజీ డిప్లొమా (బయోఇన్ఫర్మాటిక్స్/ బయో మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ/ అనలిటికల్ అండ్ మాలిక్యులర్ టెక్నిక్స్) కోర్సును అందిస్తోంది.
- ★ థానెలోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్- ఎంఎస్సీ (బయోఇన్ఫర్మాటిక్స్/ క్లినికల్ రీసెర్చ్ అండ్ రెగ్యులేటరీ అఫైర్స్) కోర్సును నిర్వహిస్తోంది.

- డాక్టర్ యు.ఎస్.ఎన్. మూర్తి
సీనియర్ సైంటిస్ట్

నేలలో పెరుగుతున్న మొక్క.. స్టాక్



కొన్ని జీవులు సిద్ధబీజాశయం అనే ప్రత్యేక భాగాన్ని ఏర్పరచుకొంటాయి. ఈ సిద్ధబీజాశయం విచ్ఛిన్నమైతే వందల సంఖ్యలో సూక్ష్మమైన ప్రత్యుత్పత్తి భాగాలు ఉత్పత్తి అవుతాయి. వీటినే సిద్ధబీజాలు అంటారు. ఇవి గాలిలోకి వ్యాప్తి చెంది అనుకూల పరిస్థితులు సంభవించిన వెంటనే కొత్త జీవులుగా పెరుగుతాయి. ఉదాహరణ: రైజోపస్, మ్యూకార్, బ్యాక్టీరియా, ఫెర్న్

▸▸ పునరుత్పత్తి (Regeneration)

పూర్తిగా విభేదనం చెందిన అనేక జీవులకు తమ శరీర ఖండాల నుంచి నూతన జీవిని ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంటుంది. ఏదైనా కారణంతో జీవి తెగిపోవడం లేదా ముక్కలవడం జరిగితే ఈ ఖండాల్లో ప్రతీది ఒక కొత్త జీవిగా పెరుగుతుంది. ఉదాహరణ: ప్లనేరియా

శాఖీయ వ్యాప్తి (vegetative propagation): ఇది రెండు రకాలుగా జరుగుతుంది. అవి.. సహజ శాఖీయ ప్రత్యుత్పత్తి, కృత్రిమ శాఖీయ వ్యాప్తి.

▸▸ సహజ శాఖీయ ప్రత్యుత్పత్తి

పత్రాలు: రణపాల వంటి మొక్కల్లో ఆకుల అంచుల వెంట చిన్న చిన్న మొక్కలు పెరుగుతాయి.
కాండాలు: రన్నర్లు, స్టోలన్ల వంటి బలహీన వాయుగత కాండాలు నేలను తాకినపుడు అక్కడి నుంచి పీచు వేర్లు అభివృద్ధి చెందుతాయి. ఒక వేళ జనక మొక్కల నుంచి ఈ భాగం విడిపోయినట్లయితే ఈ వేర్ల సహాయంతో కొత్త మొక్కలు పెరుగుతాయి. కాండం ద్వారా ప్రత్యుత్పత్తి జరిపే మొక్కలకు ఉదాహరణలు...

స్టోలన్లు - వాలిస్‌నేరియా, స్ట్రాబెర్రీ
లశునాలు - ఉల్లి, వెల్లుల్లి
కొమ్ములు - పసుపు, అల్లం
దుంప - బంగాళదుంప

వేర్లు: కొన్ని మొక్కల వేర్లపై చిన్న చిన్న మొగ్గలు, పత్రాలతో కాండభాగాలుగా పెరుగుతాయి. ఉదాహరణ: ముల్లంగి, క్యారెట్, డాలియా.

▸▸ కృత్రిమ శాఖీయ వ్యాప్తి

ఛేదనం (Cutting): జనక మొక్క నుంచి కోరకం ఉన్న మొక్క భాగాలను వేరు చేసినపుడు ఆ ఛేదన భాగం నుంచి కొత్త మొక్క పెరుగుతుంది. వేరు చేసిన భాగాలను తడి నేలలో నాటాలి. కొన్ని రోజుల తరవాత ఈ భాగం వేర్లను, మొగ్గలను ఏర్పరచుకొని కొత్త మొక్క వృద్ధి పొందుతుంది. ఉదాహరణ: బంతి, గులాబీ
అంటు తొక్కుట (Layering): మొక్కలో కనీసం ఒక కణుపైనా ఉన్న శాఖను నేలవైపు వంచి మట్టితో కప్పినట్లయితే కొద్ది కాలం తరవాత అక్కడి నుంచి కొత్త వేర్లు ఉత్పత్తి అవుతాయి. ఆ కొమ్మను జనక మొక్క నుంచి వేరు చేసినప్పటికీ వేర్లు వృద్ధి పొంది కొత్త మొక్క ఏర్పడుతుంది. ఉదాహరణ: మల్లె, గన్నేరు.
అంటు కట్టుట (Grafting): రెండు మొక్కలను దగ్గరగా చేర్చినపుడు రెంటి కాండాలు కలిసిపోయి ఒకే మొక్కగా పెరుగుతాయి. నేలలో పెరుగుతున్న మొక్కను స్టాక్ అనీ, వేరే మొక్క నుంచి కత్తిరించిన వేర్లులేని భాగాన్ని సయాన్ అని అంటారు. వాంఛనీయ లక్షణాలు గల మొక్కలను పొందేందుకు ఈ విధానం ఉపయోగకరం.

▸▸ శాఖీయ వ్యాప్తి జరిగే మొక్కలు

మొక్కలు	కొత్త మొక్క ఉత్పత్తి చేసే భాగం
చిలగడ దుంప, డాలియా, క్యారెట్, ముల్లంగి, బీట్‌రూట్	వేరు
బంగాళదుంప	కాండం
ఉల్లి, వెల్లుల్లి, లిల్లీ గ్లాడియోలి	లశునాలు, దుంపలు
బ్రయోఫిలం, బిగ్నోనియా	కోరకాలు
చెరకు	కాండపు కణుపులు
పుదీనా, స్ట్రాబెర్రీ, చేమంతి	పాకే కాండం

▸▸ లైంగిక ప్రత్యుత్పత్తి

సంయోగ బీజాల కలయిక ద్వారా జరిగే ప్రత్యుత్పత్తినే లైంగిక ప్రత్యుత్పత్తి అంటారు. మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తి జరిగే అవయవం పుష్పం. భూమిపై ఉన్న 2,75,000 జాతుల మొక్కల్లో కొన్ని మినహా అన్నీ ఫలాలతో కూడిన విత్తనాలనే ఉత్పత్తి చేస్తాయి. పుష్పాలలో కెల్లా పెద్దది 'రఫ్లీషియా'. ఈ పుష్పం 1 మీ. వ్యాసంతో 4 కిలోల బరువుతో ఉంటుంది. ఈ పుష్పం 2.9 మీ. దూరం వరకు కుళ్లిన మాంసం వాసనను వెదజల్లుతుంది. పుష్పాల్లోకెల్లా చిన్నది 'ఉల్ఫియా'.



కనుముక్కల నాగేంద్ర బాబు

జాబ్ కార్నర్

అనలిస్టులు

ఖాళీలు: 24

నేషనల్ టెక్నికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఎన్‌టిఆర్‌ఒ)- అనలిస్ట్ (సి అండ్ బి) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ❍ అనలిస్ట్ సి 4, అనలిస్ట్ బి 20
- ❍ వయసు: 18 నుంచి 56 ఏళ్ల మధ్య ఉండాలి.
- ❍ అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. సి గ్రేడ్ పోస్టులకు సెక్యూరిటీ అండ్ ఇంటెలిజెన్స్ వర్క్‌లో ఏడేళ్ల అనుభవం, బి గ్రేడ్ పోస్టులకు మూడేళ్ల అనుభవం ఉండాలి
- ❍ ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- ❍ వెబ్‌సైట్: www.ntro.gov.in

అప్రెంటీస్‌లు

ఖాళీలు: 350

ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలోని మార్కెటింగ్ డివిజన్ వివిధ యూనిట్లలో టెక్నికల్, నాన్ టెక్నికల్ ట్రేడ్, టెక్నీషియన్ అప్రెంటీస్‌ల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- ❍ యూనిట్స్: తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ, కర్ణాటక.
- ❍ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఫిబ్రవరి 5, 2018
- ❍ ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 19, 2018.
- ❍ వెబ్‌సైట్: www.iocl.com

టెక్నీషియన్లు

ఖాళీలు: 41

నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పిసి) - టెక్నీషియన్, ట్రేడ్ అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ❍ విభాగాల వారీగా ఖాళీలు: ఎలక్ట్రికల్ / మెకానికల్ - 6, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ - 5, ఎలక్ట్రీషియన్ / ఫిట్టర్ / వెల్డర్ / మెకానిక్ - 15, స్టెనోగ్రాఫర్ - 10, ఫైర్‌మన్ -5.
- ❍ అర్హత: 10వతరగతితోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ లేదా డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ❍ దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 22, 2018.
- ❍ వెబ్‌సైట్: www.nhpcindia.com

చైనాకు చెక్





13,700 అడుగుల ఎత్తులో భారత్ సొరంగం

ఆర్మీని వేగంగా తరలించే మార్గం

సరిహద్దుల్లో చైనా ఆగడాలకు చెక్ చెప్పేందుకు భారత్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అరుణాచల్ ప్రదేశ్‌లో అత్యంత కీలకమైన తవాంగ్ పట్టణం నుంచి భారత బలగాలు వేగంగా కదలడానికి వీలుగా భారీ సొరంగాన్ని చేపడుతోంది. ఏకంగా 13,700 అడుగుల ఎత్తులో.. సేలా కనుమ మీదుగా సొరంగాన్ని నిర్మిస్తున్నట్లు అరుణ్ జైట్లీ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. 'లడఖ్ ప్రాంతాన్ని అన్ని వాతావరణ పరిస్థితుల్లో చేరుకోవడానికి రోహ్‌తాంగ్ సొరంగ నిర్మాణం పూర్తయింది. మరోవైపు 14 కిలో మీటర్ల జోజిలా పాస్ టన్నెల్ నిర్మాణం కొనసాగుతోంది. ఇక చైనా సరిహద్దుల్లో అత్యంత కీలకమైన సేలా పాస్ మీదుగా సొరంగ నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి' అని అరుణ్ జైట్లీ వెల్లడించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్-పశ్చిమ కమెంగ్ జిల్లాల మధ్య సేలా కనుమ ఉంది. చైనా సరిహద్దుల్లో భారత్‌కు వ్యూహాత్మకంగా ఇది కీలక ప్రాంతం!

తగ్గనున్న దూరం


అరుణాచల్‌ప్రదేశ్‌లో సేలా కనుమ మీదుగా సొరంగ నిర్మాణం చేపడితే.. చైనా సరిహద్దులకు దూరం తగ్గుతుంది. అటు తేజ్‌పూర్, ఇటు తవాంగ్ ఆర్మీ స్థావరాల మధ్య ప్రయాణ దూరం గంటపాటు తగ్గుతుంది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో (బీఆర్ఓ) బలిపరా-చౌదుర్-తవాంగ్‌లను కలుపుతూ 475 మీటర్లు, 1790 మీటర్లు మేర రెండు సొరంగాల నిర్మాణానికి ప్రతిపాదనలు పూర్తయ్యాయి. అన్నిటికీ మించి 13వ జాతీయ రహదారిపై ఏ వాతావరణ పరిస్థితుల్లోనైనా బలగాలను వేగంగా తరలించడానికి అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా రహదారులను మంచు కప్పేసే చలికాలంలో..ఈ సొరంగ మార్గం ఆర్మీకి చాలా ఉపయోగపడుతుంది.

చైనా సరిహద్దులపై మరింత దృష్టి

4000 కిలోమీటర్ల ఇండో-చైనా సరిహద్దుల్లో ఇటీవల డ్రాగన్ ఆగడాలు మితిమీరిపోతున్నాయి. సరిహద్దుల్లోని వివాదాస్పద ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టి చైనా కయ్యానికి కాలు దువ్వుతోంది. దీంతో భద్రతా దళాలను, ఆయుధాలను వేగంగా తరలించడానికి వీలుగా సరిహద్దు ప్రాంతాలను కలుపుతూ మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడంపై మోదీ సర్కారు దృష్టి సారించింది.

రోబో కాఫీ టేస్ట్!

'మీరు రుచికరమైన కాఫీ కోరుకుంటున్నారా? మనుషుల కంటే టేస్టీగా కాఫీ పెట్టిస్తా. కావాలంటే చూడండి.' అని అంటోంది ఓ రోబో. మీ ముందే కాఫీ గింజల్ని గ్రైండ్, ఫిల్టర్ చేసి వేడి వేడి నీళ్లతో కలిపి కప్పులో పోసిస్తానంటోంది. అంతేనా కాఫీని ఆస్వాదిస్తుండగా.. వినోదాన్నీ పంచుతానని హామీ ఇస్తోంది జపాన్‌కు చెందిన 'సాయర్' అనే పేరున్న రోబో. టోక్యోలోని హెన్నా కేఫ్‌లో ఈ రోబో వినియోగదారులకు సేవలందిస్తోంది. వెండింగ్ మెషిన్ ద్వారా టికెట్ కొనుక్కోగానే ఒకే చేయి ఉన్న ఈ రోబో దాన్ని స్కాన్ చేసి వినియోగదారుడికి స్వాగతం చెబుతుంది. రుచికరమైన కాఫీ కావాలా? కార్టూన్ ఫేస్ పెట్టి అడిగి నిమిషాల్లో వేడి వేడి కాఫీ మన టేబుల్ ముందు ఉంచుతుంది. కాపుచినో, హాట్ చాకొలెట్, గ్రీన్ టీ కూడా పెట్టగలదు.







ఆ తాతగారి వయసు 87 ఏళ్లు.. ఆ బామ్మగారి వయసు 77 ఏళ్లు.. ఇద్దరికీ బీపీ, షుగర్ కూడా లేవు.. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. ఇద్దరికీ వచ్చే పెన్షన్‌తో హాయిగా బతకవచ్చు! కానీ ఆ దంపతులు చనిపోవాలనుకుంటున్నారు. ప్రభుత్వమే తమను చంపేయాలని రాష్ట్రపతిని కూడా వేడుకుంటున్నారు. మరణించే హక్కు తమకు ఉందని పోరాడుతున్నారు. ఇంతకీ ఏమైంది? ఆ వృద్ధ దంపతులకు వచ్చిన కష్టం ఏంటి?



'ప్లీజ్.. మమ్మల్ని చంపేయండి'

బతికి ఉపయోగం లేదంటున్న వృద్ధ దంపతులు.. మరణించే హక్కు కోసం 'ఆమరణ' పోరాటం

99 ఏళ్లు వచ్చినా మనిషిలో బతకాలన్న కోరిక చావదు. ఆయుష్షు ఉన్నంత కాలం బతకాలనుకుంటారు. కానీ ఆ వృద్ధ దంపతులు మరణాన్ని ఆహ్వానిస్తున్నారు. విషం ఇచ్చి తమను చంపేయమంటున్నారు. ముంబైకి చెందిన నారాయణ్ లావటె మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేసి రిటైర్డ్ అయ్యారు. ఆయన యవ్వనంలో ఉన్నప్పుడు తల్లి మంచానపడింది. ఆమెకు సపర్యలు చేయడం కోసం పెళ్లి వాయిదా వేసుకున్నారు. ఎట్టకేలకు 37వ ఏట తన కంటే పదేళ్లు చిన్నదైన ఐరావతితో నారాయణ్‌కు పెళ్లైంది. ప్రభుత్వ టీచర్‌గా పనిచేసి ఆమె కూడా రిటైర్డ్ అయ్యారు. ఇద్దరికీ ఆసక్తి లేకపోవడంతో పిల్లల్ని కనలేదు. ఇప్పుడు నారాయణ్ వయసు 87, ఐరావతి వయసు 77 ఏళ్లు! 'ఇంతవరకూ ఒకరికి ఒకరం అన్యోన్యంగా బతికాం..ఇక అనాయాస మరణాన్ని కోరుకుంటున్నాం' అంటున్నారు! అలాని ఇద్దరికీ ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు. బాధలు, కుటుంబ కష్టాలు కూడా లేవు. మరెందకు చావడం? అని అడిగితే వారిచ్చే సమాధానం ఆశ్చర్యం కల్గిస్తుంది. 'మేం బతికి ఏం ఉపయోగం? మేం బతకడంలో అర్థం కూడా లేదు. నా భార్యకు కూడా 75 ఏళ్లు దాటిపోయాయి. రోజులు గడిచేకొద్దీ బలహీనులుగా మారుతున్నాం. అసలు మేం ఎవరి కోసం బతకాలి?' అని ప్రశ్నిస్తున్నారు నారాయణ్ లావటె! మరి ఐరావతి మాట కూడా ఇదేనా? 'ఆయన మాటే నా మాట. వృద్ధాప్యంలో బతకడం వేదన అయినప్పుడు..చావడమే మంచిదని ఆయన చెప్పారు' అంటున్నారామె! వీరి గురించి టీవీల్లో చూసిన బంధువులు, స్నేహితులు పరిగెట్టుకుని వెళ్లారు. మీకు మేం ఉన్నాం.. హాయిగా ఉండండి అని నచ్చజెప్పారు. కానీ ఈ వృద్ధ దంపతులు ఎవ్వరి మాటా వినడంలేదు. నిజానికి మరణించే హక్కు కోసం నారాయణ్ లావటె తన 55వ ఏట నుంచే న్యాయస్థానాల్లో పోరాడుతున్నారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్, ప్రధానమంత్రితో పాటు తాజాగా రాష్ట్రపతికి కూడా అనేక లేఖలు రాశారు. తమను ప్రభుత్వం విష ఇన్‌జెక్షన్‌తో చంపాలను కోరారు. రాజీవ్‌గాంధీ హంతకుల స్థానంలో తమను ఉరి తీయమని గతంలో దివంగత జయలలితను ఆయన అభ్యర్థించారు.



కారుణ్య మరణం సాధ్యం కాదు

ప్రాణాంతక రోగాలతో బతకడం నరకప్రాయం అయినప్పుడు.. చావుతో ఆ బాధ నుంచి విముక్తి కల్గించాలని కొంతమంది పేషంట్లు అభ్యర్థిస్తూ ఉంటారు. అయితే మన దేశంలో కారుణ్య మరణాలకు చట్టబద్ధత లేదు. న్యాయ స్థానాల్లో ఈ విషయంపై స్పష్టత రాలేదు. కారుణ్య మరణాలపై పార్లమెంటు ఇంతవరకూ చట్టం చేయలేదు. ఈ నేపథ్యంలో స్విట్జర్లాండ్ వంటి దేశాలకు వెళ్లి ప్రాణాలు తీసుకోవడానికి కూడా నారాయణ్ లావటె దంపతులు ప్రయత్నించారు. కానీ అవేమీ ఫలించలేదు. ఎందుకంటే భారత్‌లాగే చాలా దేశాల్లో కారుణ్య మరణాలకు చట్టబద్ధత లేదు. ఒకవేళ ఉన్నా..కొన్ని అసాధారణ కేసుల్లో..బ్రెయిన్‌డెడ్, క్యాన్సర్ వంటి ప్రాణాంతక రోగాలతో నిత్యం నరక యాతన అనుభవించేవారికే మెర్సీ కిల్లింగ్‌కు అనుమతిస్తారు. అయితే ముంబై దంపతులకు వృద్ధాప్యం తప్ప ఏ సమస్యా లేదు. 'వారికి ఎలాంటి ప్రాణాంతక రోగాలు లేవు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా..వారికి మెర్సీ కిల్లింగ్‌కు అనుమతి లభించదు' అని ముంబైకి చెందిన 'సొసైటీ ఫర్ రైట్ టు డై విత్ డిగ్నిటీ' సంస్థ సభ్యుడు డాక్టర్ సురేంద్ర ధెలియా స్పష్టం చేస్తున్నారు. అయితే నారాయణ్ లావటే దంపతులు మరణాన్ని ఆహ్వానిస్తూనే ఉన్నారు. మెర్సీ కిల్లింగ్‌కు సంబంధించి 2011నాటి అరుణా షాన్‌బాగ్ తదితర కేసుల్లో వచ్చిన తీర్పులు, దాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాలు, ఫోరెన్సిక్ సైన్స్ పుస్తకాలు, రాజ్యాంగ పరమైన అంశాలను అధ్యయనం చేస్తూనే ఉన్నారు. 75 దాటిన తర్వాత వృద్ధులకు మరణించే హక్కు కోసం తమ పోరాటం కొనసాగుతుందంటున్నారు.

–సెంట్రల్ డెస్క్



దగ్గు మందు కాదు.. మత్తు మందు

కోడిన్ లేదా హైడ్రోకోడోన్ కల్గిన కాఫ్ సిరప్‌లపై నిషేధం.. పిల్లలు వాడకూడదని స్పష్టం చేసిన ఎఫ్‌డీఏ

కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందిట! దగ్గు మందుల విషయంలో చాలామంది పరిస్థితి ఇదే! మీ పిల్లలు ఆగకుండా దగ్గుతుంటే ఏం చేస్తారు? ఆరు నెలల క్రితం డాక్టర్ రాసిన దగ్గు మందు ఇంట్లో ఉంది కదాని వేసేస్తున్నారా? అలా చేయకండి! ఎందుకంటే కాఫ్ సిరప్‌లలో కోడిన్ లేదా హైడ్రోకోడోన్ ఉంటే అసలుకే ఎసరు వచ్చే ప్రమాదం ఉంది! ఈ కాంబినేషన్ డ్రగ్ కల్గిన కాఫ్ సిరప్‌లను అమెరికాకు చెందిన ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) నిషేధించింది. 18 ఏళ్ల లోపువారికి కోడిన్ డ్రగ్ ప్రమాదకరమని హెచ్చరించింది. దీనివల్ల పిల్లల్లో జీవక్రియపై తీవ్ర ప్రభావం చూపుతుందని చెబుతోంది. 'కాలేయంపై ప్రభావం పడవచ్చు. కొన్నిసార్లు శ్వాస కష్టమై.. మరణం కూడా సంభవించవచ్చు' అని పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ టాడ్ ఊగుడ్ హెచ్చరించారు. పిల్లలు, గర్భిణిలు ఈ తరహా దగ్గు మందులను ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఎఫ్‌డీఏ స్పష్టం చేసింది. కాఫ్ అండ్ కోల్డ్ సిరప్‌లలోని కోడిన్ లేదా హైడ్రోకోడోన్‌లు మత్తు పదార్థాలు! 15 మిల్లీ గ్రాముల వరకూ ఇవి నొప్పి లేదా దగ్గు తగ్గించడానికి ఉపయోగపడతాయి. 30 మిల్లీ గ్రాములకు మించితే మాత్రం మత్తుల్లో ముంచేస్తాయి. కోడిన్ డ్రగ్ అతిగా తీసుకుంటే.. తలతిరగడం, వికారం, వాంతులు, శ్వాస తీసుకోవడం కష్టంగా మారడం వంటి లక్షణాలతో బాధపడతారు. కోడిన్‌తో మొదలై..ఆ మత్తు సరిపోక.. ఆక్సికోడోన్, హైడ్రోకోడోన్ వంటి అతి ప్రమాదకర డ్రగ్స్‌కు అలవాటు పడే అవకాశం ఉంది. -(ఆంధ్రజ్యోతి-హైదరాబాద్ సిటీ)

మత్తుకు అలవాటు పడిపోతారు



కోడిన్ లేదా హైడ్రోకోడోన్ ఉన్న కాఫ్ సిరప్‌లను ఎఫ్‌డీఏ నిషేధించింది. డాక్టర్ సలహా మేరకు సూచించిన డోసు, రోజులకు మాత్రమే వాడాలి. ఓవర్‌డోస్‌తో సైడ్ ఎఫెక్ట్‌లు ఖాయం!

-డాక్టర్ హరికిషన్, జనరల్ ఫిజీషియన్, అపోలో

▶▶ పెరిగే నంది..

వాలని కాకి!

ఎన్నో వింతల యాగంటి



యాగంటి క్షేత్రం విహంగ వీక్షణం

ఎర్రమలలో వెలిసిన క్షేత్రం! విగ్రహ రూపంలో కొలువైన శివపార్వతులు! కాకులు వాలని కొండ! రంకె వేసేందుకా అన్నట్లుగా పెరుగుతున్న బసవన్న! అల్లంత ఎత్తున పెద్ద గుహ! చెంతనే... చక్కటి కోనేరు! అటు ప్రకృతి పరవశం! ఇటు... మరెన్నో వింతల సమాహారం! అదే... యాగంటి క్షేత్రం! శ్రీశైలం, మహానంది వంటి శైవ క్షేత్రాలున్న కర్నూలు జిల్లాలో, బనగానపల్లె పట్టణ సమీపంలో 'యాగంటి' ఉంది. ఎక్కడైనా శివుడు లింగాకారంలోనే ఉంటాడు. ఇక్కడ మాత్రం సతీ సమేతంగా విగ్రహ రూపంలో కొలువయ్యాడు. 'కలియుగాంతంలో యాగంటి బసవన్న రంకె వేసేను' అని బ్రహ్మంగారు కాలజ్ఞానంలో పేర్కొన్నట్లుగా చెబుతారు. యాగంటిలో గర్భగుడికి ఎదురుగా ఒక పెద్ద రాతిని నందిగా మార్చారు. 90 సంవత్సరాల క్రితం నాలుగు స్తంభాల మధ్య ఉన్న నంది చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేసేవారట! ఇప్పుడు ఆ అవకాశమే లేదు. యాగంటి బసవయ్య 20 సంవత్సరాలకోసారి అంగుళం పెరుగుతున్నట్లు గుర్తించారు. ఇలా పెరుగుతుండడంతో మండపం అడుగు భాగంలోని రాళ్లు కూడా అస్తవ్యస్తంగా కదిలిపోయినట్లు తెలుస్తోంది. ఇక... యాగంటి క్షేత్రంలో కాకి అన్నది వాలదు. అగస్త్య మహాముని తపస్సును భగ్నం చేసేందుకు... కాకాసురుడు అనే రాక్షసుడు వేలాది కాకులతో రచ్చ చేశాడట. దీంతో... యాగంటి కొండల పరిసర ప్రాంతాల్లో కాకులు సంచరించకూడదంటూ అగస్త్యుడు శపించినట్లు పురాణ కథనం. ఏది ఏమైనా... ఇక్కడున్న సత్రాల నుంచి ఎంగిలి ఆకులు పడుతున్నా... కాకులు మాత్రం కనిపించవు. శని దేవుడి వాహనం కాకి! యాగంటిలో కాకికి ప్రవేశం లేదు కాబట్టి... ఇక్కడ నవగ్రహాలు, వాటికి పూజలూ ఉండవు. నిజానికి... యాగంటిలో తొలుత వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలని భావించారట. కానీ... విగ్రహ తయారీ సమయంలో కాలి బొటనవేలు వద్ద లోపం తలెత్తడంతో, దానిని సమీపంలోని గుహలో ప్రతిష్ఠించారు. శివాలయం పక్కనే ఉన్న పెద్ద గుహలో ఇప్పటికీ వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని చూడవచ్చు. ఆ పక్కనే ఇంకో గుహలో బ్రహ్మంగారు కొంత కాలం నివసించారు. యాగంటిలో రెండు కోనేర్లు ఉన్నాయి. చిన్న కోనేరు నుంచి పెద్ద కోనేరుకు నీరు చేరుతుంది. ఏ కాలమైనప్పటికీ ఇందులో ఒకే స్థాయిలో నీరు ఉంటుంది. ఈ నీరు పెద్ద కోనేటి నుంచి 16 ఎకరాల్లోని కొబ్బరి తోటలకు చేరుతుంది. అక్కడి నుంచి ముందుకు వెళ్లకుండా... భూమిలోనే ఇంకిపోతుంది. ఇటు విజయవాడ అటు హైదరాబాద్ నుంచి వచ్చే వారు... మహానంది, యాగంటితోపాటు బెలుం గుహలను ఒక్కరోజులో దర్శించుకోవచ్చు. ఆధ్యాత్మికతను, ప్రకృతినీ ఆస్వాదించవచ్చు.

– బనగానపల్లె

ని-దర్శనం
Nidarshanam



యాగంటి బసవేశ్వరుడు

ఒక శిశువులో ముగ్గురి డీఎన్ఏలు




'త్రీ పేరెంట్' టెక్నిక్‌కు బ్రిటన్ అనుమతి

మహిళ అండంలో మైటోకాండ్రియా దెబ్బతింటే పిల్లలు నాడీ సంబంధ వ్యాధులతో పుట్టి మృత్యువాతపడతారు. పిండ దశలోనూ సమస్యలు ఎదురై గర్భస్రావం జరుగుతుంది. అయితే, ఆ సమస్యకు చెక్ పెట్టేదే.. త్రీ పేరెంట్ టెక్నిక్. అంటే.. బిడ్డలో ముగ్గురి డీఎన్ఏ ఉంటుందన్న మాట. అందులో రెండు ఇద్దరు మహిళలవి.. మరోటి పురుషుడిది. ఈ పద్ధతి ద్వారా 2016లో మెక్సికోలో ఒక బిడ్డ పుట్టాడు. అయితే, కఠినమైన ఈ పద్ధతికి తాజాగా బ్రిటన్ ఫర్టిలిటీ అథారిటీ అనుమతినిచ్చింది. ముగ్గురి డీఎన్ఏతో రూపొందించిన అండాన్ని ఇన్ విట్రో ఫర్టిలైజేషన్(ఐవీఎఫ్) విధానం ద్వారా గర్భంలో ప్రవేశపెట్టి బిడ్డను పుట్టిస్తారు.

అసలేంటీ త్రీ పేరెంట్ టెక్నిక్?

ఈ పద్ధతికి తల్లి, తండ్రి, దాత(అండం దానం చేసే మహిళ) కావాల్సి ఉంటుంది. తొలుత తల్లి అండంలోని న్యూక్లియస్‌ను తీయాలి. తర్వాత దాత అండాన్ని సేకరించి ఆ అండంలోని న్యూక్లియస్‌ను తొలగించాలి. దానిలో తల్లి అండం లోంచి తీసిన న్యూక్లియస్‌ను ప్రవేశపెట్టాలి(అందులో దాత డీఎన్ఏతో పాటు, తల్లి డీఎన్ఏ ఉంటాయి). తర్వాత ఆ అండాన్ని ల్యాబ్ వాతావరణంలో ఐవీఎఫ్ ద్వారా శుక్రకణంతో ఫలదీకరణం చెందించి తల్లి గర్భంలో ప్రవేశపెడతారు. ఈ పద్ధతి ద్వారా పుట్టిన బిడ్డకు పురుషుడి డీఎన్ఏ కూడా తోడవుతుంది.

త్రీ పేరెంట్ టెక్నిక్ విధానం



రోజుకు 980 విమానాల రాకపోకలు

▸▸ రికార్డు సృష్టించిన ముంబై విమానాశ్రయం

ముంబై : ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉన్న సింగిల్ రన్‌వే విమానాశ్రయంగా ముంబై విమానాశ్రయం రికార్డు సృష్టించింది. జనవరి 20న ఇరవై నాలుగు గంటల వ్యవధిలో 980 విమానాలు సింగిల్ రన్‌వే ద్వారా రాకపోకలు సాగించటం ద్వారా రికార్డు సృష్టించిందని ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం (ఎంఐఎఎల్) వెల్లడించింది. అంతకు ముందు డిసెంబరు 6న ఇదే రన్‌వే నుంచి 974 విమానాలు రాకపోకలు సాగించాయని, తాజాగా ముంబై విమానాశ్రయం తన రికార్డులను తానే తిరగరాసిందని ఎంఐఎఎల్ అధికార ప్రతినిధి తెలిపారు. జివికె గ్రూప్ నిర్వహణలోని ఎంఐఎఎల్ ప్రస్తుతం దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయంగా ఉంది. కాగా ప్రపంచంలో అత్యంత సమర్థవంతమైన సింగిల్ రన్‌వేగా యుకెలోని గాట్విక్ విమానాశ్రయం ఉంది.

ఇన్వెస్టర్లకు యులిప్‌లే దిక్కు



ముంబై : కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిన దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్‌టిసిజి) పన్ను ఈక్విటీ మార్కెట్‌ను బాగానే దెబ్బతీసే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో మధ్య, దీర్ఘకాలిక లాభాల కోసం చూసే ఇన్వెస్టర్లకు యులిప్స్ వంటి బీమా పథకాలు అత్యంత ఆకర్షణీయంగా కనిపించే అవకాశం ఉందని అమెరికా బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ ఆది వారం విడుదల చేసిన తన వారాంతపు నివేదికలో పేర్కొంది. ఆదాయపు పన్ను (ఐటి) చట్టంలోని సెక్షన్ 10డి ప్రకారం మెచ్యూరిటీ తర్వాత వెనక్కి తీసుకునే బీమా పాలసీల ఆదాయంపై ఎలాంటి ఆదాయ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. బీమా కంపెనీలు యులిప్స్ పథకాలు ద్వారా సేకరించే నిధుల్లో ఎక్కువ భాగాన్ని ఈక్విటీ మార్కెట్‌లో మదుపు చేస్తుంటాయి. దీంతో ముందు ముందు ఈ పథకాలు ఇన్వెస్టర్లను మరింతగా ఆకర్షించే అవకాశం ఉందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. గురువారం నాటి కేంద్ర బడ్జెట్‌లో ఏడాదికి మించిన స్టాక్ మార్కెట్ లాభాలు రూ.లక్ష దాటితే ఆ లాభాలపై 10 శాతం ఎల్‌టిసిజి విధించనున్నట్టు ప్రకటించారు. ఏడాదికి మించిన ఈక్విటీ పథకాల పెట్టుబడులపై లాభాలు రూ.లక్ష మించినా 10 శాతం పన్ను విధించాలని ప్రతిపాదించారు ఈ నేపథ్యంలో ఈక్విటీ ఇన్వెస్టర్లకు బీమా పథకాలు ముఖ్యంగా యులిప్స్ పెట్టుబడులకు అత్యంత ఆకర్షణీయంగా మారే అవకాశం ఉంది' అని మోర్గాన్ స్టాన్లీ సంస్థ తన నివేదికలో పేర్కొంది.

ఇది ఐసిఐసిఐ ప్రుడెన్షియల్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ వంటి బీమా కంపెనీలకు బాగా కలిసొస్తుందని కూడా ఆ సంస్థ అంచనా వేసింది. ఎల్‌టిసిజిపై మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ టాక్స్‌తో పాటు ఈక్విటీ పథకాల లాభాలపై ఎల్‌టిసిజి విధించడం దీర్ఘకాలిక పెట్టుబడులను దెబ్బతీస్తుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

ఎల్‌టిసిజి ద్వారా రూ.40,000 కోట్లు

ప్రభుత్వం మాత్రం స్టాక్ మార్కెట్, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ దీర్ఘకాలిక లాభాలపై ఎల్‌టిసిజి విధించడాన్ని సమర్థించుకుంది. దీనివల్ల 2019-20 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ ఖజానాకు రూ.40,000 కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి హస్ముఖ్ అధియా చెప్పారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన రూ.20,000 కోట్లకు ఇది రెట్టింపు. పద్నాలుగేళ్ల తర్వాత మళ్లీ ఎల్‌టిసిజి విధించడాన్ని సమర్థించుకున్నారు. ఉద్యోగులు కష్టపడి సంపాదించుకునే ఆదాయంపై 30 శాతం పన్ను చెల్లిస్తున్నపుడు స్టాక్ మార్కెట్ దీర్ఘకాలిక లాభాలపై పన్ను ఎందుకు విధించకూడదని అధియా ప్రశ్నించారు.

ఉక్కు పిఎస్‌యుల్లో పెట్టుబడుల క్షీణత

న్యూఢిల్లీ : వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2018-19) తొమ్మిది పిఎస్‌యుల పెట్టుబడుల బడ్జెట్ 10.45 శాతం తగ్గి 11,317 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఈ తొమ్మిది పిఎస్‌యు ఉక్కు కంపెనీల్లో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్), రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్), హిందుస్థాన్ స్టీల్ వర్క్స్ కన్‌స్ట్రక్షన్స్, ఎన్ఎండిసి, కెఐఒసిఎల్, మాంగనీస్ ఓర్ ఇండియా, మెకాన్, ఎంఎస్‌టిసి, ఫెర్రో స్క్రాప్ నిగమ్ లిమిటెడ్ ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వీటి కోసం ప్రభుత్వ బడ్జెట్ 12,637.71 కోట్ల రూపాయలుండగా.. వచ్చే ఆర్థిక సంవత్సరానికి దీన్ని 11, 317 కోట్ల రూపాయలకు తగ్గించారు.

భారీ పిఎస్‌యు పెట్టుబడుల్లో సగం తగ్గుదల

భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న 18 ప్రభుత్వరంగ సంస్థల (పిఎస్‌యు) పెట్టుబడులు 2018-19 సంవత్సరానికి సగం తగ్గి 437.22 కోట్ల రూపాయలకు చేరుకోనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వీటి బడ్జెట్ 883.31 కోట్ల రూపాయలుగా ఉంది.

2017-18 సంవత్సరానికి సవరించిన ప్రభుత్వ అంచనాల ప్రకారం 18 పిఎస్‌యుల వ్యయం 374.76 కోట్ల రూపాయలుగా ఉంది. ఈ పిఎస్‌యుల్లో భెల్, సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హిందుస్థాన్ సాల్ట్ కూడా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భెల్ వ్యయాల కోసం 370 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించారు. అయితే దీన్ని 296 కోట్ల రూపాయలకు సవరించారు. 2018-19 సంవత్సరానికి ఇది 225 కోట్ల రూపాయలకు చేరుకుంది.

తరలిపోతున్నారు.. మన శ్రీమంతులు



గతేడాది విదేశాల్లో స్థిరపడిన 7 వేల భారత మిలియనీర్లు

చైనా తర్వాత భారత్ నుంచే అధికం

న్యూఢిల్లీ: మన దేశంలోని పేదలే కాదు.. ధనిక వర్గాలు కూడా పెద్ద సంఖ్యలో వలస వెళ్లిపోతున్నారని ఓ నివేదిక వెల్లడించింది. గత ఏడాది భారత మిలియనీర్లలో 7,000 మంది విదేశాల్లో స్థిరపడినట్లు న్యూ వరల్డ్ వెల్త్ రిపోర్టు తెలిపింది. 2016లో నమోదైన 6,000 వలసలతో పోలిస్తే సంఖ్య 16 శాతం పెరిగింది. 2015లో 4000 మంది సూపర్ రిచ్‌లు ఇతర దేశాలకు తరలిపోయారు. నివేదికలోని ముఖ్యాంశాలు..

- ప్రపంచ దేశాలన్నింటిలోకెల్లా శ్రీమంతుల వలసలు అత్యధికంగా చైనా (10,000 మంది) నుంచి నమోదయ్యాయి. ఆ తర్వాత స్థానం మనదే.
- అధిక సంఖ్యలో వలసలు నమోదైన దేశాల్లో టర్కీ (6,000), బ్రిటన్ (4,000), ఫ్రాన్స్ (4,000), రష్యా (3,000) తర్వాత స్థానాల్లో ఉన్నాయి.
- భారత్ నుంచి మైగ్రేట్ అయిన ధనికుల్లో అధిక శాతం అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో స్థిరపడ్డారు.
- చైనా సూపర్ రిచ్‌లు ఎక్కువగా యుఎస్, కెనడా, ఆస్ట్రేలియాకు చెక్కేస్తున్నారట.
- ప్రపంచవ్యాప్తంగా సంపద వేగంగా తరలిపోతోంది. గత ఏడాది 95,000 మంది మిలియనీర్లు విదేశాలకు వలస వెళ్లారు. ఈ సంఖ్య 2016లో 82,000గా, 2015లో 64,000గా నమోదైంది.

ఆందోళనక్కర్లేదు!

భారత్, చైనా కుబేరులు పెద్ద సంఖ్యలో విదేశాలకు వలస వెళ్తున్నప్పటికీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని న్యూ వరల్డ్ వెల్త్ రిపోర్టు పేర్కొంది. ఏటేటా వలస వెళ్తున్న వారికంటే కొత్తగా శ్రీమంతుల జాబితాలో చేరుతున్నవారి సంఖ్య చాలా అధికంగా ఉంటోందట. భారత్, చైనాలో జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడ్డాక వీరు స్వదేశానికి తిరిగి వెళ్లవచ్చని నివేదిక అభిప్రాయపడింది.

సంపన్న దేశాల్లో భారత్

సుసంపన్నమైన దేశాల్లో భారత్ 8,23,00 కోట్ల డాలర్ల సంపదతో ఆరో స్థానంలో నిలిచింది. కనీసం మిలియన్ (పది లక్షల) డాలర్ల (రూ.6.5 కోట్లు) ఆస్తి కలిగిన వారు దేశంలో 3,30,400 మంది ఉన్నారు. మిలియనీర్ల సంఖ్య విషయంలో భారత్ 9వ స్థానంలో ఉంది. అంతేకాదు, 20,730 మంది మల్టీ మిలియనీర్లతో మన దేశం 7వ స్థానం దక్కించుకుంది. ఇక బిలియనీర్ల (100 కోట్ల డాలర్లు=రూ.6,500 కోట్లు) విషయానికొస్తే.. 119 మందితో భారత్ టాప్- 3లో ఉంది. మొదటి రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి.

ఆస్ట్రేలియాకే అధికం

గతంలో ధనికులు అమెరికాలో స్థిర నివాసం ఏర్పరుచుకునేందుకు ఎక్కువగా మొగ్గు చూపేవారు. కానీ ట్రెండ్ మారింది. ఇప్పుడు ప్రపంచ దేశాల్లోని శ్రీమంతుల్లో అధికం ఆస్ట్రేలియాకే వలస పోతున్నారు. గత ఏడాది 10,000 మంది సూపర్ రిచ్‌లు ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. అధిక సంఖ్యలో ధనికులను ఆకర్షిస్తున్న దేశాల్లో ఆస్ట్రేలియా వరుసగా మూడేళ్ల నుంచి అగ్రస్థానంలో నిలిచింది.

- గడిచిన పదేళ్లలో ఆస్ట్రేలియాలో ఆస్తుల విలువ 83 శాతం పుంజుకోగా.. అమెరికాలో పెరుగుదల కేవలం 20 శాతంగా నమోదైంది. ఫలితంగా సగటు ఆస్ట్రేలియన్ సంపద అమెరికా నివాసి కంటే అధికం.
- గతేడాది అమెరికాకు 9,000 మంది ధనికులు వలస వెళ్లారు. కెనడా, యుఎఇలో 5,000 చొప్పున స్థిరపడ్డారు.

వడ్డీ రేట్లపై ఆర్‌బిఐ సంయమనం పాటించాలి

▸▸ స్టాక్ మార్కెట్‌లో దిద్దుబాటు మంచిదే

న్యూఢిల్లీ : కార్పొరేట్ రంగానికి మళ్లీ వడ్డీ రేట్ల పెంపు భయం పట్టుకుంది. ఈ నెల 7న ప్రకటించే ద్రవ్య, పరపతి విధాన సమీక్షలో ఆర్‌బిఐ కీలకమైన రెపో రేటు పెంచకుండా సంయమనం పాటించాలని పారిశ్రామిక రంగానికి ప్రాతినిధ్యం వహించే అసోచామ్ కోరింది. స్వల్పకాలిక ప్రభుత్వ రుణ పత్రాల (బాండ్స్)పై వడ్డీ రేట్లు పెరగడం, బడ్జెట్‌లో వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ను ఉత్పత్తి ధర కంటే 50 శాతం ఎక్కువగా నిర్ణయిస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటనలను ఆర్‌బిఐ తేలిగ్గా తీసుకోవాలని కోరింది. వరి, గోధుమ, పప్పు ధాన్యాలు తప్ప ఆలు, ఉల్లి వంటి కూరగాయలు ఎంఎస్‌పి పరిధిలోకి రావనే విషయాన్ని ఆర్‌బిఐ గుర్తుంచుకోవాలని అసోచాం తెలిపింది. బాండ్స్‌పై వడ్డీ రేట్ల పెరుగుదల కూడా ఎక్కువ కాలం కొనసాగదని అంచనా వేసింది. ఈ రెండు కారణాలతో దేశంలో ద్రవ్యోల్బణం మరింత విజృంభించే అవకాశం ఉందన్న వాదనలను అసోచాం అతిశయోక్తిగా తోసిపుచ్చింది. కేంద్ర బడ్జెట్ తర్వాత స్టాక్ మార్కెట్లో చోటు చేసుకున్న దిద్దుబాటుని (కరెక్షన్) అసోచామ్ సమర్థించింది. ఇప్పటికే మార్కెట్లో ముఖ్యంగా అనేక చిన్న, మధ్య తరహా కంపెనీలు ఆయా కంపెనీల ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా పెరిగాయని తెలిపింది. ఈ నేపథ్యంలో మార్కెట్లో దిద్దుబాటు మంచిదేనని అసోచామ్ పేర్కొంది.

రెండంకెల వృద్ధి.. ఇప్పట్లో కలే!

▸▸ **2020-21 నాటికి 8 శాతం ఎగువకు జిడిపి**

▸▸ **ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి ఎస్‌సి గార్గ్**



న్యూఢిల్లీ: ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఇప్పుడప్పుడే రెండంకెల వృద్ధి రేటు సాధ్యపడకపోవచ్చని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ అభిప్రాయపడ్డారు. ప్రపంచ వృద్ధి 3.5-4 శాతంగానే ఉందన్నారు. జిడిపి వృద్ధిని పది శాతానికి చేర్చాలంటే ఎగుమతి వాణిజ్యం భారీగా పుంజుకోవాల్సిన అవసర ఉందన్నారు. కానీ ఎగుమతి వాణిజ్యం ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలపై ఆధారపడి ఉంటుందన్నారు.

రెండంకెలకు చేరుకోలేకపోయినప్పటికీ వచ్చే మూడేళ్లలో (2020-21) దేశ ఆర్థిక వృద్ధి 8 శాతం ఎగువకు పుంజుకోవచ్చని గార్గ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎనిమిది శాతం వృద్ధిరేటు దిశగా వడివడిగా అడుగులు వేస్తున్న భారత్.. ప్రపంచంలోని ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పేర్కొన్నారు. ఎన్‌డిఎ అధికారంలోకి వచ్చాక తొలి మూడు ఆర్థిక సంవత్సరాల్లో సరాసరిగా 7.5 శాతం వృద్ధి రేటు నమోదైంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో అర్ధ భాగం(అక్టోబర్ 2017- మార్చి 2018)లో 7 శాతానికి మించి వృద్ధి నమోదు కావచ్చని గార్గ్ అంచనా వేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2018-19) వృద్ధి రేటును ప్రభుత్వం 7-7.5 శాతంగా అంచనా వేసింది. అంటే, వచ్చే ఆర్థిక సంవత్సరంలోని కొన్ని త్రైమాసికాల్లో 8 శాతానికి మించి వృద్ధి నమోదయ్యే అవకాశాల్లేకపోలేవని గార్గ్ అన్నారు.

భూషణ్ స్టీల్ కొనుగోలు రేసులో జెఎస్‌డబ్ల్యు, టాటా

న్యూఢిల్లీ: దివాలా పరిష్కార చర్యలు ఎదుర్కొంటున్న భూషణ్ స్టీల్ కొనుగోలుకు జెఎస్‌డబ్ల్యు స్టీల్, టాటా స్టీల్ బిడ్లు దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్‌సిఎల్‌టికి ఈ సంస్థ దివాలా పరిష్కార ప్రణాళికలను సమర్పించాయి. ఈ విషయాన్ని జెఎస్‌డబ్ల్యు ఇప్పటికే ధ్రువీకరించింది. టాటా స్టీల్ ప్రతినిధి మాత్రం స్పందించేందుకు నిరాకరించారు. అంతర్జాతీయ స్టీల్ టైకూన్ లక్ష్మీ మిట్టల్‌కు చెందిన ఆర్సెలార్ మిట్టల్ మాత్రం బిడ్ సమర్పించలేదని స్పష్టం చేసింది. దివాలా పరిష్కార ప్రణాళికను సమర్పించేందుకు గడువు శనివారంతో ముగిసింది. అందరికంటే ఎక్కువ ధరకు బిడ్ దాఖలు చేసిన సంస్థ పేరును మంగళవారం ప్రకటించే అవకాశం ఉంది. రూ.5 వేల కోట్ల కంటే అధిక మొత్తంలో బకాయిలుపడిన 12 సంస్థలపై దివాలా చట్టం ప్రకారంగా చర్యలు చేపట్టాలని బ్యాంకులకు ఆర్‌బిఐ ప్రతిపాదించిన తొలి జాబితాలో భూషణ్ స్టీల్ ఒకటి. ఈ సంస్థ రూ.44,478 కోట్ల రుణ బకాయిలు చెల్లించాల్సి ఉంది.

ఆర్‌బిఐ పాలసీ కీలకం

"ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ మంగళ, బుధవారాల్లో సమావేశం అవుతున్నందు వల్ల అందరి దృష్టి ఆ పాలసీ పైనే ఉంది. ఈ వారంలో మార్కెట్ కదలికలకు అదే కీలకం."



విజయ్ సింఘానియా
డైరెక్టర్, ట్రేడ్‌స్మార్ట్ ఆన్‌లైన్

మార్కెట్ నాడి

వరుసగా ఎనిమిది వారాల అప్‌ట్రెండ్ అనంతరం కీలక సూచీలు కేంద్ర బడ్జెట్ అనంతరం కాస్తంత విరామం తీసుకున్నాయి. నిఫ్టీ 250 పాయింట్లకు పైగా పడిపోయింది. బడ్జెట్‌లో ప్రతిపాదించిన దీర్ఘకాలిక పెట్టుబడి లాభాల పన్నుకు, విత్త లోటు లక్ష్యం జిడిపిలో 3.3 శాతంగా నిర్దేశించుకున్నందుకు మార్కెట్ ప్రకటించిన అసహనం ఇది. నిఫ్టీ ఫిబ్రవరి ఫ్యూచర్స్ ఓపెన్ ఇంటరెస్ట్ 11.5 లక్షల షేర్లకు పెరగడం షార్ట్ పొజిషన్ల బిల్డప్‌కు సంకేతం. అలాగే లాంగ్ పొజిషన్లు తగ్గించుకోవడం కూడా కనిపించింది.

టెక్నికల్‌గా నిఫ్టీ ఫ్యూచర్స్ వీక్లీ చార్టుల్లో బేరిష్ ధోరణిని ఏర్పాటు చేసుకోవడం వల్ల రానున్న వారాల్లో కరెక్షన్ ఉండవచ్చునన్న సంకేతం ఇచ్చింది. ఓపెన్‌లో గరిష్ఠ ఓపెన్ ఇంటరెస్ట్ 11500 సిఇ, 10500 పిఇ వద్ద ఉన్నాయి. బ్యాంక్ నిఫ్టీకి ఇది 27500 సిఇ, 26500 పిఇగా ఉంది.

ఈ వారం ఫలితాలివే...

బాష్, టాటా మోటార్స్ (సోమవారం), హీరో మోటోకార్ప్, లూపిన్ (మంగళవారం), సిప్లా, ఐషర్ మోటార్స్ (బుధవారం), బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్, మహీంద్రా, ఎస్‌బిఐ, టాటా స్టీల్ (శుక్రవారం).

గణాంకాలివే...

- సేవల రంగం పిఎంఐ గణాంకాలను మార్కిట్ ఎకనామిక్స్ సోమవారంనాడు ప్రకటించనుంది.
- చైనాకు చెందిన కియాక్సిన్ చైనా కాంపోజిట్ పిఎంఐ, సేవల రంగం పిఎంఐ గణాంకాలు రెండూ సోమవారం వెలువడనున్నాయి.
- అమెరికాలో కాంపోజిట్, సేవల రంగం గణాంకాలను మార్కిట్ ఎకనామిక్స్ సోమవారం ప్రకటిస్తుంది.

ఈ వారంలోనూ దిగువకే...

(ఫిబ్రవరి 5-9 తేదీల మధ్య వారానికి)



డా. భువనగిరి అమర్‌నాథ్ శాస్త్రి

ఆస్ట్రో గైడ్

గత వారం నిఫ్టీ : 10761 (-309)

నిఫ్టీ గత వారం 10740-11172 పాయింట్ల మధ్యన విస్తృత పరిధిలో కదలాడి చివరికి 310 పాయింట్ల నష్టంతో వారం కనిష్ఠ స్థాయిలో ముగిసింది. సోమవారం 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరిన ఇండెక్స్ శుక్రవారం నాటి భారీ నష్టంతో నెగెటివ్‌గా ముగిసింది. ఎనిమిది వారాల నిరంతర అప్‌ట్రెండ్ అనంతరం ఏర్పడిన తొలి క్షీణత కావడం వల్ల ఒకటి లేదా రెండు వారాల పాటు మార్కెట్‌లో ఈ క్షీణత ఉండవచ్చు.

- చంద్రుని కుంభ, మీన రాశుల సంచార సమయంలో నిఫ్టీ పరిధి 10830-11093. ఇండెక్స్ ఈ రెండు స్థాయిలను బ్రేక్ చేసింది. ఈ క్షీణత కొనసాగితే టార్గెట్లు 10590, 10330.
- స్వల్పకాలిక ట్రెండ్ చాలా బేరిష్‌గా మారింది. మధ్యకాలిక, దీర్ఘకాలిక దృక్పథాలు రెండింటిలోనూ నిఫ్టీ బుల్లిష్‌గా ఉంది. 11000 కన్నా పైన ముగిస్తే బుల్లిష్ అవుతుంది.
- 20, 50, 100, 200 రోజుల చలన సగటు స్థాయిలు 10846, 10550, 10349, 10008 వద్ద ఉన్నాయి. ఇవి నిరోధ, మద్దతు స్థాయిలుగా నిలుస్తాయి.
- ప్రస్తుతం నిఫ్టీ అన్ని డిఎంఎల కన్నా పైన ట్రేడవుతోంది. నిఫ్టీ 200 డిఎంఎ కన్నా పైన ఉండడం 50 డిఎంఎ 200 డిఎంఎ కన్నా పైకి రావడం (గోల్డెన్ క్రాస్) దీర్ఘకాలిక ట్రెండ్ బుల్లిష్‌గా ఉందనేందుకు సంకేతం.

బ్రేకౌట్ స్థాయి : 11000
బ్రేక్‌డౌన్ స్థాయి : 10500
నిరోధ స్థాయిలు : 10910, 10985, 11160 (10835 పైన బుల్లిష్)
మద్దతు స్థాయిలు : 10610, 10535, 10460 (10685 దిగువన బేరిష్)

ఇన్వెస్టర్లకు సూచన

వారం ప్రారంభ స్థాయి అత్యంత కీలకం. ఇండెక్స్ గత వారం ప్రారంభ స్థాయి కన్నా పైన ట్రేడవుతూ ఉంటే లాంగ్ పొజిషన్లను పరిశీలించవచ్చు.

మిడ్‌సెషన్ నిస్తేజం (సోమవారానికి)

తిథి : మాఘ బహుళ షష్ఠి **నక్షత్రం :** హస్త, చిత్త

పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర (ఉదయం), పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు, తుల, కుంభ రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

టెండ్ మార్పు వేళలు : 10.15

ధోరణి : గ్రహగతులను బట్టి నిస్తేజంగా ప్రారంభమై 9.45 వరకు అదే ధోరణి ప్రదర్శిస్తూ 10.45 నుంచి 2.30 మధ్యలో మరోసారి నిస్తేజంగా ఉండి 2.30 నుంచి చివరి వరకు మెరుగ్గా ట్రేడ్ కావచ్చు.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 10.45 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 2.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 2.45 తర్వాత ఎటిపి కన్నా పైకి వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు : 10800, 10835 **మద్దతు స్థాయిలు :** 10720, 10685

గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

గ్రహగతులివే..

- కన్యలోని హస్త పాదం 4 నుంచి వృశ్చికంలోని అనూరాధ పాదం 4 మధ్యలో చంద్ర సంచారం
- మకరంలోని శ్రవణం పాదం 4 నుంచి ధనిష్ఠ పాదం 1 మధ్యలో రవి సంచారం
- మకరంలోని శ్రవణం పాదం 2-4 మధ్యలో బుధ సంచారం
- మకరంలోని ధనిష్ఠ పాదం 2-4 మధ్యలో శుక్ర సంచారం
- వృశ్చికంలోని అనూరాధ పాదం 3-4 మధ్యలో కుజ సంచారం
- ధనుస్సులోని మూల పాదం 4లో కర్కాటక నవాంశలో శని సంచారం
- తులలోని విశాఖ పాదం 3లో మీన నవాంశలో బృహస్పతి సంచారం
- మకరంలో రాహువు, కర్కాటకంలో కేతువు కర్కాటక, మకర నవాంశల్లో సంచారం

నిఫ్టీ వ్యూహం..

మార్కెట్ స్ట్రాటజీ

లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ గురించి బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చేసిన ప్రకటన మార్కెట్లలో కలవరం రేకెత్తించింది. ఫలితంగా మార్కెట్లు భారీగా నష్టపోయాయి. నిజానికి గత కొన్నేళ్లుగా ఊర్ధ్వ దిశలో సాగుతున్న మార్కెట్లకు, మధ్యమధ్య కొద్దిపాటి దిద్దుబాటు అత్యంత అవసరం. మార్కెట్లో మొన్నటి పతనం దీర్ఘకాలిక పతనమా లేదా స్వల్పకాలానికి పరిమితమైన చిన్నపాటి సర్దుబాటా అన్నది తేలటానికి మరికొంత సమయం అవసరం. ఏదిఏమైనా మార్కెట్లు విపరీతంగా పెరిగి ఉన్నందున ట్రేడర్లు జాగ్రత్త పాటించటం అవసరం. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ వారం నిఫ్టీకి సంబంధించిన వ్యూహం ఇస్తున్నాం. ఇది సాధారణ బేర్ స్ప్రెడ్ వ్యూహం. ఇది ఎవరైనా చేయటానికి అనువుగా ఉన్నప్పటికీ, ముఖ్యంగా నిఫ్టీలో లాంగ్ పొజిషన్స్ ఉన్న వారికి హెడ్జింగ్ కింద పనిచేస్తుంది. ఇందులో నిఫ్టీ 10600 పుట్ ఒక లాట్ 90 రూపాయల్లో కొనుగోలు చేసి 10500 పుట్ ఒక లాట్ 67 రూపాయల్లో షార్ట్ చేయాలి. ఫిబ్రవరి నెల కాంట్రాక్టులు ముగిసే నాటికి నిఫ్టీ 10577 కంటే దిగువన ముగిస్తే లాభంలో ఉంటారు. ఈ వ్యూహంలో వచ్చే గరిష్ఠ లాభం 5,775 రూపాయలు. కాగా గరిష్ఠ నష్టం కేవలం 1,725 రూపాయలు.

గొండాల రాంబాబు



ఫామ్‌గేట్ ధర (కిలో) రూ.		వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్	
హైదరాబాద్	70.00	విజయవాడ	75.00
కరీంనగర్	72.00	గుంటూరు	75.00
వరంగల్	76.00	ఒంగోలు	77.00
మహబూబ్‌నగర్	70.00	చిత్తూరు	61.00
కర్నూలు	70.00	నెల్లూరు	69.00
విశాఖపట్నం	70.00	అనంతపురం	64.00
గోదావరి	75.00		



రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.20		నెక్ (100 గుడ్లు)	
హైదరాబాద్	360.00	చిత్తూరు	378.00
వరంగల్	362.00	చెన్నై	385.00
విజయవాడ	354.00	నమక్కల్	370.00
గోదావరి	354.00	బెంగళూరు	370.00
విశాఖపట్నం	355.00	ముంబై	405.00

కరెక్షన్ ట్రెండ్





టెక్ వ్యూ

సోమవారం స్థాయిలు..
నిరోధం: 10800, 10900
మద్దతు: 10660, 10600

నిఫ్టీ ప్రారంభంలో అప్‌ట్రెండ్‌ను కొనసాగించి 11170 వరకు వెళ్లినా కరెక్షన్‌లో పడి కీలక మద్దతు స్థాయి 11000 కన్నా దిగజారి వారం కనిష్ఠ స్థాయిలో ముగిసింది. ఇది స్వల్పకాలిక కరెక్షన్ సంకేతం. చివరి మూడు సెషన్లలో 350 పాయింట్లు దిగజారి తక్షణ బుల్లిష్ అవకాశాలకు స్వల్ప విరామం ఇచ్చింది. వీక్లీ చార్టుల్లో దిగువకు రివర్సల్ బార్ పాటర్న్ ఏర్పడినందు వల్ల మరింత బలహీనత ప్రదర్శించే ఆస్కారం ఉంది. అమెరికన్ మార్కెట్లో శుక్రవారం పెద్ద కరెక్షన్ ఏర్పడడం కూడా దేశీయ మార్కెట్‌లో కరెక్షన్‌కు ఆజ్యం పోయవచ్చు.

బుల్లిష్ స్థాయిలు...

రానున్న కొద్ది రోజుల్లో ఇండెక్స్ 10500 స్థాయిలో మద్దతు తీసుకోవాల్సి ఉంది. నిరోధం 10800. మరింత పాజిటివ్ ట్రెండ్ కోసం ఇండెక్స్ ఈ స్థాయి కన్నా పైన బలంగా క్లోజ్ కావాలి. కొద్ది రోజుల కన్సాలిడేషన్ తర్వాతే తదుపరి దిశ స్పష్టం అవుతుంది.

బేరిష్ స్థాయిలు...

ప్రధాన మద్దతు స్థాయి 10500. తక్షణ అప్‌ట్రెండ్ ఆశలు నిలబెట్టుకోవాలంటే ఇక్కడ రికవరీ తప్పనిసరి. అంతకన్నా దిగజారితే కరెక్షన్ మరింతగా కొనసాగుతుంది. మరో ప్రధాన మద్దతు స్థాయి 10000. డిసెంబరులో ఏర్పడిన బాటమ్ ఇదే. ఇక్కడ రికవరీకి ఆస్కారం ఉంది.

బ్యాంక్ నిఫ్టీ : ఈ ఇండెక్స్‌కు తదుపరి ప్రధాన మద్దతు స్థాయి 25800. గతంలో ఏర్పడిన బాటమ్ ఇదే. స్వల్పకాలిక అప్‌ట్రెండ్ కోసం ఇండెక్స్ ఈ స్థాయికి పైన నిలదొక్కుకోవాలి. ఇక్కడ విఫలమైతే స్వల్పకాలిక కరెక్షన్ ముప్పు ఎదుర్కొంటుంది.

స్వల్పకాలిక వ్యూహం : మార్కెట్ మరింత ఆటుపోట్ల ధోరణి ప్రదర్శించే ఆస్కారం ఉన్నందు వల్ల నిలదొక్కుకునే వరకు స్వల్పకాలిక బై పొజిషన్లకు దూరంగా ఉండడం మంచిది.

పాటర్న్ : 10500 వద్ద అడ్డంగా కనిపిస్తున్న సపోర్ట్ ట్రెండ్‌లైన్ కన్నా దిగజారితే స్వల్పకాలిక కరెక్షన్ మరింతగా కొనసాగుతుంది. ఏటవాలుగా దిగువకు కనిపిస్తున్న రెసిస్టెన్స్ ట్రెండ్‌లైన్ కన్నా నిఫ్టీ చాలా దిగువన ఉండడం అప్‌ట్రెండ్‌కు మరింత సమయం పట్టవచ్చుననేందుకు సంకేతం. మార్కెట్ ప్రస్తుతం 20 డిఎంఎ కన్నా దిగువన ఉంది. 50 డిఎంఎకి చేరువవుతోంది.

టైమ్ : ఈ సూచిక ప్రకారం మంగళవారం తదుపరి రివర్సల్ ఉంటుంది.

■ వాసిరాజు సుందర్ రాజా
www.sundartrends.in


ఆంధ్రజ్యోతి
బిజినెస్ ప్లస్
andhrajyothibusiness@gmail.com
విజయవాడ • సోమవారం 5 ఫిబ్రవరి 2018

కోటక్ గ్రోత్ ఫండ్ సీరీస్ 4

ఫండ్ బజార్

కోటక్ మ్యూచువల్ ఫండ్.. కోటక్ ఇండియా గ్రోత్ ఫండ్ సీరిస్ 4 పేరుతో మల్టీక్యాప్ ఫండ్‌ను ప్రారంభించింది. 36 నెలల కాలపరిమితి కలిగిన క్లోజ్ ఎండెడ్ స్కీమ్ ఇది. లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ కంపెనీల్లో ఈ ఫండ్ ద్వారా పెట్టుబడులు పెడతారు. జనవరి 29న ప్రారంభమైన ఈ పథకం ఫిబ్రవరి 12న ముగియనుంది. ఇందులో కనీసం 5,000 రూపాయల పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఎంట్రీ లోడ్, ఎగ్జిట్ లోడ్ ఏమీ ఉండదు. ఏకమొత్తంగా పెట్టుబడి పెట్టాలనుకునే వారికి ఈ ఫండ్ మంచి అవకాశమని కంపెనీ చెబుతోంది.

ఈ బడ్జెట్ మనకేమిచ్చింది ?



ఉచిత ఆరోగ్య పథకంతో పేదలను మెప్పించిన ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వేతన జీవులకు మాత్రం నిరాశనే మిగిల్చారు. సీనియర్ సిటిజన్లను కొద్దిగా కరుణించినా, స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లపై మాత్రం దీర్ఘ కాలిక మూలధన లాభాల (ఎల్‌టిసిజి) పన్ను భారం మోపారు. జైట్లీ బడ్జెట్ వ్యక్తిగత ఆదాయ తీరుతెన్నులపై ఏ విధంగా ప్రభావం చూపించనుందో 'బిజినెస్ ప్లస్' పాఠకులకు బ్యాంక్ బజార్ సిఇఒ అదిల్ షెట్టి వివరిస్తున్నారు.



అందరికీ ఇళ్లు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) కింద గ్రామీణ ప్రాంతాల్లో 2018-19 ఆర్థిక సంవత్సరంలో కోటి ఇళ్లు కట్టిస్తామని ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రకటించారు. ఇదే పథకం కింద పట్టణ ప్రాంతాల్లోనూ 37 లక్షల ఇళ్ల నిర్మాణానికి సాయమందిస్తారు. ఇదిగాక అల్పాదాయ, మధ్యతరగతి వర్గాలకు అందుబాటు ధరల్లో ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు ప్రకటించింది. ఇందుకోసం జాతీయ హౌజింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బి) నిర్వహణలో ప్రత్యేకంగా అఫర్డబుల్ హౌజింగ్ ఫండ్ (ఎహెచ్‌ఎఫ్) ఏర్పాటు చేస్తున్నట్టు జైట్లీ ప్రకటించారు.

ప్రభావం

పిఎంఎవై కింద ఇచ్చే గృహ రుణాల వడ్డీ రేట్లపై సబ్సిడీ ఏ మాత్రం పెంచలేదు. అయినా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పిఎంఎవై గృహాల కొనుగోళ్లు మరింత పుంజుకునే అవకాశం ఉంది. గత ఏడాది బడ్జెట్‌లో కూడా ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. అయితే ప్రభుత్వం చెబుతున్నంత వేగంగా ఈ పథకం అమలు కావడం లేదు. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవడం అవసరం.

ఆరోగ్య బీమా

ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది 'జాతీయ ఆరోగ్య బీమా పథకం'. ఈ పథకం ద్వారా దేశంలోని 10 కోట్ల పేద, అల్పాదాయ కుటుంబాలకు ఏటా రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా లభిస్తుంది. ప్రపంచంలో మరే దేశంలోనూ ఇంత భారీ ఉచిత ఆరోగ్య బీమా పథకం అమలుకావడం లేదు. దీంతో సార్వత్రిక ఉచిత ఆరోగ్య బీమాకు మన దేశంలో బీజం పడిందని చెప్పాలి. దీంతోపాటు క్షయ రోగులకు పోషకాహారం అందించేందుకు అదనంగా రూ.600 కోట్లతో చేపట్టిన పథకం కూడా ముఖ్యమైనదే. ఈ పథకం ద్వారా ఒక్కో క్షయ రోగికి చికిత్సా కాలంలో పోషకాహారం కోసం నెలకు రూ.500 నగదు చెల్లిస్తారు.

ప్రభావం

అనారోగ్యం మన దేశంలో పెద్ద సమస్య. పేద కుటుంబంలో ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే ఆ కుటుంబం అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సిందే. ఈ సార్వత్రిక ఉచిత ఆరోగ్య బీమా పథకంతో ఇలాంటి కుటుంబాల ఆదాయం రెండు శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల 10 కోట్ల నిరుపేద కుటుంబాలకు చెందిన దాదాపు 50 కోట్ల మంది లబ్ధి పొందుతారు. జన్‌ధన్ పథకం ద్వారా కోట్లాది మంది నిరుపేదలు బ్యాంకింగ్ రంగానికి చేరువైనట్టు జాతీయ ఆరోగ్య బీమా పథకం ద్వారా 10 కోట్ల నిరుపేద కుటుంబాలు ఆరోగ్య బీమాకు చేరువకానున్నాయి. ప్రధాన్‌మంత్రి జీవన్ బీమా యోజన, సురక్ష బీమా యోజన కూడా ఈ పథకానికి తోడవుతాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో లేదా వాటికి చేరువలో ఆస్పత్రులు, వ్యాధి నిర్ధారణ మౌలిక సదుపాయాలు ఏర్పడతాయి.

వ్యక్తిగత పన్ను శ్లాబులు

వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఈ బడ్జెట్ నిరాశే మిగిల్చింది. వీరి కోసం గత మూడేళ్లలో చాలా రాయితీలు ప్రకటించినందున, ఈ ఏడాది ఏమీ ఇవ్వలేక పోతున్నట్టు జైట్లీ ప్రకటించారు.

ప్రభావం

గత మూడేళ్లల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లలో జైట్లీ మధ్య తరగతిని అనేక విధాలుగా మురిపించారు. ఈ ఏడాది మాత్రం వీరిని పక్కన పెట్టి పేదలు, అణగారిన వర్గాలపై దృష్టి పెట్టారు. దీంతో ఆదాయ మినహాయింపు మరింత పెరుగుతుందని ఆశలు పెట్టుకున్న ఆదాయ పన్ను చెల్లింపుదారులకు నిరాశే మిగిలింది.

వేతన జీవులు

ఖర్చులు పెరుగుతున్నంతగా వేతన జీవుల జీతాలు పెరగడం లేదు. దీంతో పన్ను మినహాయింపు ఆదాయ పరిమితిని మరో రూ.లక్ష పెంచాలని బడ్జెట్‌కు ముందే ఉద్యోగ సంఘాలు ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశాయి. అది కుదరకపోతే కనీసం 80సి కింద ఇచ్చే పెట్టుబడుల పరిమితినైనా మరో రూ.లక్ష పెంచాలని కోరాయి. ఇవేవీ పట్టించుకోకుండా స్టాండర్డ్ డిడక్షన్ కింద రవాణా భత్యం, మిస్‌లేనియస్ మెడికల్ ఖర్చుల రీయింబర్స్‌మెంట్ పేరిట 40,000 రూపాయల మొత్తాన్ని అనుమతిస్తున్నట్టు జైట్లీ బడ్జెట్‌లో ప్రకటించారు. ఈ ఖర్చులు లేని పెన్షనర్లకు మాత్రం ఈ పథకం మేలు చేస్తుంది.

ప్రభావం

దీనివల్ల ఉద్యోగాలు చేస్తున్న వారికి పెద్దగా ఉపయోగం లేదు. ఈ పద్దుల కింద వీరు ఇప్పటికే రూ.15,000 ప్లస్ రూ.19,500 మినహాయింపు పొందుతున్నారు. ఇప్పుడు ఈ స్టాండర్డ్ డిడక్షన్‌తో వీరికి చేకూరే ప్రయోజనం రూ.5,800 మాత్రమే. మళ్లీ అది కూడా ఈ చేత్తో ఇచ్చి ఆ చేత్తో తీసుకున్నట్టు, హెల్త్, ఎడ్యుకేషన్ సెస్సును 3 శాతం నుంచి 4 శాతానికి పెంచి ప్రభుత్వం తీసేసుకుంది.

సీనియర్ సిటిజన్లు

వయో వృద్ధులకు ఈ బడ్జెట్ ద్వారా ఆర్థిక మంత్రి మంచి మేలే చేశారు. బ్యాంకులు, పోస్టాఫీసు డిపాజిట్లపై ఏటా వీరికి వచ్చే వడ్డీ ఆదాయంలో 50,000 రూపాయల వరకు టిడిఎస్ నుంచి మినహాయించారు. ఇప్పటి వరకు ఈ పరిమితి 10,000 రూపాయలు మాత్రమే. వీరి అనారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని సెక్షన్ 80డి కింద వీరు చెల్లించే ఆరోగ్య ప్రీమియంలో రూ.30,000 వరకు ఆదాయ పన్ను నుంచి మినహాయించారు. అలాగే వీరు తమ ఆరోగ్య ఖర్చుల్లో ఏటా రూ.50,000 వరకు ఆదాయ పన్ను నుంచి మినహాయించి చూపించుకోవచ్చు. కొన్ని తీవ్ర అనారోగ్య సమస్యలకు సెక్షన్ 80 డిడిబి కింద ఇచ్చే ఖర్చుల మినహాయింపు పరిమితిని రూ.లక్షకు పెంచారు. 8 శాతం వడ్డీ చెల్లింపునకు హామీ ఉండే ప్రధాన మంత్రి వయ వందన యోజన పథకం పెట్టుబడుల పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచారు.

ప్రభావం

ఈ చర్యల ద్వారా వయో వృద్ధుల కష్టాలపై తనకు శ్రద్ధ ఉందని జైట్లీ తెలియజేశారు. ఈ చర్యల ద్వారా వీరికి ఆరోగ్య భద్రతతో పాటు, ఆదాయ భద్రతా కొంత వరకు పెరగనుంది.

జీవిత బీమా

రూ.330 వార్షిక ప్రీమియంతో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై) పథకం కింద ప్రతి వ్యక్తికి రూ.2 లక్షల వరకు జీవిత బీమా లభిస్తుంది. 18-50 మధ్య వయస్కులు ఎవరైనా ఈ పథకం కింద చేరవచ్చు. ప్రత్యేక కార్యాచరణ ద్వారా దళితులు, గిరిజనులతో సహా పేద కుటుంబాలన్నిటికి ఈ పథకాన్ని విస్తరించనున్నారు.

ప్రభావం

పేద కుటుంబాలు అన్నిటికి దీన్ని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించడం సానుకూల చర్యే. దీంతో అకాల మరణాలు, అంగవైకల్యాల నుంచి ఈ కుటుంబాలకు కొద్దిగానైనా ఆర్థిక ఆసరా లభిస్తుంది.

స్టాక్ మార్కెట్‌పై పన్ను పోటు

ఇప్పటివరకు ఏడాదికి మించిన స్టాక్ మార్కెట్ పెట్టుబడి లాభాలపై పన్ను లేదు. ఏడాది లోపు అమ్మితే వచ్చే లాభాలపైనే 15 శాతం స్వల్పకాలిక మూలధన లాభాల (ఎస్‌టిసిజి) పన్ను ఉంది. ఇప్పుడు ఏడాది తర్వాత అమ్మితే వచ్చే లాభాలపైనా 10 శాతం దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను విధించాలని నిర్ణయించారు.

ప్రభావం

ఈ ప్రభావం ఇప్పటికే స్టాక్ మార్కెట్లపై కనిపిస్తోంది. శుక్రవారం ఒక్కరోజే రూ.5 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద హరించుకుపోయింది. అయితే ఇదంతా స్వల్పకాలిక కుదుపు మాత్రమే. దీర్ఘకాలికంగా చూస్తే మన మార్కెట్ ఇంకా ఆశాజనకంగానే కనిపిస్తోంది. మరికొన్నేళ్ల పాటు మన ఆర్థిక వ్యవస్థ ఏటా 7 నుంచి 8 శాతం చొప్పున పెరగనుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక లాభాల కోసం మంచి కంపెనీల షేర్లు లేదా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తే ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే ఎక్కువ రాబడులు పొందేందుకు అవకాశం ఉంది.


మరిన్ని పిఎస్‌యు ఇటిఎఫ్‌లు

గత ఏడాది ప్రకటించిన సిపిఎస్‌యు ఇటిఎఫ్, భారత్ 22 ఇటిఎఫ్‌లకు ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభించింది. దీంతో కొన్ని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం కొంత వరకు నెరవేరింది. ఈ స్ఫూర్తితో మరిన్ని ఇటిఎఫ్ పథకాలు తీసుకురానున్నట్టు ప్రకటించారు. ఈక్విటీ ఆధారిత ఇటిఎఫ్‌లతో పాటు ప్రభుత్వ రుణ పత్రాల ఆధారిత ఇటిఎఫ్‌కు ప్రణాళిక రచిస్తున్నట్లు వెల్లడించారు. పసిడి నగదీకరణ పథకాన్ని పూర్తిగా పునర్ వ్యవస్థీకరించి ఇన్వెస్టర్లను ఆకర్షించేలా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. అయితే వీటికి సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడి కావలసి ఉంది.

ప్రభావం

సిపిఎస్‌యు ఇటిఎఫ్, భారత్ 22 ఇటిఎఫ్‌లు ఇన్వెస్టర్లకు మంచి లాభాలే పంచాయి. కొత్తగా ప్రకటించే ఇటిఎఫ్‌లను అదే పద్దతిలో రూపొందిస్తే, ప్రజల పొదుపులో ఎక్కువ భాగం బంగారంలాంటి అనుత్పాదక ఆస్తులకు బదులు ఇటిఎఫ్‌ల్లాంటి ద్రవ్య ఆస్తులకు మళ్లే అవకాశం ఉంది.

ఎల్‌టి ఫుడ్స్ (దావత్)



బాస్మతి రైస్ కంపెనీగా ప్రారంభమై క్రమంగా బ్రాండెడ్ స్పెషాలిటీ ఫుడ్స్ కంపెనీగా ఎదుగుతోంది. బాస్మతి రైస్‌తోపాటు స్పెషాలిటీ రైస్, ఆర్గానిక్ ఫుడ్స్, రైస్ ఆధారిత కన్వీనెన్స్ ఉత్పత్తులతో గ్లోబల్ ఫుడ్ కంపెనీల్లో ఒకటిగా గుర్తింపును సాధిస్తోంది. బాస్మతి రైస్‌తో పాటు బ్రౌన్ రైస్, వైట్ రైస్, స్టీమ్ రైస్, పార్‌బాయిల్డ్ రైస్, ఆర్గానిక్ రైస్‌లను విక్రయిస్తోంది. దావత్, హెరిటేజ్, రాయల్ బ్రాండ్లతో వీటిని దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో విక్రయిస్తోంది. ఇటీవల మైదా, సుజి, దాలియా, పోహా, బేసన్, అట్టా ఉత్పత్తులను దేవాయ బ్రాండ్‌తో మార్కెట్లోకి తీసుకువచ్చింది. హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్‌ల్లో ప్లాంట్లను కలిగి ఉంది. మొత్తం గంటకు 82 టన్నుల మిల్లింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. మరికొన్ని నాన్ రైస్ ఉత్పత్తులను కూడా మార్కెట్లోకి ప్రవేశపెట్టనుంది. యూరప్, అమెరికా, పశ్చిమాసియా దేశాలతో పటిష్ఠమైన మార్కెటింగ్ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. అమెరికా మార్కెట్లో 40 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. అలాగే సగటున ఏటా 20 శాతం చొప్పున పెరుగుతూ వస్తోంది.

డిసెంబరు నెల నుంచి ఇరాన్‌కు కూడా బాస్మతి రైస్‌ను ఎగుమతి చేస్తోంది. రైస్ ఆధారిత స్నాక్స్ తయారీ కోసం జపాన్‌కు చెందిన కమెడా కంపెనీతో ఇటీవల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. నెదర్లాండ్స్‌లోని రోటర్‌డ్యామ్‌లో రైస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాబడి మొత్తం రూ.3,600 కోట్లు, వచ్చే మూడేళ్లలో రూ.5,000 కోట్లకు చేరుకోవచ్చని అంచనా. స్థూల లాభ మార్జిన్లు కూడా ప్రస్తుతం ఉన్న 12.23 శాతం నుంచి 20 శాతానికి పెరగవచ్చని అంచనా. దేశవ్యాప్తంగా రిటైల్ నెట్‌వర్క్‌ను కలిగిన ఫ్యూచర్ గ్రూప్‌తో ఒప్పందం కంపెనీకి కలిసి రానుంది



ఫండమెంటల్స్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఫలితాలను ఈ వారంలో ప్రకటించనుంది. గత ఫలితాలను పరిశీలిస్తే వరుసగా మూడు త్రైమాసికాల్లో సగటున 100 శాతానికి పైగా ఇపిఎస్ వృద్ధి రేటును సాధించింది. ద్వితీయ త్రైమాసికంలో 36.43 శాతం వృద్ధితో రూ.36.40 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించింది. రూ.854.67 కోట్ల రాబడిని సాధించింది. స్థూల లాభం రూ.44.05 కోట్ల నుంచి రూ.55.74 కోట్లకు పెరిగింది. బుక్ వాల్యూతో 3.4 రెట్ల కన్నా తక్కువగా ట్రేడవుతూ ఉంది. ఈ రంగంలో ఉన్న మిగతా కంపెనీలతో పోల్చితే ఇది తక్కువ. పిఇ నిష్పత్తి కూడా మిగతా కంపెనీల కన్నా తక్కువగానే ఉంది.

రిటర్న్ ఆన్ ఈక్విటీ 18 శాతం మేర ఉంది. క్యాన్‌స్లిమ్‌లోని దాదాపు అన్ని అంశాలు ఇందులో ఉన్నాయి. విలియం ఓ నీల్ ప్రైస్ స్ట్రెంత్ 81గా ఉంది. అలాగే ఇపిఎస్ స్ట్రెంత్ కూడా 85గా ఉంది. ఇటీవల జరిగిన అక్యుములేషన్ కారణంగా సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో గణనీయంగా పెరిగింది. ప్రమోటర్ వాటా 67.16 శాతం నుంచి 56.01 శాతానికి తగ్గింది. కాగా సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా 3.76 శాతం నుంచి 18.2 శాతానికి పెరిగింది. ఈ షేరులో మదుపు చేసిన ఎఫ్ఐఐల సంఖ్య 24 నుంచి 44కు పెరిగింది.

టెక్నికల్స్

జనవరి మొదటి వారంలో ఏర్పడిన జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.110 నుంచి దాదాపు 23 శాతం మేర కరెక్షన్ జరిగింది. ఇప్పటికే పైవోట్ స్థాయికి 16 శాతం ఎగువన ట్రేడవుతున్న స్టాక్ ఇది. శుక్రవారం నాటి భారీ కరెక్షన్ తర్వాత కూడా ఈ షేరు కీలక 50 డిఎంఎ స్థాయికి ఎగువన క్లోజ్ అవగలిగింది. 200 డిఎంఎ కు 20 శాతం ఎగువన ట్రేడవుతోంది. 50 శాతం రీట్రేస్‌మెంట్ స్థాయిని కూడా హోల్డ్ చేయగలిగింది. డిసెంబరు, జనవరి నెలల్లో ఈ షేరులో భారీగా వాల్యూమ్స్ నమోదయ్యాయి. ఆర్ఎస్ఐ ఇండికేటర్ ఇప్పటికీ బుల్లిష్‌జోన్‌లో 60.56 స్థాయిలో ఉంది. మూమెంటమ్ ఇండికేటర్లలో జోరు తగ్గినప్పటికీ నెగటివ్ జోన్‌లోకి రాలేదు. మార్కెట్ కరెక్షన్‌లో ఈ షేరు కూడా కరెక్షన్‌కు గురయ్యే అవకాశాలున్నాయి. అయితే ఫిబోనకీ రీట్రేస్‌మెంట్స్ బట్టి రూ.82 నుంచి రూ.76 మధ్య గట్టి మద్దతు స్థాయిలున్నాయి. ఈ జోన్‌లో ఈ షేరును అక్యుములేట్ చేయవచ్చు. స్టాప్ లాస్ రూ.55. వచ్చే మార్కెట్ రికవరీలో వేగంగా పెరిగే షేర్లలో ఇది ఒకటి. వచ్చే 24 నెలల కాలంలో ఈ షేరు రెట్టింపయ్యే అవకాశాలున్నాయి.

టి బ్రహ్మాచారి
హెడ్, అసోసియేషన్ ఆఫ్ టెక్నికల్ మార్కెట్ ఎనలిస్ట్, హైదరాబాద్ చాప్టర్. tbchary@gmail.com

గమనిక : ఈ శీర్షికలో అందించే రికమండేషన్ల ఆధారంగా జరిపే లావాదేవీలకు ఇన్వెస్టర్లదే పూర్తి బాధ్యత. వారి లాభనష్టాలకు ఆంధ్రజ్యోతి పత్రిక, కాలమిస్ట్ ఎలాంటి బాధ్యత వహించరు. లావాదేవీలు చేపట్టే ముందు మీ వ్యక్తిగత ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ సలహా తీసుకోండి.

ఇ-వే బిల్... ముఖ్య విషయాలు



గొండాల రాంబాబు

- ఇ-వేబిల్ పొందటానికి గతంలో సూచించిన www.ewaybill.nic.in వెబ్‌సైట్‌కు బదులుగా www.ewaybillgst.gov.in ను ఉపయోగించాల్సి ఉంటుంది.
- సరుకు పంపే వ్యక్తి, సరుకు తీసుకునే వ్యక్తి లేదా ట్రాన్స్‌పోర్టర్ జిఎస్‌టి కింద రిజిస్ట్రేషన్ పొంది ఉంటే వారి జిఎస్‌టి నంబర్ ఆధారంగాపై పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.
- ఒకవేళ ట్రాన్స్‌పోర్టర్‌కు జిఎస్‌టి కింద రిజిస్ట్రేషన్ లేకుంటే పాన్, ఆధార్ సంఖ్య ఆధారంగా ట్రాన్స్‌పోర్టర్ ఐడిని పొందవచ్చు.
- సమయానికి కంప్యూటర్ అందుబాటులో లేకుంటే ఇ-వే బిల్‌ను ఎస్ఎంఎస్ ద్వారా కూడా పొందవచ్చు. ఈ విధానం ద్వారా ఇ-వేబిల్ జనరేట్ చేయటం, వాహనం నంబర్ మార్చుకోవటం లేదా ఇ-వే బిల్‌ను క్యాన్సిల్ కూడా చేసుకోవచ్చు. ఇది చిన్న వ్యాపారస్తులకు అంటే చాలా తక్కువ పర్యాయాలు ఇ-వే బిల్ అవసరమైనప్పుడు లేదా ఇంటర్నెట్ సదుపాయం లేని చోట ఉపయోగపడుతుంది.
- అలాగే తరుచుగా ఇ-వే బిల్ అవసరం ఉండే వ్యాపారస్తులు, వారి సరఫరాదారులు, కొనుగోలుదారులకు సంబంధించి మాస్టర్స్ జనరేట్ చేసుకోవచ్చు. అలాగే వారు ఎక్కువగా కొనుగోలు చేసే లేదా అమ్మకం జరిపే సరుకుల వివరాలకు కూడా ఈ మాస్టర్స్ జనరేట్ చేయవచ్చు. దీనివల్ల ప్రతిసారి వారి కస్టమర్స్ వివరాలు, సరుకు వివరాలు నింపాల్సిన శ్రమ తప్పుతుంది.
- ఎక్కువ ఇ-వే బిల్స్ అవసరం పడిన పెద్ద వ్యాపార సంస్థలు లేదా ఫ్యాక్టరీలు బల్క్ ఇ-వేబిల్స్ జనరేట్ చేసే అవకాశం ఉంది.
- అలాగే ఒక ట్రాన్స్‌పోర్టర్ వద్ద ఒకటి కంటే ఎక్కువ ఇ-వేబిల్స్ ఉంటే కన్సాలిడేటెడ్ ఇ-వే బిల్ తయారు చేసే సౌలభ్యం కూడా ఉంటుంది.
- ఇ-వే బిల్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ తీసుకున్న వ్యక్తులకు అవతలి పార్టీ వీరి పేరు మీద ఏదైనా ఇ-వే బిల్ జనరేట్ చేసినా లేదా వీరు జనరేట్ చేసిన ఇ-వే బిల్ అవతలి పార్టీ క్యాన్సిల్ చేసినా ఎప్పటికప్పుడు తమ డాష్‌బోర్డ్ ద్వారా తెలుసుకోవచ్చు.
- అలాగే అవతలి పార్టీ తన పేరు మీద జనరేట్ చేసిన ఇ-వే బిల్ ను 72 గంటల్లోగా తిరస్కరించే (రిజెక్ట్) చేసే అవకాశం కూడా ఉంది.



జిఎస్‌టికి సంబంధించిన వీడియోలను https://goo.gl/bzX8s1 ద్వారా వీక్షించవచ్చు.

గమనిక : ఈ వ్యాసాల ద్వారా ఇస్తున్న సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. పాఠకులు ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత చట్టాలు/నిబంధనలను కూలంకషంగా పరిశీలించాలి.



పర్యాటకంలో టార్గెట్ నం.1

▸ రెండేళ్లలో 71 శాతం పెరుగుదల
▸ 'టాప్' లక్ష్యంగా అధికారుల సన్నాహాలు

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఏపీ టూరిజాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనకు మరింత శక్తినిచ్చే అంశమిది. కేంద్రం నిర్వహించిన ఆర్థిక సర్వేలో ఏపీ టూరిజం దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడంలో మూడో స్థానం దక్కించుకుంది. అత్యంత ఆకర్షణీయ పర్యాటక ప్రదేశాలు, సుమారు వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీరం, అమరావతి బ్రాండ్ ఇమేజ్ అంతర్జాతీయ స్థాయికి చేరడం వల్లనే ఇది సాధ్యమైందని పర్యాటక శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇదే స్ఫూర్తితో ఏపీని మూడు నుంచి అగ్రస్థానానికి తీసుకువెళ్లాలన్న లక్ష్యం దిశగా వారు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కేంద్ర సర్వే ప్రకారం గతంతో పోల్చితే ఏపీలో పర్యాటకుల రాకపోకలు 71 శాతం పెరిగాయి. దీనికోసం పర్యాటక శాఖ కూడా విస్తృత కృషి చేసింది. విమాన ప్రయాణ సౌలభ్యం పెరిగితే పర్యాటకుల సంఖ్య ఇంకా వృద్ధి చెందుతుందని వారు చెబుతున్నారు.

▸ ఊపందుకున్న టెంపుల్ టూరిజం

రాష్ట్రంలో టెంపుల్ టూరిజం మరింత ఊపందుకుంది. గత రెండేళ్ల నుంచి వివిధ పుణ్యక్షేత్రాలను పరిశీలిస్తే 21 శాతం పర్యాటకులు పెరిగారు. 2015 వరకూ టెంపుల్ టూరిజంలో ఏపీ 3వ స్థానంలో ఉండగా, తెలంగాణ 30వ స్థానంలో ఉంది. 2016లో తిరుపతికి 4.23 కోట్ల మంది పర్యాటకులు విచ్చేశారు. అనంతపురంలో పర్యాటక ప్రదేశాలను 2.09 లక్షల మంది విదేశీ పర్యాటకులు సందర్శించారు. ఇప్పుడు ఆ ప్రదేశాలను సందర్శించే పర్యాటకుల్లో 70 శాతం పెరుగుదల కనిపించింది. ఇటీవల కాకినాడలో నిర్వహించిన బీచ్ ఫెస్టివల్, ఏ.ఆర్. రెహమాన్ లైవ్, అరకు బెలూన్ ఫెస్టివల్, దీపికా పదుకోన్, రానా వంటి స్టార్స్‌తో సోషల్ మీడియా అవార్డ్స్ కార్యక్రమాలు పర్యాటకుల్ని విశేషంగా ఆకర్షించాయి. వీటితో పాటు చారిత్రక ప్రాధాన్యత ఉన్న పర్యాటక ప్రాంతాల్లో ఏపీటీడీసీ ఉత్సవాలను నిర్వహిస్తోంది.

▸ కొత్తగా బుద్ధిస్ట్ సర్క్యూట్

రాష్ట్రంలో మరో భారీ పర్యాటక ప్రాజెక్టుకు ఉన్నతాధికారులు శ్రీకారం చుట్టారు. కేంద్ర నిధులతో బుద్ధిస్ట్ సర్క్యూట్ నిర్మాణానికి పూనుకొన్నారు. దీనివల్ల బౌద్ధుల రాక కూడా ఈ ఏడాది గణనీయంగా పెరగనుంది. బౌద్ధ పర్యాటకులను ఆకర్షించేందుకు ఏపీ పర్యాటక శాఖ ఫిబ్రవరి 2 నుంచి 5 వరకూ విశ్వశాంతి పేరిట బౌద్ధ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తోంది. టిబెట్, సింగపూర్, మలేసియా, శ్రీలంక, అమెరికా తదితర దేశాల నుంచి వెయ్యి మందికి పైగా బౌద్ధ గురువులు, వేలాది మంది బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు.

▸ ఏపీ, తెలంగాణాల్లో సమావేశాలు

నవ్యాంధ్రలో పర్యాటకాభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ, తెలంగాణలో ప్రత్యేకంగా సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆశాఖ 145 కంపెనీలతో రూ.3,500 కోట్ల విలువైన ఎంవోయూలు చేసుకుంది. అలాగే 24 మెగా ఈవెంట్స్ విజయవంతంగా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది. 2015-20 ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ టూరిజం సరికొత్త పాలసీతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి ఏపీ టూరిజాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తోంది.



పదోన్నతుల మాయాజాలం

▸ విద్యుత్ సంస్థల్లో దూరవిద్య డిగ్రీలతో 543 మందికి ప్రమోషన్లు
▸ నేరుగా నియమితులైన వారికి దక్కని ప్రాధాన్యం

తణుకు, ఫిబ్రవరి 4: ప్రమోషన్ల విషయంలో రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలు మాయాజాలం చేస్తున్నాయి. ఉద్యోగ ఖాళీల్లో నేరుగా నియమించకుండా... దూరవిద్య ద్వారా గుర్తింపులేని విద్యాసంస్థల నుంచి సర్టిఫికెట్లు తెచ్చుకున్న ఉద్యోగులతోనే ఎక్కువగా భర్తీ చేస్తున్నారు. ఎస్పీడీసీఎల్, ఈపీడీసీఎల్ సంస్థల్లో ఇలా అడ్డగోలుగా ప్రమోషన్లు పొందినవారు 543మంది వరకూ ఉన్నారు. వాస్తవానికి దూరవిద్య ద్వారా ఇంజనీరింగ్ కోర్సు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చట్టాలను రూపొందించింది. ఈ కోర్సులు నిర్వహించే విద్యాసంస్థలకు ఏఐసీటీఈ, డీఈసీ, యూజీసీ అనుమతులు ఉండాలి. కానీ, ఐటీఐ ఎలక్ట్రికల్ చదువుకున్న అభ్యర్థి ఒకసారి ఏఎల్ఎం(జూనియర్ లైన్‌మెన్)గా విద్యుత్ సంస్థలో అడుగుపెట్టిన తరువాత... దూరవిద్య ద్వారా అనుమతిలేని విద్యాసంస్థల నుంచి డిప్లమో, బీటెక్ సర్టిఫికెట్లు పొంది, పదోన్నతులు పొందుతున్నారు. వాస్తవానికి సంస్థలో సబ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ల ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం అధికారికంగా ప్రకటన విడుదల చేసి నిరుద్యోగులతో ఆ ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంటుంది. అలాకాకుండా లోపాయికారిగా లైన్‌మెన్‌లకు పదోన్నతులు కల్పిస్తున్నారు. సబ్ ఇంజనీర్ ఉద్యోగ నియామకం కోసం పెట్టిన పోటీ పరీక్షల్లో అర్హత సాధించి ఉద్యోగంలో చేరినవారికి త్వరగా ప్రమోషన్లు దక్కడం లేదు. కేవలం ఐటీఐ ఎలక్ట్రికల్ చదువుకున్న వ్యక్తికి పదోన్నతులు కల్పిస్తున్నారు. అనతికాలంలోనే ఐటీఐ చదివిన వ్యక్తికి అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పదోన్నతి పొందేందుకు అవకాశం కల్పిస్తున్నారు. దీనివల్ల రెగ్యులర్‌గా కాలేజీలో చదివి పోటీ పరీక్షల్లో అర్హత సాధించి ఉద్యోగం పొందినవారికి పదోన్నతులు లేకుండా పోతున్నాయి. 2008 సెప్టెంబరు 11న జీవో నెంబరు 0.134ను ట్రాన్స్‌కో ఇచ్చింది. యూజీసీ, ఐటీసీల నుంచి గుర్తింపు పొందిన కాలేజీల్లో చదివిన వారికే నియామకాలు, పదోన్నతులు కల్పిస్తామని స్పష్టంగా పేర్కొంది. కానీ, ఆ ఉత్తర్వులను అమలు చేయడం లేదని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. ఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్‌లో లైన్‌మెన్ మొదలు... ఏడీఈ వరకూ వివిధ స్థాయిల్లో ఇలా గుర్తింపులేని సర్టిఫికెట్లతో పదోన్నతి పొందినవారు ఉన్నారని చెప్తున్నారు. నేరుగా నియామకాలు పొందినవారికి ఇచ్చే పదోన్నతులకు ఒక నిష్పత్తి అనేది లేకుండా... సర్టిఫికెట్లు తెచ్చుకున్న వారందరికీ అడ్డగోలుగా పదోన్నతులు కల్పిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

తేలని 'వారసత్వం'

హక్కుల కోసం అర్చకుల ఎదురుచూపు.. ఏడాది కిందట ప్రాథమిక నోటిఫికేషన్
తుది నోటిఫికేషన్ జారీలో తీవ్ర జాప్యం.. 'మిరాశీ' పేరుతో నిలిచిపోయిన ప్రక్రియ

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కనీస వేతనం లేదు.. అదనపు ప్రయోజనాలు లేవు.. ఉద్యోగుల తరహాలో వారాంతపు సెలవులుండవు.. అయినా తెల్లవారుజామునే లేచి పని మొదలుపెట్టాలి. చాలీచాలని జీతాలతోనే అటు గుడిని చూసుకుంటూ మరోవైపు కుటుంబాన్ని నెట్టుకురావాలి. ఇంతచేసినా వారసత్వ హక్కు కూడా కల్పించకపోతే తమ గోడు ఎవరితో వెళ్లబోసుకోవాలి అంటూ అర్చకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాది గడిచినా అర్చకుల వారసత్వంపై ఎటూ తేల్చకపోవడంతో అర్చక సంఘాల్లో అసహనం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా న్యాయం చేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఉద్యమానికైనా వెనుకాడబోమని అర్చక సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

▸ ప్రాథమిక ఉత్తర్వుకు ఏడాది

అర్చకులకు గతంలో ఆలయాల్లో వారసత్వంతో పాటు వాటా ఉండేది. ఆలయాలకు వచ్చే ఆదాయంలో కొంతశాతాన్ని 'అర్చక పథకం' కింద వారికి పంచేవారు. 1987లో ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దుచేసింది. దానికి ప్రత్యామ్నాయంగా అర్చకులకు ఉద్యోగుల తరహాలో వేతనాలు ఇస్తామని అప్పట్లో కోర్టుకు తెలిపింది. కానీ, వేతన సవరణ స్కేలు అమలుచేయడం కష్టమని భావించి వారసత్వ హక్కు వరకు కల్పిస్తామని ఆ తర్వాత హామీ ఇచ్చింది. ఆ మేరకు అర్చకుల చట్టానికి సవరణ చేశారు. తర్వాత పదేళ్లకు 2017 ఫిబ్రవరి 16న 'అర్చకుల వారసత్వ హక్కులు రూల్స్-2017' విడుదల చేశారు. దానిపై అభ్యంతరాలుంటే నెలరోజుల్లో తెలపాలని పేర్కొన్నారు. కానీ ఇప్పటికి సుమారు ఏడాది గడిచినా తుది నోటిఫికేషన్ విడుదల కాలేదు.



మిరాశీతో చిక్కులు

పూర్వం తిరుమలలో మిరాశీ వ్యవస్థ ఉండేది. అందులో అర్చకులకు వాటా దక్కేది. కానీ తిరుమలకు వచ్చే భారీ ఆదాయంలో వాటా ఇవ్వడం కష్టమని దానిని రద్దు చేశారు. ఇప్పుడు అర్చకులకు వారసత్వ హక్కు కల్పిస్తే తిరుమలలో తిరిగి మిరాశీ వ్యవస్థను పునరుద్ధరించాల్సి వస్తుందని కొందరు అనుమానాలు వ్యక్తం చేయడంతో ప్రభుత్వం మొత్తం ప్రక్రియను నిలిపివేసింది. కానీ మిరాశీ వ్యవస్థకు, అర్చకులకు వారసత్వానికి ఎలాంటి సంబంధం లేదని అర్చకులు అంటున్నారు. తిరుమలలో అర్చకులకు ప్రత్యేక పథకం అమలవుతోందని చెబుతున్నారు.

ఆందోళన బాటలోకి..

వారసత్వ హక్కుపై ఆందోళన బాట పట్టాలని అర్చక సంఘాలు భావిస్తున్నాయి. అర్చకులకు వారసత్వ హక్కు కల్పిస్తామని 2014 ఎన్నికల మేనిఫెస్టోలో టీడీపీ పేర్కొంది. దానికనుగుణంగానే రూల్స్ రూపకల్పనకు ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసినా తుది ఉత్తర్వులు నిలిపివేయడంతో అసంతృప్తులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆందోళనలు చేపట్టాలని భావిస్తున్నారు.

▸ లక్షన్నర మంది అర్చకులకు లబ్ధి

వారసత్వ హక్కుపై లక్షన్నర మంది అర్చకులు ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్రంలోని ఆలయాలను 3 రకాలుగా వర్గీకరించారు. వీటికి వేతన స్కేలు అమలు చేస్తున్నారు. కానీ, గ్రామాల్లోని చిన్న ఆలయాలకు ఆ పరిస్థితి లేదు. వీటిలో 22వేల ఆలయాలకు వారసత్వం వర్తిస్తుంది. ఈ విధానం వల్ల సుమారు లక్షన్నర మంది అర్చకులకు లబ్ధి చేకూరుతుంది.

▸ చదువుపై గందరగోళం

వారసత్వ హక్కుపై స్పష్టత రాకపోవడంతో అర్చకులు వారి పిల్లల చదువులపై ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వారసత్వ హక్కుపై హామీ ఉంటే అందుకు అనుగుణంగా వేదపాఠశాలల్లో చేర్చి దానికి సంబంధించిన చదువులు నేర్పిస్తారు. వారసత్వం ఇవ్వకపోతే వారి భవిష్యత్తు ఏంటనే ఆందోళన వ్యక్తమవుతోంది.

కాంట్రాక్టు ఉద్యోగికి రిక'వర్రీ'

▸ ఉపాధి స్కీం తనిఖీలతో బెంబేలు
▸ వేతనాలనుంచి రికవరీ.. ఉద్యోగాలకూ ఎసరు

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఉపాధి ఉద్యోగులతో సామాజిక తనిఖీ విభాగం చెలగాటమాడుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంట్రాక్టు సిబ్బందిని ఈ విభాగం అధికారులు బెంబేలెత్తిస్తున్నారు. ఉపాధి పనుల్లో వేగంకోసం పరుగులు తీయించడం, అలవికాని టార్గెట్లు పెట్టడం, జరిగే తప్పులకు తమను బలిచేయడం పరిపాటిగా మారిందని కాంట్రాక్టు ఉద్యోగులు వాపోతున్నారు. పథకం అమల్లో చురుగ్గా ఉంటున్న తమను ప్రోత్సహించకపోయినా ఫరవాలేదు గానీ, అవకతవకల పాపమంతా తమ నెత్తిన రుద్దొద్దని అభ్యర్థిస్తున్నారు. ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనుల్లో అవకతవకలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సామాజిక తనిఖీ విభాగాన్ని ఏర్పాటు చేసింది. దీనిలో ప్రైవేటు సిబ్బంది పనిచేస్తుంటారు. ఏడాదికి ఒకసారి గ్రామాల్లో జరిగే ఉపాధి పనులను వీరు తనిఖీ చేస్తారు. గ్రామసభలో కూలీల ఫిర్యాదులు పరిశీలిస్తారు. ఆ సమయంలో ఏవైనా అవకతవకలు బయటపడితే.. దానివల్ల ఎంతమేర నష్టం వాటిల్లిందనేది లెక్కకడతారు. మండల స్థాయి తనిఖీ సమావేశంలో వాటిపై చర్చిస్తారు. గ్రామసభలో వచ్చిన ఫిర్యాదులను డ్వామా అధికారుల పునఃపరిశీలిస్తారు. అవి సరైనవేనని నమ్మితే, సిబ్బంది నుంచి దుర్వినియోగమైన మొత్తాన్ని రికవరీ చేస్తారు. అది రూ.25వేల కంటే ఎక్కువైతే ఆరోపణలు ఎదుర్కొన్న ఉద్యోగిని సస్పెండ్ చేస్తారు. ఆ మొత్తాన్ని అతని నుంచి వసూలు చేస్తారు. తనిఖీల సమయంలో రెగ్యులర్ ఉద్యోగులను చూసీచూడనట్టు వదిలేసి, కాంట్రాక్టు సిబ్బంది విషయంలో రికవరీలు, సస్పెండ్‌ల దాకా పోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. తమకొచ్చే అరకొర వేతనాల్లో ఎక్కువభాగం రికవరీలకే పోతుందని, ఇక ఎలా బతకాలని వీరు వాపోతున్నారు. వీరిపై వచ్చే ఫిర్యాదులను నిగ్గుతేల్చాల్సిన డ్వామా అధికారుల తీరుపైనా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఏటా వందల మంది సిబ్బందిని రికవరీ విధించి ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. కూలీలకు భత్యం నేరుగా వారి బ్యాంకు ఖాతాలో పడుతున్నప్పుడు, తాము నిధులను దుర్వినియోగం చేసే అవకాశం ఎక్కడుందని సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. 'మేం రికవరీ డబ్బులు కట్టలేం' అని వేడుకొన్న సిబ్బందిని కొన్ని ప్రాంతాల్లో సామాజిక తనిఖీ బృందం లంచాల కోసం వేధిస్తున్నట్టు సమాచారం.



సచివాలయంలో పక్కన పడేసిన బ్యాటరీ ఆటోలు



లక్షలు పోసి కొన్నారు..

లక్షణంగా పక్కన పడేశారు!

▸ సచివాలయంలో మూలనపడిన బ్యాటరీ ఆటోలు

అమరావతి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు, వృద్ధులు, చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు, సందర్శకుల సౌకర్యార్థం వెలగపూడి సచివాలయంలో ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేసిన బ్యాటరీ ఆటోలు ఏడాదికే మొరాయించాయి. మరమ్మతులకు గురై మూలకు చేరాయి. లక్షలు పోసి కొన్న ఆటోలు లక్షణంగా తిరగాల్సింది పోయి, దుమ్ముకొట్టుకొని దర్శనమిస్తున్నాయి. సచివాలయంలో పూర్తిస్థాయి పాలన ప్రారంభమైన వెంటనే సీఆర్‌డీఏ అధికారులు, ఉద్యోగులు, సందర్శకులను గేటు దగ్గర నుంచి లోపలికి తీసుకొచ్చేందుకు 12బ్యాటరీ ఆటోలు ఏర్పాటుచేశారు. అందులో నాలుగు 11సీట్ల ఆటోలు కాగా, 8 నాలుగు సీట్ల ఆటోలు ఉన్నాయి. అయితే వీటిలో 2పెద్ద ఆటోలు, 2చిన్న ఆటోలు మాత్రమే ప్రస్తుతం సచివాలయంలో తిరుగుతున్నాయి. మిగిలినవన్నీ మరమ్మతులకు గురికావడంతో నెలల తరబడి బ్లాకుల వెనుక నిలిపి ఉంచారు. నిర్వహణ లోపంతో ఏడాదికే ఆటోలు మూలనపడటంతో దివ్యాంగులు, వృద్ధులు సచివాలయ గేటు దగ్గర నుంచి లోపలికి రావడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం తిరుగుతున్న నాలుగు ఆటోలను కూడా పెద్దగా నడపడం లేదన్న విమర్శలున్నాయి. ఈ విషయంపై సీఆర్‌డీఏ అధికారులను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, కొత్త టెక్నాలజీ కావడంతో మరమ్మతులు చేసేవారు అందుబాటులో లేరని, సోమవారానికల్లా అన్ని ఆటోలను రిపేరు చేసి, అందుబాటులోకి తెస్తామని చెప్పారు.



ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీలో జాప్యమేల?

రూ.1904 కోట్లు విడుదల.. 9 శాతం పెండింగ్.. బ్యాంకుల్లో మూలుగుతున్న నిధులు

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రకృతి విపత్తులతో పంట నష్టపోయిన రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీలో తీవ్రజాప్యం జరుగుతోంది. ఈ ఒక్క ఏడాదిలో రూ.1904కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం పంపిణీచేసింది. కానీ బ్యాంకర్లు, వ్యవసాయశాఖ అధికారుల నిర్లక్ష్యం తమకు శాపంగా మారిందని రైతులు విరుస్తున్నారు. అయితే కొందరు రైతుల ఖాతాలకు ఆధార్ నంబర్లు అనుసంధానం కాకపోవడం, ఖాతాలు నిలిచిపోవడం, ఖాతాదారుల పేర్లలో వ్యత్యాసాల వంటి కారణాల వల్ల జాప్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. 2016, 2017లో రూ.1904.63 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీగా ప్రభుత్వం మంజూరు చేయగా, అందులో 9శాతం నిధులు ఇంకా బ్యాంకుల్లో మూలుగుతున్నట్లు సమాచారం.


ఇదీ పరిస్థితి...

2015లో కరువు బారిన పడిన శ్రీకాకుళం, విజయనగరం, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల రైతులకు గత ఏడాది రూ.80.34కోట్లు విడుదల చేయగా, రూ.54.83 కోట్లు మాత్రమే వారి ఖాతాలకు చేరాయి. 2016లో వర్షాభావంతో కరువు పరిస్థితులు ఎదుర్కొన్న శ్రీకాకుళం, ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు రూ.1689.05కోట్లు మంజూరు కాగా, అందులో 93శాతం రైతుల ఖాతాలకు జమ అయ్యాయి. మళ్లీ శ్రీకాకుళం, ప్రకాశం, విజయనగరం జిల్లాలకు అదనంగా రూ.19.35కోట్లు ఇవ్వగా, అందులోనూ 79శాతమే రైతులకు జమ చేశారు. 2016 సెప్టెంబరులో అధిక వర్షాల వల్ల పంట దెబ్బతిన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి, ప్రకాశం, గుంటూరు, కర్నూలు, జిల్లాలకు రూ.51.99 కోట్లు విడుదల చేయగా, రూ.47.64కోట్లు రైతుల ఖాతాలకు జమ చేశారు. బడ్‌నెక్రోసిస్ వైరస్ వల్ల 2017 ఫిబ్రవరిలో కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పంట నష్టపోయిన రైతులకు రూ.68.68శాతం కోట్లు విడుదల కాగా, రూ.63.64 కోట్లే పంపిణీ చేశారు. గత ఏడాది మార్చి, ఏప్రిల్‌లో శ్రీకాకుళం, విజయ నగరం, పశ్చిమ గోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాల రైతులకు రూ.4.04కోట్లు విడుదల చేయగా, కేవలం రూ.0.78కోట్లే రైతుల ఖాతాలకు జమ అయ్యాయి. కాగా, గత ఏడాది జూలైలో అధిక వర్షాలకు విజయనగరం జిల్లాలో పంట దెబ్బతిన్న రైతులకు విడుదల చేసిన రూ.0.17కోట్లు ప్రస్తుతం పంపిణీ జరుగుతోంది.

టీడీపీకీ ఓ ఆర్‌టీజీ కేంద్రం!

▸ పార్టీ నాయకత్వం ఆలోచన
▸ కార్యకర్తల అవసరాలు, సంక్షేమంపై దృష్టి

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వంలో విజయవంతంగా నడుస్తున్న రియల్ టైం గవర్నెన్స్ కేంద్రం(ఆర్‌టీజీ) ప్రయోగాన్ని పార్టీలో కూడా అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ భావిస్తోంది. కార్యకర్తల అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి కోసం ప్రత్యేకంగా ఈ కేంద్రం నెలకొల్పాలని యోచిస్తున్నారు. దీనివల్ల కార్యకర్తల సమస్యలను త్వరగా పరిష్కరించే వీలుంటుందని, వారిలో సంతృప్తిస్థాయిని పెంచవచ్చని నాయకత్వం ఆశిస్తోంది. సాధారణ ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి 1100 నంబర్‌తో 'పరిష్కార వేదిక' పేరుతో కాల్ సెంటర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీనికి వచ్చినఫోన్లు, వాటి పరిష్కారంపై వివిధ ప్రభుత్వశాఖలు చూపుతున్న శ్రద్ధ, సమస్యలు పరిష్కారం అవతున్న తీరును సచివాలయంలోని ఆర్‌టీజీ కేంద్రం పర్యవేక్షిస్తోంది. కాల్ సెంటర్, ఆర్‌టీజీ కేంద్రం వల్ల పెద్ద సంఖ్యలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, ప్రజల్లో సంతృప్తి శాతం పెరుగుతోందని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే తరహాలో పార్టీయంత్రాంగానికి కూడా ఒక వ్యవస్థ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన చంద్రబాబు ముందుకు వచ్చింది. దీనికి వెంటనే ఆమోదం తెలిపిన ఆయన... ఈ దిశగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర కార్యాలయ బాధ్యులను ఆదేశించారు. గతంలో టీడీపీ హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో ఒక కాల్ సెంటర్ నెలకొల్పింది. పార్టీ సభ్యులకు కల్పించిన బీమా సౌకర్యం పొందడంలో సమస్యలను అధిగమించడం కోసం ఈ కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. దానిని మరింత విస్తృతపర్చి అన్ని సమస్యలపైనా స్పందించేలా కొత్త కాల్ సెంటర్ ఉండాలన్నది తాజా యోచన. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి వారి నుంచి వచ్చిన ఫిర్యాదులపై తక్షణం స్పందించే ఏర్పాటు చేయగలిగితే వారిలో సంతృప్తి శాతం ఎక్కువ ఉంటుందని పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. కార్యకర్తలు తమ సమస్యలు చెప్పుకోవడానికి విజయవాడ వరకూ రావాల్సిన అవసరం లేకుండా తామున్న ఊరి నుంచే ఒక ఫోన్ కాల్‌తో వాటిని పరిష్కరించుకొనే అవకాశం కల్పిస్తే అది పార్టీ బలోపేతానికి బాగా ఉపయోగపడుతుందని కూడా నాయకత్వం ఆశిస్తోంది. దీనితోపాటు ఈ వ్యవస్థను పార్టీ కార్యకలాపాల సమీక్షకు కూడా ఉపయోగించుకోవాలని అనుకొంటున్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గ్రామ, మండల, జిల్లా కమిటీల సమావేశాలు జరుగుతున్నాయా? బూత్‌స్థాయి కమిటీలు వేశారా? వారికి శిక్షణ అందిందా... లేదా? పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలు అన్నిచోట్లా జరుగుతున్నాయా? ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరుపై పార్టీ యంత్రాంగ మనోగతం ఎలా ఉంది? అన్న అంశాలపై సమాచార సేకరణకు, సమీక్షకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. కార్యకర్తల స్థాయిలో చిన్న సమస్యలు కూడా కొన్ని పరిష్కారం కావడం లేదని, మండల స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ అనేకసార్లు తిరగాల్సి వస్తోందని గ్రామస్థాయిలో ఉన్న నాయకుల నుంచి ఇటీవలి కాలంలో ఫిర్యాదులు వస్తున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు పైస్థాయినాయకుల గురించి పట్టించుకొంటున్నారు. తప్ప కిందిస్థాయి వారి గురించి పట్టించుకోవడం లేదని, కొన్ని సందర్భాల్లో వారు చెప్పినా అధికారులు స్పందించడం లేదన్నది వారి ఫిర్యాదు. ఈ సమస్యలకు ఈ కాల్ సెంటర్ వల్ల కొంత పరిష్కారం లభించగలదని టీడీపీ రాష్ట్ర కార్యాలయ నేతల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది. కొద్ది రోజుల్లో దీనికి ఒక స్పష్టమైన రూపు ఏర్పడి ప్రారంభం కావచ్చునని అంటున్నారు.



నేడు టీడీపీ సమన్వయ భేటీ

టీడీపీ రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశం మంగళవారం జరుగుతుంది. ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయం కోసం దీనిని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మంత్రులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఇందులో పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో ఈ సమావేశం జరుగుతుంది. జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు వారి జిల్లాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందులో పాల్గొంటారు.

పంచాయతీలు అప్పులపాలు!

- మొదలుకాని ఇంటి పన్ను వసూలు
- ప్రిస్ సర్వే కొలిక్కి వచ్చినా.. నిర్ణయం తీసుకోని ప్రభుత్వం
- పన్ను పెంచితే వ్యతిరేకత తప్పదని ఆందోళన
- ఆదాయం లేక పంచాయతీలు విలవిల
- వీధిదీపాల నుంచి మరమ్మతుల వరకు అప్పులే!



విశాఖ జిల్లా చెట్టుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

అమరావతి/నర్సీపట్నం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు వస్తున్నా గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూళ్లు ఇంకా ప్రారంభం కాలేదు. వసూళ్లు లేకపోవడంతో ఆదాయానికి గండిపడడమే గాక దైనందిన అవసరాలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇళ్ల స్థితికి, పన్ను రేట్లకు మధ్య వ్యత్యాసం ఉందని భావించిన ప్రభుత్వం.. తాజా మార్కెట్ రేట్ల ఆధారంగా పన్ను విధించాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రతి ఇంటినీ, అసెస్‌మెంట్‌ను డిజిటలైజ్ చేయాలని 'పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషనల్ సర్వీసెస్ సిస్టమ్ (ప్రిస్) సర్వే' చేపట్టింది. గత ఏడాది జూన్‌లో ప్రారంభించి దాదాపు డిసెంబరు నెలాఖరుకు పూర్తిచేశారు. 13 జిల్లాల్లో 12,919 పంచాయతీలు ఉండగా.. డిసెంబరు మాసాంతానికి 12,906 పంచాయతీల్లో ప్రిస్ సర్వే పూర్తయింది. విశాఖ జిల్లాలో 925 గ్రామ పంచాయతీలకు గాను.. 923 పంచాయతీల్లో పూర్తయింది. ఉభయగోదావరి జిల్లాల్లో సంపూర్ణంగా జరిగింది. కొత్త అసెస్‌మెంట్ ప్రకారం పన్నులు వసూలు చేస్తే గ్రామాల్లో వ్యతిరేకత రావొచ్చన్న అభిప్రాయం వ్యక్తం కావడంతో వసూళ్లకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇప్పుడేం చేయాలనే దానిపై ఉన్నతాధికారులు పంచాయతీలకు స్పష్టత ఇవ్వడంలేదు. సాధారణంగా అక్టోబరులో పన్ను వసూళ్లు ప్రారంభిస్తే పంటలు చేతికొచ్చే సమయానికి లక్ష్యం పూర్తవుతుంది. ఇప్పుడు తక్షణమే నిర్ణయం తీసుకున్నా మార్చి నెలాఖరులోపు వసూళ్లు కష్టమేనని అంటున్నారు. ఇప్పటికే చాలా పంచాయతీలు నిధులు లేక నెలల తరబడి సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. వాస్తవానికి పంచాయతీలకు రెండు రకాలుగా ఆర్థిక వనరులు సమకూరుతుంటాయి. ఒకటి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఇచ్చే ప్రత్యేక నిధులు. మరొకటి స్థానికంగా వసూలు చేసే పన్నులు. దాదాపుగా అన్ని పంచాయతీలు ఇంటి పన్నులపైనే ఆధారపడతాయి. ఇవి వసూలు చేసే మొత్తాన్ని జనరల్ ఫండ్‌గా పరిగణిస్తారు. ఇందులో 30 శాతం వరకు సిబ్బంది జీతాలకు, 15 శాతం విద్యుత్ చార్జీలకు, 15 శాతం పారిశుధ్య నిర్వహణకు, 15 శాతం తాగునీటి సరఫరాకు, మిగిలిన 25 శాతం అభివృద్ధి పనులకు వినియోగిస్తుంటారు. ఇళ్ల పన్ను వసూలు చేయకపోవడంతో అత్యధిక పంచాయతీలు అప్పులపాలయ్యాయి. వీధి దీపాలు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, మరమ్మతులు తదితర పనులకు అవసరమైన సామగ్రిని అరువు పద్ధతిపై కొనుగోలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వెంటనే పన్నుల వసూలు మొదలుపెట్టాలని.. కుదరకపోతే నిర్ణయం వచ్చు వరకు ప్రభుత్వమే సరిపడా నిధులివ్వాలని సర్పంచులు అంటున్నారు. లేదంటే పంచాయతీల ఆర్థిక మనుగడ ఇబ్బందుల్లో పడుతుందని ఆందోళన చెందుతున్నారు.



అడిగితే మళ్లీ..

తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నప్రసాద సముదాయంలో భక్తులు అడిగితే మరోసారి ఇతర వంటకాలు వడ్డించేలా టీటీడీ చర్యలు తీసుకుంది. అన్నం రెండు, మూడుసార్లు వడ్డించినప్పటికీ ఇతర వంటకాలు ఒకసారే వడ్డిస్తున్నారంటూ ఓ భక్తుడు చేసిన ఫిర్యాదుపై ఈవో ఏకే సింఘాల్ స్పందించారు.

రైతులకు అండ...



తూర్పు గోదావరి జిల్లాలోని కడియం నర్సరీ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ కోరారు. వారికి ఉచిత విద్యుత్ అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం కడియం మండలానికి చెందిన నర్సరీల రైతులు ఆయన్ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. రైతుల సమస్య పరిష్కారం అయ్యేవరకు జనసేన అండగా ఉంటుందని పవన్ హామీ ఇచ్చారు.

సబ్‌కా సాత్..

ఇదేనా సారూ?

- కేంద్రాన్ని ప్రశ్నిస్తున్న నేతన్నలు
- బడ్జెట్‌లో మూడేళ్లుగా తగ్గుతున్న నిధులు

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం 2018-19 ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన బడ్జెట్‌లో చేనేత రంగానికి చేసిన అన్యాయం... వందేళ్ల చరిత్రలో ఎన్నడూ జరగలేదని చేనేత వర్గాలు మండిపడుతున్నాయి. చేనేత రంగంపై బ్రిటిష్ కాలంలో కూడా పన్నులు లేవు. కానీ, మోదీ ప్రభుత్వం గతేడాది తీసుకొచ్చిన జీఎస్టీలో 5శాతం పన్ను విధించింది. మరోవైపు, తాజా బడ్జెట్‌లో జౌళిశాఖకు కేటాయింపుల్లో కేవలం 5శాతం మాత్రమే చేనేత రంగానికి కేటాయించడం పట్ల నేతన్నలు కలత చెందుతున్నారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ భారం మోపిన మోదీ ప్రభుత్వం... సంక్షేమం విషయంలో తీరని ద్రోహం చేసిందని విమర్శిస్తున్నారు. ప్రధాని అయిన ఏడాది తర్వాత... చేనేత దినోత్సవం(హ్యాండ్లూమ్ దివస్) ప్రతి సంవత్సరం ఆగస్టు 7న ఘనంగా జరుపుతామని ప్రకటించిన మోదీ... తమిళనాడులో అంతే ఘనంగా నిర్వహించడంతో చేనేత వర్గాలు ఇక ఏటా పండగ చేసుకోవచ్చని సంబర పడ్డాయి. 'మేకిన్ ఇండియా' నినాదం ఇవ్వడంతో తమ ఉత్పత్తులకు కేంద్రం నుంచి మంచి సహకారం అందుతుందని సంబరపడ్డారు. అయితే గడిచిన మూడేళ్లుగా చేనేత రంగానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ వస్తోంది. 2016-17లో రూ.710కోట్లు కేటాయించగా... ఏడాది తిరగకుండానే 2017-18లో రూ.106 కోట్లు కోత వేసి రూ.604 కోట్లు మాత్రమే కేటాయించింది. పెంచాల్సింది పోయి తగ్గించడమేంటని బిత్తరపోయిన చేనేత రంగం కేంద్రానికి వినతులిచ్చింది. చేనేత, జౌళిశాఖ మంత్రి వినతులు తీసుకుని చెత్తబుట్టలో పడేయగా ఆర్థికశాఖ ఐదు శాతం జీఎస్టీతో షాకిచ్చింది. దీంతో చేనేత రంగ నేతలు కేటాయింపుల సంగతి పక్కన బెట్టి జీఎస్టీ ఎత్తివేయాలని పదేపదే విన్నవించారు. అవన్నీ పక్కన పడేసిన మోదీ సర్కారు... 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఊహించని దెబ్బతీసింది! ఏకంగా చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా కేవలం రూ.386కోట్లు కేటాయించింది. దీంతో తాను బయటకు చెప్పే మాటలకు, లోపల తీసుకునే నిర్ణయాలకు ఏ మాత్రమూ పోలిక ఉండదని ప్రధాని నిరూపిస్తున్నారంటూ చేనేత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' అంటే మోదీ స్వాంతన కలిగిస్తారని ఆశించామని, కోటి మందికి ఉపాధి కల్పిస్తోన్న ఈ రంగానికి రూ.386 కోట్లు కేటాయించడమంటే ఒక్కో కార్మికుడికి ఏడాదికి కేంద్రం చేస్తోన్న ఖర్చు రూ.386 మాత్రమేనని చేనేతరంగ ప్రతినిధులు పెట్టుబడి కోసం 24శాతం నుంచి 60శాతం వరకూ వడ్డీతో అప్పులు చేసినా ఉపయోగం లేకపోవడంతో... కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చేనేత కార్మిక సంఘం నాయకుడు జింకా చలపతి వివరించారు. చేనేత, జౌళిరంగానికి రూ.7200కోట్లు కేటాయించినట్లు పేర్కొన్న కేంద్రం, అందులో కేవలం 5శాతమే చేనేతకు కేటాయించి కార్పొరేట్ శక్తులకు 95% వడ్డించిందని మండిపడ్డారు.

ప్రభుత్వరంగ సంస్థల బలోపేతం

- ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం
- తొలిదశలో 18 సంస్థలపై పోస్టుమార్టం
- సర్కార్‌పై ఆధారపడకుండా చేయడమే లక్ష్యం
- వ్యూహపత్రం తయారీపై కసరత్తు
- బలమైన సంస్థల్లో బలహీన సంస్థల విలీనం!

అమరావతి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి సర్కారు దృష్టి పెట్టింది. తొలిదశలో 18 సంస్థలను ఎంచుకొని వాటి పరిస్థితిని మెరుగుపర్చడంపై కసరత్తు చేస్తోంది. ఈ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై వ్యూహపత్రం తయారు చేయాలని సంబంధిత అధికార వర్గాలను ఆదేశించింది. ఈ సంస్థలు తమ అవసరాలు, విస్తరణకు ప్రభుత్వంపై ఆధార పడాల్సిన అవసరం లేకుండా చేయాలన్నది పాలకుల ఆలోచన. ఇప్పుడున్న ప్రభుత్వరంగ సంస్థల్లో అధికభాగం ప్రభుత్వంపై ఆధారపడుతున్నాయి. వాటి రోజువారీ కార్యకలాపాల నిర్వహణకు కూడా ప్రభుత్వమే నిధులు సర్దుబాటు చేయాల్సి వస్తోంది. ఉదాహరణకు రైతులకు గిట్టుబాటు ధర రానప్పుడు వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం ఆయా సంస్థల ద్వారా కొనుగోలు చేయిస్తోంది. ప్రభుత్వం నిధులు ఇస్తే తప్ప అవి కొనుగోలు చేయలేకపోతున్నాయి. ఇప్పటికే ఆర్థిక భారంతో సతమతమవుతున్న ప్రభుత్వానికి ఈ సర్దుబాటులు కొన్ని సందర్భాల్లో తలకు మించిన భారంగా మారుతున్నాయి. అవి తెచ్చుకొనే రుణాలకు గ్యారెంటీలు ఇవ్వడం, ప్రభుత్వం తెచ్చుకొన్న రుణాలను వాటి అవసరాలకు సర్దుబాటు చేయడం తరచూ జరుగుతోంది. ఈ పరిస్థితిని నివారించాలని చూస్తున్నారు. ఇందుకోసం మూడు నాలుగు అంశాలను పరిగణనలోకి తీసుకొంటున్నారు. అవి నిర్వహిస్తున్న కార్యకలాపాలు, ఇవే పనులు వేరే సంస్థల్లోనూ జరుగుతున్నాయా? వాటిని విలీనం చేయడానికి మార్గం ఉందా? స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు ద్వారా అవి సొంతంగా నిధులు సమకూర్చుకొనే అవకాశం ఉంటుందా అనే అంశాలు వీటిలో ఉన్నాయి.

పదిరోజుల్లో కార్యాచరణ!

ప్రభుత్వరంగ సంస్థల్లో చాలా భాగం తొమ్మిది, పది షెడ్యూళ్లలో ఉన్నాయి. వీటిలో కొన్ని రెండు రాష్ట్రాల మధ్య విభజన పూర్తి చేసుకున్నాయి. కొన్నింటికి సంబంధించి నిధులు, ఆస్తుల విభజన తగాదాలు ఇంకా నడుస్తున్నాయి. విభజన వ్యవహారాలపై ప్రభావం చూపకుండా వీటిని సంస్కరించడానికి ఉన్న మార్గాలు ఏమిటి అన్నది కూడా అధికార వర్గాలు ఆలోచిస్తున్నాయి. ఈ సంస్థల బ్యాలెన్స్ షీట్లు ఆర్థికంగా పటిష్ఠంగా ఉంటే వాటికి బయట మార్కెట్లో సొంతంగా రుణాలు సేకరించుకొనే సత్తా వస్తుంది. లాభాల్లో ఉన్న కొన్ని సంస్థల విస్తరణకు పెద్దఎత్తున నిధుల అవసరం. ఉదాహరణకు ఖనిజాభివృద్ధి సంస్థ ప్రస్తుతం లాభాల్లో ఉంది. రూ.10 వేల కోట్ల రూపాయల మార్కెట్ విలువ కలిగిన సంస్థగా దానిని రూపుదిద్దడానికి ప్రభుత్వం కొంతకాలంగా గట్టి ప్రయత్నం చేస్తోంది. ఆ స్థాయికి అది చేరి అంతర్జాతీయ రేటింగ్ పొందగలిగితే సొంతంగా రూ.రెండు మూడు వేల కోట్లు రుణాలు సేకరించి ప్రభుత్వానికి అండగా నిలవగలుగుతుంది. ఇలా లాభాల్లో ఉన్న సంస్థలకు ఒక వ్యూహం...నష్టాల్లో ఉన్నవాటికి మరో వ్యూహం ఎంచుకొని ముందుకు వెళ్లాలని అనుకొంటున్నారు. పది పదిహేను రోజుల్లో దీనికి సంబంధించిన వ్యూహపత్రం తయారయ్యే అవకాశం ఉంది.



చిలుకమ్మల సహపంక్తి!

వందలాది రామచిలుకలు ఒక్కచోట చేరితే కనబడే దృశ్యం.. ప్రకృతి రమణీయతకు ప్రతిబింబం. అలాంటిది అవి సహపంక్తి భోజనం చేస్తుండగా వీక్షించే అద్భుత ఘట్టం కనులకు విందే. నయనానంద కరమైన ఈ దృశ్యం చెన్నైలోని జోసెఫ్ శేఖర్ అనే వ్యక్తి ఇంటి ఆవరణలో ఆవిష్కృతమైంది. ఆయన తన సగం జీతాన్ని ఖర్చుచేస్తూ పదేళ్లుగా దాదాపు 8వేల చిలుకలను పోషిస్తున్నారు.

తినే క్యూఆర్ కోడ్‌తో నకిలీ మందులకు చెక్



లండన్, ఫిబ్రవరి 4: జలుబు.. జ్వరం.. తలనొప్పి ఇలా ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా సరే డాక్టర్‌ను సంప్రదించకుండానే తెలిసిన ట్యాబ్లెట్ వేసుకుంటుంటాం. లేదా మెడికల్ షాప్‌లో ఓ ట్యాబ్లెట్ కొనుక్కొని వేసుకుంటాం. అయితే అది మన సమస్యకు పని చేస్తుందా? అది అసలైన ట్యాబ్లెటేనా? అనే సందేహం ఉంటుంది. అందుకే మెడిసిన్‌లను క్యూఆర్ కోడ్‌లా ముద్రించే కొత్త పద్ధతిని కనుగొన్నారు డెన్మార్క్‌లోని కొపెన్‌హెగన్ పరిశోధకులు. తెల్లని తినే పదార్థంపై క్యూఆర్ కోడ్‌ల రూపంలో ముద్రించిన ఈ మెడిసిన్‌ను స్కాన్ చేసి ఆ ట్యాబ్లెట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని చెబుతున్నారు. దీని ద్వారా నకిలీ మందులను కూడా అరికట్టవచ్చంటున్నారు పరిశోధకులు.



భయపెట్టి బాటిల్ నీళ్లు తాగిస్తున్నాయి!

టొరంటో, ఫిబ్రవరి 4: బాటిళ్లలోని నీటి కంటే సురక్షితమైనవి భూమ్మీద ఏవీ లేవంటూ భయపెట్టి.. ప్రజల మానసిక స్థైర్యాన్ని కంపెనీలు దెబ్బతీస్తున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. చాలా వరకు వాటర్ బాటిళ్ల కంపెనీలు ప్రజల బలహీనతలను లక్ష్యంగా చేసుకుని వారి ఉత్పత్తులనే కొనేలా ఆకర్షిస్తున్నాయని తెలిపారు. బాటిళ్ల నీరు తాగకుంటే ప్రాణాలు పోతాయేమో అనుకునేలా ప్రకటనలు గుప్పిస్తూ వ్యాపారాన్ని పెంచుకుంటున్నాయని చెబుతున్నారు. వాటర్ బాటిల్ కంపెనీల ప్రచారాలు, ప్రకటనలు, వెబ్‌సైట్లు, ఫొటోలు, వీడియోలపై పరిశోధన చేసి కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ వాటర్లూ పరిశోధకులు ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

ముందస్తు ఎన్నికల ప్రసక్తే లేదు: జైట్లీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: ముందస్తు ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందన్న ఊహాగానాలపై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ నీళ్లు చల్లారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోదీ ఇటీవలే 'జమిలి' ఎన్నికలను ప్రస్తావించారు. దీంతో కేంద్రం ముందస్తు ఎన్నికలకు సిద్ధంగా ఉందన్న ఊహాగానాలు వినిపించాయి. అయితే.. దీనిపై స్పందించిన జైట్లీ ముందస్తు ఎన్నికలకు వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరపాలని మాత్రమే ప్రభుత్వం కోరుకుంటోందని తేల్చేశారు. ఈ ఏడాది చివర్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికలను వాయిదా వేసే ఆలోచన కూడా లేదని అన్నారు. ఒకవేళ వాయిదా వేయాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుందని జైట్లీ స్పష్టం చేశారు.

మళ్లీ కాల్పులకు తెగబడిన పాక్

- సైనికాధికారి, ముగ్గురు జవాన్లు మృతి

జమ్మూ, ఫిబ్రవరి 4: కాల్పుల విరమణ ఒప్పందాన్ని మళ్లీ ఉల్లంఘించిన పాకిస్థాన్ సైనికులు కాల్పులకు తెగబడటంతో ఒక సైనికాధికారి, ముగ్గురు జవాన్లు మృతి చెందారు. నలుగురు స్థానికులు గాయపడ్డాడు. జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో గల వాస్తవాధీన రేఖ వద్ద శనివారం అర్ధరాత్రి భారత సరిహద్దు గ్రామాలపై పాక్ దళాలు భారీ కాల్పులు జరిపారని సైనికాధికారులు తెలిపారు. పాక్ దళాలకు భారత సైనికులు దీటుగా జవాబిచ్చారన్నారు. జనవరి 18 నుంచి 22వ తేదీల మధ్య పాక్ దళాల కాల్పుల్లో 8 మంది పౌరులతో సహా 14 మంది మృతి చెందగా 70 మంది గాయపడ్డారు.

నేర విచారణలో ఈ-సాక్ష్యాలకు ఓకే: సుప్రీం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: న్యాయ విచారణలో భాగంగా ప్రవేశపెట్టే ఎలక్ట్రానిక్ సాక్ష్యాలకు ధ్రువీకరణ పత్రం తప్పనిసరి కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానాల్లో కంప్యూటరైజ్డ్ రికార్డులు పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ-సాక్ష్యాలకు సర్టిఫికెట్ తప్పనిసరి కాదని తెలిపింది. ఏదైనా కేసు విచారణలో భాగంగా ప్రవేశపెట్టే ఈ-సాక్ష్యాలకు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రం అవసరమని ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లోని 65బీ నిబంధన చెబుతోంది. అయితే, సాక్ష్యాలకు ధ్రువీకరణ పత్రం ప్రవేశపెట్టలేని పరిస్థితిలో ఉన్నట్లైతే 65బీ నిబంధన వర్తించదని సుప్రీం తేల్చిచెప్పింది.

'నో డిటెన్షన్'తో నష్టం తక్కువే: ఐఐఎంఏ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: పాఠశాలల్లో 'నో డిటెన్షన్' విధానం అమలు చేయడం వల్ల విద్యార్థుల ప్రతిభ తగ్గిపోతోందని పలువురు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా వాస్తవం కాదని అహ్మదాబాద్ ఐఐఎం(ఐఐఎంఏ) పరిశోధనలో వెల్లడైంది! వారు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నంత తీవ్రస్థాయిలో విద్యార్థుల నైపుణ్యం తగ్గిపోవట్లేదని పరిశోధకులు తెలిపారు. పదేళ్ల గణాంకాలను విశ్లేషించి రూపొందించిన నివేదికను పార్లమెంటరీ స్థాయీ సంఘానికి, దేశంలో నూతన విద్యావిధానాన్ని రూపొందిస్తున్న ప్యానల్‌కు సమర్పించారు.

పంటల మద్దతు ధరకు మార్కెట్ పూచీ పథకం

- రూ. 500 కోట్లతో కార్పస్‌ఫండ్.. కేంద్రం యోచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: పంటల ఉత్పత్తుల ధరలు పడిపోయినప్పుడు రైతులను ఆదుకునేందుకుగాను ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కేంద్ర సర్కారు భావిస్తోంది. ఇందుకుగాను కొత్తగా మార్కెట్ పూచీ పథకాన్ని (మార్కెట్ అస్యూరెన్స్ స్కీం) ప్రారంభించాలని యోచిస్తోంది. ఈ పథకం కింద ప్రాథమికంగా రూ.500కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ.. ఇప్పటికే అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సంప్రదింపులు జరిపి ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఈ పథకాన్ని వరి, గోధుమ మినహా అన్ని పంటలకు వర్తింపజేస్తారు.

కర్ణాటకలో కాంగ్రెస్‌కి కౌంట్‌డౌన్!

- అవినీతిలో సరికొత్త రికార్డు
- మాది ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్
- కాంగ్రెస్‌ది ఈజ్ ఆఫ్ డూయింగ్ మర్డర్స్
- సిద్దరామయ్య ప్రభుత్వంపై మోదీ నిప్పులు



ప్రధాని మోదీకి జ్ఞాపికను బహూకరిస్తున్న కర్ణాటక బీజేపీ నేతలు

బెంగళూరు, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, నిర్గమ ద్వారం(ఎగ్జిట్ గేట్) వద్ద కాంగ్రెస్ ఎదురు చూస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రాష్ట్రంలోని సిద్ధరామయ్య సర్కారు అవినీతిలో సరికొత్త రికార్డును సృష్టించిందని నిప్పులు చెరిగారు. "రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్గమ మార్గం వద్ద కాచుకుని కూర్చుంది. ఇది 10% కమీషన్ ప్రభుత్వం" అని విమర్శలు గుప్పించారు. రాష్ట్ర బీజేపీ నిర్వహిస్తున్న పరివర్తన యాత్ర ముగింపు సందర్భంగా ఆదివారం బెంగళూరు ప్యాలెస్ మైదానంలో జరిగిన సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ హవా కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ పాలనతో కర్ణాటక ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడెప్పుడు కాంగ్రెస్‌ను తరిమి కొడదామా అని ఎదురు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ రహిత ప్రభుత్వం అంటే.. రాచరిక పాలన, బంధుప్రీతి, అవినీతి, దోపిడీలను తరిమి కొట్టడమేనన్నారు. బీజేపీ, సంఘ్‌పరివార్ కార్యకర్తలను దారుణంగా హత్య చేశారని, ఈ మారణ కాండలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. "రాష్ట్రం నుంచి కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారు. కన్నడ సంస్కృతి నుంచి, సమాజం నుంచి, ప్రజా జీవనం నుంచి, చివరకు రాజకీయాల నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని ఇక్కడివారు నిర్ణయించుకున్నారు" అని మోదీ ఉద్ఘాటించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేపట్టగా.. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ మర్డర్స్‌ను చేపట్టిందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి గత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.73వేల కోట్లు కేటాయించగా.. ప్రస్తుత తమ ప్రభుత్వం మాత్రం రూ.2లక్షల కోట్లు కేటాయించిందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే అభివృద్ధిని పరుగులు పెట్టించవచ్చన్నారు. కాగా, ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని కన్నడ భాషలోనే ప్రారంభించి, చివరలో కొన్ని కన్నడ పదాలతో ముగించడం విశేషం. ఇక, వేదికపై కర్ణాటక మాజీ సీఎం, కాంగ్రెస్ మాజీ నేత ఎస్ఎం కృష్ణ ఆశీనులయ్యారు. బీజేపీలో చేరిన తర్వాత జరిగిన పార్టీ కార్యక్రమంలో కృష్ణ పాల్గొనడం ఇదే తొలిసారి.

మా 'టాప్' ప్రాధాన్యం ఇవే..

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చే 'టాప్'(టీవోపీ) ప్రాధాన్యం ఇవేనంటూ ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించిన విషయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. టాప్ అంటే.. టీ-టోమాటో, వో-ఆనియన్(ఉల్లిపాయ), పీ-పొటాటో(బంగాళా దుంప)లకు తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దేశంలో ఏ మూలకు వెళ్లినా ఈ మూడూ కనిపిస్తాయన్నారు. అందుకే వీటిని తాను 'టాప్' ప్రియార్టీ(ప్రాధాన్యం)గా భావించానని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టే.. బీఎస్ ఎడ్యూరప్ప రాష్ట్రంలో నీటి పారుదల వ్యవస్థ అభివృద్ధికి రూ.లక్ష కోట్లు కేటాయిస్తారని, దీనికి తాను హామీ ఇస్తున్నానని మోదీ వెల్లడించారు.

మోదీకి ప్రత్యామ్నాయం రాహులే!: కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: ప్రధాని మోదీకి ప్రత్యామ్నాయం రాహుల్ గాంధీయేనని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణదీప్ సుర్జేవాలా అన్నారు. విపక్షాలన్నీ ఏకమైతే 2019 లోక్‌సభ ఎన్నికల్లో మార్పు ప్రభంజనంలా ఉంటుందన్నారు. దేశంలో ప్రస్తుతం రెండే మోడళ్లు ఉన్నాయని.. వాటిలో ఒకదాన్ని మోదీ అనుసరిస్తుండగా మరోదానికి రాహుల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని చెప్పారు. ఆదివారం ఆయన ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. 'దేశంలో రెండు మోడళ్లు ఉన్నాయి. ఒకటి మోదీ మోడల్. ఇందులో మోదీ రోజుకు ఆరుసార్లు దుస్తులు మారుస్తారు. ఇక రెండోది రాహుల్ మోడల్. ఇందులో ఆయన దృష్టంతా నిరాడంబరత, స్పష్టతపైనే ఉంటుంది" అని సుర్జేవాలా తెలిపారు. కాగా, మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 2015లో నాగా ఒప్పందంపై సంతకాలు చేసి చరిత్ర సృష్టించినట్లు మోదీ చెప్పారని.. ఫిబ్రవరి 2018 వచ్చినా ఇప్పుడది ఎక్కడా కనిపించడం లేదని ధ్వజమెత్తారు. 'మాటలకు ఎలాంటి అర్థం లేని భారత తొలి ప్రధాని మోదీనే' అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 27న నాగాలాండ్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నాగాలాండ్‌లో తీవ్రవాదం, చొరబాట్లకు ముగింపు పలికే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం, నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్‌ల మధ్య 2015 ఆగస్టులో 'నాగాలాండ్ శాంతి ఒప్పందం' జరిగింది. మరోవైపు, మోదీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు దేశ వాస్తవ ఆర్థిక స్థితిని అంగీకరించే పరిస్థితుల్లో లేదని కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఆరోపించారు. ఎన్డీయే సర్కారు మాత్రం భయంకరమైన రోగి అని ఆయన ట్విట్టర్‌లో విమర్శించారు.

ఏచూరి-కరత్ మధ్య రాజీకి యత్నాలు?

మధ్యేమార్గానికి సీపీఎం నేతల కృషి

కోల్‌కతా/ముంబై ఫిబ్రవరి 4: కాంగ్రెస్‌తో పొత్తుపై సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరత్‌తో ఏర్పడిన విభేదాలతో మార్క్సిస్టు శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఏచూరి ఆచరణవాదం, కరత్ పిడివాదం నడుమ కార్యకర్తలు నలిగిపోతున్నారని, వీలైనంత త్వరగా మధ్యేమార్గం చూడాలని పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రయత్నాలు ప్రారంభించారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని ఏచూరి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కరత్ నేతృత్వంలోని మెజారిటీ వర్గం గత నెల 21న జరిగిన పార్టీ సమావేశంలో తిరస్కరించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రధాన కార్యదర్శి పదవికి ఏచూరి రాజీనామా చేయాలనుకున్నారు. ఇందుకు నేతలు అంగీకరించలేదు. ఏచూరి వైఖరిని బెంగాల్‌శాఖ సమర్థిస్తుండగా.. కరత్ విధానాలకు కేరళశాఖ అండగా ఉంటోంది. వీరి విభేదాలతో పార్టీ శ్రేణులకు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని పొలిట్‌బ్యూరో సభ్యుడు హన్నన్ మొల్లా అన్నారు. ఉభయుల వైఖరికి అనుగుణమైన మధ్యేవాద రాజకీయ తీర్మానాన్ని ఆమోదింపజేసి.. ఇరువురికి సంధి కుదిర్చేందుకు కృషి జరుగుతోంది. 'ఏచూరిది ఆచరణాత్మకవాదం. కారత్‌ది పిడివాదం. రెంటినీ సమన్వయం చేస్తూ కాంగ్రెస్ సహా లౌకికవాద శక్తులతో ఏదో విధంగా అవగాహన కుదుర్చుకోవాలని తీర్మానం తీసుకొస్తే రెండు వర్గాలు శాంతిస్తాయి' అని ఓ సీనియర్ నేత తెలిపారు. కాగా.. కరత్ వైఖరిని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తీవ్రంగా ఖండించారు. ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న ఏకైక ముప్పు బీజేపీయేనని, లౌకికశక్తులు ఐక్యంగా కాంగ్రెస్‌తో చేతులు కలపాలని పిలుపిచ్చారు.



వరిలో బీజమార్పిడికి సాంకేతిక సహకారం



మంత్రి సోమిరెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న వియత్నాం ఇన్సార్డ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ట్రాన్ కాంగ్ తాంగ్

- వియత్నాం శాస్త్రవేత్తల సుముఖత..
- మంత్రి సోమిరెడ్డి బృందంతో చర్చలు

అమరావతి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): వరిలో బీజమార్పిడి ప్రక్రియకు సంబంధించి సాంకేతిక సహకారం అందించేందుకు వియత్నాం శాస్త్రవేత్తలు సుముఖత తెలిపారు. తమ విదేశీ పర్యటనలో భాగంగా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బృందం తొలిరోజు వియత్నాంలోని హనోయ్ నగరంలో వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలతో సమావేశమైంది. వరిలో చీడపీడలను నిర్మూలించి, నాణ్యమైన దిగుబడుల సాధనకు సాంకేతిక సహకారం అందించాలని ఏపీ బృందం కోరింది. దీంతో వరిలో బీజమార్పిడి ప్రక్రియకు సంబంధించి, రాష్ట్ర వ్యవసాయ శాస్త్రవేత్తలకు, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు సాంకేతిక సహకారం అందించేందుకు వియత్నాం శాస్త్రవేత్తలు సుముఖత వ్యక్తం చేశారు. తెగుళ్లు, పురుగులను తట్టుకునే వరి రకాలను వృద్ధి చేయడంతో పాటు ప్రొసెసింగ్‌లో సమస్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సహకరించేందుకు అంగీకారం తెలిపారు. ఈ బృందంలో ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ వీసీ వి. దామోదరనాయుడు, రీసెర్చ్ డైరెక్టర్ ఎన్వీ నాయుడు, భూసార శాస్త్రవేత్త ప్రసూనరాణి తదితరులు ఉన్నారు.

మెరిట్‌కే ప్రాధాన్యం ఇవ్వండి



వైట్ హౌస్ ఎదుట ర్యాలీ నిర్వహిస్తున్న తానా, రిపబ్లిక్ హిందూ కూటమి

- దేశాలకు ప్రత్యేక కోటా వద్దు
- వైట్‌హౌస్ వద్ద తానా, ఆర్‌హెచ్‌సీ ర్యాలీ

అమరావతి, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): అమెరికా వలస విధానంలో ప్రతిభకే ప్రాధాన్యం ఇవ్వాలని మనదేశానికి చెందిన తానా, రిపబ్లికన్ హిందూ కూటమి(ఆర్‌హెచ్‌సీ) కోరాయి. మెరిట్‌తో సంబంధం లేకుండా దేశాలకు ప్రత్యేక కోటా పెట్టడం వల్ల ప్రతిభగల వారికి అన్యాయం జరుగుతోందని నినదించాయి. దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన మెరిట్ ఆధారిత వలస విధానానికి మద్దతుగా వాషింగ్టన్ డీసీలోని వైట్‌హౌస్ వద్ద ఈ రెండు సంస్థలు ర్యాలీ చేపట్టాయి. సుమారు వెయ్యి మంది భారతీయులు ర్యాలీలో పాల్గొన్నారు. వైట్‌హౌస్ ఎదుట భారతీయులు ర్యాలీ చేయడం ఇదే మొదటిసారి. హెచ్1బీ వీసా కలిగిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, టెక్నికల్ ఉద్యోగులు కూడా ఇందులో పాల్గొన్నారు. గ్రీన్ కార్డులకు దరఖాస్తుల ప్రక్రియను నిలిపివేయడం వల్ల తమ కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. అమెరికాలో ఇమ్మిగ్రేషన్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ పిల్లలు ఇక్కడికి రావాలని కోరుకోలేదని, కానీ వారికి ఇక్కడ మంచి జీవితం ఇవ్వాలని తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. గ్రీన్ కార్డుల జారీలో జాప్యం వల్ల పిల్లల చదువులకు ఇబ్బందిగా మారిందన్నారు. గ్రీన్ కార్డు కోసం ఏడెనిమిదేళ్ల కిందట దరఖాస్తు చేసుకున్నా ఇంకా ప్రాసెస్‌లోనే ఉందన్నారు. ప్రతిభ ఉన్న యువత గ్రీన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి న్యాయం చేయాలని కోరారు. ర్యాలీలో యాష్ బొద్దులూరి, రామ్‌చౌదరి ఉప్పుటూరి, సతీష్ వేమన తదితరులు పాల్గొన్నారు.

మాల్దీవుల్లో ముదిరిన సంక్షోభం

- అభిశంసించే ధైర్యం చేయొద్దు
- సుప్రీంకు ప్రభుత్వం హెచ్చరిక
- ముందస్తుగా ఎన్నికలు: యమీన్



మాల్దీవుల అధ్యక్షుడు యమీన్

మాలే, ఫిబ్రవరి 4: రాజకీయ సంక్షోభం తలెత్తిన మాల్దీవుల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముందస్తుగా అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్లు మాల్దీవుల అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ అబ్దుల్ గయూం ప్రకటించారు. సుప్రీంకోర్టు సంచలన తీర్పుతో కంగుతిన్న ఆయన బహిరంగంగా నోరు విప్పడం ఇదే మొదటిసారి. మాజీ అధ్యక్షుడు మహమ్మద్ నషీద్, అసమ్మతి, ప్రతిపక్ష నాయకులకు అనుకూలంగా గురువారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం తెలిసిందే. ఉగ్రవాద ఆరోపణలతో 2015లో 13 ఏళ్ల జైలు శిక్ష పడిన యమీన్ దేశం విడిచి వెళ్లిపోయారు. యమీన్ వ్యతిరేక నాయకులు జైలులో మగ్గుతున్నారు. "నషీద్ సహా 8 మంది నాయకులపై రాజకీయ దురుద్దేశంతో అభియోగాలు మోపి విచారణ సాగించారు. ఇది దేశ రాజ్యాంగంతో పాటు అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే"నని సుప్రీం పేర్కొంది. వారిని విడుదల చేయాలని ఆదేశించింది. అలాగే, 12 మంది పార్లమెంటు సభ్యులపై అనర్హతను ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో మాల్దీవులకు ఎవరు నాయకత్వం వహించాలో ప్రజలే తేల్చేందుకు వీలుగా ముందుస్తు ఎన్నికలకు వెళతామని యమీన్ ప్రకటించారు. మరోవైపు తనను అభిశంసించే ధైర్యం చేయొద్దని యమీన్ సుప్రీంకోర్టును అటార్నీ జనరల్ ద్వారా హెచ్చరించారు. యమీన్‌ను అరెస్టు చేయాలని సుప్రీం ఆదేశాలిస్తే... వాటిని పాటించవద్దని పోలీసులు, సైన్యానికి ప్రభుత్వం హుకుం జారీ చేసింది.





గోమూత్రంతో ఆయుర్వేద ఔషధాలు!

లఖ్‌నవూ, ఫిబ్రవరి 4: గోమూత్రంతో ఫ్లోర్ క్లీనర్లు తయారు చేయాలని ఇప్పటికే ప్రతిపాదించిన యూపీ సర్కారు తాజాగా మరో అడుగు ముందుకేసింది. ఆయుర్వేద ఔషధాల తయారీలో గోమూత్రాన్ని ఉపయోగించాలని నిర్ణయించింది. కాలేయ వ్యాధులు, కీళ్లనొప్పులు, వ్యాధి నిరోధకశక్తి తగ్గడం వంటి సమస్యలకు గోమూత్రంతో 8 రకాల మందులను సిద్ధం చేసినట్లు ఆ రాష్ట్ర ఆయుర్వేద విభాగం డైరెక్టర్ డాక్టర్ ఆర్ఆర్ చౌధరి తెలిపారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.**